

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

20-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 109, పేజీలు : 10+6 వెల : 6.50


మూడు దేశాల పర్యటనకు ప్రధాని మోడీ 13

అదానీ, హిండెన్‌బర్గ్ కేసులో సెబీ దర్యాప్తు సహేతుకమే

## ఎస్సీ గురుకుల పాఠశాలల టీచర్ల వేతనాలు పెంపు

### మంత్రి నాగార్జున



**విజయవాడ,మే19, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఎస్సీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల వేతనాలను పెంచి నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మెరుగు నాగార్జున వెల్లడించారు. 1791 మంది పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల వేతనాలు పెంచుతూ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసామని తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీచర్ల తో పాటుగా వ్యాయమ ఉపాధ్యాయులు, హెల్త్ సూపర్ వైజర్ల వేతనాలు కూడా పెంచామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీఆర్ అంబేద్కర్ ఎస్సీ గురుకులాల్లో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్లు. సీజీటీలు, టీజీటీలు. పీఇటీలు హెల్త్‌సూపర్ వైజర్ల వేతనాలు పెంచాలంటూ ఉపాధ్యాయులు చేసిన విజ్ఞప్తి మేరకు బోర్డు ఆఫ్ గవర్నర్స్ సమావేశంలో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. గతంలో జూనియర్ లెక్చరర్‌ల వేతనం రూ.18వేలు ఉండగా, దీనిని రూ. 24,150లకు పెంచామని చెప్పారు. పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్లు(పీజీటీ) వేతనం రూ.16,100లు ఉండగా దీన్ని 24,150కు పెంచామని తెలిపారు. ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు(టీజీటీ)వేతనం రూ. ≫2

# 2వేల నోటు రద్దు



- ఆర్‌బిఐ సంచలన నిర్ణయం
- సెప్టెంబర్ 30 వరకు నోట్లు మార్చుకునే అవకాశం
- రోజుకు 20వేల చొప్పున ఏ బ్యాంక్‌లోనైనా నోట్లు మార్చుకోవచ్చు
- ప్రజలకు ఇక రెండువేల నోట్లు ఇవ్వొద్దని బ్యాంకులకు ఆదేశం

**న్యూఢిల్లీ, మే 19:** ప్రస్తుతం చెలామణీలో ఉన్న రెండువేల రూపాయల కరెన్సీ నోట్లను ఇకపై ఉపసంహరిస్తున్నట్లు భారత రిజర్వుబ్యాంకుప్రకటించింది. ప్రస్తుతం చెలామణిలో ఉన్న నోట్లను బ్యాంకుల్లో డిపాజిట్‌చేసుకోవాలని, లేనిపక్షంలో చిన్న స్థాయి నోట్లకు వచ్చే సెప్టెంబరు 30వ తేదీలోపు మార్పిడ చేసుకోవాలని ఆర్‌బిఐ ప్రకటించింది. నిర్వహణ సామర్థ్యం, వెసులుబాటుకోసం, బ్యాంకు రోజువారి కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కలుకుండా రెండువేల నోట్ల ఎక్ఛేంజిని ఒకేసారి 20వేలకు మించకుండా చేసుకోవచ్చని ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఏబ్యాంకులో అయినా మార్పిడిచేసుకోవచ్చని తెలిపారు. బ్యాంకుల పనివేళల్లో రోజువారి విధులకు అడ్డంకిగా మారకుండా ఉండేందుకే రోజుకు ఒక వ్యక్తి 20వేల వరకూ నోట్లనునమార్పిడిచేసుకునే సౌలభ్యం ఈనెల 23వ తేదీనుంచి అమలుకు వస్తుందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. స్వచ్ఛమైన కరెన్సీ న చెలామణి లక్ష్యంతో ఆర్‌బిఐ ప్రస్తుతం ఉన్న రెండువేల కరెన్సీ నోట్లను ఉపసంహరిస్తోందని, సెప్టెంబరు 30వ తేదీవరకూ అన్ని బ్యాంకులు వాటిని మార్పిడిచేసుకోవడం, లేదా డిపాజిట్‌చేసుకునేందుకు కస్టమర్లకు వెఉలుబాటు కల్పించాలనిసూచించింది. ఇకపై బ్యాంకులు రెండువేల నోట్లను జారీచేయవద్దని తక్షణమే ఈ ఆదేశాలు అమలుకు వస్తాయని వివరించింది. ఆర్‌బిఐ 21 ప్రాంతీయ కార్యాలయాల్లోకూడా 20వేలకు మించకుండా రెండువేల కరెన్సీనోట్లను మార్చుకోవచ్చని వివరించింది. 2000 కరెన్సీనోట్లను 2016లో అమలుకు తెచ్చింది. ఆర్థికవ్యవస్థలో కరెన్సీ అవసరాలకు అనుగుణంగా ఆనాడు ఈ కరెన్సీనోట్లను చెలామణీలోకి తెచ్చింది. ఆనాడు 500రూపాయలు, 1000 రూపాయల కరెన్సీ నోట్లను రద్దుచేసి వాటిస్థానంలో 2000 నోట్లను అమలుకు తెచ్చింది. వాస్తవానికి 2016లోనే ఈ నోట్లను చెలామణిలోకి తెచ్చిఆన 2018:19 సంవత్సరాలోనే ఈ నోట్ల ముద్రణను నిలిపివేసింది. 2017 నాటికి చెలామణిలో ఉన్న నగదు మొత్తంలో రూ.2 వేల నోట్ల వాటా 89శాతంగా ఉంది. 2018 మార్చి 31వ తేదీనాటికి 6.73 లక్షలకోట్ల విలువైన నోట్లు చెలామణిలో ఉన్నాయి. 2023 మార్చినాటికి ఆ విలువ రూ.3.62 లక్షలకోట్లకు తగ్గింది. అంటే చెలామణిలో ఉన్న మొత్తం నగదులో రెండువేల నోట్ల వాటా 10.8శాతానికితగ్గినట్లు ఆర్‌బిఐ వెల్లడించింది.



రైతులకు అందుబాటులో

## విత్తనాలు, ఎరువులు

### మంత్రి ఆదిమూలపు సురేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు**


వ్యవసాయ సీజన్ ప్రారంభం కాబోతున్నందున రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రపురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చెప్పారు. జిల్లా వ్యవసాయసలహా కమిటీ సమావేశం శుక్రవారం ప్రకాశం భవనంలో ఛైర్మన్ ఆళ్ళ రవీంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి సురేష్ మాట్లాడుతూ గత ఏడాది వినయోగాన్ని, ప్రస్తుత ఏడాది పరిస్థితులను అంచనావేసి ముందుగానే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని చెప్పారు. ఎరువులు, విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా స్థానికంగానే రైతులకు అందించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ విధానమని చెప్పారు. ఆర్‌బికెలు రైతుల అన్ని అవసరాలు తీర్చే ఆధునిక దేవాలయాలు అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు కూడా ఆర్‌బికెల ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో సేవలు అందించాలని మంత్రి స్పష్టం చేశారు. ఎంఆర్‌పి ధరలను ఉల్లంఘించి ఎరువులను, విత్తనాలను విక్రయించకుండా బహిరంగ మార్కెట్‌పైనా దృష్టిపెట్టాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెలా ఆర్‌బికె మండలస్థాయిలో జరిగే వ్యవసాయ సలహా కమిటీ సమావేశంలో సభ్యులు ప్రస్తావిస్తున్న అంశాలకు అధిక ప్రాదాన్యం ఇచ్చి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన అంశాలపై జిల్లా వ్యవసాయ సలహాకమిటీ సమావేశంలో తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపుదామని ఆయన చెప్పారు. జడ్పీఛైర్మపర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితి ఎదురైనా అండగా ఉంటామనే ధైర్యం రైతులకు కల్పించాలని పిలుపునిచ్చారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వలన పంటలు దెబ్బతిన్న రైతులను త్వరగా ఆదుకునేలా పర్యవేక్షించాలని ఆమె సూచించారు. బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ కలిసి పనిచేసి రైతులకు అండగా నిలవాలని వెంకాయమ్మ కోరారు. ఆళ్ళ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ పంటల సేకరణ, ఈ-క్రాప్ బుకింగ్ ప్రక్రియలో ఎదురవుతున్న సాంకేతికసమస్యలను సత్వరమే ≫2

# ఘనంగా 'వలంటీర్‌కు వందనం'

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు సచివాలయ వలంటీర్లు బ్రాండ్ అంబాసిడర్లు

సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులు ప్రదానం

2,33,719 మంది వలంటీర్లకు రూ.243.34 కోట్ల నగదు పురస్కారాలు: సిఎం జగన్




వలంటీర్లుకు ప్రభుత్వం అందిస్తున్న నగదు పురస్కారానికి సంబంధించిన భారీ చెక్కు నకలును ఆవిష్కరించిన సీఎం జగన్

**విజయవాడ,మే19,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం రాజకీయాలకు, మతాలు, కులాలకతీతంగా నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను స్వచ్ఛందంగా ప్రజల దగ్గరకు తీసుకువెళ్తున్న సచివాలయాల వాలంటీర్ల కృషి అభినందనీయమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. అన్ని వర్గాలకు నిస్వార్ధంగా ప్రభుత్వ పథకాల లబ్ధి అందించడానికి నిర్విరామంగా సహకరిస్తున్నారన్నారు. ప్రభుత్వం నిర్వహించే సంక్షేమ కార్యక్రమాలకు గ్రామ/వార్డు వాలంటీర్లు బ్రాండ్ అంబాసిడర్‌లన్నారు. వారి సేవలకు గుర్తింపుగా పురస్కారాలను, నగదు బహుమతులను ఇవ్వడం తమ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజలకు, ప్రజాప్రభుత్వానికి మధ్య వారధులు, సారధులుగా వాలంటీర్లు వ్యవహరిస్తున్నారన్నారు. తూర్పున సూర్యుడు ఉదయించకముందే చిక్కటి చిరు నవ్వులతో గుడ్‌మార్నింగ్ చెప్పి ప్రతి అవ్వాతాతకు మంచి మనవడిగా, మనవరాలిగా, ప్రతి వింతువుకు, దివ్యాంగుడికి చెల్లెమ్మ, అక్కలా, తమ్ముడు-అన్నలా ప్రతి నెలా ఒకటో తారీఖున అక్షరాల 64లక్షమందికి ప్రభుత్వ పెన్షన్‌అందిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,33,719మంది గ్రామ/వార్డు సచివాలయాల వాలంటీర్లు రూ.243.34కోట్లు నగదును, పురస్కారాన్ని ఈ యేడాదికి అందిస్తోంది. ఈ మొత్తంతో కలిపి ప్రభుత్వం ఇప్పటి వరకు మొత్తం 705.68 కోట్లు అందించారు. వీరు ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని ప్రజల చెంతకు తీసుకుని వెళ్ళుతున్నారు. వారి సేవలకు గుర్తుగా ప్రతి ఏటా ప్రభుత్వం వారికి మూడు కేటగిరిలుగా క్షేత్ర స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అందిస్తోంది. సేవా వజ్ర పురస్కారాన్ని రాష్ట్ర స్థాయిలోని ప్రతి నియోజకవర్గం నుంచి ఎంపిక చేసిన అయిదుగురికి అంటే 175 నియోజకవర్గాలనుంచి మొత్తంగా 875 మందికి అవార్డును అందచేస్తారు. ఈ అవార్డు కింద బ్యాడ్జ్. మెడల్, శాలువాతో పాటు రూ.30వేల నగదును అందజేస్తారు. సేవారత్న అవార్డును ప్రతిమండలం, మున్సిపాలిటీపరిధిలో ఐదుగురు, కార్పోరేషన్ పరిధిలో ≫2



'ఉగ్ర' చర్యలు ఆపితేనే

## పాక్‌తో చర్చలు

### నిక్కీ ఏసియాతో ప్రధాని మోడీ ఇంటర్వ్యూ

**హీరోషిమా, మే 19:** జి7 దేశాల కూటమి సదస్సుల్లో పాల్గొనేందుకు జపాన్‌నగరం హిరోషిమా చేరుకున్న ప్రధాని నిక్కీ టైమ్స్‌కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. పాకిస్థాన్‌తో దౌత్యపరమైన, స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించేందుకు తాము సిద్ధమేనని, అయితే సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం వంటి చర్యలు కట్టిపెట్టాలని, అలాగే ఉగ్రవాదులు, ఉగ్రవాద స్థావారాలకు ఆశ్రయం ఇవ్వబోమన్న స్పష్టమైన వాతావరణం ఉంటేనే తాము పాకిస్థాన్‌తో దౌత్యపరమైన చర్చలకు ముందుకువస్తామని మోడీ తెలిపారు. భారత్‌తో మైత్రీబంధం అనేది ఇపుడు పాకిస్థాన్‌పై ఆధారపడి ఉందని, పాకిస్థాన్ ఇందుకు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంద ≫2

## కన్నడ కేబినెట్ ప్రమాణం నేడే



సామాజిక వర్గాలను బేరీజు వేస్తూ 34 మంది మంత్రులుండే అవకాశం

హాజరుకానున్న కాంగ్రెస్ మిత్రపక్షాల నేతలు

**న్యూఢిల్లీ, మే 19:** కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ద రామయ్య, డిప్యూటీగా డికె శివకుమార్‌ల ప్రమాణ స్వీకారానికి సర్వం సిద్ధం అయింది. శనివారం కంఠీరవ స్టేడియంలో వీరి ప్రమాణస్వీకారానికి అధికార యంత్రాంగం సత్వర ఏర్పాట్లు చేస్తోంది. ఈ లోపు కర్ణాటక మంత్రివర్గంలోనికి తీసుకునే ఎమ్మెల్యేల పేర్లను ఎవరెవరిని తీసుకోవాలన్న ప్రణాళికలపై హైకమాండ్‌తో చర్చించేందుకు ఇరువురు నేతలు ఢిల్లీకి వెళ్లారు. మంత్రివర్గంలోనికి తీసుకునే ఎమ్మెల్యేల వివరాలు, వారికి ఏఏ పోర్టు ఫోలియోలు కేటాయించాలన్న వివరాలపై పార్టీ కేంద్ర నాయకత్వంతో చర్చించనున్నారు. ముందు రోజు సమావేశం అయిన కాంగ్రెస్ శాసనసభా పక్షం సిద్ద రామయ్యను తమ నేతగా ఎన్నుకున్నది. అంతేకాకుండా వెంటనే గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని లేఖ ఇచ్చారు. ప్రతిగా గవర్నర్ కూడా సిద్ద రామయ్యను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆమోదం తెలిపారు.

శనివారం మధ్యాహ్నం 12.30గంటలకు కంఠీరవ స్టేడియంలో సిద్ధరామయ్య, డికె శివకుమార్‌లు ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ కార్యక్రమానికి రాహుల్, సోనియా, ఖర్గేలతోపాటు ప్రియాంకలను కూడా ఆహ్వానించేందుకు ఢిల్లీకి ఇచ్చినట్లు తెలిపారు. ప్రచారంలో వారే మాకు మార్గనిర్దేశనం చేసారని, వ్యక్తిగతంగా తాను వారందరినీ ఆహ్వానించాలని నిర్ణయించినట్లు శివకుమార్ తెలిపారు. ఎంతమంది ఇతరపార్టీల నేతలు హాజరవుతారన్న అంశంపై వారు మాట్లాడుతూ మా వరకూ మేం పార్టీ కేంద్ర అధ్యక్షుడు, గాంధీ కుటుంబ సభ్యులను ఆహ్వానించేందుకు వచ్చామని, ఇతర ≫2

# రూ.40వేల కోట్ల భూ దోపిడీ

జగన్ ప్రభుత్వాన్ని ప్రజలే తొలగిస్తారు: చంద్రబాబు

జనసంద్రంగా మారిన అనకాపల్లి



శుక్రవారం అనకాపల్లి రోడ్‌షోలో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు

**అనకాపల్లి, మే 19, ప్రభాతవార్త :** ధన పిశాచి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని రానున్న రోజుల్లో గద్దె దించేరోజులు దగ్గర పడ్డాయి అన్నారు. ఇదేం ఖర్మ కార్యక్రమంలో బాగా శుక్రవారం అనకాపల్లిలో జరిగిన బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ విశాఖలో దసపల్లా భూములు మధురవాడ, భూములు దోచుకోవడంలో వైసీపీ వాళ్ళకి చెల్లింది. ప్రజల నుంచి భూములు దోచుకుంటూ వైసీపీ నాయకులు వ్యాపారాలు చేస్తున్నారని, రానున్న రోజుల్లో గద్దెదించే రోజులు దగ్గర పడ్డాయి అన్నారు. ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి భూములు దోచుకుంటూ వైసీపీ నాయకులు వా్యపారాలు చేస్తున్నారు. బాబాయ్ చంపిన వ్యక్తిని కాపాడడానికి జగన్ తహతహలాడు తున్నారని అన్నారు. విశాఖ అనేక కంపెనీలు తీసుకోస్తే తరిమేసే ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. విశాఖ మీద ప్రేమ కన్నా భూములు మీద ప్రేమ ఎక్కువ రుషికొండను కూడా గుండు చేసిన ఘనత జగన్‌కి దక్కిందని, అనకాపల్లి అనగానే బెల్లం గుర్తోస్తుంది రాష్ట్రంలోనే బెల్లం మంచి గిరాకీ ఉండేది నేడు చెరుకు రైతులు ఆవేదన పట్టించుకునే నాధుడు కరువు, రైతుల పైన విజిలెన్స్ కేసులు పెట్టడం వల్ల రైతులుఅనేకఇబ్బందులకు గురవుతున్నారు. ≫2

లారీని ఢీకొన్న కారు

## నలుగురు విద్యార్థులు మృతి

**హైదరాబాద్, మే 19 ప్రభాతవార్త:** అందరూ ఇంటర్మీడియట్ కుర్రోళ్లు..అందరి వయస్సు 20ఏళ్లలోపు..మొత్తం 12 మంది విద్యార్థులు. అందరూ ఉండేది కూకట్‌పల్లి, నిజాంపేట, బాచుపల్లిలోనే. హాలీడేస్‌లో ఎంజాయ్ చేయటం కోసం ఫ్రెండ్స్ అందరూ రిసార్ట్స్ వెళదాం అని ఫిక్స్ అయ్యారు. దీంతో 7 సీటర్ కారును తీసుకుని..అందులో 12 మంది ఎక్కారు. ప్రసాద్ అనే యువకుడు డ్రైవ్ చేస్తున్నాడు. అసలే కుర్రోడు..ఆపై ఫుల్ స్పీడ్‌లో వెళుతున్నాడు..కారు స్పీడ్ 100కీలో మీటర్లపై ఉండగా..ఓషెన్‌పార్క్ వైపు వెళ్తుండగా నార్సింగ్ వద్ద రోడ్డు ప్రమాదానికి గురయ్యారు.ఓ బస్సును ఓవర్ టేక్ ≫2

# పొత్తులపై అధిష్ఠానం నిర్ణయం

రాష్ట్రాభివృద్ధికి బిజెపి ఇతోధికసాయం: జివిఎల్




చిరుధాన్యాల స్టాల్‌ని ప్రారంభిస్తున్న సోము వీర్రాజు తదితరులు

**గన్నవరం(కృష్ణా), ఏప్రిల్19, ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం ఇతోధిక సాయం చేసిందని రాజ్యసభ సభ్యులు జివిఎల్. నరసింహారావు తెలిపారు. బిజెపి రాష్ట్రకార్యవర్గ సమావేశం రాష్ట్రఅధ్యక్షులు సోము వీర్రాజు అధ్యక్షతన శుక్రవారం గన్నవరంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన జివిఎల్ తదితరులు సమావేశంలోనూ అనంతరం మీడియాతో మాట్లాడారు. జివిఎల్ మాట్లాడుతూ మన రాష్ట్రానికి గత 9ఏళ్ళలో రూ.55వేల కోట్లు ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. రహదారుల నిర్మాణానికి ఇతర రాష్ట్రాల కంటే రెట్టింపు స్థాయిలో జాతీయ రహదారుల నిర్మాణం పూర్తి చేసినట్లు వివరించారు. మన రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులకు గతం కంటే మూడు రెట్లు ఎక్కువ నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. పట్టణపేదలకు గృహాల నిర్మాణం కోసం రూ.32.5వేలకోట్లు కేంద్రం ఇవ్వగా కేంద్రం ఇస్తున్న నిధులను స్టిక్కర్లు వేసుకుని ఈప్రభుత్వం తమ ఘనతగా చెప్పుకుంటుందని ఎద్దేవా చేసారు. స్టిక్కర్ ప్రభుత్వం ప్రజలను ఏవిధంగా మభ్యపెడుతుందో ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బిజెపి చేపట్టిన చార్జిషీట్ ≫2

వయోజన ఓటింగ్‌తో

## ప్రజాస్వామ్యం సక్సెస్

### ఎంపి విజయసాయి



**విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త:** 2023 జనవరి 1 నాటికి దేశంలో మొత్తం ఓటర్లు 94.50 కోట్లకు పైన ఉన్నారని, భారత ఎన్నికల సంఘం డేటామేస ప్రకారం కొత్త ఏడాది మొదటిరోజున ప్రచురించిన మొత్తం ఓటర్లసంఖ్య 94,50,25,694 ఈ సమాచారాన్ని నాటి న్యాయశాఖ మంత్రి కిరణ్‌రిజీజు రాజ్యసభకు ఫిబ్రవరి 2న ఓ లిఖిత జవాబులో తెలిపారు. రాజ్యాంగం ప్రకారం తొలిసాధారణ ఎన్నికలకు ముందు 1951లో మొత్తం నమోదైన ఓటర్లు 1కోట్ల 32 లక్షలని, ఐదేళ్ళ తర్వాత 1957 ఎన్నికల సమయానికి వారి సంఖ్య 19.37కోట్లకు పెరిగిందని కొద్ది నెలల క్రితం రాజకీయ పక్షాలకు రాసిన లేఖ ద్వారా ఎన్నికల కమిషన్ వివరించింది. ఇలా దేశంలో కేవలం నివాసం (పౌరసత్వం) .నిర్ణీత వయసుకు చేరుకోవడం అనే ప్రధానఅర్హతల ద్వారా ప్రజలకు ఓటు హక్కు కల్పించే విధానం ప్రవేశపెట్టడం వెనుక ఆసక్తికర నేపథ్యం ఉంది. ప్రజలను వర్గాలుగా విభజించి ఒక దాని తర్వాత ఒక తరగతి జనానికి ఓటుహక్కు ఇవ్వలేదు. స్వతంత్ర భారతదేశం. నిర్ణీత వయసు నిండిన 1947లో 21 ఏళ్ళ. 1989 నుంచి18) ప్రజలందరికి జాతి, మత, కుల లింగభేధం లేకుండా ఓటు హక్కుకల్పించిన దేశంగా ఇండియా ప్రపంచంలో సంచనలం సృష్టించింది. పాశ్చాత్య దేశాల్లో మొదట ఉన్నత వర్గాలకు తర్వాత కార్మికుల, స్త్రీలకు ఓటు హక్కు కల్పించారు. ఓటు కోసం శ్రామికులు, మహిళాలోకం అనేక దశాబ్దాలుపోరాటం చేయాల్సి వచ్చింది. కాని ఇండియాకు స్వాతంత్ర్యం ప్రసగించడానికి ముందు ఏర్పాటైన రాజ్యాంగ పరిషత్తులో ≫2

20-05Pg2exHMNWJQE:Layout 1 5/20/23 12:55 AM Page 1





వలంటీర్లకు వందనం కార్యక్రమం వేదికపై అవార్డులందుకున్న వలంటీర్లతో సీఎం జగన్

# ఘనంగా 'వలంటీర్లకు వందన'

>> 10 మంది నొప్పున టాప్ ర్యాంకు సాధించిన 4,220 మందికి అందిస్తారు.వారికి రూ.20వేల నగదు పురస్కారాలను అందజేస్తారు. బ్యాడ్జ్,మెడల్,శాలువా ఇస్తారు.సేవా మిత్ర కింద ఏడాది పాటు ఎటువంటి ఫిర్యాదు లేకుండా పనిచేసిన 2,28,62మంది వాలంటీర్లకు బ్యాడ్జ్,మెడల్,శాలువాతో పాటు రూ.10వేలు నగదు అందజేస్తారు.శుక్రవారం విజయవాడ ఏ-ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో "వాలంటీర్లకు వందనం" పేరిట నిర్వహించిన కార్యక్రమంలో బటన్ నొక్కి ఈ పురస్కారాల ప్రధానాన్ని సీఎం వైఎస్ జగన్ లాంఛనంగా ప్రారంభించారు.వాలంటీర్లకు నేడు అందిస్తున్న నగదు పురస్కారాల మొత్తానికి సంబంధించి భారీ నకలు చెక్కును ఆవిష్కరించారు.సానికొండ సంధ్యారాణి(సేవా వజ్ర),గుడే సంధ్యారాణి(సేవారత్న), కాకునూరి వరలక్ష్మి(సేవామిత్ర),పెన్మెట్స విజయకుమార్(సేవా వజ్ర),షేక్ గుల్నాజ్‌బేగం(సేవారత్న),బయ్యారపు జ్యోతి(సేవా వజ్ర),జెస్సీ కాపుల(సేవారత్న),మల్లవరపు వెంకట కృష్ణారావు(సేవా వజ్ర), రాజపు మాధవి(సేవారత్న), రాజ గోపాల స్వామి అజ్మీరా(సేవా వజ్ర), పున్నయ్య కోలా(సేవారత్న), నాగలక్ష్మి నల్లగట్ల(సేవా వజ్ర), నిమ్మల నాగేశ్వరరావు(సేవారత్న),కొమ్మినేని సందీప్( సేవా వజ్ర),అరుణా దేరంగుల(సేవారత్న) అవార్డులను సీఎం జగన్ స్వయంగా వేదికపై అందించారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ జగనన్న వాలంటీర్లు సైన్యమైతే, విపక్షనేత చంద్రబాబుకు కడుపు మంటన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు నిస్వార్థంగా సైనికుల మాదిరిగా అందిస్తున్న వాలంటీర్ల సేవలు తాను మరువలేనన్నారు. గతంలో జన్మభూమి కమిటీల అరాచకాలు,వివక్ష,లంచాల ద్వారానే పథకాలు అమలయ్యే వన్నారు.ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో ప్రజలు మరువలేదన్నారు.గ్రామ సచివాలయ వాలంటీర్ వ్యవస్థ తులసి మొక్కలాంటిదన్నారు. పేదల ప్రభుత్వంపై అసత్య ప్రచారాలను కొన్ని మీడియాల్లో,సామాజిక మాధ్యమాల్లో చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం చేసిన మంచిని గురించి ప్రతి గడపకు వెళ్లి చెప్పే వాలంటీర్లు మనకి అండగా ఉన్నారన్నారు. ఈ వ్యవస్థకు అడ్డంకులు కలిగించాలని విపక్షనేత చంద్రబాబు ప్రయత్నించారు.న్యాయవ్యవస్థను ఆశ్రయించి భంగపడ్డారన్నారు. 10జెలుసిన మాత్రలు వేసుకున్నా చంద్రబాబుకు ఈ కడుపు మంట తగ్గదన్నారు.టీడీపీ అధికారంలోకి వస్తే తమ వారిని జన్మభూమిలో తెస్తామని చంద్రబాబు అంటున్నారన్నారు.జగనన్న వాలంటీర్లు ఒక సైన్యమని ఆయన తన ప్రసంగంలో పలు పర్యాయాలు ప్రస్తావించారు. ఈ సైన్యం గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. నవరత్నాల ఫిలాసఫీ వల్లే మనం పేదలందరికి సంక్షేమాన్ని అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమాలు విస్తృతంగా ప్రజల దగ్గరకు చేరేందుకు వాలంటీర్లు ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు.ప్రభుత్వం అందించే కార్యక్రమాలను వివరించే మోటివేటర్లుగా ఉండాలన్నారు.ఈ సభలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు,పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్,చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ(ఆమె)లు మాట్లాడుతూ సీఎం జగన్ ఒక ప్రత్యేక దృష్టికోణంతో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలన్నీ మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు.దేశ చరిత్రలోనే వాలంటీర్ వ్యవస్థ అపూర్వ ప్రయోగమన్నారు.సంక్షేమ పథకాలు లబ్దిదారుల ఇంటికి నేరుగా చేరుతున్నాయన్నారు.వాలెంటరీలు ఉప్పాల నరేష్,హేమ తదితరులు సభలో సీఎం జగన్‌ను ప్రశంసిస్తూ మాట్లాడారు.సభా కార్యక్రమం ప్రారంభంలో వేదికపై ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి సీఎం జగన్ నివాళులర్పించారు.జ్యోతి ప్రజ్వలనతో సభను ప్రారంభించారు.మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు,ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను,శాసనసభ్యులు మల్లాది విష్ణు,కొక్కిలగడ్డ రక్షణనిధి,వసంత కృష్ణ ప్రసాద్, ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్,మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రమాణం నేడే

>> అంశాలను ఎఐసిసి చూసుకుంటుందన్నారు. ఎన్నికల ప్రచారంలో రాహుల్, ప్రియాంక గాంధీలు కర్ణాటక ప్రజలకు ఇచ్చిన హామీల అమలును కేబినెట్ మొదటి సమావేశంలోనే ఆమోదిస్తామని చెప్పారు. ఎలాంటి అపోహలకు తావులేని విధంగా అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉండేవిధంగానే కేబినెట్‌కూర్పు ఉంటుందని, మొత్తం మీడియాకు వివరిస్తామని డికెఎస్ తెలిపారు. అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఉంటుందని, అన్ని వర్గాలకు కూడా సమతూకం ఉంటుందని, కొత్తపాతతరం ఎమ్మెల్యేలకు కూడా అందరికీ అవకాశం లేదన్నారు. కర్ణాటక మంత్రివర్గ సభ్యుల సంఖ్య 34 వరకూ ఏర్పాటుచేసుకోవచ్చు. అయితే మంత్రివర్గంలో బెర్త్‌లకోసం ఆశావహుల సంఖ్య అంతకు రెట్టింపు సంఖ్యలో ఉంది. అనేకమంది జాతీయ పార్టీల నాయకులను కూడా ఆహ్వానించామని, వారంతా కూడా వస్తామని హామీ ఇచ్చారన్నారు. బిజెపి, జెడిఎస్ నాయకులను కూడా ఆహ్వానించినట్లు శివకుమార్ తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్; మహిళలకు 2000రూపాయలు, పదికిలోల బియ్యం, ప్రతి నిరుద్యోగ పట్టభద్రుడికి మూడువేల రూపాయల భృతి, డిప్లొమా హోల్డర్లు 18నుంచి 25 ఏళ్ల లోపువారికి యువనిధికింద 1500 రూపాయలు, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటివాటిని పాలన పగ్గాలుచేపట్టిన తొలిరోజునుండే అమలుచేస్తామని సిఎం, డిప్యూటీ సిఎం నాయకులు తెలిపారు. కాగా ప్రమాణస్వీకారానికి తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ హాజరవుతారు. అలాగే ఇతర భావసారూప్యత కలిగిన ఎంపిఏ కూటమి నేతలు కూడా హాజరుకానున్నట్లు తెలిపారు.పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ కార్యక్రమానికి హాజరుకావడం లేదు. ఆమెస్థానంలో ఆమె ప్రతినిధిని ప్రమాణ స్వీకారోత్సవానికి పంపించనున్నట్లు టిఎంసి ప్రకటించింది.

# పొత్తులపై అధిష్ఠానం నిర్ణయం

>> కార్యక్రమం ద్వారా వైసిపి వైఫల్యాలను ప్రజల ముందు ఉంచటంతోపాటు తాము అనుకున్న లక్ష్యం చేరుకున్నామని, ఈగలక్ష్యాన్ని వారికి సూటిగా తగులుతున్నాయని పేర్కొన్నారు. ఈనెల 26 వరకే ప్రధానిగా మోదీ పాలన 9ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా మోదీ పాలనలో దేశంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకు ఈనెల 29వతేదీ నుండి దేశవ్యాప్తంగా భారీ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జివిఎల్ తెలిపారు. మాజీకేంద్రమంత్రి పురందేశ్వరి మాట్లాడుతూ శుక్రవారం అవినాష్‌రెడ్డి అనుచరులు హైదరాబాద్‌లో మీడియాపై చేసిన దాడులను బిజెపి తరుపున తీవ్రంగా ఖండించారు. గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లు అవినాష్‌రెడ్డి ప్రవర్తిస్తున్నారని ఇటువంటి ఘటనలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎన్నికల పొత్తు గురించి ఎన్నికల సమయంలో అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం తమ దృష్టంతా బిజెపిని బలోపేతం చేసే అంశంపైనే కేంద్రీకృతం చేసామన్నారు. బిజెపి అధికార ప్రతినిధి భానుప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన రాజశ్యామల యాగం ఎవరికోసం చేశారని ప్రశ్నించారు. సియం కుటుంబం బాగుండాలని దేవాదాయశాఖ డబ్బులతో యాగాలు చేస్తారా అని మండిపడ్డారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం భక్తుల సొమ్మును వినియోగించటం దారుణమని ఇంతకు ముందెన్నడూ ఇటువంటి ఘటన చూడలేదని విస్మయం వ్యక్తం చేశారు. ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ వివేకానందరెడ్డి హత్య గురించి జగన్‌మోహనరెడ్డి, భారతి, అవినాష్‌రెడ్డిలకు ముందేతెలుసని ఆరోపించారు. ఈరోజు సీబీఐ విచారణకు హాజరు కావాల్సిన అవినాష్‌రెడ్డి తల్లి అనారోగ్యం అంటూ కొత్తడ్రామాకు తెరతీసారని విమర్శించారు. వివేకా కేసులో దోషులకు దండన తప్పదని హెచ్చరించారు. అంతకు ముందు సమావేశం హాలు వద్ద చిరుధాన్యాల విక్రయ కేంద్రాన్ని బిజెపి రాష్ట్రఅధ్యక్షులు సోము వీర్రాజు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నాయకులు మాధవ్, శరణాల మాలతీరాణి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హిరోషిమా నగరంలో ప్రధాని మోదీకి ప్రవాస భారతీయులు స్వాగతం పలుకు తున్న దృశ్యం

# రూ.40వేల కోట్ల భూ దోపిడీ

>> టీడీపీ అధికారంలోకి వస్తే బెల్లం మార్కెట్ను అభివృద్ధి పరుస్తాను టిడిపి అధికారం ఉంటే సృజల స్రవంతి పూర్తయ్యిందని వాటర్ సమస్య లేకుంటాం ఉండేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవన్నారు. బాబు వస్తే ఉద్యోగాలు వస్తాయనిబాబు యువతకు పిలిపించారు. టీడీపీ అధికారం వచ్చిన వెంటనే ఇంటింటికి కోళాయి ఏర్పాటు చేస్తామని అమ్మ ఒడి బూటకం బాబు బుద్ది మాత్రం ఉంది టీడీపీ అధికారం ఉన్నప్పుడు పల్లెలు అందంగా ఉండేవని నేడు అధ్వనంగా తయారయ్యాను రూ పంచాయితీరాజ్ వ్యవస్థని నాశనం చేశారని ధ్వజమెత్తారుజగన్‌కి విలాసమైన ఇల్లులు పేదలకు మాత్రం సెంటు భూమి ఇవ్వలేకపోతున్న జగన్‌రెడ్డి పేదలకు మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. పేదవాళ్ళకి దమ్ముంటే మూడు సెంట్లు భూబమి ఇవ్వాలని సవాలు ఇస్తారు. గంజాయి క్యారఫ్ అండగా విశాఖ ఉందని ఆరోపించారు. అమరావతి రాజధానిగా అభివృద్ధి పరుస్తూ విశాఖ కూడా అభివృద్ధిపరుస్తున్నారు. అనకాపల్లిలో అభివృద్ధి శూన్యం అనకాపల్లి అసుపత్రి నాశనం చేశారు. విసన్నపేట భూములు దోచుకోవడంలో కొడిగుడ్డ మంత్రి సమాధానం చెప్పాలన్నారు. అనకాపల్లి పీలగోవిందరావు ఎమ్మెల్యేగా ఉండే టైంలో అభివృద్ధి చేశారని అన్నారు

**మంత్రి అమర్‌పై విరుచుకుపడ్డా చంద్రబాబు:** అనకాపల్లి రోడ్డు వేయ్యలేని కొడిగుడ్డు మంత్రి నన్ను పవన్ కళ్యాణ్ తిట్టడానికి మాత్రం సమయం ఉంటుంది. మంత్రి హయాంలో రోడ్లు భూములు దోచకున్నారని మంత్రి ఒక ఇండస్ట్రీ ఓపెన్ చేసిన సందర్భాలు లేవు ఇంత సభను సక్సెస్‌చేసిన టిడిపీ శ్రేణులకు పీలా గోవిందరావు, నాగజగదీష్‌కు చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత, చింతకాయల అయ్యన్నపాత్రుడు మాజీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, మల్ల సరేందర్అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు

>> పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. విభిన్న రకాల పంటలను సాగుచేయడానికి పలువురు రైతులు మొగ్గు చూపుతున్నందున వారి ఆసక్తి మేరకు ఇండెంట్ తీసుకుని విత్తనాలను సరఫరా చేయాలని అధికారులను కోరారు. పెండింగ్‌లో ఉన్న ఆర్‌బికెల బిల్లులను త్వరగా ప్రభుత్వం నుంచి వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వ్యవసాయ, మత్స్యశాఖ రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ మాదాసి వెంకయ్య, జిల్లా వ్యవసాయా ధికారి శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బేబీరాణి, పిడిలు అన్నపూర్ణ, బాబూరావు, రవీంద్ర బాబు తదితర జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

# వయోజన ఓటింగ్‌తో ప్రజాస్వామ్యం సక్సెస్

>> 1947 ఏప్రిల్ మాసంలోనే వయోజన ఓటింగ్ పద్ధతిపై సభ్యుల మధ్య ఓ అంగీకారం కుదిరింది. రాజ్యాంగ సభ సభ్యుల మధ్య ఈ ఒప్పందం కుదరడానికి రెండు దశాబ్దాల ముందే వయోజన ఓటింగ్ పద్ధతిప్రవేశపెట్టాలనే ప్రతిపాదనను పండిత నెహ్రూ చేసారు.1923 నెహ్రూ నివేదికతో వయోజన ఓటింగ్‌కు జాతీయోద్యమ కాలంలో హామీ: నిర్ణీత వయసు నిండిన భారత పౌరులందరికి ఎలాంటి వివక్ష లేకుండా ఓటు హక్కు ఇచ్చే వయోజన ఓటింగ్ ప్రక్రియ అమలులోకి తీసుకొస్తామని జాతీయోదమ సమయంలో భారతీయులకు స్వాతంత్ర్య పోరాటం నడిపిన నేతలు హామీ ఇచ్చారు. 1928 లో భారత జాతీయ కాంగ్రెస్ నియమించిన జవహర్‌లాల్ నెహ్రూ కమిటీ-వయోజన ఓటింగ్ పద్ధతి అమలుచేయాలని సిఫార్సు చేసింది. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత దేశంలో వలసపాలనకు వ్యతిరేకంగా ఉదృతమైన జాతీయ పోరాటంలో ఈమేరకు జనం కూడా డిమాండ్ చేశారు. నాటి బ్రిటిష్ పాలకులు పరిమిత అధికారాలతో ఏర్పాటుచేసిన కేంద్ర, రాష్ట్రాల చట్టసభల ఎన్నికలకోసం ఓటర్ల నమోదు కార్యక్రమం ఆరంభించినప్పుడుకనీ విద్యార్హతలు, ఆస్తి,ప్రభుత్వానికి పన్ను చెల్లించే ఉన్నత వర్గాలకే ఓటు హక్కు కల్పించారు.

1935 భారత ప్రభుత్వ చట్టం అమలులోకి వచ్చాక ఈ కారణాల వల్ల దేశంలో మొద్తం ఓటర్లసంఖ్య మూడు కోట్లకు కాస్త ఎక్కువ.అటే నాటివయోజన జనాభాలో (21 ఏళ్ళు నిండినవారు) ఇది కేవలం ఐదో వంతు మాత్రమే. 1935 భారత ప్రభుత్వ చట్టం అమలులోకి తెచ్చే క్రమంలో ఓటు హక్కును ఎక్కువ వర్గాలకు విస్తరించాలనే విషయంపై నాటి బ్రిటిష్ ప్రభుత్వ అధికారులకు, చట్టసభల సభ్యులకు మధ్య పలు రకాల సంప్రదింపులు జరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో అత్యధిక పౌరులకు ఓటు హక్కు ప్రసాదించే వయోజన ఓటింగ్ ప్రక్రియ ఆచరణసాధ్యంకాదని అధికారులు వాదిం చారు. పాలనాపరంగా కూడా ఈ ప్రతిపాదన అభివర్ణించారు. 1947-50 మధ్య స్వతంత్ర్య భారతంలో వయోజన ఓటింగ్ అమలు చేయాలని నిర్ణయించి దాన్ని భారత నూతన రాజ్యాంగంలో చేర్చారు.అలా ప్రపంచంలో ఏ దేశంలోను జరగని గొప్ప ప్రయోగం 1951-52 ఎని ్నకల్లో చేసి భారతదేశం గొప్ప విజయం సాధించింది. రాజకీయ చైతన్యానినికి గొప్పచదువులు, ఆస్తులు అవసరం లేదని, సహజసిద్ధమైన వివేకం ఉంటే చాలని, అదే రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యంను సక్రమ మార్గంలో నడిపిస్తుందని భారత ప్రజానీకం నిరూపించారు. సువిశాల భారతదేశంలో ఓటర్లనమోదు భాధ్యత తొలిభారత చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు 1950 మార్చిలో అప్పగించడానికి ముందు ఓటర్ల నమోదు ప్రక్రియ 1947సెప్టెంబర్‌లో ఆరంభమయ్యింది. ప్రపంచంలో అత్యధిక ఓటర్లు ఉన్న అతిపెద్దప్రజాస్వామ్య దేశంలో ఇండియా పేరు సంపాదించడానికి, చలనశీల ప్రజాతంత్ర వ్యవస్థకు పునాదులు బలోపేతం కావడానికి ఈ వయోజన ఓటింగ్ ఎంతగానో ఉపకరిస్తుందని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తెలిపారు.

# టీచర్ల వేతనాలు పెంపు

>> రూ.14,600లు ఉండగా దీన్నికుడా రూ.19,350కి పెంచడం జరిగిందన్నారు. వ్యాయమ ఉపాధ్యాయుల(పీఇటీ) వేతనం రూ.10, 900లు ఉండగా దీన్ని 16,350లకు పెంచినట్లు తెలిపారు.హెల్త్ సూపర్‌వైజర్,స్టాఫ్‌నర్సుల వేతనం రూ.12,900లు ఉండగా దానిని 19.350కి పెంచామన్నారు.ఈ పెంపుదలత 1791 మంది పార్ట్‌టైమ్ టీచర్లతో పాటూ ఇతర సిబ్బందికి ప్రయో జనం జరిగిందని మంత్రి వివరించారు.

| SINGAM KUIL ORANGE FRIDAY DrawDate on:19/05/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:187 | DAY - KUIL SERIES Dr No:187 |
| 1st Prize Rs.100000/- 635979 | 1st Prize Rs.100000/- 826367 |
| 2nd Prize Rs.7000/- 87567 | 2nd Prize Rs.7000/- 04292 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 46296 58174 59020 61192 64701 | 01827 12223 21425 33364 50930 |
| 66143 66240 66279 67961 88677 | 53031 69070 69512 74870 90060 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1144 1221 1366 1709 1956 2197 3315 | 0244 1493 2144 2801 3946 4110 5792 |
| 4085 4720 7661 | 8039 9250 9687 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2318 2482 3122 4623 5930 6135 6734 | 1136 1652 1743 3123 6087 6462 6796 |
| 6999 8254 8928 | 7422 8796 9259 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0133 1302 2591 4133 5833 7080 9402 | 0062 1261 2140 3163 5743 7394 9019 |
| 0138 1304 2711 4217 5908 7081 9452 | 0158 1309 2198 3208 5830 7433 9083 |
| 0215 1308 2763 4324 5997 7109 9527 | 0235 1367 2229 3324 5836 7461 9235 |
| 0257 1388 2840 4398 6137 7199 9700 | 0303 1414 2255 3849 5837 7533 9452 |
| 0345 1410 2920 4612 6163 7460 9789 | 0336 1431 2312 4179 5884 7595 9467 |
| 0415 1471 3142 4862 6247 7599 9803 | 0493 1551 2323 4207 6210 7601 9594 |
| 0439 1525 3381 4883 6290 7743 9816 | 0549 1761 2336 4314 6416 7842 9634 |
| 0515 1671 3416 5003 6299 7744 9894 | 0558 1804 2359 4387 6640 8104 9797 |
| 0573 1701 3439 5012 6339 7756 9912 | 0640 1821 2419 4390 6651 8311 9906 |
| 0575 1727 3483 5048 6446 7791 9941 | 0680 1841 2452 4510 6837 8536 9951 |
| 0659 1904 3672 5080 6551 7851 | 0762 1877 2459 4717 6937 8696 |
| 0789 2029 3866 5119 6907 8277 | 0785 1889 2777 4823 6967 8701 |
| 0806 2070 3949 5481 6959 8297 | 0786 1992 2946 5596 7022 8714 |
| 0946 2443 4034 5593 7000 8301 | 1088 2079 2952 5658 7046 8921 |
| 1083 2532 4128 5664 7060 9118 | 1208 2131 3083 5663 7162 8985 |

| ROSA DEAR GOLD FRIDAY DrawDate on:19/05/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:187 | DAY - DEAR SERIES Dr No:187 |
| 1st Prize Rs.100000/- 992183 | 1st Prize Rs.100000/- 582457 |
| 2nd Prize Rs.7000/- 56530 | 2nd Prize Rs.7000/- 41211 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01090 05172 06270 12552 30490 | 03440 07410 31952 39186 47062 |
| 37953 50202 74921 82794 86401 | 57990 66622 69865 81808 91580 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0133 0524 0873 3559 5501 5807 6210 | 0810 0973 1591 2483 3228 4054 4707 |
| 6480 7484 9322 | 5102 7338 8549 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0149 1656 2569 2772 3390 5137 5330 | 1077 1537 2247 4808 5313 5588 8721 |
| 8525 9530 9627 | 8954 9369 9833 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0084 1637 2955 3925 5524 7513 9145 | 0026 2206 4006 4934 6942 8107 9201 |
| 0094 1687 2966 3942 5694 7581 9158 | 0072 2425 4070 5371 7070 8338 9213 |
| 0297 1727 2970 4031 5723 8001 9164 | 0153 2581 4071 5394 7078 8466 9214 |
| 0419 1802 2973 4064 5789 8076 9170 | 0226 2619 4082 5439 7135 8495 9308 |
| 0446 1850 3025 4101 5830 8181 9347 | 0306 2760 4173 5664 7157 8529 9484 |
| 0476 2075 3108 4269 5969 8240 9512 | 0337 2933 4295 5679 7487 8537 9570 |
| 0531 2133 3150 4272 6229 8325 9647 | 0351 3086 4314 5883 7500 8653 9583 |
| 0572 2196 3255 4304 6653 8432 9680 | 0598 3387 4400 5964 7515 8662 9628 |
| 0593 2400 3273 4395 6686 8444 9734 | 0690 3463 4421 6255 7543 8849 9690 |
| 0645 2403 3527 4483 6774 8447 9744 | 1005 3497 4519 6343 7599 8900 9705 |
| 0671 2607 3534 4534 6952 8558 | 1124 3527 4581 6366 7606 8912 |
| 0849 2619 3628 4548 7121 8649 | 1136 3529 4598 6399 7641 8985 |
| 1273 2712 3709 4603 7196 8788 | 1574 3676 4686 6408 7706 9076 |
| 1439 2785 3802 4786 7267 8821 | 1761 3708 4769 6473 7737 9087 |
| 1578 2921 3822 5056 7507 9032 | 2042 3996 4864 6618 8005 9092 |

| THANGAM VAIRAM CHARM FRIDAY DrawDate on:19/05/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:187 | DAY - VAIRAM SERIES Dr No:46 |
| 1st Prize Rs.100000/- 174712 | 1st Prize Rs.50000/- 422246 |
| 2nd Prize Rs.7000/- 48978 | 2nd Prize Rs.7000/- 33145 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15322 27030 37833 40904 43226 | 05224 08859 41295 42051 42790 |
| 70837 72021 92706 93726 99137 | 45353 52108 71881 80537 96093 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0467 1048 4086 4404 5773 6669 6840 | 0064 0708 0918 2281 2472 3224 4519 |
| 7260 7263 8759 | 5401 6190 8946 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1145 1659 1944 2247 2724 3565 5789 | 4548 4618 4862 5385 5612 6184 6534 |
| 5953 9101 9895 | 6945 7131 8629 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0174 2761 4009 4762 5900 7088 9110 | 0083 1318 2825 4124 6014 7398 9506 |
| 0197 2774 4016 4866 5967 7114 9457 | 0184 1658 3052 4144 6176 7811 9615 |
| 0200 2931 4034 4899 6012 7370 9600 | 0324 1762 3132 4321 6420 7895 9620 |
| 0379 3053 4045 4901 6031 7384 9612 | 0330 1858 3138 4576 6456 8016 9646 |
| 0539 3135 4121 5045 6121 7395 9656 | 0477 1936 3208 4668 6708 8046 9673 |
| 0787 3208 4206 5049 6349 7612 9715 | 0641 2048 3510 4848 6709 8230 9747 |
| 0889 3270 4217 5152 6371 7839 9742 | 0834 2190 3606 5007 6730 8324 9812 |
| 0966 3459 4248 5205 6489 7880 9763 | 0890 2386 3645 5171 6750 8675 9877 |
| 1022 3474 4255 5414 6541 8066 9970 | 0907 2578 3654 5192 6761 8821 9892 |
| 1155 3638 4300 5417 6720 8169 9988 | 0976 2582 3674 5223 6792 8970 9941 |
| 1188 3717 4333 5447 6726 8389 | 0985 2621 3735 5335 6964 9062 |
| 1239 3777 4490 5452 6729 8646 | 1145 2630 3774 5416 7258 9142 |
| 1491 3880 4513 5536 6736 8746 | 1163 2739 3947 5527 7262 9285 |
| 2200 3913 4632 5539 6884 8812 | 1222 2787 4027 5859 7286 9344 |
| 2306 3918 4759 5731 7008 8869 | 1287 2797 4036 6010 7372 9371 |

| NALLANERAM MANI CHARM FRIDAY DrawDate on:19/05/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:187 | DAY - MANI SERIES Dr No:46 |
| 1st Prize Rs.50000/- 162947 | 1st Prize Rs.50000/- 652832 |
| 2nd Prize Rs.7000/- 98896 | 2nd Prize Rs.7000/- 36697 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 23581 31265 38769 52764 53949 | 10783 15141 24088 31705 66735 |
| 56495 74948 96010 96746 99588 | 74206 78612 84157 86052 93563 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1244 2736 3223 5908 6201 6308 6648 | 3703 4347 5054 5410 5817 6454 6678 |
| 9059 9425 9737 | 6720 7996 9237 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0147 0526 3308 3566 4409 5433 6328 | 0705 1285 3318 3935 4327 7603 7615 |
| 7260 8518 9612 | 8012 9118 9620 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0021 1788 2771 4420 6008 8068 9286 | 0041 1565 3778 5044 5843 7256 8909 |
| 0055 1903 2796 4438 6057 8208 9549 | 0099 1621 3982 5065 5871 7283 8986 |
| 0354 1956 2918 4447 6112 8241 9594 | 0106 1623 4057 5172 5873 7433 9080 |
| 0533 2018 2954 4506 6174 8286 9621 | 0320 1706 4220 5272 5915 7452 9088 |
| 0695 2176 3087 4573 6222 8315 9660 | 0372 2012 4262 5301 6054 7743 9303 |
| 0733 2268 3106 4630 6253 8338 9688 | 0380 2018 4316 5313 6276 7820 9530 |
| 0743 2290 3172 4738 6444 8430 9822 | 0790 2561 4339 5371 6623 7882 9598 |
| 0765 2451 3180 4861 6640 8458 9838 | 0838 2564 4450 5464 6672 8110 9654 |
| 0972 2502 3262 5175 6660 8526 9858 | 0843 2574 4485 5499 6677 8216 9732 |
| 0990 2583 3349 5179 6842 8548 9901 | 1055 2771 4651 5552 6748 8245 9740 |
| 1042 2642 3524 5214 6933 8706 | 1130 2818 4687 5570 7041 8313 |
| 1115 2651 3945 5233 7421 8709 | 1177 2970 4771 5637 7042 8567 |
| 1198 2711 4249 5429 7439 8757 | 1260 3023 4841 5661 7148 8682 |
| 1310 2724 4259 5801 7561 8893 | 1455 3106 5018 5711 7149 8695 |
| 1573 2758 4398 5815 7760 9269 | 1467 3755 5023 5803 7233 8816 |

| KUMARAN VISHNU STORM FRIDAY DrawDate on:19/05/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:187 | DAY - VISHNU SERIES Dr No:187 |
| 1st Prize Rs.50000/- 172547 | 1st Prize Rs.50000/- 536741 |
| 2nd Prize Rs.7000/- 28114 | 2nd Prize Rs.7000/- 52471 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16957 19093 23659 23668 44701 | 30053 39965 46028 49216 59338 |
| 44962 46935 88026 88335 92942 | 65536 70056 82865 83949 99758 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0597 1282 2551 3252 3339 5161 6709 | 0814 0990 1679 1897 5115 7249 7395 |
| 7824 8187 8487 | 7789 8991 9750 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0573 1096 1605 2073 2415 3606 6662 | 0142 0776 3169 7208 7818 8384 8692 |
| 6749 7055 9871 | 8908 9646 9980 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0086 2029 3820 5681 6941 7784 9205 | 0005 1231 3162 4885 6177 7598 8995 |
| 0359 2174 3834 5718 6944 7891 9298 | 0127 1316 3310 4914 6233 7688 9045 |
| 0899 2197 3944 5734 7017 7960 9416 | 0181 1407 3442 4987 6487 7743 9202 |
| 0950 2498 4100 5761 7027 8302 9445 | 0427 1479 3672 5065 6592 7797 9219 |
| 1069 2538 4291 5836 7145 8554 9469 | 0443 1539 3745 5099 6889 8083 9280 |
| 1129 2636 4578 5865 7211 8560 9557 | 0482 1754 3767 5136 6901 8091 9502 |
| 1212 2740 4651 5971 7244 8602 9619 | 0538 2051 3783 5149 7013 8387 9503 |
| 1396 2795 4743 6308 7248 8674 9757 | 0548 2153 4186 5287 7059 8587 9608 |
| 1555 2878 4798 6334 7313 8679 9918 | 0756 2237 4227 5352 7109 8625 9885 |
| 1648 2947 4852 6667 7440 8720 9962 | 0853 2261 4287 5520 7156 8661 9896 |
| 1685 2977 4858 6678 7444 8771 | 0938 2375 4388 5533 7176 8737 |
| 1755 3334 5219 6740 7486 8813 | 0974 2685 4423 5654 7337 8905 |
| 1858 3601 5227 6793 7697 8926 | 0976 2938 4451 5838 7424 8928 |
| 1973 3743 5297 6797 7707 9100 | 1073 3002 4465 6076 7442 8980 |
| 1999 3787 5568 6927 7721 9164 | 1121 3055 4565 6093 7523 8989 |

| SWARNALAXMI LION DIAMOND FRIDAY DrawDate on:19/05/23 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:187 | DAY - LION SERIES Dr No:46 |
| 1st Prize Rs.50000/- 564719 | 1st Prize Rs.50000/- 952447 |
| 2nd Prize Rs.7000/- 75706 | 2nd Prize Rs.7000/- 63215 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18510 29122 31829 42731 53339 | 17803 28300 39512 41795 52795 |
| 64541 75423 86568 97141 97313 | 63603 74187 74962 85659 96116 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1963 4134 4333 4631 6081 6390 6619 | 0588 2648 3777 3912 4396 4622 4675 |
| 6673 7985 9539 | 5100 6089 9349 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1346 1366 2606 2890 5547 6282 6417 | 3755 5755 6603 7232 7923 8422 8657 |
| 9009 9238 9302 | 9251 9521 9608 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0100 1695 2852 4471 5587 7554 9126 | 0281 2240 3308 5236 6660 7368 8799 |
| 0116 1891 3090 4574 6158 7620 9245 | 0290 2284 3319 5392 6678 7403 8844 |
| 0241 1953 3242 4651 6271 7833 9419 | 0393 2286 3439 5432 6787 7421 8933 |
| 0456 1955 3472 4757 6339 7980 9424 | 0616 2395 3460 5615 6800 7432 8970 |
| 0457 2095 3568 4795 6389 7996 9430 | 1183 2443 3463 5724 6857 7624 8992 |
| 0579 2258 3617 4804 6446 8201 9509 | 1203 2758 3855 5936 6949 7652 9084 |
| 0683 2331 3639 5080 6549 8217 9696 | 1294 2783 4150 5946 7001 7784 9538 |
| 0735 2505 3709 5126 6614 8243 9701 | 1402 2788 4204 5999 7008 7944 9783 |
| 0875 2525 3898 5137 7027 8408 9772 | 1507 2794 4211 6114 7019 7997 9852 |
| 0888 2559 4037 5139 7042 8529 9946 | 1564 2799 4609 6158 7050 8227 9993 |
| 0993 2596 4098 5246 7052 8535 | 1865 2801 4674 6169 7061 8295 |
| 1216 2645 4191 5392 7122 8562 | 2044 2803 4941 6183 7173 8315 |
| 1290 2647 4213 5411 7236 8758 | 2147 3055 5019 6256 7204 8348 |
| 1502 2769 4322 5490 7329 8971 | 2151 3126 5047 6351 7248 8397 |
| 1626 2845 4443 5571 7506 9003 | 2187 3209 5125 6579 7316 8438 |

# లారీని ఢీకొన్న కారు: నలుగురు విద్యార్థులు మృతి

>> చేయడానికి ప్రయత్నించి..రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. కారు రైట్ సైడ్..అతి వేగంతో లారీ వెనుక భాగాన్ని ఢీకొనటంతో..రైట్ సైడ్ కూర్చున్న నాలుగురు విద్యార్థులు చనిపోయారు. ప్రమాదం జరిగిన వెంటనే కారులోని ఎయిర్ బెలూన్స్ ఓపెన్ అయినా ఫలితం లేకుండా పోయింది. కారు నుజ్జునుజ్జు అయ్యింది.యాక్సిడెంట్ జరిగిన వెంటనే కారులోనే హర్షిత, అంకిత అనే సొంత అక్కా చెల్లెళ్లు చనిపోయారు. అదే ప్రమాదంలో నితిన్,అమృత్ అనే ఇద్దరు విద్యార్థులు సైతం చనిపోయారు. మిగతా వాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడ్డవారికి మెహిదీపట్నం ప్రీమియర్ హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ అందిస్తున్నారు. డ్రైవింగ్ చేస్తున్న ప్రసాద్ కూడా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి తరలించారు.

# 'ఉగ్ర' చర్యలు ఆపితేనే పాక్‌తో చర్చలు

>> న్నారు. భారత్ ఇప్పటికే పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంపై అనేకపర్యాయాలు అంతర్జాతీయ వేదికలపైనా ప్రస్తావించామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చర్చలకు తగిన వాతావరణం ఏర్పాటుచేయాల్సి ఉంటుందని, ఉగ్రవాదం, ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం వంటి వాటిని ముందు కట్టిపెట్టాల్సి ఉంటుందన్నారు. ఉగ్రవాదం, చర్చలు ఒకే దారిలో నడవలేవని చెప్పారు. నిక్కీ ఏసియా ప్రతినిధితో మాట్లాడుతూ మోడీ చైనా సంబంధాలపైనా పలు సమాధానాలిచ్చారు. దక్షిణాది ప్రపంచం వాణిని వినిపించేందుకు భారత్ ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని, అందుకు తగిన వాతావరణం కూడా ఏర్పాటుకు కృషిచేస్తుందన్నారు. భారత సార్వభౌమత్వం పరిరక్షణకు ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోమని మోడీ స్పష్టంచేసారు. చైనాతో శాంతి సామరస్య వాతావరణం నెలకొనేందుకు సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం ఎంతో అవసరం అవుతుందని, పరస్పర ఒప్పందాలను గౌరవించుకోవడంద్వారానే భారత్‌చైనా మధ్య సంబంధాలు మెరుగవుతాయని మోడీ చెప్పారు. సంబంధాలను సహజసిద్ధంగా కొనసాగించడంవంటివి ఇరుదేశాలకు మంచిదని, అలాగే ప్రపంచదేశాలకు సైతం ఎంతో ప్రయోజనకారి అవుతుందని తెలిపారు. ఇక ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధంపరంగా భారత్ మధ్యవర్తిత్వంపాత్ర వహిస్తుందా అన్న అంశంపై మోడీ స్పందిస్తూ భారత్ ఉక్రెయిన్ వివాదంపై ఇప్పటికే స్పష్టతనిచ్చిందని పేర్కొన్నారు. శాంతిమార్గంవైపే భారత్ నిలుస్తుందని, అదే మా ధృఢసంకల్పం అన్నారు. ఆహారం, ఇంధనం, ఎరువులు వంటి వాటి ధరలు పెరుగుదలపై నియంత్రణ చేయాల్సి ఉంటుందన్నారు. రష్యా, ఉక్రెయిన్ రెండుదేశాలతోను నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉంటామని, పరస్పర సహకారం కొనసాగుతుందని అన్నారు. వివాదాలతోకాకుండా సామరస్య వాతావరణంలో కొనసాగుతామన్నారు. జపాన్, భారత్ దేశాలు ప్రజాస్వామ్య విలువలతో కొనసాగిన దేశాలన్నారు. ప్రజాస్వామ్యం, స్వేఛ్ఛ, చట్టాల అమలు విధానాలే రెండుదేశాలమధ్య మరింత సాన్నిహిత్యాన్ని పెంచిందన్నారు.



శుక్రవారం న్యూఢిల్లీలో భూవిజ్ఞాన శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న కిరణ్ రిజుజు

## వారం - వర్జ్యం

20-5-2023 శనివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం

జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి కృత్తిక

పాడ్యమి రా.08-27; కృత్తిక ఉ.07-29

వర్జ్యం రా.12-03 ల 01-42

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కళాకారులకు సన్మాన యోగం. ఆలయాలు సందర్శిస్తారు.

**వృషభం:** ఉద్యోగులకు సంతృప్తికరం. వ్యాపారులకు రుణాలు మంజూరు.

**మిథునం:** వృత్తి రంగాల్లోని వారికి ఖర్చులధికం. సమస్యలు పరిష్కారం.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలు తీరుతాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**సింహం:** రుణాలు తీరుస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**తుల:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. ప్రతికూలతలున్నా పనులు పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** ఆందోళన చెందుతారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మకరం:** భాగస్వామ్య వ్యవహారాలు సానుకూలం. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సామాన్య ధన లాభం.

**మీనం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## నేటి నుంచి విశాఖ-కాచిగూడ ఎక్స్‌ప్రెస్ పాలమూరు వరకు

**గుంతకల్లు రైల్వే, మే 19 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాఖపట్నం-కాచిగూడ-విశాఖపట్నంల మధ్య తిరుగుతున్న నెంబర్ 12861/62 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 20శనివారం నుంచి పాలమూరు (మహబూబ్‌నగర్) జిల్లా కేంద్రం వరకు పొడిగించినట్లు రైల్వేవర్గాలు తెలిపాయి.

**విశాఖపట్నం-మహబూబ్‌నగర్ సూపర్ ఫాస్ట్ రైలు వేళలు**

విశాఖపట్నం నుంచి మహబూబ్‌నగర్ వెళ్లే నెంబర్12861 సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజు సాయంత్రం 6:40 గంటలకు విశాఖపట్నం నుంచి బయల్దేరి కాచిగూడకు మరుసటిరోజుఉదయం6:45/55,ఉందానగర్ 07:19/20,షాద్‌నగర్ 07:44/45, జడ్చర్ల 08:15/16, మహబూబ్‌నగర్‌కు 9:20గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయా ణంలో మహబూబ్‌నగర్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 12962 సూపర్ ఫాస్ట్‌ఎక్స్‌ప్రెస్ రైలు మహబూబ్‌నగర్ నుంచి ప్రతిరోజు సాయంత్రం 4:10 గంటలకు బయల్దేరి, జడ్చర్ల 4:26/27, షాద్‌నగర్ 4:57/58, ఉందానగర్ 5:23/24, కాచిగూడకు 6:10/20 నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 6:50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైలు సర్వీసులకు విశాఖ-మల్కాజిగిరి-విశాఖల మధ్య రాకపోకలకు సంబంధించిన వేళల్లో ఎలాంటి మార్పులు లేవని ప్రస్తుతం ఉన్న వేళల్లోనే ఈ రైళ్లు యధావిధిగా తిరుగుతాయని రైల్వే వర్గాలు తెలిపాయి.

## జగన్ కార్ల్‌మార్క్స్‌లా వర్గపోరుపై మాట్లాడడమా?

### జనసేన అధినేత పవన్



**విజయవాడ,మే19,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ కార్ల్ మార్క్స్ మాదిరిగా వర్గయుద్ధం గురించి మాట్లాడుతున్నారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.ట్విటరు వేదికగా ఆయన సీఎం జగన్‌పై పలు విమర్శలు చేస్తున్నారు.సీఎం జగన్ తన ప్రసంగాల్లో తరచుగా అణిచివేత వర్గాలు గురించి,పేదల గురించి మాట్లాడుతున్నారన్నారు.ఆయన ఇలా కార్ల్‌మార్క్స్ తరహాలో మాట్లాడటం హస్యాస్పదంగా ఉందన్నారు.అణిచివేసేవర్గానికి చెందిన సీఎం జగన్ అణిచివేతకు గురవుతున్న వర్గాల గురించి ఎందుకు మాట్లాడుతున్నారని పవన్ ప్రశ్నించారు.ఆయన క్లాస్‌వార్ అనడమేమిటని పవన్ అన్నారు. తన కామెంట్లుపై సందేహాలు ఉంటే, ఏపీ మానవ హక్కుల సంఘాలను సంప్రదించాలన్నారు.2021 నవంబరు 11 న కురిసిన భారీ వర్షాలకు అన్నమయ్య డ్యాం తెగిపోయిందన్నారు.ఈ వరద వల్ల 332 మంది ప్రజలు జలసమాధి అయ్యారని తన ట్వీట్ ద్వారా గుర్తు చేసారు.అంతర్జాతీయంగా ఈ ఘటన జరిగిన వెంటనే ఏపీ సీఎం జగన్ అసెంబ్లీలో చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన ఒక హైలెవల్ కమిటీ వేస్తున్నామన్నారు.ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ప్రకటించారన్నారు. ఆ కమిటీ నివేదిక ఎమైందో సీఎం జగన్,డ్యాం విషయంలో సీఎం ఏమీ చర్యలు తీసుకున్నారో దేవుడికి ఎరుక అన్నారు.ఇతర ప్రాజెక్టులకు సంబంధించి సీఎం జగన్ వేసిన కమిటి ఏమి నివేదిక ఇచ్చిందో కూడా తెలియదన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు విషయంలో సీఎం జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో వ్యవహరించిందన్నారు. ఏడాది లోపు డ్యాం నిర్మిస్తామన్నారన్నారు. ఏడాది దాటినప్పటికి జరిగిందేమి లేదన్నారు. ఈ 18 నెలల్లో సాధించిదేమిటంటే, అస్మదీయుడు పొంగులేటికి 3.94 శాతం అదనపు ప్రయోజనంతో రివర్స్ టెండరింగ్ డ్రామా నడిపి పనిని రూ.660కోట్లుకు అప్ప చెప్పారంటూ పవన్ కల్యాణ్ ఆరోపించారు.ఈ డ్యామ్ దగ్గర గుప్పెడు మట్టి వేసిన దాఖలాలు లేవన్నారు. ఇటీవల ట్విటరు వేదికగా పవన్ కల్యాణ్‌పై విమర్శలు గుప్పిస్తున్నారన్నారు.

## కబ్జాదారుల నుంచి రూ.200కోట్ల స్థలాన్ని కాపాడండి

### సిఎం జగన్ లేఖ రాసిన రామకృష్ణ



**విజయవాడ,మే19,ప్రభాతవార్తప్రతినిధి:** అనంతపురం నడిబొడ్డున ఉన్న సుమారు రూ.200 కోట్లు విలువైన మిస్సమ్మ కాంపౌండ్(సీఎస్ఐ) స్థలాన్ని కబ్జాదారుల భారీనుంచి కాపాడాలని సీపీఐ రాష్ట్రసమితి కార్యదర్శి, ఎంఎల్ఏ కె. రామకృష్ణ సీఎం జగన్‌కు రాసిన లేఖలో కోరారు. సీపీఐ రాష్ట్రసమితి ఆ లేఖను ఇక్కడ మీడియాకు విడుదల చేసింది.7.67ఎకరాల సీఎస్ఐ చర్చి స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసేందుకు 2007నుంచి బిఎస్ఆర్ బ్రదర్స్ విశ్వప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆయా భూముల్లో నివాసముంటున్న పేదలు, విద్యా సంస్థలను ఖాళీ చేయించేందుకు పలుమార్లు దౌర్జన్యాలు, దాడులకు పాల్పడుతున్నారన్నారు.దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డితో పాటు కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రబాబు సీఎంగా ఉన్న కాలంలో బీఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్ ఆగడాలకు అడ్డుకట్ట వేసారన్నారు. బిఎస్ఆర్ సోదరులు సృష్టించిన దొంగపత్రాలను రద్దు చేయాలని 'చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియాయా' వారు కోర్టులో కేసు వేసారన్నారు. కోర్టు నుంచి తుది తీర్పు వెలువడే వరకు ఆయా భూముల్లో ఎలాంటి చట్ట విరుద్దమైన అక్రమ కట్టడాలు జరగకుండా సంబంధిత రెవెన్యూ అధికారులు ఆదేశాలు ఇవ్వాలన్నారు.ఈ విషయంలో స్థానిక ప్రజలు, విద్యాసంస్థలకు రక్షణ కల్పించేలా పోలీసు అధికారులను ఆదేశించాలని రామకృష్ణ సీఎం జగన్‌కు రాసిన లేఖలో కోరారు.

## మద్యం స్థావరాలపై పోలీసుల మెరుపుదాడి

## 400 మద్యం సీసాలు స్వాధీనం



స్వాధీనం చేసుకొన్న మద్యం సీసాలు

**గణపవరం, మే 19 ప్రభాతవార్త:** గణపవరం మండలం పిప్పర గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం స్థావరంపై శుక్రవారం ఉదయం పోతాసులు దాడిచేసి ఇతర రాష్ట్రలనుండి తెచ్చి నిల్వఉంచిన 400 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొన్నారు.వారు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా ఎస్‌పి యు.రవిప్రకాష్ ఆదేశాలతో తాడేపల్లిగూడెం ఇంచార్జి డిఎస్‌పి,భీమవరం డిఎస్‌పి శ్రీనాథ్ పర్యవేక్షణలో తాడేపల్లిగూడేం సిఐ ఎస్ వివిఎస్ మూర్తి ఆధ్వర్యంలో గణపవరం ఎస్ఐ వేముల వెంకటేశ్వరరావు తన సిబ్బందితో రెండు చోట్ల దాడిచేసి అరుణచల్‌ప్రదేశ్, కర్ణాటక, పాండిచ్చేరి రాష్ట్రల నుండి అక్రమంగా తెచ్చి మద్యం (మద్యం విలువ రూ.2,38,960లు)స్వాధీనం చేసు కొన్నారు.జిల్లా ఎస్‌పి రవిప్రకాష్ మాట్లడుతూ గణపవరం మండలం పిప్పర గ్రామనికి చెందిన రావిపాటి శ్రీనివాసరావు అక్రమంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో ఉండ్రాజవరం వడ్లూరు గ్రామనికి చెందిన ఐ.పాపినాయుడు లారీడ్రైవరంగా పని చేస్తున్నాడు అతని ద్వారా ఇతర రాష్ట్రలనుండి మద్యం సీసాలు తీసుకువచ్చి ఇక్కడ అధిక రెట్లకు మద్యం అమ్ముతున్నాడు.రావిపాటి శ్రీనివాసరావు పాపినాయుడు వద్ద నుండి కోని జుత్తిగా నాగేశ్వరరావు, గాదిరాజు రాంబాబు వారికి డబ్బు ఆశ చూపి వారికి తెలిసిన వారికి ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతున్నారు. మరియు కోలనవాడ సురేష్‌రాజు కుడా పాపినాయుడు వద్ద నుండి ఇతర రాష్ట్రల నుండి అక్రమ మద్యం తెచ్చుకోని తోటకూర శివరామరాజు దగ్గర ఉంచి సురేష్‌రాజు తెలిసి వారికి ఎక్కువ రేటుకు మద్యం అమ్ముతున్నాడు. రాబడిన సమాచారం ప్రకారం పిప్పిర గ్రామంలో వారి స్థావరంపై మెరుపుదాడి చేసి అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం స్వాధీనం చేసుకోన్నామని అన్నారు. గణపవరం ఎస్ఐ వేముల వెంకటేశ్వరావు,పెంటపాడు ఎస్ఐ సత్యనారాయణ. తాడేపల్లిగూడెం రూరల్ ఎస్ భద్రడి రత్నప్రసాదు, కాంతయ్య,కె భీమరాజు, పిట్టా జగపతి వారిని జిల్లా ఎస్‌పి రవిప్రకాష్ అభినందించారు.

## 37 మంది అడిషనల్ ఎస్పీలు బదలీ

**విజయవాడ,మే19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలువురు అడిషనల్ ఎస్పీలను బదలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. 37 మంది అడిషనల్ ఏస్పీలను డీజీపీ బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. వీరిలో 18 మందికి డిఎస్పీ స్థాయి నుంచి పదోన్నతి లభించింది.సివిల్ డీఎస్పీలు వైబిటీఏ ప్రసాద్, ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు, ఆర్,రాఘువేంద్ర,ఎంజెవి భాస్కరరావు, ఆర్.శ్రీహరిబాబు, కె.ఖాదర్‌భాషా, గురుగుబెల్లి ప్రేమ్‌కాజల్, షేక్ మసూమ్ భాషా, జె.తిప్పేస్వామి,గుంటుపల్లి శ్రీనివాసరావు,ఎన్,విష్ణు,జీవీ రమణమూర్తి,బి.ఉమామహేశ్వరరావు,ఎల్.సుధాకర్,కె.ప్రవీణ్‌కువార్,సీహెచ్,సురేష్, ఎస్‌కె చంద్రశేఖర్, వై.విజయభాస్కర్‌రెడ్డిలకు అడిషినల్ ఎస్పీలుగా పదోన్నతి లభించింది. పదోన్నతి లభించిన వారిలో తిప్పేస్వామికి శ్రీకాకుళం,ఎన్ విష్ణులకు సత్యసాయి జిల్లాల్లో పోస్టింగ్ లభించింది. ప్రేమ్‌కాజల్‌కు కాకినాడ,ఎస్,ఖాదర్‌భాషాకు అంబేద్కర్ కోనసీమ జిల్లా,మహేంద్రమాతేకు ఎసీబీ హెడ్ ఆఫీస్‌లో,ఎంజెవి భాస్కరరావుకు ఏలూరు అడిషినల్ ఎఎస్పీలుగా పోస్టింగ్ లభించింది.జివి రమణమూర్తికి విజయవాడ టాస్క్‌ఫోర్స్ అడిషినల్ డీసీపీగా పోస్టింగ్ ఇచ్చారు.ఎస్‌కె మసూమ్ భాషాకు కడప,ఆర్.శ్రీహరిబాబుకు కృష్ణాజిల్లా,ఆర్,రాఘువేంద్రకు పల్నాడు,జి.వెంకట్రాముడుకు అనంతపురం,వైబిపిటిఏ ప్రసాద్‌కు చిత్తూరుకు.సిహెచ్ సురేష్‌కు సిఐడిలో, ప్రవీణ్‌కుమార్ కడప ఎస్ఈబికి ఎస్‌కె చంద్రశేఖర్‌కు పల్నాడు,ఎస్ఆర్ రాజశేఖరరాజుకు తూర్పుగోదావరి,ఆర్,విజయభాస్కర్‌రెడ్డికి అనంతరపురం, ఎల్.సుధాకర్‌కు చిత్తూరు జిల్లాకు అడిషనల్ ఏస్పీలుగా పదోన్నతిపై పోస్టింగ్‌లు ఇచ్చారు.

## అమావాస్య,కృత్తిక పర్వదినాన భక్త జనం

## వాయులింగేశ్వరుని దర్శనం కోసం జనం జాతర

### ఇఒ స్వీయ పరిశీలనలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సందడి

**శ్రీకాళహస్తి,మే 19 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు. శుక్రవారం,అమావాస్య,కృత్తిక ఘడియలు రావటంతో పాటు రెండేళ్ల తరువాత వేసవి కాలంలో ఆలయానికి భక్తులు తండోపతతండాలుగా వస్తున్నారు.ఈ నేపధ్యంలో శనివారం ఆలయంభక్తులతో కిక్కిరిసింది.ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిటలాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగలగొడుతున్నా లెక్కచేయక భక్తులు కదలి వచ్చారు.దాంతో వాయులింగేశ్వరుని దర్శనంకోసం భక్తజనులు సతమతమయ్యారు.

**బస సదుపాయం ఓ సమస్య:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు.గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఒ వికెసాగర్‌బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే అమావాస్య సందర్భంగా గురువారంరాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది.తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీ పెరిగింది. ఓ వైపు బస్సులు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలుమార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**పార్కింగ్ కోసం తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కలిగించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే తల మాడు పగలాల్సిందే. ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం. శనివారం ఉదయం నుంచి ఆలయానికి వచ్చిన ఇతర రాష్ట్రాల భక్తులు పడ్డ తిప్పలు వర్ణనాతీతం.ఒక దశలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించుటకు స్వర్ణముఖి నదిలోకి కొన్ని వాహనాలను పంపారు. ఆలయం నుంచిసుమారురెండు కిలో మీటర్ల దూరంలోని శుకబ్రహ్మాశ్రమం వరకు కార్లు బారులు తీరాయి.

## శృంగవరపు కోట నుంచి అనకాపల్లి మార్గమధ్యంలో..

## టీదుకాణ యజమానురాలు కలికి శివమ్మతో చంద్రబాబు సంభాషణ

### టిడిపి అధికారంలోకి వచ్చాక ఇళ్లు కట్టిస్తామని హామీ



**విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త:** శృంగవరపు కోట నుంచి అనకాపల్లి వెళ్తూ మార్గమధ్యలో సరిపల్లి వద్ద ఆగి టీ దుకాణం వద్ద టీ తాగిన మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ఉదయం ఆగి టీ దుకాణం యజమానురాలు కలికి శివమ్మతో సంభాషించారు. కష్టసుఖాలను ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కష్టసుఖాలను చంద్రబాబుతో మాట్లాడుతూ టీ దుకాణంతో పూట గడవడం కష్టంగా మారిందని ఆమె తెలిపారు. తమకు ఇళ్ళు లేదు అని పిల్లల్ని చదివించే ఆర్థిక స్తోమత లేదంటూ చంద్రబాబుకు తమ బాధలు చెప్పుకున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి టీడీపీ అధికారంలోకి వచ్చాక ఇళ్లు కట్టిస్తామన్నారు. పిల్లల్ని చదివించేందుకు ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఆదేశించినా కదలని మాస్టర్ ప్లాన్

### దేవాదాయశాఖకు ఫైలు పోతే అయోమయం, కమిషనర్‌కు చైర్మెన్ ఫిర్యాదు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరస్వామిని దర్శించుకుంటున్న దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ

**శ్రీకాళహస్తి,మే 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం చేపట్టిన మాస్టర్ ప్లాన్ పథకం అమలుకు సంబంధించి సాక్షాత్తు ముఖ్యమంత్రి ఆదేశించినా ఫైళ్ల కదలలేదని, భక్తులు సమర్పించిన రూ.వంద కోట్లు భూసేకరణపై వెచ్చించి ఐదేళ్ళు గడుస్తున్నా ఒకే ఒక ఇంటి వివాదంను దేవాదాయశాఖ పరిష్కరించక పథకం అమలు జరగలేదని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణకు ఫిర్యాదు చేసారు. కమిషనర్ సత్యనారాయణ శుక్రవారం ఆకస్మికంగా ఆలయాన్ని తనిఖీలు జరిపారు. ఇక్కడ అమలు జరుగుతున్న పథకాలు, ఇక్కడకు వస్తున్న భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ వ్యక్తిగతంగా పరిశీలించారు. ఇక్కడ పని చేస్తున్న సిబ్బంది పని తీరు, జవాబుదారి తనాన్ని ఆయన పరిశీలించారు.ఓ సాదాసీదా భక్తుడుగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆయనకు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు. తరువాత ఆలయ ఇఓ కెవి సాగర్‌బాబు కలసి పరిపాలనకు సంబంధించి వివరించారు.

**మాస్టర్‌ప్లాన్ అతీగతి లేదు:ఫైలు వస్తే సమాధానమే లేదు:** ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిపాలనకు సంబంధించి వివరిస్తూ రెగ్యూలర్ సిబ్బంది కొరత శాపంగా మారిందన్నారు. ఉన్న సిబ్బందితో పనులు చేయించలేక అవుట్ సోర్సింగ్ ఇతరశాఖల్లో పని చేస్తున్న సిబ్బందిపై ఆధారపడాల్సి వస్తుందని కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఇక్కడ కేడర్ స్ట్రెంత్ లేదన్నారు. ఇక మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డియే భరోసా ఇచ్చారు. కానీ ఎందుకో దేవాదాయశాఖ భక్తులు అభివృద్ధికి సంబంధించి సమర్పించిన రూ.వందకోట్లు భూసేకరణకు చెల్లించి ఒకే ఒక భవనం వివాదాన్ని ఇటు రెవెన్యూ, అటు దేవాదాయశాఖ పట్టించుకోకుండా అమలు చేయలేక పోతున్నారని కమిషనర్ సత్యనారాయణకు ఫిర్యాదు చేసారు. ప్రజల విమర్శలకు ఏం సమాధానం చెప్పాలంటూ కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఇక కుమారస్వామి తిప్ప వద్ద ఓ మండపాన్ని నిర్మించుటకు అక్కడ నాలుగు ఇళ్లు, ఆలయానికి అనుబంధంగా ఉన్న ఏడుగంగమ్మలు నిల్పు స్థలంలో ఒక ఇల్లు సేకరించాల్సి ఉందని కమిషనర్ దృష్టికి తెచ్చారు.ఈ ఫైళ్లు దేవాదాయశాఖ వద్ద ఉన్నాయని కానీ వాటికి నష్టపరిహారం చెల్లిస్తే పనులు ప్రారంభించుకోవచ్చునని కానీ ఎందుకో ఆ ఫైళ్ళు కమిషనర్ కార్యాలయం అనుమతి పొందలేదని కమిషనర్ దృష్టికి తెచ్చారు.

ఇక మరో అనుబంధ ఆలయం ప్రసన్న వరదరాజస్వామి ఆలయం. రూ.6కోట్లతో పనులకు శ్రీకారం చుట్టామని ఈ ఆలయ అభివృద్ధికి సంబంధించిన పనులు వెంటనే పూర్తి చేసేలా సహకారం అందించాలని కోరారు. అయితే ఇక్కడ సమస్యలను తన దృష్టికి తెచ్చిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులును అభినందిస్తూ ఆలయ ఇంజనీర్లతో చర్చించారు. ఆలయ పరిధిలో అబి.వృద్ధి పనులు శరవేగంగా జరిగేలా ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

కమిషనర్ కార్యాలయంలో ఏఏ పనులకు సంబంధించిన ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయో వివరాలు పంపాలని ఆదేశించారు.ఈ పరిశీలనలు చర్చల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ సాగర్‌బాబు ఏఇఓలు సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి,ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం,ప్రాధానార్చకులు కరుణాకర్‌గురుకుల్, వేద పండితులు అర్ధగిరి, సంగమేశ్వర శాస్త్రి,రాజేష్ శర్మ తది తరులు పాల్గొన్నారు.

## కాచిగూడ-నాగర్ కోయిల్‌మధ్య వేసవి ప్రత్యేక రైళ్లు..

**గుంతకల్లు రైల్వే, మే 19 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణమధ్య రైల్వే కాచిగూడ-నాగరకోయిల్-కాచిగూడల మధ్య వేసవి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లురైల్వేవర్గాలు తెలిపాయి. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 26, జూన్ 02, 09, 16, 23, 30 తేదీల్లో ప్రతి శుక్రవారాల్లో కాచిగూడనుంచి నాగర్ కోయిల్‌కు బయల్దేరే నెంబర్ 07435 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు రాత్రి 7:45గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి, శనివారం రాత్రి 10:30గంటలకు నాగర్‌కోయిల్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నాగర్‌కోయిల్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07436 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 28,జూన్ 04, 11, 18, 25 తేదీల్లో శనివారం అర్ధరాత్రి (తెల్లవారితే ఆదివారం) 12:30 గంటలకు నాగర్‌కోయిల్ నుంచి బయల్దేరి, సోమవారం ఉదయం 6:30గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో.. మల్కాజిగిరి, నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, వెల్లూరు, కంటోన్మెంట్,తిరువణ్ణామలై, వృద్ధాచలం, శ్రీరంగం, తిరుచిరాపల్లి, దిండిగల్, మధురై, వృద్ధానగర్, సాతూరు, కోవిల్పట్టి, తిరుణవేళీ, రైల్వేస్టేషన్లలో నిలుస్తాయి.

## రాధది ముమ్మాటికీ హత్యే..!

### తీసుకున్న అప్పు తీరుస్తాం రమ్మని అఘాయిత్యానికి పాల్పడ్డారు

### దోషులను కఠినంగా శిక్షించాలని రాధ తల్లిదండ్రులు ఫిర్యాదు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం జిల్లెలపాడులో బుధవారం జరిగిన ఘటనలో చనిపోయిన రాధది ముమ్మాటికి హత్యేనని.. దోషులను కఠినంగా శిక్షించాలని రాధ తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన మండలంలోని జిల్లెలపాడు గ్రామానికి వెళ్లే దారిలో బుధవారం చోటు చేసుకుంది.వివరాల ప్రకారం మండలంలోని జిల్లెలపాడు గ్రామానికి చెందిన మేడం సుధాకర్ కుమార్తె కోట రాధకు 2013లో తెలంగాణలోని కోదాడకు చెందిన మోహన్‌రెడ్డితో వివాహం జరిగింది. రాధ పెళ్లైనప్పుడు నుంచి భర్తతో కలిసి హైదరాబాద్‌లో నివాసంఉంటున్నారు. ఈనెల 11న హైదరబాద్ నుంచి చౌడేశ్వరి కొలుపుల ఉత్సవాలకు తన పుట్టింటికి జిల్లెలపాడు వచ్చింది. బుధవారం కనిగిరిలో పనిఉంది వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి తన చిన్నకుమారుడుతో కనిగిరి వెళ్లిన రాధకుమారుని తన బాబాయి ఇంట్లో ఉంచి షాపింగ్‌కు వెళ్లొస్తానని చెప్పి ఇంట్లో నుంచివెళ్లింది. రాత్రి11గంటల వరకు ఎదురు చూసి అనంతరం కుటుంబ సభ్యులు వెలిగండ్ల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మహిళ ఫోన్ సిగ్నల్ ఆధారంగా ట్రేస్ చేయగా జల్లెలపాడు రోడ్డువద్ద చూపించడంతో పోలీసులు వెళ్లి పరిశీలించగా మహిళ మృతిచెందిఉంది. అడిషనల్ ఎస్పీ శ్రీధర్, కనిగిరి డీఎస్పీ రామరాజు, పామూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై మహేష్, గురువారం మృతదేహాన్ని పరిశీలించారు.

**తీసుకున్న అప్పు తీరుస్తాం రమ్మని..** తీసుకున్న అప్పు తిరిగి ఇస్తాం రమ్మని చెప్పి పిలిపించి ఆ అఘాయిత్యానికి పాల్పడ్డారని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపించి ఫిర్యాదుచేశారు. వెలిగండ్ల మండలం జిల్లెళ్ళపాడుకు చెందిన మేడం సుధాకర్‌రెడ్డి, సుబ్బలక్ష్మమ్మ కుమార్తె అయిన రాధ ఈనెల 11న పుట్టింటింకి వచ్చింది. ఇంతలో బెంగుళూరు నుంచి ఓ వ్యక్తి ఆమెకు ఫోన్‌చేసి కనిగిరి రండి మీదగ్గర తీసుకున్న అప్పు తిరిగిఇస్తామని చెప్పడంతో రాధ నమ్మింది. చిన్న కుమారుడిని తీసుకుని సాయంత్రం 5గంటల సమయంలో కనిగిరి వెళ్ళి తన బాబాయి ఇంటిలో కుమారుడిని ఉంచి, అజ్ఞాత వ్యక్తి ఫోన్‌లో చెప్పిన విధంగా బయటకు వెళ్ళిన రాధను రోడ్డుపై ఈడ్చుకెళ్ళి..కాళ్ళపై, ఛాతీపైకి కారు చక్రాలతో తొక్కించి అత్యంత కిరాతకంగా హతమార్చారని రాధ తల్లిదండ్రులు ఫిర్యాదుచేశారు. వెలిగండ్ల మండలం గుండ్లోపల్లి గ్రామానికి చెందిన కేతిరెడ్డి కాశిరెడ్డికి తన కుమార్తె, అల్లుడు రూ.50లక్షలు అప్పు ఇచ్చారని, అతనే తన అనుచరులతో ఈ ఘాతకానికి ఒడికట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి భర్త ఇద్దరు కుమారులు ఉన్నారు.

## రాజమహేంద్రవరంలో టిడిపి మహానాడుకు భారీ ఏర్పాట్లు

### 27, 28 తేదీల్లో కార్యక్రమాలకు శ్రీకారం

### ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, గన్ని కృష్ణలు



**రాజమహేంద్రవరం బ్యూరో, మే 19, ప్రభాతవార్త:** రాజమహేంద్రవరంలో టిడిపి మహానాడుకు గానూ భారీ ఎత్తున ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈనెల 27, 28 తేదీల్లో జరిగే కార్యక్రమాలకు టిడిపి శ్రేణులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. కడియం మండలం వేమగిరిలోని విశాలమైన స్థలంలో ఈ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఈనెల 27వ తేదీన ప్రతినిధులు సభకు వచ్చే ముఖ్య నాయకులకు, ప్రతినిధులకు, 28న మహానాడుకు వచ్చే ప్రజలకు భోజన ఏర్పాట్లు చేసే స్థలాలను ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పరిశీలించారు. ప్రతినిధుల సభకు జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. మహానాడు సభకు ఎలాంటి అంతరాయం లేకుండా, ప్రజలకు అసౌకర్యం కలగకుండా భోజన ఏర్పాట్లు ఉండాలని ఫుడ్ కమిటీలోని కడియం ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్‌కు సూచించారు. మహానాడు సభ ఒక వైపు, ముందు రోజు ప్రతినిధుల సభ మరో వైపు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ రెండు వేదికలకు మధ్యలో మూడువిశాలమైన స్థలాల్లో భోజన ఏర్పాట్లకు నిర్ణయించారు. అలాగే రాజానగరం హైవేలో ఒక చోట, గామన్ బ్రిడ్జి ప్రాంతాలలో రెండు చోట్లు, కడియపులంక వైపు ఒక చోట భోజన ఏర్పాట్లు చేసే అంశాన్ని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, గన్ని కృష్ణలు చర్చించారు. అలాగే ఎండలు మండిపోతున్న తరుణంలో తరలివచ్చే లక్షలాది మందికి మంచినీరు అందుబాటులో ఉంచేలా చూడాల్సిన భాద్యత కూడా ఉందని నెహ్రూఅన్నారు. మోరం పూడి జంక్షన్ నుంచి వేమగిరి, కడియపులంక వరకూ ప్రత్యేకంగా మంచినీరు అందించే కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉందని, ఇందుకు ఆయా ప్రాంతాల్లో నాయకులు శ్రద్ధ తీసుకుని మంచినీరు చలివేంద్రాలు ఏర్పాటు పెద్ద సంఖ్యలో చేయాలని చిన రాజప్ప, జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. మహానాడుకు తరలివచ్చే వారందరికీ పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు భోజన వసతి కల్పిస్తామని వారు చెప్పారు. వారు వెంట టిడిపి నాయకుడు నక్క రాజబాబు ఉన్నారు.

## 31న కరీంనగర్‌లో వేంకటేశ్వర ఆలయానికి భూమిపూజ ఖరారు

### టిటిడి ఇఒను కలసిన తెలంగాణ ప్రతినిధులు

**తిరుమల,మే 19ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి తొలిఘట్టంగా భూమిపూజ నిర్వహించేందుకు శుభముహూర్తం ఖరారుచేసింది. ఈనెల 31వతేదీ బుధవారం ఉదయం భూమిపూజ జరగనుంది. శుక్రవారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావుతో తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్రప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, హైదరాబాద్ టిటిడి స్థానిక సలహామండలి అధ్యక్షుడు భాస్కర్‌రావు కలిశారు.


nixi
Empowering Netizens
National Internet Exchange of India (NIXI)
9th Floor, B-Wing, Statesman House,
148, Barakhamba Road, New Delhi 110001

**TENDER NOTICE**

**నోటీసు:** నేషనల్ ఇంటర్నెట్ ఎక్స్ ఛేంజ్ ఆఫ్ ఇండియా (NIXI) 31, మే, 2023 వరకు ప్రతిపాదనలు స్వీకరించే తేదీని పొడిగించడానికి నిర్ణయించింది. ఆసక్తి గల ఏజెన్సీలు /ట్రస్ట్స్ /రిజిస్టర్డ్ సొసైటీస్ మరియు ఆర్థిక సంవత్సరం 2023-24 కోసం సమాజం సంక్షేమం కోసం పని చేసే NGOలు ఈ క్రింది 5 (అయిదు) రంగాలు/విభాగలలో తమ ప్రతిపాదనలను సమర్పించవచ్చు:

1. మహిళా సాధికారత
2. ఆకలి మరియు పేదరికం నిర్మూలన
3. విద్యను ప్రోత్సహించడం (వొకేషనల్ లేదా నాన్-వొకేషనల్)
4. సైబర్ భద్రతా చైతన్యం మరియు కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేయడం
5. ఆరోగ్య సంరక్షణ- ఒక ప్రత్యేకమైన గ్రామం లేదా ప్రాంతం కోసం కంటిశుక్లం ఆపరేషన్

**సంస్థ (దరఖాస్తుదారు) సీఎస్ఆర్ లో నమోదై ఉండాలి. అర్హత గల ఏజెన్సీలు తమ ప్రతిపాదనలను ఈ క్రింది వివరాలతో సమర్పించాలి:**

- కంపెనీ యొక్క నేపధ్యం వివరాలు
- గత సీఎస్ఆర్ కార్యకలాపాల ప్రొఫైల్ మరియు సమాజం పై వాటి ప్రభావం
- కావలసిన పనితీరు, లబ్ధిదారులతో ప్రాజెక్ట్ ప్రతిపాదనలు మరియు సమాజంపై ప్రభావం

ఆసక్తి గల పార్టీలు తమ వివరణాత్మకమైన ప్రతిపాదనను పైన చెప్పిన వివరాలను పేర్కొంటూ సీలు చేయబడిన ఎన్వలప్స్ తో ఈ క్రింది చిరునామాలో తాజాగా 31 మే, 2023 నాటికి సమర్పించవచ్చు.

**CEO, NIXI**

20-5Pg4 :Layout 1 5/20/23 12:56 AM Page 1



వార్త


రాజకీయవేత్త ఎప్పుడూ ప్రజల ముందు, పాత్రికేయుల ముందు సహనం కోల్పోకూడదు.

-క్రిస్టబెల్ సాంక్రుస్ట్

# కాలుష్య కాసారంలో నగరాలు!

'ఓడ్డిబర్లి వారుపోతారు వండకతిని మనం పోదాం' అన్నట్లుగా ఉంది కాలుష్యం విషయంలో పాలకులు,కొందరు పారిశ్రామిక వేత్తలు వ్యవహరిస్తున్న తీరు.కాలకూటవిషంగా మారుతున్న కాలుష్య విషవాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాల మీద చట్టాలు చేస్తున్నా ఎందరిపైనో చర్యలు తీసుకుంటున్నా కాలుష్యం కాటుకు బలయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వాలు ఇంకా జాప్యం చేస్తే కాలుష్యకాటుకు దేశవ్యాప్తంగా కోట్లాదిమంది బలికాకతప్పదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఏమిచ్చినా ఇవ్వకపోయినా కనీసం జీవించే హక్కు కల్పించాల్సిందిగా కోరుతున్న ఎందరో ఈ కాలుష్యకాసారంలో చిక్కుకున్న నిర్భాగ్యుల ఆవేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. కాలుష్య నియంత్రణకు మండలిని ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తెచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు.అవేమీ ఈ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి. ముఖ్యంగా నగరాల్లో కాలుష్యం అంతకంతకు పెరిగిపోయి ఇప్పుడు నగరాల పరిసరప్రాంతాలకు కూడా విస్తరిస్తున్నది. ప్రపంచ జనాభాలో ప్రస్తుతం సగం నగరాల్లోనే నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల నాటికి జనాభా అదనంగా 300 కోట్లకుపైగా పెరుగుతుందని అధికారుల అంచనా.భూభాగంపై నగరాల వైశాల్యం రెండు శాతానికి మించకపోయినా కాలుష్యం మాత్రం ప్రపంచజనాభా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపేస్థాయిలో విస్తరిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా స్థూల దేశీయోత్పత్తిలో అరవై శాతం కేవలం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉందంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో వేరే చెప్పనవసరం లేదు. భారతదేశానికి సంబంధించి వ్యవసాయరంగంలో ఏర్పడిన సంక్షోభం పల్లె సీమలను అతలాకుతలం చేయడంతో వలసలు పెరిగిపోతున్నాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుండగా పట్టణాలు, నగరాల్లో జనాభా అందుకోలేనంతగా పెరిగిపోతున్నది. 2001లో పట్టణ ప్రాంతంలో జనాభా ఇరవైఎనిమిదన్నర కోట్లు ఉంటే ఇప్పుడు దాదాపు యాభైకోట్లకు చేరుకునే దశలో ఉంది. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ పథకం (జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎమ్) కింద పట్టణ ప్రాంతాలకు మరికొన్ని సౌకర్యాలు కల్పించే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న అవసరాలను అవి అందుకోలేకపోతున్నాయి. భారత్‌లో హైదరాబాద్, ఢిల్లీ, చెన్నై, కోల్‌కతా,ముంబాయి, బెంగళూరు తదితర నగరాల్లో జరిపిన సర్వేల్లో కాలుష్య తీవ్రత ఆందోళనకరంగా ఉన్నట్లు వెల్లడయింది. కోల్‌కతా, ముంబాయిల్లో వాహన కాలుష్యం తీవ్రంగా ఉంది. తర్వాత స్థానం పారిశ్రామిక కాలుష్యం. బెంగళూరులో పరిస్థితి మరోరకంగా ఉంది. పరిశ్రమల కారణంగా అక్కడ వాయుకాలుష్యం తీవ్ర స్థాయిలో విస్తరిస్తున్నది. ఇక వాహనాలు, నీటికాలుష్యంలో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉంది. నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో అధికశాతం దుమ్ముధూళి చేరుతుండడంతో ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఈ మహానగరంలో వాయుకాలుష్యానికి నీటి కాలుష్యం కూడా తోడుకావడంతో పరిస్థితి ఆందోళనకరంగాఉంది. నగర శివారుల్లోని పరిశ్రమల నుండి గాలిలో వదులుతున్న కాలుష్యానికి అడ్డూఅదుపు లేకుండాపోవడం దురదృష్టకరం. ఇక విషపూరితమైన వ్యర్థ రసాయనిక కలుషిత జలాలను శుద్ధిచేయకుండా మూసీలోకలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంత మాత్రంగానే ఉండడంతో మూసీ పరివాహక ప్రాంతం అంతా కాలుష్యకాసారంలో కొట్టుమిట్టాడుతున్నది. వాస్తవానికి ఈ సమస్య ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చిందికాదు. ప్రభుత్వ విధానాలు, కొందరి అధికారుల అవినీతి, అసమర్థత, అంతులేని నిర్లక్ష్యం కారణంగా ఈ సమస్యరోజురోజుకూ మరింతగా పెరిగిపోతున్నది. ఐదారు దశాబ్దాల క్రితం ఉన్న మూసీ పరిస్థితి ఇలా లేదు. ఈ పరివాహక ప్రాంతాల్లో ఉన్న గ్రామీణులు చెరువుల్లోని మంచినీరు తాగేవారు. అధికారుల నిర్వాకం ఫలితంగా మూసీతోపాటు ఎన్నోచెరువులు, కుంటలు కాలుష్యకాసారాలుగా మారిపోయాయి. ఇంకా మారుతూనే ఉన్నాయి.ఆచెరువుల్లో ప్రస్తుతంచేపలు కూడా జీవించలేని పరిస్థితి ఏర్పడింది. మూసీ కాలుష్యం విస్తరించే కొద్దీ ముందు జలచరాలు, ఆ తర్వాత పశుపక్ష్యాదులతోపాటు మానవ జీవనం కూడా ప్రశ్నార్థకంగా మారుతుంది. ముఖ్యంగా ఆ నీరు ప్రవహిస్తున్న పలు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. వర్షాకాలంలో కిలోమీటర్ల పరిధిలో దుర్గంధపూరితమైన వాసన వెదజల్లుతూ నీరు ప్రవహిస్తున్నా పట్టించుకునేవారు లేకుండాపోయారు. ఒక్క హైదరాబాద్‌లోనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, విజయవాడలాంటి పట్టణాల్లో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు.వాయుకాలుష్యం మనిషికే కాదు దేశ సుసంపన్నమైన వారసత్వకట్టడాలకు కూడా ముంపు ముంచుకొస్తున్నదని పర్యావరణశాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించినసర్వేలోనే ముప్పైతొమ్మిది నగరాల్లో 138వారసత్వ కట్టడాల పరిస్థితి వాయు కాలుష్యంవల్ల ఆందోళనకరంగా ఉన్నట్లు వెల్లడైంది. 'ప్రజలు తమ జీవితాలను తీర్చిదిద్దే పరిణామాలు, ప్రక్రి యల్లో అర్థవంతంగా పాలుపంచుకోకపోతే జాతీయ మానవాభివృద్ధిపథంలో ఆశించినమేరకు సుస్థిరంగా సాగదని ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి కార్యక్రమం తాజా నివేదిక వెల్లడించిన అభిప్రాయాన్ని పాలకులు ఇప్పటికైనా అర్థం చేసుకొని అందుకు అనుగుణంగా అడుగులు వేయాలి.

స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడటం కంటే మౌనం పాటించడం ఉత్తమం.



రమణమహర్షి

ప్రజల భాషలో మాట్లాడాలి, మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### వాస్తవాలే ప్రామాణికం!

గత ఎన్నికల నాటికంటే ఇప్పుడు తమ బలం పెరిగిందని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అంటున్నారు. గత ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసిన తెలుగుదేశం పార్టీ 40 శాతం ఓట్లు సాధించగా,జనసేన వామపక్ష కూటమి 8 శాతం ఓట్లు సాధించింది. తాజాగా శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించగా, జనసేన పార్టీ అసలు పోటీ చేయలేదు. పొత్తులో ఉన్న బిజెపిపార్టీ ధరావతులుకోల్పోయింది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి,వ్యతిరేకత ఉందనడంలో భిన్నాభిప్రాయాలు లేవు.కర్ణాటక ఎన్నికలఫలితాలను విశ్లేషిస్తే, ప్రజలు బలమైన ప్రత్యామ్నాయ పార్టీకి పట్టంకట్టిన వైనం ప్రస్ఫుటం. ఎవరికైనా ఇదే హేతుబద్ధ ప్రామాణికం. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్నదే ప్రధానం అయితే పోటీ చేయడానికి ఆశిస్తున్న స్థానాలు త్యాగం చేయక తప్పదు. స్థానాల కంటే ప్రజల ఆకాంక్షల మేరకు కనీస ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక అవశ్యం. నేతలు ఈ దిశగా ఆలోచించి పొత్తులపై సత్వరం నిర్ణయం చేయాలి. చేసిన నిర్ణయాన్ని అమలు చేయాలి

-జి.భారతిదేవి, ఏలూరుజిల్లా

### గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందచేస్తున్న ఆర్ఎంపి, పిఎంపిలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి శిక్షణ తరగతులు నిర్వహించి సర్టిఫికెట్లు అందచేయాలి. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు చేరువగా ఉండి,వైద్యసేవలుఅందించి సుమారు యాభై మంది ఆర్ఎంపి, పిఎంపిలు ప్రాణాలు కోల్పోయారు. 2014లో టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో శిక్షణ తరగతులు నిర్వహించి గుర్తింపు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరికాదు.

-ముడితనపెల్లి ప్రభాకర్, భూపాలపల్లిజిల్లా

### అక్రమ కట్టడాలను నిరోధించాలి

తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని పోలీసు స్టేషన్‌లలో ఇంటి స్థలాల పెండింగ్ కేసులలో అక్రమ నిర్మాణాలు ఇంటి స్థలాల కబ్జాలకు సంబంధించిన కేసులు కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉండి దరఖాస్తుదారులు న్యాయం జరగాలని చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి స్థలాల ఆక్రమణ కబ్జాదారులకట్టడాలను నిర్మూలించాలి.మహిళలకు వికలాంగులకు తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ న్యాయం చేయాలి. అక్రమ కట్టడాలను నిరోధించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### నిరుద్యోగులు మోసపోవద్దు!

వివిధ ప్రభుత్వశాఖల్లో విద్యాలయాల్లో ఖాళీలు ఉన్నాయని, ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురు అధికార పార్టీ నేతలు, దళారులు నిరుద్యోగుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బు గుంజుతున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. నిరుద్యోగులు ఇలాంటి వారి ఉచ్చులో పడి డబ్బులు పోగొట్టుకోవద్దు. ఉన్న ఉద్యోగులకే జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. ఇంకా కొత్తగా నియామకాలు ఎండమావే. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న దుర్బుద్ధితో నిరుద్యోగులకు వల వేస్తున్నారు. పోలీసు స్టేషన్ల చుట్టూ తిరిగినా పోయిన డబ్బు తిరిగి రాదు. ఎదురు కేసులు పెట్టే దుస్థితి నెలకొంది. వాస్తవ పరిస్థితి గుర్తెరిగి నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రజాధనం వృథా!

రాష్ట్ర రాజధానిలో ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటీల ఆలోచనలతో ప్రజాధనం వృథా తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. రాజధాని విశాఖ అంటారు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు డబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడం వలన ఎటువంటి ఉపయోగం ఉండదు. నాలుగు సంవత్సరాలుగా దురాలోచనలతోపాలనసాగిస్తున్నారు. ప్రజావేదిక కూలగొట్టారు.కనీసం ఆవ్యర్థాలను కూడా తొలగించలేదు. పాలకుల విధ్వంసాన్ని రాష్ట్ర ప్రజలంతా అసహ్యించుకుంటున్నారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### హైకోర్టు జడ్జీల ఖాళీలు భర్తీ చేయాలి

తాజాగా రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదోన్నతిపై సుప్రీంకోర్టుకు బదలీ కావడంతో రాష్ట్ర హైకోర్టులో ఖాళీగా ఉన్న జడ్జీల పోస్టులు ఏడుకు పెరిగాయి. పలు కారణాలతో ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ వివాదాస్పద నిర్ణయాలతో ప్రతి చిన్న విషయానికి సామాన్యులు సైతం కోర్టు గుమ్మం ఎక్కవలసి వస్తున్నది. దీంతో కేసుల సంఖ్య రోజురోజుకీ అనూహ్యంగా పెరిగిపోతున్నాయి.ప్రజలకుసత్వర న్యాయం చేకూరాలంటే ఖాళీగా ఉన్న జడ్జీల పోస్టులు సత్వరం భర్తీ చేయాలి.అలాగే జిల్లా సబార్డినేట్‌కోర్టుల, వివిధ ట్రిబ్యునల్ లోకాయుక్త కార్యాలయాల్లో ఖాళీలను యుద్ధ ప్రాతిపదికపై భర్తీ చేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మద్యాన్ని మట్టుపెట్టే మనసేది?

**మహాత్ముడు జాతికి అందించిన అమృతసందేశం ఈ మహమ్మారిని కూకటివేళ్లతో పీకివేయాలనేదే. కానీ ప్రతియేడాది క్రమంతప్పకుండా మహాత్ముని వర్ధంతులు, జయంతులు అట్టహాసంగా చేసుకునే నాయకులు మద్యాన్ని ప్రోత్సహిస్తూ, పెంచిపోషిస్తుంటే ఏమనుకోవాలి? మద్యాన్ని తాగండి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచండి అంటూ ప్రభుత్వమే తాగిస్తున్నదంటే పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ఆదాయం కోసమే ఇదంతా చేస్తున్నామని చెప్పొచ్చు. సంపాదనకు ఎన్నో మార్గాలున్నాయి. వ్యక్తులు కానీ, సంస్థలు కానీ అందులో ప్రజలచేత ఎన్నికైన ప్రజాప్రభుత్వాలపై ఎంతో బాధ్యతుంటుంది. ఒకపక్క ప్రజాసంక్షేమం కోసం వారి అభ్యున్నతి కోసం ఆరోగ్యం కోసం కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని ఖర్చుపెడుతూ, మరోకపక్క మద్యం సేవించి ఆరోగ్యాన్ని పాడుచేసుకునే విధంగా ప్రభుత్వాలే వ్యవహరిస్తే ఎవరిని నిందించాలి?ఎవరికి చెప్పుకోవాలి?**

**దామెర్ల సాయిబాబ**

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి వంటబట్టడం లేదు. మరొకటి వదిలిపెట్టడం లేదు అన్నట్లుగా ఉంది మద్యం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. మద్యం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో, ఎన్నిలక్షల కుటుంబాలు ఈ మద్యం రక్కసి కోరల్లో చిక్కి చితికిపోతున్నాయో పాలకులకు తెలియంది కాదు. కోట్లాది మంది ప్రజల ఆరోగ్యంపై మద్యం పంజా విసురుతుందనే విషయం తెలియనివారు లేరు. అయినా పాలకులు ఈ వ్యాపారాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. మద్యాదాయమే మహా ప్రసాదంగా భావించే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. దేశంలో పెరుగుతున్న నేరాలు, ఘోరాలకు మద్యం కారణాల్లో ఒకటనేది కాదనలేని వాస్తవం. మానవజాతిని పట్టిపీడిస్తున్న ఈ రక్కసిని పారద్రోలేందుకు గతంలో ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. మహాత్ముడు జాతికి అందించిన అమృతసందేశం ఈ మహమ్మారిని కూకటివేళ్లతో పీకివేయాలనేదే. కానీ ప్రతియేడాది క్రమంతప్పకుండా మహాత్ముని వర్ధంతులు, జయంతులు అట్టహాసంగా చేసుకునే నాయకులు మద్యాన్ని ప్రోత్సహిస్తూ, పెంచిపోషిస్తుంటే ఏమనుకోవాలి? మద్యాన్ని తాగండి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచండి అంటూ ప్రభుత్వమే తాగిస్తున్నదంటే పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ఆదాయం కోసమే ఇదంతా చేస్తున్నామని చెప్పొచ్చు. సంపాదనకు ఎన్నో మార్గాలున్నాయి. వ్యక్తులు కానీ, సంస్థలు కానీ అందులో ప్రజలచేత ఎన్నికైన ప్రజాప్రభుత్వాలపై ఎంతో బాధ్యతుంటుంది. ఒకపక్క ప్రజాసంక్షేమం కోసం వారి అభ్యున్నతి కోసం ఆరోగ్యం కోసం కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని ఖర్చుపెడుతూ, మరోకపక్క మద్యం సేవించి ఆరోగ్యాన్ని పాడుచేసుకునే విధంగా ప్రభుత్వాలే వ్యవహరిస్తే ఎవరిని నిందించాలి?ఎవరికి చెప్పుకోవాలి? ఇదంతా ఒక ఎత్తు అయితే మద్యంమత్తులో జరుగుతున్న నేరాలు, ఘోరాలు అన్నీఇన్నీకావు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, హత్యలు తదితర నేరాల్లో నిందితుల్లో తొంభైశాతంపైగా మద్యం మత్తులో ఉన్నవారే. ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులో కానీ, అంతకుముందు, ఆ తర్వాత ఇటీవల తెలుగురాష్ట్రాల్లో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యల్లో కూడా నిందితులు మద్యం మత్తులో తూగుతున్నవారే. ఈ మద్యంమత్తులో మానవ సంబంధాలు, నైతిక విలువలకు తిలోదకాలిచ్చి భార్యలను, తల్లులను, పిల్లలను, మట్టుపెడుతున్న తాగుబోతులు ఎందరో ఉన్నారు. ఇక ప్రమాదాల విషయం చెప్పక్కర్లేదు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రమాదాల్లో అధికశాతం మద్యంమత్తుకు సంబంధించినవే. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ అన్నెంపున్నెం ఎరుగని అమాయకులను బలి తీసుకుంటున్నారు. లక్షలాది కుటుంబాల్లో చిచ్చుపెడుతున్నారు. హైదరాబాద్ నగరంలో చూసినా యువత మద్యంమత్తులో తూగుతూ మితిమీరిన వేగంతో ఎంతమందిని పొట్టనపెట్టుకున్నారో,ఎన్ని కుటుంబాల్లో చిచ్చుపెట్టారో లెక్కేలేదు. ఆ కుటుంబాలు దుఃఖసాగరం నుండి ఏళ్లతరబడి కోలుకోలేకపోతున్నాయి. ఎవరు ఎన్ని సంతాపాలు చెప్పినా, ఓదార్పుమాటలు చెప్పినా పోయిన ప్రాణాలు తిరిగిరావు. వారి గర్భశోకాన్ని తీర్చలేవు. ఆమధ్య సికింద్రాబాద్‌లో ఉదయమంతా పనితో అలిసిపోయి రోడ్డుపక్కనే చిన్నగుడిసెలో నిద్రిస్తున్న యువకుడిని తాగిన మత్తులో కారునడిపి పొట్టన పెట్టుకున్నాడొక వాహనదారుడు. భర్తను కోల్పోయిన ఆ ఇల్లాలు దుఃఖం మాటల్లో తీర్చగలమా? ఇలా ఎందరో భిక్షగత్తెలుగా మారిపోయారు. గతంలో రాజధాని నడిబొడ్డులో పట్టపగలు అందరు చూస్తుండగా మద్యం మత్తులో జరిగిన ప్రమాదంలో చిన్నారిరితోసహా ముగ్గురు ప్రాణాలు కోల్పోవడంతో అందరి హృదయాలను కలిచివేసింది. పెద్దఎత్తున చర్చ జరిగింది. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పాలకులు పెద్దపెద్ద ప్రకటనలు కూడా చేశారు. ఆ తర్వాత కూడా యధావిధిగానే జరుగుతున్నాయి. ఔటర్‌రింగ్ రోడ్డుపై కొందరు మద్యంమత్తులో మోటార్ సైకిల్, కార్లతో చేస్తున్న విన్యాసాలు ఎందరిని బలితీసుకుంటున్నాయో ఒక్కసారి మనస్సుపెట్టి ఆలోచించాలి. ప్రమాదాల్లో శాశ్వత అంగవికలురై, కుటుంబ సభ్యులకు భారమై దుర్భరంగా జీవితం సాగిస్తున్న అభాగ్యులెందరో ఉన్నారు. మద్యం వినియోగం పెరిగే కొద్దీ ప్రమాదాల సంఖ్యకూడా పెరిగిపోతున్నది. వాస్తవంగా చూస్తే


**ఒక్క మాట**

రోడ్లు అభివృద్ధికి సోపానాలు అంటారు. అలాంటి సోపానాలు, మరొకపక్క అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారవుతున్న వాహనాలే కేవలం మద్యంతాగి నడపడంవల్ల నిత్యం మృత్యు కూపాలుగా మారుతున్నాయి. మొన్న హైదరాబాద్ శివారులో వివాహానంతరం వరుడు ఇంటికి వెళ్తున్న డిసిఎం వ్యాన్ కేవలం మద్యం మత్తులో ఉన్నడ్రైవర్ నడపడంతో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొంది. పెళ్లిబృందంలోని ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మరణించగా మరోపది మంది వరకు గాయపడ్డారు. కేబిన్‌లో కూర్చొని ఉన్న పెళ్లికూతురుకి రెండుకాళ్లు విరిగిపోగా వరుడికి తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పెండ్లికుమార్తె గురువారం మరణించింది.తాము చేయని తప్పుకు అల్లారు ముద్దుగా పెంచుకొన్న తమ బిడ్డకు వివాహం చేసి పెండ్లి కూతురుగా అత్తవారింటికి పంపిన కొన్ని గంటల్లోనే కాళ్ల పారాణి ఆరకముందే తీవ్రగాయాలపాలై ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి ప్రాణాలు వదిలితే,పెండ్లి పందిరిలో శవాన్ని పెట్టి అంత్యక్రియలు నిర్వహించిన ఆ తల్లితండ్రుల గర్భశోకం ఏమిచ్చి తీర్చగలం? ఏ ఓదార్పు మాటలు వారికి ఊరట కలిగిస్తాయి? ఆ వాహనం నడి పిన డ్రైవర్ మద్యం మత్తే ఈ దారుణానికి కారణం. పోనీ కనీసం భవిష్యత్‌లోనైనా ఆ డ్రైవర్ మద్యం తాగి వాహనాలు నడపకుండా చేయగల్గుతారా? అంటే అదీలేదు. ప్రమాదాల్లో వేలాది మంది మృతి చెందుతున్నారు. ఎందరో క్షతగాత్రులవుతున్నారు. వీటిలో అధికశాతం మద్యంమత్తులో వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నాయి. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పారద్రో లేందుకు పాలకులకు మనస్సు ఒప్పుకోకపోవడం దురదృష్టకరం. మద్యపాన నిషేధం అమలు, ఆచరణలో ఎన్నో కష్టనష్టాలున్నాయని, ప్రధానంగా పొరుగు రాష్ట్రాల్లో నిషేధించకుండా తెలుగు రాష్ట్రాల్లో నిలిపివేస్తే ఆశించిన ప్రయోజనాలు చేకూరవనేది ఒక వాదన.అక్కడి నుంచి మద్యం వ్యాపారులు నిషేధించిన రాష్ట్రాలకు తరలిస్తారనేది వాస్తవమే కావొచ్చు. కానీ మద్యంనిషేధం మన తెలుగురాష్ట్రాలనుంచే ఎందుకు ఆరంభం కాకూడదో ఆలోచించాలి. మద్యనిషేధం మొట్టమొదటిసారిగా అమలులోకి వచ్చినప్పుడు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 16 ఆంధ్ర జిల్లాల్లో విజయవంతంగా నిషేధాన్ని అమలు చేశారు. మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాలను ప్రజలకు వివరించే ప్రయత్నం పెద్దఎత్తున చేశారు. ఫలితంగా ఆనాడు తాగుబోతులకు సమాజంలో ఏమాత్రం విలువ ఉండేదికాదు. ఒకరకంగా సామాజిక బహిష్కరణకు గురైనట్లు భావించేవారు. అందుకే ఎక్కడో రహస్యంగా మద్యం సేవించినా పదిమందిలోకి రావడానికి భయపడేవారు. ప్రభుత్వం చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తూనే మద్యం సేవించిన వారిని బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారంటే ఆనాటి పాలకులు ఎంత త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేశారో అర్థం చేసుకోవచ్చు. ఒక దశలో రాష్ట్ర రాజకీయాలు కూడా సారారాజుల ముందు దాసోహం అనే పరిస్థితి ఏర్పడింది. ఆ తరుణంలో నెల్లూరు జిల్లాలో ఉద్యమం ఉవ్వెత్తున లేచి రాష్ట్రమంతా విస్తరించింది. కొందరు స్వాతంత్ర్య సమర యోధులు, మరికొందరు అధికారులు పరోక్షంగానో, ప్రత్యక్షంగానో తమవంతు సాకారం అందించడంతో 1994 ఏప్రిల్‌లో సారాను నిషేధిస్తూ పాక్షిక మద్యనిషేధాన్ని ప్రకటించారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉంటూ అధికారపీఠాన్ని అధిష్టించేందుకు ఆరాటపడుతున్న తెలుగుదేశం అధినేత ఎన్టీరామారావు పాక్షిక నిషేధంతో ఆశించిన ఫలితాలు రావని, సంపూర్ణ మద్యనిషేధమే సరైన మార్గమని పిలుపునిచ్చారు. ఆ ఎన్నికల్లో ఆ నినాదం తెలుగుదేశం పార్టీకి ఎంతగానో ఉపయోగపడింది. తెలుగుదేశం పార్టీ గద్దెనెక్కింది. వేలాదిమంది ప్రజలు, పార్టీ కార్యకర్తలు సమక్షంలో హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ఎన్టీరామారావు ప్రమాణస్వీకారం చేసిన వెంటనే సంపూర్ణ మద్యనిషేధాన్ని ప్రకటిస్తూ మొదటి ఫైల్‌పై సంతకం చేశారు. ఆ తర్వాత వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం మద్యం అమ్మకానికి తెరలేపింది. మళ్లీ మద్యపాన నిషేధాన్ని కాంగ్రెస్ నేతలు వాడుకున్నారు. దశలవారీగా తగ్గిస్తామని ఉపన్యాసాలే కాదు మేనిఫెస్టోలో కూడా చేర్చారు. ఆనాటి నుంచి మద్యం వ్యాపారం అంతకంతకు పెరుగుతూ వస్తున్నది. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. మద్యాదాయమే ప్రభుత్వాలకు ప్రధాన ఆదాయంగా మారిపోయింది. మొత్తం మీద మద్యంరక్కసి అదుపుతప్పిపోతున్నది. మద్యంతో చితికిపోతున్న కుటుంబాల ఆవేదన పాలకులకు అర్థంకావడం లేదు. రోగమొక్కటైతే మందు ఒకటి ఇస్తున్నట్లుగా ఉంది. ●

# ఎన్నికల్లో ప్రజావసరాలే ప్రధాన అజెండా కావాలి!

**ఐ.ప్రసాదరావు**

రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో (లోక్‌సభ ఎన్నికలు) ప్రధాన రాజకీయ పార్టీలు, ప్రజల జీవితాలను మెరుగుపరిచే అంశాలను పరిగణనలోకి తీసుకొని, వారి వారి అజెండాలను రూపుదిద్దుకుని, ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగాలి. ప్రజలు తమ కాళ్లపై తాము స్వతంత్రంగా బతికే పరిస్థితి నెలకొనే విధంగా రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోను సిద్ధం చేసుకోవాలి. ముఖ్యంగా భవిష్యత్ ఎన్నికల్లో యువఓటర్లే కీలకం. రాజకీయ పార్టీల భవితవ్యం నిర్ణయిస్తారు అని గ్రహించాలి. ముఖ్యంగా నిరుద్యోగం రూపుమాపుతాం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాం అనే భావన యువతలో కలిగించాలి. అలాగే 2004 సెప్టెంబర్ నుంచి దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లో అమలు చేస్తున్న నూతన పెన్షన్ విధానం రద్దు చేసి,పాత పెన్షన్ విధానం పునఃప్రారంభం చేయుట ద్వారానే ఉద్యోగులు ఆయా పార్టీలకు మద్దతు ఇచ్చే పరిస్థితి కనపడుతోంది. తాజాగా హిమాచల్‌ప్రదేశ్,కర్ణాటక ఎన్నికలు ఈ విషయాన్ని రుజువు చేశారు. ఇక సామాన్య ప్రజలకు ఉచితాలు, సంక్షేమ పథకాలు ఇబ్బడిముబ్బడిగా వడ్డించే కంటే నిత్యావసర వస్తువుల ధరలు నిర్ణయం చేసే భరోసా కల్పించాలి. ముఖ్యంగా అందరికీ విద్యవైద్యం అందించేందుకు పార్టీలు సమాయత్తం కావాలి. అప్పుడు మాత్రమే ప్రజలు అండగా ఉండే అవకాశం ఉంది. ఈ దశాబ్దకాలంగా పెట్రోల్, డీజిల్ గ్యాస్‌ధరలు భారీగా పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలు జీవితాలు దుర్భరం అవుతున్నాయి. ముఖ్యంగా కొవిడ్ కాలంలో ప్రజలు పడిన యాతన ముఖ్యంగా లాక్‌డౌన్ కాలంలో మొదలైన ఇబ్బందులు నేటికీ వెంటాడుతున్నాయి. ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా ప్రయత్నాలు చేయాలి. ప్రజల మధ్యన కుల,మత, ప్రాంతీయ భాషా చిచ్చులు పెట్టే సంస్కృతికి అన్ని రాజకీయపార్టీలు స్వస్తి పలకాలి. లౌకిక ప్రజాస్వామ్య విలువలకు పెద్దపీట వేయాలి. ముఖ్యంగా మన భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం అనే భావనకు కట్టుబడి ఉంటూనే ఆయా




పార్టీల వైపు ప్రజలు చూస్తారు అనే విషయం మరువరాదు. ఏ రాజకీయ పార్టీకైనా ఆయా ప్రాధాన్యతను బట్టి కొంత సాలిడ్ ఓటు బ్యాంకు ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో వివిధ శాసన సభల ఎన్నికల్లో, లేదా లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన వారిలో ఎక్కువగా స్వల్ప మెజారిటీతో విజయం సాధిస్తున్నారు అనే వాస్తవాన్ని గ్రహించాలి. ఓటర్ల సంఖ్య మాత్రం మైనారిటీ వర్గాల ప్రజలు, మేధావులు, యువత, ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులే అని అన్ని పార్టీల వారు గ్రహించి ముందుకు సాగాలి. అందుచేతనే రాబోయే ఎన్నికల్లో ప్రతీ రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోను అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో తయారు చేసుకోవాలి. కేవలం విద్వేష ప్రసంగాలు, తాత్కాలిక ఉద్రేకాల ద్వారా కుల,మత, ప్రాంతీయ భాష వంటి విషయాల ద్వారా ఓట్లు దండుకుందాం అని అనుకుంటే పప్పులో కాలేసినట్టే.భారతదేశాన్ని భవిష్యత్తులో ఒక అభివృద్ధి చెందిన దేశంగా నిర్మించాలంటే ముఖ్యంగా భారత రాజ్యాంగం ఆశయాలకు అనుగుణంగా పార్టీల పనితీరు, మేనిఫెస్టో ఉండాలి. ప్రభుత్వ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ మానుకోవాలి. కేవలం దేశ సంపద కొంతమంది పెట్టుబడిదారుల చేతిలో పెట్టడం మానుకోవాలి. వ్యవసాయ ఉత్పత్తిరంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రజాస్వామ్యవ్యవస్థలో అధికార పక్షం, ప్రతిపక్ష పార్టీలను గౌరవించాలి. వారిచ్చే సూచనలు సలహాలు పాటించాలి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైనవారు అధికారం ఉంది కదా అని నియంతల వలే పాలన చేస్తే భవిష్యత్తు భంగపాటుతప్పదు. ఇది చరిత్ర చెబుతున్న వాస్తవం. ప్రస్తుత కాలంలో మనదేశంలో పాలకులు చరిత్రను తిరగరాసే పనిలోపడ్డారు. ఒంటెద్దుపోకడపోతే, భవిష్యత్తులో వీరి చరిత్ర ప్రశ్నార్థకంగా మారుతోంది. చరిత్ర ద్వారా గత తప్పులు గ్రహించి, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి. ముఖ్యంగా మనదేశంలో ప్రజలు, ఓటర్లు సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకున్న సంఘటనలు గతంలో చాలా ఉన్నాయి. చాలా మంది పాలకులను, పార్టీలను తమ ఓటు ద్వారా భవిష్యత్తు లేకుండా చేసిన విషయం తెలిసిందే. కావున రాబోయే ఎన్నికల్లో ప్రతీ రాజకీయ పార్టీ తమ విజయానికి అనుగుణంగా ప్రజల భవిష్యత్తును మార్చడంలో క్రియాశీలకంగా వ్యవహరించాలి. అందరికి భరోసా కల్పించాలి. అప్పుడు మాత్రమే ఆయా పార్టీలు అధికార పగ్గాలు చేపట్టి మంచి పాలన అందిస్తారు అని అందరూ భావిద్దాం. ●

# వడదెబ్బకు విలవిల్లాడుతున్న జనం

**ఆళవందార్ వేణుమాధవ్**

ఈ సంవత్సరం గతంలో లేనివిధంగా దేశంలో అధిక ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో బయటకు వెళ్తే వడదెబ్బ తగలడం మాత్రం ఖాయం. ఎండలో ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా తిరిగితే శరీరం అదుపు తప్పుతుంది. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే వ్యవస్థ బలహీనపడి వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. చల్లని మట్టి కుండలో నీళ్ల తాగుతూ శరీరాన్ని సమతులంగా ఉంచుకోవడం ద్వారా వడదెబ్బ నుంచి బయటపడొచ్చు.చాలా మంది బయట తిరిగితేనే వడదెబ్బ తగులుతుందని భావిస్తారు. అయితే ఇంట్లో కూర్చున్నవారికికూడా వడదెబ్బ తగులుతుంది. ఇంట్లో ఎక్కువ వేడి, ఉక్కపోత ఉన్నప్పుడు శరీరంలో నీటి శాతం తగ్గిపోయి వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంది. మనదేశంలో 90 శాతం భూభాగం వేడి గాలులకు గురయ్యే ప్రమాదం ఉందంటున్నారు. ఆ పరిణామాల ప్రభావం మేరకు ఉదయం నుంచే ఎండ భగభగ మండిపోతుంది. దేశవ్యాప్తంగా ఇవే పరిస్థితులు ఉంటున్నాయి. 2050 నాటికి దేశంలోని 24 నగరాల్లో వేసవి ఉష్ణోగ్రతల సగటు 35 డిగ్రీలకు మించిపోనుందని ఓ అంచనా తెలుపుతుంది. ప్రపంచంలో అధిక వేడి ఉంటున్న దేశాల్లో భారత్ ఒకటి కావడం ప్రమాద సంకేతమని అంటున్నారు. అలాగే ప్రకృతి విపత్తుల పరంగా రాష్ట్రంలో వడగాలులు ఎక్కువగా ప్రాణాలు తీస్తున్నాయి. భానుడి భగభగలతో రాష్ట్రంలో గత మూడు,నాలుగు రోజులుగా గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటాయి. ఈ వడ దెబ్బకు ముగ్గురు మరణించారు. ఈసారి వడగాలులు తీవ్రత పెరగనుందని అందుకు తగ్గట్టుగా కేంద్ర,రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు రాబోయే నీటి ఎద్దడిని తట్టుకునేలా వేసవి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాల్సి ఉంది. శరీర సాధారణ ఉష్ణోగ్రత 98.4 డిగ్రీల ఫారెన్ హీట్ ఉంటుంది. అంతకంటే ఎక్కువైతే జ్వరం వస్తుంది. మన శరీర ఉష్ణోగ్రతలు 101 డిగ్రీల ఫారెన్‌హీట్‌కు పెరిగితే వడదెబ్బకు గురైనట్లు గుర్తించాలి. ఎండలో ఎక్కువగా తిరడం వల్ల గుండె లయ తప్పుతుంది. శరీరంలోని శక్తినంతా పీల్చేసిన అనుభవం కలుగుతుంది. మెదడు కూడా సమతుల్యత తప్పుతుంది. ఈ పరిస్థితిని తట్టుకోలేకపోతే మరణాలు సంభవిస్తాయి. వడదెబ్బ



వల్ల శరీరంలోని నీటి శాతం తగ్గి చెమటపట్టడం నిలిచిపోతుంది. నాడివేగం పెరుగుతుంది. శరీరం అదుపు తప్పుతుంది. కళ్లు మసకబారుతాయి. వెంటనే నివారణ చర్యలు చేపట్టకపోతే కోమాలోకి జారుకుంటారు. పొడి చర్మం ఉండేవారు త్వరగా వడదెబ్బకు తగిలే అవకాశం ఎక్కువ. శరీరంలోని రక్తకణాలు కుంచించుకుపోవడం వల్ల కిడ్నీలు, లివర్ దెబ్బతింటాయి. వడదెబ్బ యాక్సిడెంట్ లాంటిది. అనుకోకుండా సంభవిస్తుంది. 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, చిన్నారులు, క్రీడాకారులు, గర్భిణీలు, బాలింతలపై ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలిక వ్యాధులు, స్థూలకాయులు, మద్యం ఎక్కువగా తాగేవాళ్లు, అతిగా ఔషధాలు తీసుకొనేవారు సైతం జాగ్రత్తగా ఉండాలి. వేసవిలో ఎక్కువ సేపు ఎండలో పనిచేసే కూలీలు, కార్మికులు, ఉద్యోగులు చాలా జాగ్రత్తగా ఉండాలి. కొందరికి కళ్లు లాగుతాయి. తలనొప్పి వస్తుంది. వడదెబ్బ ప్రభావం ఎక్కువగా ఉంటే వాంతులు, విరేచనాలు ఏర్పడతాయి. శరీర ఉష్ణోగ్రత బాగా పెరుగుతుంది. జ్వరం వస్తుంది. దాహం ఎక్కువగా ఉంటుంది.తలతిరగడం, మతి కోల్పోవడం వంటి లోపాలు కనిపిస్తాయి. వేసవిలో ఈజాగ్రత్తలు పాటించాలి.వడదెబ్బ తగిలినతర్వాత మళ్లీ ఎండలోకి వెళ్లకూడదు. విశ్రాంతి తీసు కోవాలి. వడదెబ్బ తగిలిన వ్యక్తిని చల్లని ప్రదేశంలోకి తీసు కెళ్లాలి. శరీరాన్ని ఐస్ లేదా నీటితో తుడవాలి. వెంటనే వైద్యుడి వద్దకువెళ్లాలి. వడదెబ్బ తగలకుండా ఉండాలంటే ఎండలో బయటకు వెళ్లేటప్పుడు తలకు క్యాప్‌పెట్టుకోవాలి. గొడుగు తీసుకెళ్లాలి.రోజుకు ఐదారు లీటర్లకు తగ్గకుండా నీరుతాగాలి. సమయానికి తగిన ఆహారం తీసుకోవాలి. ఉప్పు కలిపిన ద్రవాలు తాగాలి. వదులైన కాటన్‌దుస్తులు ధరించాలి. వేసవిలో శీతల పానీయాలు అంత మంచివి కాదు. వాటికి బదులు కొబ్బరి బోండాలు, మజ్జిగ తాగాలి. వడదెబ్బ వల్ల కళ్లు పొడిబారే అవకాశం ఉంది. కాబట్టి బయటకు వెళ్లేటప్పుడు తప్పకుండా సన్‌గ్లాసెస్ పెట్టుకోవాలి. బయటకు వెళ్లేటప్పుడు తప్పకుండా నీళ్ల బాటిల్ లేదా ఓఆర్ఎస్ వెంట తీసుకొని వెళ్లాలి. ఈ చిట్కాలు పాటిస్తే వడదెబ్బ నుంచి సురక్షితం. ఈ వేసవిలో కీరదోస ముక్కల్ని ఎక్కువగా తినాలి. దీనివల్ల శరీరానికి నీటితో పాటు పోషకాలు కూడా అందుతాయి. మలబద్ధక సమస్య కూడా తగ్గుతుంది.శరీరంలో నీటి శాతాన్ని పెంచే పుచ్చకాయ, కొబ్బరి నీళ్లు తాగాలి. ఈకాలంలో సలాడ్స్, కాయగూరలు, ఫ్రూట్ జ్యూస్‌లు తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ●



# ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని అట్టహాసంగా ప్రారంభం

-ఎన్‌టిఆర్ క్రికెట్ ట్రోఫీ - సనపల వరప్రసాద్ క్రీడా పోటీలు ప్రారంభం

: గంటా శ్రీనివాసరావు, దువ్వారపు రామారావు



7లో

# నల్లధనాన్ని అరికట్టే చర్యలకు వైసీపీ సంపూర్ణంగా మద్దతు



విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త

నల్ల ధనాన్ని అరికట్టే చర ్యలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తుంది. అందులో భాగంగానే 2000 నోట్లును రద్దు చేయాలన్న ఆర్‌బీఐ నిర్ణయిన్ని స్వాగతిస్తున్నాం అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పార్లమెంటరీ పార్టీ లీడర్ విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో తెలిపారు.

# జగనన్న ఆణిముత్యాలకు సత్కారం

## ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త

ప్రభుత్వం విద్యా సంస్థల్లో చదివి ఇటీవల జరిగిన పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్ధులకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆణిముత్యాలు పేరిట సత్కరించనున్నట్టు రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు సామాజిక మాధ్యమాల వేదికగా శుక్రవారం ఆయన పలు అంశాలు వెల్లడించారు పదో తరగతి పరీక్షల్లో టాప్-3లో నిలిచిన వారికి పురష్కారాలు అందజేయునున్నారని అలాగే ఇంటర్మీడియట్‌లో ప్రతి గ్రూపులో సత్కరించనున్నట్లు తెలిపారు. పదో తరగతిలో 1246, ఇంటర్మీడియట్‌లో 1585



మంది సత్కారానికి అర్హత సాధించినట్టు ఆయన వెల్లడించారు.

### వలంటీర్లకు పురష్కారాలు

వలంటీర్లు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా వారికి వందనం చెబుతూ వరసగా మూడో మిగతా 7లో

# శృంగవరపు కోట నుంచి అనకాపల్లి మార్గమధ్యలో...

- టీ దుకాణ యజమానురాలు కలికి శివమ్మతో సంభాషణ
- టీడీపీ అధికారంలోకి వచ్చాక ఇళ్లు కట్టిస్తామని చంద్రబాబు హామీ

విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త

శృంగవరపు కోట నుంచి అనకాపల్లి వెళ్తూ మార్గమధ్యలో సరిపల్లి వద్ద ఆగి టీ దుకాణం వద్ద టీ తాగిన మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు శుక్రవారం ఉదయం ఆగి టీ దుకాణం యజమానురాలు కలికి శివమ్మతో సంభాషించారు. కష్టసుఖాలను ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కష్ట సుఖాలను చంద్రబాబుతో మాట్లాడుతూ టీ దుకాణంతో పూట గడవడం కష్టంగా మారిందని ఆమె తెలిపారు. తమకు ఇళ్ళు లేదు అని పిల్లల్ని చదివించే ఆర్ధిక స్తోమత లేదంటూ చంద్రబాబుకు తమ బాధలు చెప్పుకున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించి టీడీపీ అధికారంలోకి వచ్చాక ఇళ్లు కట్టిస్తామన్నారు. పిల్లల్ని చదివించేందుకు ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ధన పిశాచి జగన్...

-నీతికి నిజాయితీకి ఉత్తరాంధ్ర ప్రజలు..

-ఉత్సవాంగా బాబు రోడ్ షో.. 40వేల కోట్లు విలువైన భూములు దోచుకున్నారు : జనసంద్రంగా మారిన అనకాపల్లి









అనకాపల్లి, మే 19, ప్రభాతవార్త

ధన పిశాచి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని రానున్న రోజుల్లో గద్దె దించేరోజులు దగ్గర పడ్డాయి అన్నారు. ఇదేం ఖర్మ కార్యక్రమంలో బాగా శుక్రవారం అనకాపల్లిలో జరిగిన బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ విశాఖలో దసపల్లా భూములు మధురవాడ, భూములు దోచుకోవడంలో వైసీపీ వాళ్ళకి చెల్లింది. ప్రజల నుంచి భూములు దోచుకుంటూ వైసీపీ నాయకులు వ్యాపారాలు చేస్తున్నారని, రానున్న రోజుల్లో గద్దె దించే రోజులు దగ్గర పడ్డాయి అన్నారు. ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి భూములు దోచుకుంటూ వైసీపీ నాయకులు వా ్యపారాలు చేస్తున్నారు. బాబాయ్ చంపిన వ్యక్తిని కాపాడడానికి జగన్ తహతహలాడుతున్నారని అన్నారు. విశాఖ అనేక కంపెనీలు తీసుకోస్తే తరిమేసే ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. విశాఖ మీద ప్రేమ కన్నా భూములు మీద ప్రేమ ఎక్కువ రుషికొండను కూడా గుండు చేసిన ఘనత జగన్‌కి దక్కిందని, అనకాపల్లి అనగానే బెల్లం గుర్తోస్తుంది రాష్ట్రంలోనే బెల్లం మంచి గిరాకీ ఉండేది నేడు చెరుకు రైతులు ఆవేధన పట్టించుకునే నాధుడు కరువు, రైతుల పైన విజిలెన్స్ కేసులు పెట్టడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు గురువుతున్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే బెల్లం మార్కెట్ను అభివృద్ధి పరుస్తాను టిడిపి అధికారం ఉంటే సృజల స్రవంతి మిగతా 7లో

# దేవాలయాల అభివృద్ధికి సహకరించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి విజయసాయిరెడ్డి కృతజ్ఞతలు



జగదాంబ, మే 19,ప్రభాతవార్త

పల్నాడులో గల కోటప్ప కొండ దేవాలయం, ఒంటిమెట్టలో గల శ్రీకోదండరామ దేవాలయాలను 'ప్రసాద్' స్కీం ద్వారా అభివృద్ధి, మరమ్మతులు చేసేందుకు సహకరించిన యూనియన్ మినిస్టర్ ఆఫ్ కల్చర్ అండ్ టూరిజం శ్రీ. జి. కిషన్‌రెడ్డికి రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కృతజ్ఞుతలు తెలిపారు. వివిధ రకాలుగా ఎన్నో విజ్ఞుప్తులు వచ్చిన మీదట దాన్ని క్షుణ్ణంగా వివిధ శాఖలవారితో చర్చించి రాష్ట్రప్రభుత్వం నుంచి వచ్చిన విజ్ఞప్తులను గుర్తించి వాటిని నిబంధనలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని రాష్ట్రప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసినట్టు యూనియన్ మినిస్టర్ ఆఫ్ కల్చర్ అండ్ టూరిజం మంత్రి జి. కిషన్‌రెడ్డి తెలిపారు.

# ఒకేసారి వయోజన ఓటింగ్ పద్దతితో భారత ఎన్నికల ప్రజాస్వామ్యం విజయవంతం

## ఎంపి విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త

2023 జనవరి 1 నాటికి దేశంలో మొత్తం ఓటర్లు 94.50 కోట్లకు పైన ఉన్నారని, భారత ఎన్నికల సంఘం డేటామేస్‌ప్రకారం కొత్త ఏడాది మొదటిరోజున ప్రచురించిన మొత్తం ఓటర్లసంఖ్య 94,50,25,694 ఈ సమాచారాన్ని నాటి న్యాయశాఖ మంత్రి కిరణ్‌రిజీజు రాజ్యసభకు ఫిబ్రవరి 2న ఓ లిఖిత జవాబులో తెలిపారు. రాజ్యాంగం ప్రకారం తొలిసాధారణ ఎన్కిలకు ముందు 1951లో మొత్తం నమోదైన ఓటర్లు 17 కెట్లు 32 లక్షలని, ఐదేళ్ళ తర్వాత 1957 ఎన్నికల సమయానికి వారి సంఖ్య 19.37కోట్లకు పెరిగిందని కొద్ది నెలల క్రితం రాజకీయ పక్షాలకు రాసిన లేఖ ద్వారా ఎన్నికల కమిషన్ వివరించింది. ఇలా దేశంలో కేవలం నివాసం (పౌరసత్వం) .నిర్ణీత వయసుకు చేరుకోవడం అనే రృధానఅర్హతల ద్వారా రపజలకు ఓటు హక్కు కల్పించే విధానం ప్రవేశపెట్టడం వెనుక ఆసక్తికర నేపథ్యం ఉంది. రపజలను వర్గాలుగా విభజించి ఒకదాని తర్వాత ఒక తరగతి జనానికి ఓటుహక్కు ఇవ్వలేదు. స్వతంత్ర భారతదేశం. నిర్ణీత వయసు నిండిన 1947లో 21 ఏళ్ళ. 1989 నుంచి18) ప్రజలందరికి జాతి, మత, కుల లింగభేధం లేకుండా ఓటు హక్కుకల్పించిన దేశంగా ఇండియా ప్రపంచంలో సంచనలం సృష్టించింది. పాశ్చాత్య దేశాల్లో మొదట ఉన్నత వర్గాలకు తర్వాత కార్మికుల, మిగతా 7లో

# 2వేలు, 5 వేలు రూపాయల నోట్లను సర్క్యులేషన్ నుంచి ఉపసంహరించుకోవడం అత్యవసరం

## : ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు



విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త

మొదటి దశలో రూ.2000 డినామినేషన్ నోట్లను, రెండవ దశలో రూ.500లు డినిమినేషన్ నోట్లను సర్క్యులేషన్ నుంచి ఉపసంహరించుకోవడం అత్యవసరం. నేను మీ దయతో ఈ కింది వాటిని మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నానని రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్ శక్తికాంతదాస్‌జికి విజ్ఞప్తి చేశారు. తగిన చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. మనదేశంలో 2000 రూపాయలు, రూ500 డినిమినేషన్ నోట్లలో రాజకీయ నాయకులు, బ్యూరోకాట్‌ల ద్వారా భారీగా నల్లధనం నిల్వ ఉంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మద్యం ఇసుక/మైనింగ్/రియల్‌ఎస్టేట్ మాఫియా కారణంగా భారీ మొత్తంలో నగదు నిల్వలు ఉండడం వల్ల అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలపై (2024) ప్రభావం చూపుతుందనే భయం సర్వత్రా నెలకొంది. ప్రభుత్వం చూపుతుందనే భయం సర్వత్రా నెలకొంది. ప్రభుత్వం డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది, ఇప్పుడు దాదాపు ప్రతి ఒక్కరూ జనధన్‌ఖాతాలు, మిగతా 7లో

# కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఘనస్వాగతం పలికిన బిజేపీ శ్రేణులు



విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం విశాఖకు విచ్చేసిన ఆయనకు విశాఖ జిల్లా బిజెపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. భారత పర్యటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి విశాఖ విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికారు. ఏపీ బీజేపీ ప్రోటోకాల్ కన్వీనర్ బాల రాజేశ్వరరావు, పరశురామ్, రాజు, ఫృద్వి రాజు పలువురు బిజెపి శ్రేణులు పెద్దఎత్తున స్వాగతం పలికారు.

# గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నబాబు రాజు

విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త

రాంబిల్లి మండలం గోవిందపాలెం సచివాలయం గోవిందపాలెం గ్రామంలో శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు (కన్నబాబు) మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్ళి జగనన్న పరిపాలనలో సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు అందిన లబ్ధి గురించి వివరిస్తూ అర్హత ఉండి ఇంకా ఏమైనా పథకాలు అందలేదా అని ప్రజలను అడిగి తెలుసుకుని అర్హులైన వారికి తక్షణమే ఆ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాధికారులను సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం అనంతనం సచివాలయం సిబ్బందికీ వాలంటీర్లకు ఏర్పాటు చేసిన సమావేశంలో వాలంటీర్ల పనీతీరు ను అభినందిస్తూ ఎమ్మెల్యే సొంత నిధులతో కొనుగోలు చేసిన వాటర్ ప్రూఫ్ బాగ్స్‌ను యువ నాయకులు తేజ చేతుల మీదుగా





వాలంటీర్లకు చిరు కానుకగా అందజేయడం జరిగింది. గోవిందపాలెం గ్రామంలో పకుర్తి వరహాలు అనే మహిళ భర్త కనిపించకుండా పోయి 10 సంవత్సరాలు అవుతుందని ఇద్దరు ఆడపిల్లలతో పోషణకు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సంగతి మిగతా 7లో

# అర్హులకు సంక్షేమం అందజేయడంలో వాలంటీర్ల పాత్రే కీలకం

ఉత్తమ గ్రామ/వార్డు వాలంటీర్లకు సేవా పురస్కారాల ప్రదానం - జిల్లాలో 9560 మంది వాలంటీర్లకు సేవా పురస్కారాలు





7లో

# ఉపాధి హామీ పథకంలో కోత విధించడం అన్యాయం

## మాజీ మంత్రివర్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు



7లో

## ఎమ్మెల్యేను సత్కరించిన వైకాపా నేత వీసం



**నక్కపల్లి, మే 19 ప్రభాతవార్త**

తనకుయ ఎపి పట్టణ ఆర్థిక మౌళిక సదుపాయాలు అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా నియమించడం పట్ల పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావును మర్యాద పూర్వకంగా కలిసిన ఆసంస్థ డైరెక్టర్ రాష్ట్రకాపుకార్పోరేషన్ డైరెక్టర్ విశాఖదక్షిణ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబూరావును సత్కరించారు. ఎమ్మెల్యే గొల్లబాబూరావు రామకృష్ణను అభినందించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీడిసిఎంఎస్ ఉపాధ్యక్షులు అయినంపూడిమణిరాజు, మండలపార్టీఅధ్యక్షులు పొడగట్లపాపారావు, జెడ్‌పిటిసి గోలకాసులమ్మ, మండలపరిషత్ ఉపాధ్యక్షులు వీసంనానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగాఈశ్వరరావు, సర్పంచ్ పొడగట్లవెంకటేశ్వరరావు, వైకాపానాయకులు ఎల్లేటిసత్యనారాయణ, అల్లాడకొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు సమస్య పరిష్కరించాలి

**నక్కపల్లి, మే 19 ప్రభాతవార్త**



నక్కపల్లి టిడిపి మండలపార్టీఅధ్యక్షులు కొప్పిశెట్టివెంకటేష్ ఆధ్వర్యంలో ఉపమాక కరెంటు ఆఫీసులో ఎఈని కలిసి రాజయ్యపేట గ్రామంలో కొన్నేళ్ళుగా సరిగ్గాపనిచేయని ట్రాన్సుఫార్మర్లు త్రుప్పుపట్టి రోజుకొకసారి తెగిపడే కరెంటు వైర్లవల్ల ఎక్కువ లోఓల్టేజీ సమస్యపై ఎన్నిసార్లు పిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడంలేదని తెలిపారు. 15రోజుల్లోగా సమస్య పరిష్కరించాలని ఏఈకి ఇచ్చిన పిర్యాదుద్వారా తెలియచేసారు. దీంతో ఏఈ15రోజుల్లోగా సమస్య పరిష్కరిస్థామని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారం చేయకపోతే రాష్ట్రతెలుగుమహిళాఅధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో భారీ ధర్నాచేస్తామని తెలియచేసారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు పిక్కిశ్రీనివాసరావు, పిక్కిగంగరాజు, టిడిపిపార్టీఅధ్యక్షులు పిక్కిసత్తిబాబు, పిక్కికోదండరావు, పిక్కికాశీరావు, మైలపల్లిబుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కథల పోటీలు

**నక్కపల్లి, మే 19 ప్రభాతవార్త**



కథలద్వారా మానశికచైతన్యం కలుగుతుందని రిసోర్సుపర్సన్ న్యాయవాది క్రిశనాజీ అన్నారు. నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రంధాలయంలో శుక్రవారం గ్రంధాలయఅధికారి కెజనార్థన్ ఆధ్వర్యంలో వేసవివిజ్ఞాన శిక్షణాశిబిరం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో మాట్లాడారు. కథలు చదివించడంవలన విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను తెలియచేసారు. ఈకథల పోటీలలో 6వ తరగతి బాలిక కట్టాహేమ చెప్పిన పగటికలలు పనికిచేటు కథ తాతయ్య చెప్పిన నీతికథలు పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులచే సొంతకథలు చెప్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయఅభివృద్ధి కమిటీచైర్మన్ అప్పలరాజు, సిబ్బంది రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దుబాయిలో జరిగే ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలకు మాజీమంత్రి గంటా, రాష్ట్ర మహిళా నేత అనిత

**నక్కపల్లి, మే 19 ప్రభాతవార్త**




ఈనెల 20వ తేదీన దుబాయి దేశంలో తెలుగువారుచయ నిర్వహించే దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాల కార్యక్రమాలకు రాష్ట్రమాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గపు శాసనసభ్యులు గంటాశ్రీనివాసరావు, రాష్ట్రటిడిపి మహిళాఅధ్యక్షురాలు మాజీఎమ్మెల్యే పోలిట్‌బ్యూరో సభ్యురాలు వంగలపూడిఅనిత హాజరుకానున్నారు. ఈ శతజయంతి ఉత్సవాలలో ఎన్‌టిఆర్ టిడిపి ఆధ్వర్యంలో మెటిరో స్టేడియం దుబాయి ఒడిలీమ్‌పార్కు స్కూల్‌లో జరగనుంది. ఈ కార్యక్రమానికి గంటా, అనితలు దుబాయికి బయలుదేరనున్నారు. రాష్ట్రటిడిపి ఆదేశాలమేరకు శతజయంతి ఉత్సవాలలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## 50 శాతం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు

**నక్కపల్లి, మే 19 ప్రభాతవార్త**

50శాతం రాయితీపై ఇచ్చే పచ్చిరొట్టవిత్తనాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయశాఖాధికారి ఉమామహేశ్వరరావు తెలియచేసారు. జీలుగ, జనుము, పిల్లిపెసర, విత్తనాలు రాయితీపై ఇవ్వనున్నట్లు తెలిపారు. వీటివరకు రైతులు ఆధార్‌కార్డు తీసుకువచ్చి విత్తనాలు రిజిష్ట్రేషన్ చేసుకుని తగిన సొమ్ములు చెల్లిస్తే విత్తనాలు తీసుకురావడం ఉంటుందన్నారు. విత్తనాలు అవసరమయ్యే రైతులు రైతుభరోసా కేంద్రాలను సంప్రదించాల్సిందిగా వ్యవసాయశాఖాధికారి ఉమామహేశ్వరరావు తెలియచేసారు.

## జానకయ్యపేటలో శానిటేషన్ పనులు

**నక్కపల్లి, మే 19 ప్రభాతవార్త**



మండలంలోని అన్నిగ్రామాలలో యుద్ధప్రాతిపదిక చేపడుతున్న శానిటేషన్ పనుల్లో భాగంగా జానకయ్యపేటలో రోడ్లపైన గ్రామవార్డుల్లో ఉన్న చెత్తను జెసిబిలద్వారా ఈతొలగించే ప్రక్రియ చేపట్టారు. ఎంపీడీఓ దెందుకూరిసీతారామరాజు, ఇఓఆర్‌డి వెంకటనారాయణలు శానిటేషన్ పనులను పరిశీలించారు. సర్పంచ్ కురందాసు సింహాచలం దగ్గరుండి ఈశానిటేషన్ పనులు చేపట్టడంతో పాటు చెత్తను, కాల్వల్లో పూడికతీతలను తీయించారు,. గ్రామవెలుపలకు తరలించారు. కార్యదర్శి గ్రామం అంతాక్లోరినేషన్ వేయించారు. సిహెచ్ఎల్‌పురం, అనరావరంలో చెత్తసంపద కేంద్రాలను పరిశీలించారు. నిభందనలకు అనుగుణంగా పనులు చేపట్టాలని కార్యదర్శికి సూచించారు. ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ బడి విద్యార్థుల భవిష్యత్ అమ్మఒడి

**నక్కపల్లి, మే 19 ప్రభాతవార్త**



వచ్చే విద్యాసంవత్సరం ప్రవేశానికి ఎన్రోల్మెంటు డ్రైవ్‌లో భాగంగా వేంపాడుగ్రామంలో జిల్లాపరిషత్ ప్రధనోపాధ్యాయుడు కోడిశ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పేరెంట్‌కమిటీ సభ్యులు సచివాలయం సిబ్బంది తల్లిదండ్రులు అలాగే విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. దీనిలో భాగంగా ఇటీవల 10వతరగతి పరీక్షలలో ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులు ప్రభుత్వపాఠశాలలో అమలుజరుగుతున్న పథకాలను తెలియచేస్తూ గ్రామంలో పలుచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటుచేసారు. విద్యార్థులు సాధించిన ప్రగతిని ఫలితాలను గూర్చి విద్యార్థుల భవిష్యత్‌కు భరోసానిస్తూ గ్రామస్థులకు కరపత్రాలు పంచారు. ఈకార్యక్రమంలో పేరెంట్‌కమిటీసభ్యులు గ్రామసచివాలయం సిబ్బంది తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏసీలు రిపేరు కారణంగా యలమంచిలిలో నిలిచిన రైలు

### స్పందించిన రైల్వే అధికారులు

**యలమంచిలి, మే 19 ప్రభాతవార్త**



విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్ళే తిరుమల ఎక్స్‌ప్రెస్ యలమంచిలి స్టేషన్‌చేరగానే ఏసీలు పనిచేయలేని కారణంగా ఎలమంచిలి రైల్వేస్టేషన్‌లో నిలుపుదల చేశారు. రైల్వే అధికారులు సకాలంలో స్పందించి ఏసిలకు మరమ్మత్తులు చేపట్టడంతో తిరిగి రైలు తమగమ్యం దిశగా పయనమైంది. దీంతో ప్రయాణికులు చాలాఅవస్థలు పడ్డారు. అసహనానికి గురయ్యారు. విశాఖపట్నం నుండి బయలేదేరినప్పుడు నుంచే ఏసీలు పనిచేయడం లేదని ఏసీ భోగీలలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఉక్కపోతతో పాటు గాలిలేకపోవడంతో నానా ఇబ్బందులు పడటంతో ఎలమంచిలి స్టేషన్‌లో నిలుపుదలచేసి ఏసీలను రైల్వేఅధికారులు బాగుచేయించారు. దీంతో సుమారు మధ్యాహ్నం మూడున్నర గంటలకు వచ్చి వెళ్ళు ఈ రైలు సుమారు 4గంటల 15 నిమిషాల పాటు ఎలమంచిలి రైల్వేస్టేషన్‌లో నిలిచిపోయింది. దీనివల్ల జనరల్‌కంపార్టుమెంటులో ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## ప్రభుత్వ సొమ్ములు కాజేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

**యలమంచిలి, మే 19 ప్రభాతవార్త**



యలమంచిలి పురపాలకసంఘం ఎర్రవరం రెవెన్యూపరిధిలో సర్వేనెంబర్లు 409-2లో 3.95 సెంట్లులో బొండారామోజీ అనేవ్యక్తి భూమిని అనాదరైజ్డుగా ప్రవేటుగా లీజుకు తీసుకుని క్వారీనడుపుతున్నారని అలాగే ఈ స్థలం కొండప్రాంతంనందు బాంబుబ్లస్టర్ చేయించి రాయిని, గ్రావెల్‌ను అక్రమంగా విక్రయిస్తున్నట్లు అనకాపల్లి మైయిన్సుకు, జియాలజీ డిఫార్టుమెంటుకు ధర్మవరం గ్రామస్థులు బెజవాడ నాగేశ్వరరావు, దూదినర్సింహమూర్తి, నగిరెడ్డికాసుల నాగేశ్వరరావు పిర్యాదుచేసినట్లు తెలియచేసారు. బాంబు బ్లస్టర్ స్థలం ప్రక్కన ఎలమంచిలి పురపాలకసంఘంకు చెందిన డంపింగ్ యార్డుకూడా ఉన్నట్లు తెలిపారు. ఇందులో పనిచేస్తున్న కూలీలు కూడా భయపడుతున్నట్లు తెలిపారు. అధికారులమీద కూడా తిరగబడినట్లు తెలిపారు. ఈ విషయం తహసిల్దార్‌కు లిఖితపూర్వకంగా తెలియచేయడం జరిగిందన్నారు. అంతేకాక ఈ యొక్క ఆసామి ఎలమంచిలి పురపాలకసంఘంలో 11వ వార్డులో పొలిమేరమ్మ గుడివద్ద అక్రమంగా వస్తున్న ఇసుకను అలాగే పిక్కను లారీలతో తెచ్చి స్టోరేజ్ చేసి ట్రాక్టర్ల ద్వారా అమ్ముకుంటున్నట్లు తెలిపారు. ఈవిషయాలపై విచారణ నిర్వహించి త్రవ్విన రాయి ప్రదేశాన్ని రికార్డుల ప్రకారం ప్రభుత్వానికి చెందాల్సిన మొత్తం రుపాయలను వెలకట్టి రికవరీ కట్టించేటట్లు చర్యలు తీసుకుని ప్రభుత్వానికి చెందాల్సిన సొమ్ములను కాజేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఇచ్చిన పిర్యాదుద్వారా వీరు కోరారు.

## అడవివరం శాఖ గ్రంథాలయంలో అలరించిన సంగీతం

**పెందుర్తి మే 19 ప్రభాతవార్త**



అడవివరం శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా శుక్రవారం, సంగీతంపై ఆధ్యాత్మిక వేత్త, ఆయుర్వేద వైద్యులు డి.కామేశ్వరరావు శిక్షణ ఇచ్చారు. జీవిత అధ్యయనంలో సంగీతం ఒక భాగమని, సాధన తోనే ఏదైనా సాధించగలరని, నేటి బాలలే రేపటి పౌరులన్నారు. రిసోర్స్ పర్సన్లుగా విచ్చేసిన గ్రంథాలయ రీడర్స్ ఫోరం కమిటీ అధ్యక్షులు బి.బి.రాజేంద్రప్రసాద్, కార్మికనేత సిహెచ్ ఎస్ఎన్ రాజులు విద్యార్థులకు, మెడిటేషన్, నీతి కథలు నేర్పించారు. లైబ్రేరియన్ ఎన్.వి.నరసింహం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిబ్బంది యల్లమ్మ, న్యాయవాది కె.రామకృష్ణ, వక్త భాను, పాఠకులు, బి.సూర్యమోహన్, శంకర్ జి.కిరణ్ కాంత్, ఎం.అజయ్ తదితరలు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థలకు చాక్లెట్లు, బిస్కెట్లు, పానీయం అందజేశారు.

## సింహాద్రినాథుని హుండీ ఆదాయం రూ.1.కోటి 15 లక్షలు

**పెందుర్తి, ప్రభాతవార్త**



సింహాద్రినాథుని హుండీ ఆదాయం రూ. 1,15,55,513లు, భక్తులు స్వామివారిపై ఉన్న భక్తి కొలది ముడుపులు, కానుకలు, మొక్కుబడుల రూపంలో బంగారం 0.094.510 మిల్లి గ్రాముల, వెండి 9.195.000 గ్రాములు. 19 రోజులకు యూఎస్‌ఏ 32 డాలర్లు, సింగపూర్ -62, ఆస్ట్రేలియా -5 డాలర్లు, కెనడా - 5 డాలర్లు, స్వామివారికి సమర్పించారని కార్యనిర్వహణాధికారి వి.త్రినాద్‌రావు తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బందితో పాటు శ్రీహరి, శ్రీహరి సేవా సంస్థలు పాల్గొన్నాయి.

## చంద్రబాబు రోడ్‌షోకు భారీగా తరలివెళ్ళిన



### పేట టిడిపి నాయకులు

**పాయకరావుపేట, మే 19 ప్రభాతవార్త**

అనకాపల్లిలో జరగనున్న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రోడ్‌షో కార్యక్రమానికిపాయకరావుపేట మండల పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో శుకృవారం టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివెళ్లారు. పట్టణ, మండలాలలో ఆటోలు, కార్లు 75 వాహనాల ద్వారా వీరంతా ఉత్సాహంగా ఉల్లాసంగా వెళ్ళారు.

## 3223 మంది వాలంటీర్లకు సేవా పురష్కారాలు

### ప్రజలకు మరింత చేరువుగా సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ సుమత్ కుమార్

**పాడేరు, మే 19,ప్రభాతవార్త**




జిల్లాలో 3223 మంది వాలంటీర్లకు సేవా పురష్కారాలు లభించాయి. ప్రభుత్వం వరుసగా మూడో ఏడాది చేపట్టిన వాలంటీర్లకు వందనం కార్యక్రమం శుక్రవారం విజయవాడ ఎ ప్లస్ కన్వెన్సన్ సెంటర్‌జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వర్చువల్‌గా పాల్గొనగా అల్లూరి జిల్లా ప్రధానకేంద్రం పాడేరు కాఫీ హౌస్‌లో శుక్రవారం నిర్వహించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్,ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు,జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్‌పర్సన్ సరస్వతి, పాడేరు ఎంపిపి సొనారి రత్నకుమారి. జెడ్పీటిసిలు, ఎంపిటిసిలు,సర్పంచులు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో గల 352 సచివాలయాల సరిధిలో 5547 మంది వాలంటీర్లు విధులు నిర్వహిస్తున్నారని వారందరూప్రజలకు వివిధ రూపాల్లో సేవలు అందిస్తున్నారని కలెక్టర్ కొనియాడారు. ఎన్నో వ్యయ ప్రయాసలను ఎదుర్కొని ప్రజలకు ప్రజలకు వాలంటీర్లు అందిస్తున్న సేవలు వెలకట్టలేని వని ఆయన అన్నారు.వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఉత్తమ సేవలు అందించిన 3323 మందిని గుర్తించి సేవా మిత్ర,సేవా రత్న,సేవా వజ్ర పునష్కారాలు అందజేయడం ద్వారా వారికి ప్రభుత్వం ప్రోత్సాయించడం గొప్ప విషమని జిల్లా కలెక్టర్ అన్నారు.సేవా పురష్కారాలకు ఎంపిక కానివారు నిరుత్సాహ పడకుండా వారిని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు చేరువై మరిన్ని సేవలు అందించి ఉత్తమ సేవకులుగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో 3100 మందికి సేవా మిత్ర,108 మందికి సేవా రత్న,15 మందికి సేవా వజ్ర పురస్కారాలు అతిధులు చేతుల మీదుగా అందజేసారు. అదేవిధంగా సేవా వజ్రకు ఎంపికైన వారికిరూ/- 30వేలు,సేవా రత్నకు ఎంపికైన వారికి రూ/-20వేలు,సేవా మిత్రకు ఎంపికైన వారికి రూ/-10 వేలరూపాయలు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేసారు.పాడేరు నియోజకవర్గ పరిధిలో గల ఐదు మండలాల నుండి 589 మంది సేవా మిత్రులుగా25 మంది సేవా రత్నాలుగాఐదుగురు సేవా వజ్రలుగా ఎంపికయ్యారు.అరకు నియోజకవర్గ పరిధిలో గల ఆరు మండలాల నుండి 624 మంది సేవా మిత్రులుగా,30 మంది సేవా రత్నలుగా ఐదుగురు సేవ వజ్రలుగా ఎంపికయ్యారు.అదేవిధంగా రంపచోడవరం నియోజకవర్గంపరిధిలో గల 11 మండలాల నుండి 1887 మంది సేవా మిత్రులుగా 53 మంది సేవా రత్నలుగా ఐదుగురు సేవా వజ్రలుగా ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు,పాడేరు ఎంపిపి సొనారి రత్నకుమారి,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్‌పర్సన్ సరస్వతి,డిపిఒ కొండలరావు.డిఆర్‌డిఎ పిడి వి.మురళి,డివిజనల్ పంచాయితీ అధికారి పిఎస్ కుమార్,గ్రామ వార్డు సచివాలయ అధికారి సునీల్,తహశీల్దార్ వంజంగి త్రినాధనాయుడు, జెడ్పీటిసిలు, ఎంపిపిలు,ఎంపిటిసిలు,సర్పంచులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనుల వద్ద రికార్డుల్లో లోపాలు సరిచేసుకోండి



### ఎంపిడిఓ కె.బాపన్నదొర

**రాజవొమ్మంగి, మే 19, ప్రభాతవార్త**

ఉపాధిహామీ పనులు వద్ద నిర్వహించే రికార్డుల్లో లోపాలు పునరావృత్తం కాకుండా సరిచేసుకోవాలని రాజవొమ్మంగి యంపిడిఓ కె.బాపన్నదొర క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. శుక్రవారం రాజవొమ్మంగి మండలంలో గల మర్రిపాలెం, జడ్డంగి, వట్టిగడ్డ, దూసరపాము గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులు వద్దకు వెళ్ళి యంపిడిఓ పరిశీలించారు. మస్తరు షీట్లులో దిద్దుబాట్లు, ఉపాధి పనికి రానివారికి హాజరు వేయడం,ఒకరికి బదులు మరొకరుకి హాజరు, కొలతలు ప్రకారం పనిచేయకపోవడం, రోజువారీ హాజరు సక్రమంగా వేయకపోవడం వంటి అంశాలను ప్రధానంగా గుర్తించినట్లు యంపిడిఓ పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ బాపన్నదొర, జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, ఇన్‌చార్జి జెఇ శ్రీనివాస్‌రెడ్డి, టిఏలు సుబ్బారెడ్డి, దుర్గాశ్రీను, షీల్డ్‌అసిస్టెంట్లు కె.రాంబాబు, కె.మల్లేశ్వరరావు,కె. మంగరాజు, కె.వీరబాబు, మేట్లు, వేతనదారులు పాల్గొన్నారు.

## స్వదేశీ జీడికి విదేశీ దెబ్బ...



### నష్టాల్లో జీడిపిక్కల రైతులు..

**నక్కపల్లి పారిశ్రామికం, మే 19 (ప్రభాతవార్త)**

తగ్గిన ధరలతో జీడిరైతులు దిగాలుగా ఉన్నారు. ఈఏడాది జీడిరైతులకు ధరల దెబ్బ తీవ్రంగా తగిలింది. మామిడి దిగుబడితోపాటు ధరలు లేక నష్టాలు చవిచూస్తున్న జీడి మామిడి రైతులను ఈ ఏడాది జీడిపిక్కల ధరలు మరింత నిరాశకు గురిచేస్తున్నాయి. మంచు ప్రభావంతో మామిడికి పూత పిందె దశలో నష్టం వాటిల్లింది. మామిడి ఎగుమతులు కూడా గణనీయంగా తగ్గడంతో స్థానిక మార్కెటపైనే రైతులు ఆధారపడవలసివచ్చింది. మామిడి కంటే ఎక్కువగా జీడిపిక్కలు రైతులను ఎంతో ఆదుకుంటాయనడంలో ఎటువంటి సందేహం లేదు. మామిడితో దిగాలుగా ఉన్న రైతులను జీడిమామిడి తోటలు కాస్తంత సంతృప్తినిచ్చాయి. అయితే ధరలు మాత్రం రైతులను పూర్తిగా నిరాశపరుస్తున్నాయి. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టుగా విదేశీ జీడిపిక్కల దిగుమతులు రైతులు మరిన్ని నష్టాలను చవిచూస్తున్నారు. గత ఏడాది రు.100 నుంచి రు.110ల ధర పలికిన జీడిపిక్కల ధర ఈ ఏడాది రు.70లకుదిగజారింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో దాదాపు లక్షల ఎకరాల్లో జీడితోటలు సాగవుతున్నాయి. విశాఖ ఏజన్సీతోపాటు మైదానప్రాంతాల్లో జీడితోటల సాగు ఎక్కువగా ఉంది. ముఖ్యంగా కొండప్రాంతాల్లో జీడి పిక్కల దిగుబడి ఎక్కువగా ఉండడంతో రైతులు జీడిసాగుపై ఆశక్తి చూపిస్తున్నారు. గత ఏడాది దిగుబడితోపాటు ధరలు కూడా ఆశాజనకంగా ఉండడంతో జీడిరైతులు మంచి లాభాలనార్జించారు. ఈ ఏడాది జీడిపిక్కల దిగుబడి ఎక్కువగా ఉన్నప్పటికీ ధరలుమాత్రం పూర్తిగా నిరాశకు గురిచేస్తున్నాయి. ఉమ్మడి విశాఖతోపాటు, తూర్పుగోదావరి జిల్లాలో పలు జీడిపిక్కల ఫ్యాక్టరీలు పలు ఆర్థికలావాదేవీల్లో ఇబ్బందులవల్ల ఈ ఏడాది జీడిపప్పు ఉత్పత్తిని నిలిపివేసాయి. ఆయా జీడిపిక్కల యాజమాన్యాలు రైతులనుంచి జీడిపిక్కల సేకరణ పూర్తిగా నిలిపివేసాయి. జీడిపిక్కల ఫ్యాక్టరీలో జీడిపప్పు ఉత్పత్తి నిలుపుదలవల్ల కూడా ధరలపై ప్రభావం చూపించిందన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఇంపోర్టెడ్ జీడిపిక్కలపై జీడిపిక్కల ఫ్యాక్టరీలు ఆశక్తి కనబరుస్తున్నాయి. స్థానికంగా లభించే జీడిపిక్కలకంటే ఇంపోర్టెడ్ పిక్కల నాణ్యత ఎక్కువగా ఉండడంతో యాజమాన్యాలు ఆస్ట్రేలియా, టాంజానియా, వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతోపాటు పలు అరబ్ దేశాలనుంచి పెద్దయెత్తునజీడిపిక్కలను దిగుమతి చేసుకుంటున్నారు. స్థానికంగా లభించే జీడిపిక్కల కంటే ఇతర దేశాలనుంచి దిగుమతి చేసుకునే పిక్కల నాణ్యత ఎక్కువగా ఉంటోందని జీడిపిక్కల పరిశ్రమల యాజమాన్యాలు చెబుతున్నాయి. విదేశాలనుంచి దిగుమతి చేసుకునే జీడిపిక్కలు కేజీ రు.80ల వరకు లభిస్తున్నాయి. ఇంపోర్టెడ్ పిక్కలనుంచి సేకరించిన జీడిపప్పు ఎటువంటి మచ్చలు లేకుండా ఉంటోందని ఈ జీడిపప్పుకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంటుందంటున్నారు. దీంతో స్థానికంగా లభించే జీడిపిక్కలపై జీడిపిక్కల పరిశ్రమల యాజమాన్యాలు పెద్దగా ఆశక్తిచూపించడంలేదు. మార్కెట్‌లో జీడిపిక్కల ధరలు కూడా అన్నదాతలకు అంతు చిక్కడంలేదు. ప్రస్తుతం జీదిపప్పుల ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో జీడిపిక్కల కొనుగోళ్లలో దళారీ వ్యవస్థ ఎక్కువగా ఉండడంతో తమకు గిట్టుబాటు ధరలు దక్కడంలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అభివృద్ధిశూన్యం.. పవన్‌ను విమర్శించడమే మంత్రి దాడిశెట్టిరాజా టార్గెట్

### జగన్‌కు ఓడిపోతామన్న భయం పట్టుకుంది - జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్

**పాయకరావుపేట, మే 19 ప్రభాతవార్త**



తన నియోజకవర్గం చుట్టుప్రక్కల ప్రాంతాల రోడ్లఅభివృద్ధి చేసుకోలేని మంత్రిదాడిశెట్టిరాజా రాష్ట్రంలో రోడ్లుఏమీఅభివృద్ధి చేస్థారని జనసేన రాష్ట్రకార్యదర్శి బోడపాటిశివదత్ విమర్శించారు. శుకృవారం జనసేన పార్టీకార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పవన్‌ను విమర్శించడమే దాడిశెట్టిరాజా టార్గెట్‌గా పెట్టుకున్నారని ఆరోపించారు. పవన్‌ను విమర్శించడం మాని ముందు రోడ్లఅభివృద్ధి చేసి మంత్రిపదవికి న్యాయం చేయాలని ఇచ్చిన మంత్రిపదవికి న్యాయం చేయకుండా విమర్శలే టార్గెట్‌గా పెట్టుకుని మంత్రి ప్రజల ఆశలను తుంగలోనికి త్రొక్కుతున్నారని ఎద్దేవా చేసారు. పవన్ అంటూ వైఎస్సార్‌కాంగ్రెస్‌కు భయంపట్టుకుందని అందువల్లే జగన్మోహన్‌రెడ్డి పవన్‌పై లేనిపోని విమర్శలు చేస్తున్నారని అన్నారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ దారుణంగా ఓటమి చవిచూడనుందని కేవలం 15సీట్లు మాత్రమే వస్తాయని జోస్యం చెప్పారు. చాలామంది మంత్రులు పవన్‌కళ్యాణ్‌పై లేనిపోని ఆరోపణలు చేసి ఈరోజు తిరిగి విమర్శలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పవన్‌కళ్యాణ్ వ్యూహాలకు జగన్మోహన్‌రెడ్డి కుదేలైపోతున్నారని విమర్శించారు. భవిష్యత్‌లో పవన్‌కళ్యాణ్ రాష్ట్రంలో మరింత బలీయమైన శక్తిగా ఎదిగి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కోలుకోలేని దెబ్బతీస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో జగ్గన్నదొర, రాజారమేష్, నాగమల్లి, ఆచంటిదొర, గుత్తిర్తిఅరుణ,ఎంమహాలక్ష్మి, సిహెచ్ నాగేశ్వరరావు, కెఅప్పలరాజు, పిస్వామి, రాజుబంగారి, వైనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనార్థికాభివృద్ధే లక్ష్యం.. ఇదే జగనన్న ధ్యేయం

### రాజేంద్రపాలెం సచివాయ పరిధి గ్రామాల 'గడప గడప'లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



**కొయ్యూరు, మే 19, ప్రభాతవార్త**

గిరిజనుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా, అదే తనధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి ఉద్ఘాటించారు. శుక్రవారం మండలంలోని రాజేంద్రపాలెం సచివాలయపరిధిలోగల సోలాబు, జోగుంపేట, రాజేంద్రపాలెం, కొత్తవీధి, సూరేంద్రపాలెం గ్రామాల్లో నిర్వహించిన గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆమె ఎంపిపి బడుగురమేష్‌బాబు, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, జెడ్పీటిసి వారానూకరాజు, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ తదితరులతో కలిసి సుమారు 130 గడపలను సందర్శించి ప్రజలతో ముచ్చటించారు. వైసిపిప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. సంక్షేమపథకాల ద్వారా ఒక్కో కుటుంబం పొందిన లబ్ధిని ఆమె సోదాహరణగా వివరించారు. ప్రభుత్వపథకాలు అందుతున్న తీరును అడిగితెలుసుకున్నారు. సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తున్న సిఎం జగనన్నను మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఎటువంటి రాజకీయ,కుల,మత, వర్గ విభేదాలకు, తారతమ్యాలకు, వివక్షలకు తావులేకుండా ప్రామాణికతే అర్హతగా ఉద్యోగాలు కల్పిస్తున్న ఏకైకప్రభుత్వం వైసిపిప్రభుత్వమన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని సచివాలయవ్యవస్థను ఒక్క మనరాష్ట్రంలోనే అమలుచేసి ఇంటిముంగిటకే ప్రభుత్వపాలనను తీసుకువచ్చిన ఏకైకప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని కొనియాడారు. 50 కుటుంబాలకు ఒక వాలంటీర్‌ను నియమించి అవినీతిరహిత పాలన అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా మండల పార్టీ అధ్యక్షులు జల్లిబాబులు, ఎంపిటిసి మల్లేశ్వరి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ములిసినాయుడు, మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు రీమెలగంగాధర్, అంతాడ సర్పంచ్ సుర్లచంద్రరావు, చీడిపాలెం సర్పంచ్ నత్తూరుసోమన్నదొర, ప్రచారకమిటి అధ్యక్షుడు ధోనిబాబ్జీ, పిఎసిఎస్‌చైర్మన్ సుమర్లసూరిబాబు, మంప సర్పంచ్ త్రిమూర్తులు, వైసిపినేతలు ధూపంశ్రీను, ఎఎంసిడైరెక్టర్ అచ్యుత్, గోకిరి చిన్నారావు, బల్లాప్రసాద్, నర్సింహమూర్తి, పాటిశేఖర్, అలాగే తహశీల్దార్ తిరుమలరావు, ఎంపిడిఒ మేరీరోజ్, ఎపిఎం శ్రీనువాసరావు, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ విశ్వతేజ, ఎంఇఒ బోడంనాయుడు, ఎపిఒరాజు, హౌసింగ్, ఫారెస్టు, సచివాలయ తదితరశాఖ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## ప్రజాసమస్యల పరిష్కారానికి సుందరయ్య కృషి చిరస్మరణీయం సిపిఎం జిల్లా కార్యదర్శ వర్గసభ్యులు రామారావు

**రాజవొమ్మంగి, మే 19, ప్రభాతవార్త**



ప్రజాసమస్యలు పరిష్కారానికి పుచ్చలపల్లి సుందరయ్య కృషి చిరస్మరణీయమని సిపియం జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు లోతా రామారావు అన్నారు. శుక్రవారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం చికిలింత పంచాయతీ మద్ధిబందల గ్రామంలో పార్టీ మండల కమిటీ సభ్యులు రామరాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి లోతా రామారావు, కమిటీ సభ్యులు పూలమాలలను వేసి నివాళులు, జోహార్లను అర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ సుందరయ్య నెల్లూరు జిల్లా అలగానుపాడు గ్రామంలో భూస్వామి కుటుంబంలో జన్మించి, బాల్యం నుండే ప్రజలందరూ సమానంగా జీవించాలని ఆదిశగా జీవితాన్ని మల్చుకున్నారన్నారు. విద్యార్థిదశ లోనే ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొనడటం, కమ్యూనిస్టు పార్టీలో చేరి దక్షిణ భారతదేశంలో పార్టీని స్థాపించి పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా నిజాంలను తరిమికొట్టి వేలాది ఎకరాలను పేద ప్రజలకు దక్కేలా చేశారన్నారు. సిపిఎం పార్టీ మొట్టమొదటి ప్రదాన కార్యదర్శిగా సుందరయ్య పనిచేశారన్నారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ రాజ్యసభ సభ్యునిగా అడుగుపెట్టి కార్మికుల సమస్యలపై గళమెత్తిన గొప్ప ప్రజానాయకుడని అన్నారు. అసెంబ్లీకు గాని, పార్లమెంటుకుగాని సైకిల్‌పై వెళ్ళి గొప్ప నిరాడంబరంగా జీవితాన్ని సాగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు జె.రాజు, పి.పాపారావు, పి.సత్యనారాయణ, కె.జగన్నాధం, పి.చిన్నారావు, పి.రాంబాబు, ఎ.సత్తిబాబు పాల్గొన్నారు.

# అర్హులకు సంక్షేమం అందజేయడంలో వాలంటీర్ల పాత్రే కీలకం

**విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త**

ప్రభుత్వ పథకాలు అందించడంలో వాలంటీర్ వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున వెల్లడించారు. శుక్రవారం ఉదయం విజయవాడ ఎ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో వార్డు గ్రామ వాలంటీర్ల సేవలకు వజ్ర, రత్న, మిత్ర సేవా అవార్డుల అందజేసే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొనగా జిల్లాలో స్థానిక వియంఆర్డీఏ చిల్డ్రన్ ఏరినే థియేటర్లో ఉత్తమ సేవలందించిన గ్రామ వార్డు సచివాలయాల వాలంటీర్ల సత్కార సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం గ్రామ వార్డు వాలంటీర్లకు సేవా మిత్ర సేవా రత్న సేవా వజ్ర పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందించడంలో వాలంటీర్లే కీలకపాత్ర పోషిస్తున్నట్లు చెప్పారు. గ్రామ వార్డు వాలంటీర్లు చేస్తున్న సేవలకు ప్రభుత్వం వజ్ర రత్న, మిత్ర సేవా అవార్డులు అందిస్తున్నట్లు వివరించారు. గ్రామ వార్డులలో లబ్దిదారులను గుర్తించడం చాలావరకులను పదవులందించి వాలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్దిదారులను గుర్తించడం చాలా సులువు అవుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అర్హత కలిగిన జాబితా త్వరితగతిన రూపొందించడం జరుగుతుందని అందుకు ప్రధాన కారణం ఈ సచివాలయ వ్యవస్థే నన్నారు. కోవిడ్ కష్టకాలంకు సర్వేలను నిర్వహించడంలో రోగులను అనుసంధానం చేయడంలో వాలంటీర్ల గణనీయమైన సేవలు అందించారని అన్నారు. వాలంటీర్ పదానికి అర్థం చేకూరేలా విధులు నిర్వహిస్తున్నారన్నారు వాలంటీర్ సేవలు ప్రస్తుతం అందించడమే కాకుండా భవిష్యత్తులో కూడా ప్రజలలో తమ పట్ల ఆదరణ గౌరవం పెరిగే దిశగా అడుగులు వేయాలన్నారు. జిల్లాలో గల 607 గ్రామ, వార్డు సచివాలయాలలోగాను 9422 మందికి సేవా మిత్ర 107 మందికి సేవా రత్న, 31మందికి సేవ వజ్ర మొత్తం 9,560 మందికి ఉగాది పురస్కారాలు అందించి సత్కరించేందుకు జిల్లా కమిటీ ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లాలో 4మండలాల్లో 4మందికి సేవా వజ్ర 20మందికి సేవా రత్న, 872 మందికి సేవ మిత్ర, అలాగే జిల్లాలో ఉన్న 7 జోనులలో 27మంది కి సేవా వజ్ర 87మందికి సేవా రత్న, 8550 మందికి సేవా మిత్ర పురస్కారాలకు ఎంపికైనట్లు వివరించారు.సేవా మిత్ర సేవా రత్న (రూ20వేల నగదు, ధృవపత్రం మెడల్, శాలువా) సేవా వజ్ర (రూ.30వేల నగదు ధృవపత్రం మెడల్ శాలువా) ఇచ్చి సత్కరించడం జరుగుతుందన్నారు. వాలంటీరులు అందించే సేవలు చిత్తశుద్ధితో అందించాలని స్పష్టం చేశారు. మండల జోనల్ స్థాయిలో నేటి నుంచి 10రోజుల పాటు ప్రతి సచివాలయం పరిధిలో స్థానిక శాసనసభ్యులు ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జీవిఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ మాట్లాడుతూ దేశంలో ఎక్కడడా లేని విధంగా వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2019 ఆగస్టు నుంచి వాలంటీర్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చిందని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలో నిధులు నిర్వహిస్తున్నారన్నారు. వారు చేసిన సేవలకు మిత్ర, సేవా రత్న, వజ్ర పురస్కారాలతో ప్రభుత్వం సన్మానిస్తున్నట్లు పేర్కొన్నారు. వాలంటీర్లు నాణ్యమైన సేవలు అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఎమ్మెల్యే వరుదు కళ్యాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందించడంలో వాలంటీర్లు గురుతర బాధ్యత పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను మరింత బాధ్యతగా పనిచేయాలని వాలంటీర్లకు అభినందనలు తెలిపారు. గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక గొపప మానవతావాది అని కొనియాడారు ప్రభుత్వ పథకాలు పేదవారికులకు చేరే విధంగా ఉండాలని ఆ వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థని చెప్పారు. అవినీతిలేని వ్యవస్థ అని దీనిని కొనసాగించ కోవాలన్నారు. ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాలు అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. వాలంటీర్ల ఎలాంటి బంధుప్రీతి పక్షపాతం లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చుతున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ వార్డ సచివాలయాలు జిల్లా ఇంచార్జి పూర్ణిపడేవి, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, డిసియంఎస్ చైర్మన్ పల్లా చిన్నతల్లి, కార్పొరేటర్లు, పలు కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు సచివాలయ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని అట్టహాసంగా ప్రారంభం

**విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త**

భారతీయ రాజకీయాలలో క్రియాశీలకమైన పాత్ర పోషించిన ఘనుడు నందమూరి తారక రామారావు.భారత రాజకీయాలలో క్రియాశీలకమైన పాత్ర పోషించిన ఘనుడు నందమూరి తారకరామారావు అని విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విశాఖ పార్లమెంట్ అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ క్రికెట్ ట్రోఫీ కార్యక్రమంను జింక్ మైదానంలో అట్టహాసంగా ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఎమ్ఎల్సి దువ్వారపు రామారావు, ఉత్తర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి చిక్కాల విజయబాబు పాల్గొని ఎన్టీఆర్ క్రికెట్ ట్రోఫీని ప్రారంభించారు ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్టీ ఆర్ యుగపురుషుడు అన్నారు.ఈరోజు వచ్చే అన్ని పథకాలు అన్ని కూడా ఎన్టీఆర్ ఏర్పాటు చేసిన పథకాలే అని అన్నారు. సినిమా రంగంలో ఎన్నో విలక్షణమైన పాత్రలు పోషించి తెలుగువారి ఆరాధ్య నటుడుగా నీరాజనాలందుకున్నారు. యువతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన వ్యక్తి ఎన్ టిఆర్ అని ప్రాధాన్యత ఇచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని క్రీడా పోటీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ఘనత చంద్రబాబునాయుడుకు దక్కుతుంది అన్నారు దువ్వారపు రామారావు మాట్లాడుతూ ఎన్_ఆర్ శత జయంతి త్సు వాలు పురస్కరించుకొని ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను ఉర్సాహం చేయడం అభినందనీయమని తెలుగు వారి ఆత్మస్థైర్యానికి నందమూరి తారక రామారావు అని అన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహభావం పెంపొందుతుందని క్రీడలు దేహదారుఢ్యానికి దోహదం చేస్తాయన్నారు. అంతేకాకుండా ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఓటమి గెలుపునకు నాంది పలుకుతుందని గుర్తు చేశారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తామని శరీరం దృఢంగా మారుతుం దన్నారు. క్రికెట్లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత తెలుగువారిపై ఉందన్నారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ నందమూరి తారకరామారావు మన మధ్య లేకపోయినప్పటికీ ఇప్పటికీ జాతియ స్ఫూర్తి నిస్తూనే వున్నారు. ఆయన జీవితం తర తరాలకు మార్గదర్శనము కావాలని అన్నారు.సుమారు 150 మంది క్రీడాకారులతో కలిగిన టీమ్లతో క్రీడా పోటీలు నిర్వహణ చేసి గెలుపొందిన జట్టులకు ఎన్టీఆర్ జయంతి మే 28వ తేదీ బహుమతులు అందజేయబడునని అన్నారు. ఈ కార్యక్రమంలో 53వ వార్డు టీడీపీ అధ్యక్షులు పొలమరశెట్టి శ్రీను, 54వ వార్డు అధ్యక్షులు కార్తీక్ కుట ఆట ఈతలపాక సుజాత, కోయిలాడ వెంకటేష్, మధు పైల రవి, సనపల నరసింహస్వామి నాయకులు సనపల రామచంద్రరావు, ఎండా ధాత్రి, సంబాళ్ల సత్యనారాయణ, బత్తుల చక్రవర్తి, అప్పలనాయుడు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ధన పిశాచి జగన్...

5వ పేజీ తరువాయి

పూర్తయ్యిందని వాటర్ సమస్య లేకుండా ఉండేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవన్నారు. బాబు వస్తే ఉద్యోగాలు వస్తాయనిబాబు యువతకు పిలిపించారు. టీడీపీ అధికారం వచ్చిన వెంటనే ఇంటింటికి కోళాయి ఏర్పాటు చేస్తామని అమ్మ ఒడి బూటకం బాబు బుడ్డి మాత్రం ఉంది టీడీపీ అధికారం ఉన్నపుడు పల్లెలు అందంగా ఉండేవని నేడు అధ్వాన్నంగా తయారయ్యాయని రూ పంచాయితీరాజ్ వ్యవస్థన నాశనం చేశారని ధ్వజమెత్తారు జగనికి విలాసమైన ఇల్లులు పేదలకు మాత్రం సెంటు భూమి ఇవ్వలేకపోతున్న జగన్‌రెడ్డి పేదలకు మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. పేదవాళ్ళకి దమ్ముంటే మూడు సెంట్లు భూమిని ఇవ్వాలని సవాలు విసిరారు. గంజాయి క్యాపిటల్ అంటూ విశాఖ ఉందని ఆరోపించారు. అమరావతి రాజధానిగా అభివృద్ధి చదువుని విశాఖ కూడా అభివృద్ధిచదువుసున్నారు. అనకాపల్లిలో అభివృద్ధి శున్యం అనకాపల్లి ఆసుపత్రి నాశనం చేశారు. వినన్నపేట భూములు దోచుకోవడంలో కొడిగుడ్డ మంత్రి సమాధానం చెప్పాలన్నారు. అనకాపల్లి పీలగోవిందరావు ఎమ్మెల్యేగా ఉండే టైంలో అభివృద్ధి చేశారని అన్నారు

**మంత్రి అమర్నాథ్ పై విరుచుకుపడ్డ చంద్రబాబు**

అనకాపల్లి రోడ్డు వేయ్యలేని కొడిగుడ్డు మంత్రి నన్ను పవన్ కళ్యాణ్ తిట్టడానికి మాత్రం సమయం ఉంటుంది. మంత్రి హయాంలో రోడ్లు భూములు దోచుకున్నారని మంత్రి ఒక ఇండస్ట్రీ ఓపెన్ చేసిన సందర్భాలు లేవు ఇంత సభను నక్కెన్నేస్తున్న టీడీపీ శ్రేణులకు పీలా గోవిందరావు, నాగ జగదీష్ కు చంద్రబాబునాయుడు అభినందనలు తెలిపారు ఈకార్యక్రమంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత, చింతకాయల అయ్యన్నపాత్రుడు మాజీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, పల్లా సూరిబాబు అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చారు.

# 2వేలు, 5 వేలు రూపాయల నోట్లను సర్క్యులేషన్ నుంచి ఉపసంహరించుకోవడం అత్యవసరం

5వ పేజీ తరువాయి

ఆధార్‌ప్రారంభించబడిన చెల్లింపులు, పేటీఎం, ఫోన్‌పే, గూగుల్‌పే వంటి యుపిఐ యూనిఫైడ్‌పేమెంట్స్ ఇంటర్ఫేస్)ని ఉపయోగించడంలో అలవాటుపడ్డారు. ఇది కాకుండా లావాదేవీల కోసం రూ.1,00,000 ఈ పరిమితికి మించి ఎన్ఈఎఫ్టి, ఆర్టిజిఎస్ ద్వారా అన్ని బ్యాంకుల్లో అందించే సౌకర్యాన్ని పబ్లిక్ పొందుతున్నారు. పేదలకు చాలా ప్రయోజనాలు వారి ఖాతాల్లోకిప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డిబిటి) ద్వారా జరుగుతాయి. భౌతిక నగదు ద్వారా కాదు.ప్రచురించబడిన గణాంకాలు ఈ ప్రకటనను మద్దతుగా ఉంటాయి. రోజువారి జీవితంలో కరెన్సీ నోట్లు పాత్ర అన్ని నిజమైనకేసులలో బాగా తగ్గింది. నిజమైన కేసుల్లో చాలా కొద్దిమంది మాత్రమే నగదురూపంలో లావాదేవీలు జరపాలని పట్టుబడుతున్నారు. బ్లాక్ మార్కెట్లో వ్యాపారం చేయడానికి వ్యక్తులు, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు (లంచాలు, చట్టవిరుద్ధమైన పరిగణన మొదలైనవి) మోర్జర్లు నగదు లావాదేవీల కోసం మాత్రమే పట్టుబడుతున్నారని, చాలా స్పష్టంగా తెలుస్తుంది. ఈ వ్యాపార సౌలభ్యంకోసం అధిక విలువకలిగిన నోట్లను (2000, 500) నోట్లను తీసివేసి, వాటిస్థానంలో డిజిటల్ కరెన్సీని మార్పిడి వల్ల వ్యాపారం చేయడం సులభతరంలో మన ర్యాంకింగ్ మెరుగుపడుతుంది. నల్లధనం తగ్గుతుంది. పెరిగిన జీఎస్టితో అనధికారిక వ్యాపారానికి మారడం మెరుగుపడుతుంది. ఐటీ సేకరణలు, ఐటి శాంతిభద్రతలు మెరుగుపరచడానికి, క్రైమ్ రేట్ను క్రమపద్ధతిలో తగ్గించడానికి కూడా సహాయపడుతుంది. దేశం మొత్తానికి యోజన చేసినట్లే రూ.2000, రూ.500 నోట్లను దశలవారిగా ఉపసంహరించుకోవడం ద్వారా మీ ఆత్మవిసర్జనలను నేను అభ్యర్థిస్తున్నాను. మీ కార్యక్రమాలతో కొత్త, క్రేవింతమైన డిజిటల్ ఇండియా కోసం ఎదురుచూస్తున్నానని ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు పేర్కొన్నారు.

# జగనన్న ఆణిముత్యాలకు సత్కారం

5వ పేజీ తరువాయి

ఏడాది అవార్డులు అందించనున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. గ్రామ వార్డు సచివాలయాల వలంటీర్లకు సేవామిత్ర సేవా రత్న సేవా వజ్ర పురష్కారాలు ప్రధానం చేయనున్నారని అన్నారు. ఉత్తమ సేవలందించిన 2,33,719 మంది వలంటీర్లుకు నగదు పురష్కారాల రూపంలో రూ.243.34కోట్లు అందిచనున్నారని అన్నారు.

**ఆన్‌లైన్ మోసాలపై కఠిన చర్యలు చేపట్టాలి:**

దేశంలో జరుగుతున్న అనేక రకాల మోసాలలో 57శాతం మోసాలు ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాలే అని విజయసాయిరెడ్డి అన్నారు. అనేక రకాలు మోసపూరిత కాల్స్ మనందరికీ తరచుగా వస్తుంటాయిన ఆయన గుర్తు చేశారు. దేశంలో అనేక మోసపూరిత కాల్స్ మనందరికీ తరచుగా వస్తుంటాయని ఆయన గుర్తుచేశారు. దేశంలో అనేక మోసపూరిత కాల్స మనందరికీ తరచుగా వస్తుంటాయని ఆయన గుర్తుచేశారు. దేశంలో అనేక మోసపూరిత కాల్ సెంటర్లు కూడా నడుస్తున్నాయని భాదాకరంగా అవి విదేశాయులను కూడా లూటీ చేస్తున్నాయని అన్నారు. ఈ మోసాలను ఆరికేట్ేందుకు సమర్థవంతమైన ఫిర్యాదు విధానం ట్రాకింగ్ శిక్షలు అమలు చేయాలని అన్నారు.

**హార్డ్‌వేర్ తయారీ రంగంలో గ్లోబల్ లీడర్ దిశగా ఇండియా:**

మొబైల్ తయారీలో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్న భారతదేశం హార్డ్ వేర్ తయారీలోనూ గ్లోబల్ లీడర్‌గా అవతరించనుందని విజయసాయిరెడ్డి అన్నారు. ఇన్ఫరే మ్షన్ టెక్నాలజీ హార్డ్‌వేర్ ఉత్పత్తికి సంబంధించి ప్రమోషన్ స్కీం 2.0 కేంద్ర కేబినెట్ ఆమోదించిన అనంతరం భారతదేశంలో ల్యాప్‌టాప్‌లు టాబ్లెట్లు ఆల్ ఇన్ ఒన్ పీసీ సర్వీసెస్ మరింతగా మెరుగుపడతాయిని అన్నారు. గత 8 సంవత్సరాలుగా ఎలక్ట్రానిక్స్ తయారీలో భారతదేశం 17శాతం వృద్ధి రేటుతో స్థిరంగా వృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సంవత్సరం ఇండియా ఎలక్ట్రానిక్స తయారీ రంగంలో రూ. 9 లక్షల కోట్లు ఉత్పత్తి సాధించి రికార్డు సృష్టించిందని అన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించి అన్ని రంగాల్లో ఇండియా దూసుకెల్తోందని ఆయన అన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నబాబు రాజు

5వ పేజీ తరువాయి

తెలుసుకున్నా యువనాయకులు యు సుకుమార్ వర్మ రూ.10వేల రూపాయలు ఆర్ధికసాయం చేయడమైంది ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం ఎలమంచిలి రాంబిల్లి మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

# ఒకేసారి వయోజన ఓటింగ్ పద్దతితో భారత ఎన్నికల ప్రజాస్వామ్యం విజయవంతం

5వ పేజీ తరువాయి

స్త్రీలకు ఓటు హక్కు కల్పించారు. ఓటు కోసం శ్రామికులు, మహిళాలోకం అనేక దశాబ్దాలుపోరాటం చేయాల్సి వచ్చింది.కాని ఇండియాకు స్వాతంత్ర్యం ప్రకగించడానికి ముందు ఏర్పాటైన రాజ్యాంగ పరిషత్తులో 1947 ఏప్రిల్ మాసంలోనే వయోజన ఓటింగ్‌పద్ధతిపై సభ్యుల మధ్య ఓ అంగీకారం కుదిరింది. రాజ్యాంగ సభ సభ్యుల మధ్య ఈ ఒప్పందం కుదరడానికి రెండు దశాబ్దాల ముందే వయోజన ఓటింగ్ పద్ధతిప్రవేశపెట్టాలనే ప్రతిపాదనను పండిత నెహ్రూ చేసారు.

**1923 నెహ్రూ నివేదికతో వయోజన ఓటింగ్‌కు జాతీయోద్యమ కాలంలో హామీ:**

నిర్ణీత వయసు నిండిన భారత పౌరులందరికి ఎలాంటి వివక్ష లేకుండా ఓటు హక్కు ఇచ్చే వయోజన ఓటింగ్ ప్రక్రియ అమలులోకి తీసుకోస్తామని జాతీయోదమ సమయంలో భారతీయులకు స్వాతంత్ర్య పోరాటం నడిపిన నేతలు హామీ ఇచ్చారు. 1928లో భారత జాతీయ కాంగ్రెస్ నియమించిన జవహర్లాల్ నెహ్రూ కమిటి-వయోజన ఓటింగ్ పద్ధతి అమలుచేయాలని సిఫారుసు చేసింది. మొదటిప్రపంచ యుద్ధం తర్వాత దేశంలో వలసపాలనకు వ్యతిరేకంగా ఉధృతమైన జాతీయ పోరాటంలో ఈమేరకు జనం కూడా డిమాండ్ చేశారు. నాటి బ్రిటిష్ పాలకులు పరిమిత అధికారాలతో ఏర్పాటుచేసిన కేంద్ర, రాష్ట్రాల చట్టసభల ఎన్నికలకోసం ఓటర్ల నమోదు కార్యక్రమం ఆరంభించినప్పుడుకనీ విద్యార్హతలు, ఆస్తి,ప్రభత్వానికి పను న్ను చెల్లించే ఉన్నత వర్గాలకే ఓటు హక్కు కల్పించారు. 1935 భారత ప్రభుత్వ చట్టం అమలులోకి వచ్చాక ఈ కారణాల వల్ల దేశంలో మొత్తం ఓటర్లసంఖ్య మూడు కోట్లకు కాస్త ఎకు వ.అటే నాటివయోజన జనాభాలో (21 ఏళ్ళు నిండినవారు) ఇది కేవలం ఐదో వంతు మాత్రమే. 1935 భారత ప్రభుత్వ చట్టం అమలులోకి తెచ్చే క్రమంలో ఓటు హక్కును ఎక్కువ వర్గాలకు విస్తరించాలనే విషయంపై నాటి బ్రిటిష్ ప్రభుత్వ అధికారులకు, చట్టసభల సభ్యులకు మధ్య పలు రకాల సంప్రదింపులు జరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో అత్యధిక పౌరులకు ఓటు హక్కు ప్రసాదించే వయోజన ఓటింగ్ ప్రక్రియ ఆచరణసాధ్యంకాదని అధికారులు వాదించారు. పాలనాపరంగా కూడా ఈ ప్రతిపాదన అభివర్ణించారు. 1947-50 మధ్య స్వతంత్ర్య భారతంలో వయోజన ఓటింగ్ అమలు చేయాలని నిర్ణయించి దాన్ని భారత నూతన రాజ్యాంగంలో చేర్చారు.అలా ప్రపంచంలో ఏ దేశంలోను జరగని గొప్ప ప్రయోగం 1951-52 ఎని న్నకల్లో చేసి భారతదేశం గొప్ప విజయం సాధించింది. రాజకీయ చైతన్యానినికి గొప్పచదువులు, ఆస్తులు అవసరం లేదని, సహజసిద్దమైన వివేకం ఉంటే చాలని, అదే రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యంను సక్రమ మార్గంలోనడిపిస్తుందని భారత ప్రజానీకం నిరూపించారు. సువిశాల భారతదేశంలో ఓటర్లనమోదు భాధ్యత తొలి భారత చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు 1950 మార్చిలో అప్పగించడానికి ముందు ఓటర్ల నమోదు ప్రక్రియ 1947 సెప్టెంబర్‌లో ఆరంభమయ్యింది. ప్రపంచంలో అత్యధిక ఓటర్లు ఉన్న అతిపెద్దప్రజాస్వామ్య దేశంలో ఇండియా పేరు సంపాదించడానికి, చలనశీల ప్రజాతంత్ర వ్యవస్థకు పునాదులు బలోపేతం కావడానికి ఈ వయోజన ఓటింగ్ ఎంతగానో ఉపకరిస్తుందని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తెలిపారు.గని గొప్ప ప్రయోగం 1951-52 ఎన్నికల్లో చేసి, భారతదేశం గొప్ప విజయం సాధించింది.

# వీధిలైట్లు సమస్యలపై ఫిర్యాదు

**ఆరిలోవ, మే 19, ప్రభాతవార్త**

తూర్పు నియోజకవర్గం పరిధిలోగల పెదగదిలి, సాలిపేట ఈశ్వర్‌దేవినగర్, బాలమురళీనగర్‌లో గత కొన్ని రోజులుగా వీధిలైట్లు వెలగడం లేదని, ఎన్నిసార్లు పిర్యాదు చేసిన పట్టించుకొలేదని శుక్రవారం 12వ వార్డు 31వ సచివాలయంలో టీడీపీ నాయకులు పిర్యాధి చేశారు. ముఖ్యంగా కొండవాల ప్రాంతాల్లో రాత్రి సమయంలో వీధిలైట్లు వెలగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతురన్నారు. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జు ఒమ్మి అప్పలరాజు, స్థానిక సంఘం నాయకులు పైల జగధీష్, వానపల్లి గణేష్, తెదేపా నాయకులు గాడి సత్యం, ఒమ్మి పొలరావు, నమ్మి గణేష్, ఒమ్మి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**పరవాడ, మే 19, ప్రభాతవార్త**

మండల పరిషత్ సాధారణ సమావేశం శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్టు ఎండిఓ హేమసుందరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ అద్యక్షులు పైల వెంకటపద్మలక్ష్మి అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశంకు మండలంలో గల ప్రజా ప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావలెనని కోరుతున్నానని అన్నారు.

# ఉపాధి హామీ పథకంలో కోత విధించడం అన్యాయం

## - మజీ మంత్రివర్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం, మే 19, (ప్రభాతవార్త)**

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజక వర్గం నాతవరం మండలం వైడి పేట పంచాయితీలో గల ఎర్రగెడ్డలో పనిచేస్తున్న ఉపాధిహామీ కూలీలను శుక్రవారం కలుసుకొని వారి సమస్యలు తెలుసుకొని వారికి మజ్జిక ప్యాకెట్‌లు పంచిన మాజీ మంత్రివర్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు వాళ్ళ సమస్యలు తెలుసుకున్న తర్వాత అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఇక్కడ ఉపాధి హామీ పథకంలో సుమారు 3 వందల మంది వరకు పనిచేస్తున్నారని ఇక్కడే కాదు రాష్ట్రమంత్రా చంద్రబాబు ప్రభుత్వంలో 97 లక్షల మందికి జాబుకార్డులు ఇచ్చామని చెబుతున్నారని, ఉమ్మడి విశాఖ జిల్లాలోనే చూసుకుంటే సుమారు రోజుకు లక్ష మంది పనిచేస్తుంటారని, అప్పుడు వేసవికాలంలో పనులు జరుగుతాయి. కాబట్టి ఎండ ఎక్కువ ఉంటుంది. కావున రోజు మజ్జిక ప్యాకెట్లు, మంచినీళ్ళ ప్యాకెట్లు, నీడకు టెంట్లు చేయాలని చెప్పే ఆ రోజు గవర్నమెంట్ తరపున డబ్బులు ఇచ్చామని అది సెంట్రల్ గవర్నమెంట్ రూల్ అని, ఇవే కాకుండా నాటి గవర్నమెంట్‌లో మట్టి తవ్వకం కష్టంగా ఉంది. కాబట్టి కూలీ పనులు కంటే అదనంగా డబ్బులు ఇద్దాం అని ఆలోచన చేసే అప్పుడు ఫిబ్రవరి నెలలో 20 శాతం, మార్చి నెలలో 25 శాతం, ఏప్రిల్ మే నెలలో ఎండలు ఎక్కువ ఉంటాయి. కాబట్టి 30 శాతం కూలి పనులు కంటే అదనంగా డబ్బులు ఇవ్వాలని సెంట్రల్ గవర్నమెంట్ ఆర్డర్ అని జూన్ నెలలో కూడా మట్టి గట్టిగా ఉంటుంది. కాబట్టి అదనంగా 20 శాతం ఇవ్వాలని నిర్ణయించాలి కానీ ఈ డబ్బులు అన్నీ ఏమైపోతున్నాయి అని అడిగితే కింద ఆఫీసర్లు కానీ, జిల్లా ఆఫీసర్లు కానీ, రాష్ట్ర ఆఫీసర్లు కానీ సమాధానం చెప్పలేకపోతున్నారు అఇ మన ప్రభుత్వ హయంలో అయితే పారలు, గునపాలు ఇచ్చామని కానీ ఇప్పుడు ఇవన్నీ ఒక్క కూలీకి కూడా రాలేదని, అయితే ఇదంతా సెంట్రల్ గవర్నమెంట్ ఇస్తున్న డబ్బు అని స్టేట్ గవర్నమెంట్ ది కాదు లోకల్ బాడీస్‌ది కూడా కాదని, ఈ లెక్కన కూలీలను కలిసి తెలుసుకున్న దేంటంటే ఒక్కొక్కరికి రోజుకు 50, 60 రూపాయలు కోత పడిందని, ఎండలో పనిచేస్తున్న కూలీలకు ఎంత అన్యాయం చేసినట్టని, వీళ్ళ దగ్గర డబ్బులు తినడం చాలా పొరపాటు అని ఈ సమస్యపై శుక్రవారం సాయంత్రం అనకాపల్లి వస్తున్న చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని రేపో మాపో జిల్లాలో ఉన్న నాయకులం అందరం కలిసి డ్వామా పిడిని కలిసి ఈ డబ్బులన్నీ ఎక్కడికి వెళ్తున్నాయి. ఏమౌతున్నాయ్ ? టెంట్లు ఎందుకివ్వట్లేదు? మంచి నీళ్ళేందుకు ఇవ్వట్లేదు? అని అడుగుతామని, వీళ్ళని 5 గంటలకే వచ్చే మంటున్నారని, 5 గంటలకే వచ్చేస్తే ఇంట్లో పనులు ఎవరు చేస్తానని, 6 గంటలకు వచ్చి 11 గంటలకు వెళ్తారని, మీకు కావల్సింది పని అని ఇవన్నీ మీ అనవసరమని మీరు చేయవల్సిందట్లా వీళ్ళకి రావల్సిన డబ్బుఉ అన్నీ ఖచ్చితంగా ఇచ్చి తీరాలని ఇవ్వకపోతే ఎట్టి పరిస్థితుల్లో కూడా నేను ఊరుకోనని అయ్యన్నపాత్రుడు ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అయ్యన్నపాత్రుడు వెంట మండల మాజీ జెడ్పీటిసి అనకాపల్లి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కరక సత్యనారాయణ, మాజీ మార్కెట్ చైర్మన్ లాలం అచ్చిరాజు, మండల పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# 22న డొంకాడలో డాక్టర్ బాబూ జగజ్జీవన్‌రావ్ విగ్రహావిష్కరణ

**పాయకరావుపేట, మే 19 ప్రభాతవార్త**

నక్కపల్లి మండలం డొంకాడగ్రామంలో ఈనెల22వతేదీన జరగనున్న భారతదేశమాజీ ఉపప్రధాని రాజకీయ దురందరుడు దళితుల ఆశాజ్యోతి స్వతంత్రసమరయోదుడు డాక్టర్‌బాబూజగజ్జీవన్‌రావ్ విగ్రహావిష్కరణ ప్రారంభోత్సవకార్యక్రమానికి అంతా తరలిరావలసిందిగా ఎమ్మార్పీఎస్ జిల్లానాయకులు తుమ్మలపల్లికుమార్, తునిపట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కాకాడజ్యోతికుమార్ పిలుపుఇచ్చారు. డొంకాడగ్రామపెద్దలు, యూత్‌సభ్యులు మహిళలు మాట్లాడుతూ విగ్రహావిష్కరణకు ఎంతగానో తోడ్పడిన ప్రజాప్రతినిదులు, నాయకులు విగ్రహదాతకు రుణపడి ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డుసభ్యులు తుమ్మలపల్లిసతీష్, ముంజులూరిదుర్గాప్రసాద్, ఆరుగుల అప్పలకొండ, చలికేసోమయ్య, ఆనందరావు, కాకాడసత్యవతి, ఉప్పాటినాగేశ్వరరావు, గుమ్మడికుమారి, కుందూరులోవరాజు, యూత్‌అధ్యక్షులు ఉప్పాటిపండు, కడింపల్లినూకరాజు, అయినవిల్లిగణపతి తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి బయలుదేరిన తెలుగు తమ్ముళ్లు



**చోడవరం, మే 19, ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనకాపల్లి వస్తున్న తరుణంలో చోడవరం టీడీపీ మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు శుక్రవారం అనకాపల్లి పయనమయ్యారు. ఆయన ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, సానుభూతిపరులు అనకాపల్లి బయలుదేరి వెళ్లారు. చంద్రబాబు అనకాపల్లి వస్తున్న నేపథ్యంలో తెలుగు తమ్ముళ్లలో నూతన ఉత్తేజం ఉట్టిపడింది. రాబోయే కాలం టీడీపీదే నని కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబేనంటూ నినాదాలు చేస్తూ టీడీపీ నాయకులు ఉత్సాహంగా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తుల తాతయ్యబాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లునాయుడు, మాజీ ఎంపీపీ వెంకట సత్యనారాయణ(పెదబాబు), నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యాతమేసి తోడినా.. పొగిలిపొగిలి ఏడ్చినా...

## ఇళ్లస్థలాలపై 'బాబు'వ్యాఖ్యల పట్ల ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సెటైర్

**కొయ్యూరు, మే19, ప్రభాతవార్త**



'యాతమేసి తోడినా ఏరుఎండదు, పొగిలిపొగిలి ఏడ్చినా పొంతనిండదు..'అని ఏ సినీకవిచెప్పినట్టు ప్రతిపక్షనేత తన అబద్ధపుప్రకటనలతో, వగలమారి ఏడ్పులుఏడ్చినా వైసిపిప్రభుత్వానికి పోయేదేమీలేదని, ప్రజలు చంద్రబాబును, అతనిపార్టీ టిడిపిని నమ్మేస్తితిలోలేరని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి సెటైరికల్ కామెంట్స్‌చేసారు. 'గడపగడపకూ మనప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొంనేందుకు శుక్రవారం మండలానికి విచ్చేసిన ఆమె ముందుగా జెడ్పీగెస్టుహౌస్‌లో ఎంపిపి బడుగురమేష్‌బాబు, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, మండలవైసిపి అధ్యక్షుడు జల్లిబాబులు, ఏఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ తదితరులతోకలిసి విలేకరులతో మాట్లాడుతూ-ఎస్.కోట బహిరంగసభలో ఇళ్లస్థలాలపై ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు కామెంట్స్ సిగ్గుచేటు అన్నారు. జిఓనెం.3పై ప్రభుత్వం రివ్యూపిటిషన్ అసత్యప్రచారం చేస్తున్నారని ఆమె దుయ్యబట్టారు. పేదలకు సొంతింటికల నిజంచేయాలని సిఎం జగన్ కృషిచేస్తుంటే, చంద్రబాబు మాత్రం దానిపై దుర్మార్గపువ్యాఖ్యలు చేయడం నిజంగా సిగ్గుచేటన్నారు. జగన్ పేదలకు ఇస్తున్న సెంటుభూమి స్వశానంలో శవాలు పూడ్చుకోవడానికి కూడా చాలదని వ్యాఖ్యలు చేయడంపై ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి తీవ్రఅభ్యంతరం వ్యక్తంచేసారు. వైసిపిప్రభుత్వం పేదలకు ఇళ్లస్థలాలకు పట్టాలు ఇస్తోందని, కాని చంద్రబాబు ప్రభుత్వంలో ఎప్పుడైనా ఇచ్చారా?అని ప్రశ్నించారు. పేదలకు ఇచ్చే ఇళ్లస్థలాలపై ఇటువంటి వ్యాఖ్యలు సరికాదన్నారు. పేదలకు జరుగుతున్న మేలు ప్రశంసించాల్సిందిపోయి ఇలా బహిరంగసభల్లో అహంకారపూరిత విమర్శలు చేయడమేమిటని ప్రశ్నించారు. వైసిపిచేస్తున్న అభివృద్ధి,సంక్షేమంచూసి ఓర్వలేకనే చంద్రబాబు ఇటువంటి వ్యాఖ్యలుచేస్తున్నారని, అతను ఎన్నికుట్రలుచేసినా ప్రజలు నమ్మరని ఆమె విశ్వాసం వ్యక్తంచేసారు. రాష్ట్రంలో 30లక్షలమందికి జగనన్నకాలనీలపేరిట ఇళ్ల కట్టిస్తున్నామన్నారు. భూమిలేనివారికి ప్రభుత్వమే భూమి కొనుగోలుచేసి ఇస్తుందన్నారు. అల్లూరిజిల్లాలో మొదటిదశలో 17,140మంది లబ్ధిదారులను ఎంపికచేయడం జరిగిందన్నారు. రాజధానిప్రాంతంలోని విలువైన స్థలాలనుకూడా పేదలకు ఇవ్వడానికి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఇక జిఓనెం.3పై రివ్యూపిటిషన్ వేసినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందంటూ అసత్యప్రచారం ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే కొట్టిపారేసారు. గిరిజనహక్కులుకోసం వైసిపిప్రభుత్వం పోరాడుతుంటే, చంద్రబాబు మాత్రం గిరిజనులను తప్పుదోపట్టిస్తున్నారన్నారు. టిడిపినేతలు ఎంతేడ్చినా ప్రజలు పట్టించుకునే దాఖలాలులేవని ఆమె ధీమావ్యక్తంచేసారు. కార్యక్రమంలో వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ, మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు రీమెలగంగాధర్, ముసిలినాయుడు, గోకిరిచిన్నారావు,సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయలో కుండపోత వర్షం

**అరకులోయ, మే 19, ప్రభాతవార్త**

అరకులోయ పట్టణంలో శుక్రవారం కుండపోత వర్షం ఏకదాటిగా కురిసింది. మధ్యాహ్నం వరకు ఉక్కపోత వాతావరణంలో ఇబ్బందులు పడ్డ అరకులోయ వాసులు అనంతరం కురిసిన భారీ వర్షంతో సేద దీరారు. ఇటీవల కాలం వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో అరకులోయ వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



గతంలో ఎన్నడూ లేనివిదంగా ప్రఛండబానుడు అరకులోయలో తన ప్రతాపం చూపడంతో ఈ ప్రాంత వాసులు ఆశ్చర్యం వక్తం చేశారు. మధ్యాహ్నం సమయంలో ఇంటికే పరిమితమైన ప్రజలు, సాయంత్రం సమయంలో మాత్రమే భయటకు వచ్చేవారు. కురిసిన భారీ వర్షం, దానికి తోడు రోజులో మధ్యలో మధ్యలో వర్షం కురవడం, వాతావరణం చల్లబడడంతో అరకులోయ వాసులు ఎండ తీవ్రత నుండి ఉపసమనం పొందారు.

# ఆసుపత్రి పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సమ్మె

**అరకులోయ, మే 19, ప్రభాతవార్త:**



అరకులోయ ఏరియా ఆసుపత్రి లో పారిశుధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లును నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిఐటియు ఆద్వర్యంలో కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరావు మాట్లాడుతూ ఆసుపత్రి పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కార్మికులు సమ్మె చేపట్టినట్లు తెలిపారు. గత కొంతకాలంగా పారిశుధ్య కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లును నెరవేర్చాలని కాంట్రాక్టర్‌కి, వైద్యాధికారులకు విన్నవించినప్పటికి ప్రయోజనం లేకపోయిందన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయిలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సమస్యలు పరిష్కరించాలని, యూనిఫాంలు ఇవ్వాలని, ప్రతి నెల జీతం చెల్లించాలని కార్మికులు డిమాండు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా కాంట్రాక్టు పద్దతిని రద్దు చేసి వైద్య విధాన పరిషత్ ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేసినట్లు తెలియజేసారు. తక్షణమే అదికారులు స్పందించి ఆసుపత్రి లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లును నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేసారు. లేని యెడల ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో పారిశుధ్య కార్మికుల సంఘం నాయకులు రఘు, ద్రౌపతి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బస్కీ పంచాయతీ సమస్యలు పరిష్కరించాలని స్పందనలో ఫిర్యాదు

**అరకులోయ, మే 19, ప్రభాతవార్త:**

అరకులోయ మండలంలోని మారుమూల బస్కీ పంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం పాడేరులో జరిగిన స్పందన కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కిండంగి రామారావు, సమర్ధి బాబురావు, వార్డు సభ్యులు సమర్ధి మొస్య తదితరులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బస్కీ పంచాయతీలోని కొంత్రాయిగుడ, రంగిని దూడ, మొ ర్రిగుడ, బిజ్జగుడ, జాకర వలస తదితర గ్రామాల్లో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, దీనిని పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. అరకులోయ నుండి బస్కీ వరకు రోడ్డు మరమ్మత్తులు చేయాలని, మలుపులు వద్ద రోడ్డు వెడల్పు చేయాలని, బస్కీ పాఠశాల ఉపాధ్యాయులకు క్వార్టర్స్ నిర్మాణం చేపట్టాలని, బొండగుడ స్కూలు బిల్డింగ్ సచివాలయం, రైతు భరోసా కేంద్రం వెంటనే నిర్మాణం చేయాలని, బస్కీ పంచాయతీ సమగ్ర అభివృద్ధి కొరకు చర్యలు చేపట్టాలని స్పందన కార్యక్రమం లో పిఓ కు పిర్యాదు చేసినట్లు వారు చెప్పారు. దీనికి పిఓ సానుకూలంగా స్పందించారని తెలిపారు. కాగా పిఓను కలిసిన వారిలో సమర్ధి కామరాజు, సమర్ధి హరి, కిల్లో వెంకట్ , సమర్ధి మల్లేశ్వరావు, ఎస్ రమేష్, ఎస్ ఆనంద్, కొర్రా ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు రెండు ఆవులు మృతి

## రైతులను ఆదుకోవాలని సర్పంచ్ సుస్మిత వినతి

**అరకులోయ, మే 19, ప్రభాతవార్త:**

అరకులోయ మండలంలో శుక్రవారం ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన బారీ వర్షం కురిసింది. దీంతో మండలంలోని పద్మాపుం పంచాయతీ పరిదిలో ప్రధానిపుట్టు గ్రామ సమీపంలో పిడుగు పాటుకు స్వాభి అప్పలరాజు, కిల్లో ధయానిది కి చెందిన రెండు ఆవులు మృతి చెందాయి. విషయం తెలుసుకున్న పంచాయతీ సర్పంచ్ పెట్టెలి సుస్మిత, వైసిపి సీనియర్ నాయకులు సుక్రలు సంఘటనా స్థలానికి వెళ్ళి ఆవులు మృతికి కారణాలను తెలుసుకున్నారు. పిడుగుపాటుకు దుక్కెటెద్దులు మృతి చెందడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని సర్పంచ్ పెట్టెలి సుస్మిత కోరారు. మృతి చెందిన రెండు ఆవు లు 60 వేల రూపాయిలు ఉంటుందని రైతులు పెర్కొన్నారు.

20-05Pg6exHMNWJQE:Layout 1 5/20/23 12:59 AM Page 1



## 26నుంచి గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



**తిరుపతి,మే19 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 26 నుంచి జూన్ 3వ తేదీ వరకువైభవంగా జరగనున్నాయి. మే 25 సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా ప్రతిరోజు ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు అలాగే రాత్రి 7నుంచి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయి. 26న ధ్వజారోహణం, పెద్దశేష వాహనం, 27న చిన్నశేషవాహనం, హంస వాహనం, 28న సింహ వాహనం,ముత్యపుపందిరి వాహనం, 29న కల్పవృక్షవాహనం, సర్వభూపాల వాహనం, 30న మోహిని అవతారం, గరుడవాహనం, 31న హనుమంతవాహనం, గజ వాహనం, జూన్ 1న సూర్యప్రభవాహనం, చంద్ర ప్రభవాహనం, 2న రథోత్సవం, అశ్వవాహనం, 3న చక్రస్నానం, ధ్వజారోహణంతో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్ , దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆధ్యాత్మిక , భక్తి సంగీత , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# ఎంపి అవినాష్ తల్లికి కర్నూల్లో చికిత్స

### సిబిఐ విచారణ విషయంతో అందరి దృష్టి అతనివైపే!

**కర్నూలు, మే 19, ప్రభాతవార్త :** కడప ఎంపీ అవినాష్ రెడ్డి తల్లి లక్ష్మమ్మకు కర్నూలు నగరంలో వైద్యం అందిస్తున్నారు. గుండె నొప్పితో బాధపడుతున్న ఆమెను కర్నూలు నగరంలోని విశ్వ భారతి ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ వైద్యం అందించాక ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఎంపీ అవినాష్ రెడ్డి అన్న పేరు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ ఉన్న విషయం తెలిసిందే. ఏపీ సీఎం వైయస్ జగన్ చిన్నాన్న వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డి ఉన్నాడన్న అభియోగాలకు సిబిఐ బలం చేకూర్చుతోంది. ఈ నేపథ్యంలో అవినాష్ ను సిబిఐ వరుసగా విచ్చేరిస్తోంది. తాజాగా ఆయన విచారణకు హాజరు కావలసి ఉండగా తన తల్లికి ఆరోగ్యం బాగోలేదని సిబిఐకి లేఖ రాసి విచారణకు గైర్హాజరయ్యారు. ఈ విషయంపై అటు సిబిఐ అధికారులు ఇటు మీడియా తీవ్రంగా స్పందించింది. ఆయన విచారణను తప్పించుకునేందుకు ఇలాంటి కారణం చూపుతున్నాడటూ అనుమానించారు. ఆ మేరకు హైదరాబాద్ నుంచి బయలుదేరిన అవినాష్ వాహనాలను సిబీఐ అధికారులు, మీడియా ప్రతినిధులు వెంబడించారు. ఒక దశలో అవినాష్ అనుచరులు మీడియా వాహనాలపై దాడి చేసి వాహనాలకు నష్టం కలిగించడంతో, పాటు మీడియా ప్రతినిధులను దుర్భాషలాడుతూ దాడి చేశారు. ఈ క్రమంలో ఆయన తల్లి అనారోగ్య విషయం చాలా ఆసక్తికరంగా మారింది. ఆయన తల్లి లక్ష్మమ్మ పులివెందులలో ఉన్నారు. ఆమెకు ఉదయం చాతీలో నొప్పి వచ్చింది. వెంటనే పులివెందులలోని దినేష్ ఆసుపత్రికి ఆమెను తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం సూపర్ స్పెషాలిటీకి తరలించాలని సూచించారు. అయితే కడప జిల్లాలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ లేని కారణంగా ఆమెను హైదరాబాద్ తరలించాలని నిర్ణయించుకున్నారు. ఆ మేరకు అంబులెన్స్ లో ఆమెను తరలించే ప్రయత్నం ప్రారంభించారు. అదే క్రమంలో హైదరాబాద్ నుంచి అవినాష్ రెడ్డి పులివెందులకు బయలుదేరారు. ఆయన తల్లి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు కనుక్కుంటున్న అవినాష్ వైద్యుల సూచనలతో పులివెందుల నుంచి అంబులెన్స్ లో ఆమెను హైదరాబాద్ వైపు తీసుకురావాలని సూచించారు. అయితే తల్లి హైదరాబాద్ చేరుకునే వరకు ఓర్చుకోలేని ఆయన అంబులెన్స్ కు ఎదురు వెళ్లి మరింత త్వరగా ఆమె హైదరాబాద్ తీసుకురావాలని ప్రయత్నించాడు. అయితే అంబులెన్స్ లో ఉన్న వైద్యులు ఆమె పరిస్థితి దిగజారుతోందని చెప్పడంతో అప్పటికప్పుడు ఆమెను కర్నూలు నగరంలోని విశ్వభారతి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు అమ్మకు హుటాహుటిన వైద్యం అందించారు. అదే సమయానికి అవినాష్ కూడా ఆస్పత్రికి చేరుకొని వైద్యులతో సంప్రదింపులు జరిపి అక్కడే ఉన్నారు. కర్నూలు నగర శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్ తో పాటు ఇతర వైసీపీ నాయకులు హాస్పిటల్ వద్దకు చేరుకొని అవినాష్తో పాటు అక్కడే ఉన్నారు. సాయంత్రానికి లక్ష్మమ్మ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు చెప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాగా ఆమె ఎన్ని రోజులు ఆస్పత్రిలో వైద్య పర్యవేక్షణలో ఉండాలని విషయం ఇంకా చెప్పలేదు. ఇది ఇలా ఉండగా సిబిఐ అధికారులు అవినాష్ను ఫాలో చేసి కర్నూలు ఆసుపత్రి వద్ద నుండి వెలు జరిగినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా అవినాష్ సిపిఐ విచారణ పై తీవ్ర ఆసక్తి నెలకొంది.

### లక్ష్మమ్మ ఆరోగ్యం నిలకడగా ఉందంటున్న విశ్వభారతి వైద్యులు



## జాతర తొలి శుక్రవారం తాతయ్యగుంట గంగమ్మకు మంత్రి రోజా సారె

**తిరుపతి,మే 19ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ జిల్లాల్లోనే అత్యంత ప్రాధాన్యత ఉన్న, తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి చెల్లెలుగా భక్తులను కరుణిస్తున్న తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర ముగిసిన తొలిశుక్రవారం ఉదయం రాష్ట్ర మంత్రి ఆర్కె రోజా సారెను సమర్పించారు. తిరుపతి ప్రజలనేగాక తెలుగురాష్ట్రాల్లో ఉన్న ప్రజలు,భక్తులను గంగమ్మతల్లి చల్లంగా చూడాలని వేడుకున్నారు. తన కుటుంబసభ్యులతో కలసి పసుపు,కుంకుమ, పూలు,పళ్ళు, రవికె, పట్టుచీరల సారెను భక్తిశ్రద్ధలతో తీసుకువచ్చి ఆలయంలో అందజేశారు. ఆలయంలోనికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గంగమ్మ ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఆలయ ఇఒ మునికృష్ణయ్య అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బర్డ్‌ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,మే 19ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్టులలో బర్డ్ఆస్పత్రి ట్రస్ట్‌కు దాత విరాళాలందించారు. ఒరిస్సాకు చెందిన శివం కాండేవ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శుక్రవారం 10లక్షలు రూపాయలు డిడిని ఆ సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర టిటిడి పరిపాలన భవనంలో ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బర్డ్ ప్రత్యేక అధికారి డాక్టర్ రెడ్డప్పరెడ్డి పాల్గొన్నారు.



### నల్లధనాన్ని అరికట్టే చర్యలకు వైఎస్సార్సీ సంపూర్ణంగా మద్దతు

**విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త** నల్ల ధనాన్ని అరికట్టే చర య్యలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తుంది.
అందులో భాగంగానే 2000 నోట్లును రద్దు చేయాలన్న ఆర్‌బీఐ నిర్ణయిన్ని స్వాగతిస్తున్నాం అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పార్లమెంటరీ పార్టీ లీడర్ విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో తెలిపారు.

# అశేష జనవాహిని మధ్య సాగుతున్న లోకేశ్ యువగళం పాదయాత్ర

### లోకేశ్‌కు స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి

### టంగుటూరు శ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన లోకేశ్

**బనగానపల్లెరూరల్,మే19,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర నంద్యాల నియోజకవర్గం నుండి బనగానపల్లె నియోజకవర్గంలోకి శుక్రవారం చేరుకున్నారు.బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోని టంగుటూరు గ్రామ శివార్లలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం యువగళం పాదయాత్రను రాయపాడు విడిది కేంద్రం నుండి బనగానపల్లె నియోజకవర్గంలోని బనగానపల్లె మండల సరిహద్దు ప్రాంతమైన టంగుటూరు గ్రామం నుండి సాయంత్రం 4గంటలకు ప్రారంభమైంది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున టీడీపీ శ్రేణులతో కలిసి ఘనస్వాగతం పలికారు.అనంతరం పాదయా త్రను ప్రారంభించారు.టంగుటూరు గ్రామానికి చేరుకోగానే నారా లోకేశ్‌కు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.అదే విధంగా నారా లోకేశ్‌ను చూసేందుకు భారీగా రోడ్ల పైకి మహిళలు,వృద్దులు,యువత పెద్దఎత్తున తరలివచ్చారు.ఇందులో భాగంగానే వారి సమస్యలను నారా లోకేశ్ దృష్టికి తీసుకువెళ్లారు.విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామ ప్రజలు నారా లోకేశ్‌కు విన్నవించుకున్నారు.ఈ వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి నిత్యవసర వస్తువుల ధరలు,విద్యుత్ చార్జీలు,వంటగ్యాస్,నూనె వంటి వస్తువుల ధరలు ఆకాశన్నంటాయన్నారు.దీంతో సామాన్య ప్రజలు బతకడం చాలా కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ జగన్ అసమర్థన పాలనలో పన్నుల భారాన్ని,ప్రభుత్వ విధానాల గురించి అక్కడి ప్రజలకు నారా లోకేశ్ వివరించారు.అనంతరం రైతులతో సమావేశాన్ని నిర్వహించి మళ్లీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు అవసరమయ్యే విత్తనాలు,ఎరువులు మరియు సేంద్రియ ఎరువుల వంటి వాటి ధరలను తగ్గిస్తామని హామీ ఇచ్చారు.అదే విధంగా అప్పలాపురం గ్రామంలో వడ్డెర సామాజిక వర్గంవారు యువనేత నారా లోకేశ్‌ను కలిసి వారి సమస్యలను విన్నవించుకున్నారు.ఏపీలో దాదాపు 40లక్షల మంది వడ్డెర కులస్తులు ఉన్నారన్నారు.గనులు,భవన నిర్మాణం రంగంలో కార్మికులుగా, ట్యాంకులు, బావులు, ఆనకట్టలు, రైల్వే వంతెనలు,వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నమన్నారు.1970 వరకు వడ్డెరులు ఎస్టీలుగా ఉండేవారని అన్నారు.ఆ తరువాత ఈ వడ్డెర సామాజిక వర్గాన్ని బీసీ ఏ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు.అనంతరామన్ కమిషన్ వడ్డెర విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలనే నివేదిక ఇస్తే దాన్ని ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్థికంగా,సామాజికంగా వెనుకబడిన వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వారు కోరారు.వడ్డెర విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలన్నారు.వడ్డెరులకు ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలన్నారు.45 సంవత్సరాలు దాటిన వడ్డెరులకు పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు.ఈ సందర్భంగా యువనేత నారా లోకేశ్ స్పందిస్తూ రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వడ్డెరులతోపాటు బీసీలకు కూడా తీరని ద్రోహం చేశారన్నారు.బీసీలకు చెందాల్సిన రూ.75,760కోట్ల సబ్‌ప్లాన్ నిధులను జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు.గత ప్రభుత్వంలో అమలుచేసిన సంక్షేమ పథకాలను జగన్ అధికారంలోకి వచ్చాక ఈ పథకాలన్ని కనుమరుగయ్యాయన్నారు.గత టీడీపీ ప్రభుత్వంలో ఆదరణ పథకం కింద రూ.964కోట్ల విలువైన పనిముట్లను 90శాతం సబ్సిడీ పై బీసీలకు అందించిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు.అదే విధంగా 2018 సంవత్సరంలో మొట్టమొదటిసారిగా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.147కోట్లను వడ్డెర సామాజిక వర్గానికి కేటాయించడం జరిగిందన్నారు.ఈ వైసీపీ ప్రభుత్వం ఎటువంటి నిధులు ఇవ్వకుండా కార్పొరేషన్లను కూడా నిర్వీర్యం చేసిందన్నారు.టీడీపీ అధికారంలోకి వచ్చాక సత్యపాల్ కమిటీ ఆధారంగా వడ్డెరులకు న్యాయం చేస్తామని నారా లోకేశ్ భరోసా కల్పించారు.అదే విధంగా వడ్డెరులకు చంద్రన్న బీమా పథకాన్ని కూడా వారికి అమలు చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం కైప గ్రామానికి చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన విడిది కేంద్రానికి చేరుకుని శుక్రవారం పాదయాత్ర ముగించారు.శనివారం బనగానపల్లె పట్టణానికి పాదయాత్ర చేరుకోనున్నది అక్కడ బహిరంగ సభలో ప్రసంగించనున్నారని బనగానపల్లె నియోజకవర్గ పార్టీ ప్రచార కార్యదర్శి మురళీధర్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి,బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి,బీసీ రామనాథరెడ్డి,మాజీ ఎమ్మెలే య్ తనయుడు బీసీ మనోహర్‌రెడ్డి,ఐ.వి.పక్కీర్‌రెడ్డి,కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి,నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి,అంబాల రామకృష్ణారెడ్డి,పి.వి.కుమార్‌రెడ్డి,టంగుటూరు శీనయ్య,రాయలసీమ సలాం,మౌలీశ్వరరెడ్డి,సంగు శంకేశ్వరరెడ్డి,మీరాపురం బత్తుల నారాయణరెడ్డి,వెంకటాపురం అమర్‌నాథ్‌రెడ్డి,వెల్‌కం ఫోటోస్టూడియో అల్తాఫ్,టిప్‌టాప్ కలాం,కొణిదేల పుల్లారెడ్డి,ఎర్రబోలు పవన్‌కుమార్‌రెడ్డి,నాగేంద్రారెడ్డి,టీడీపీ పట్టణ అధ్యక్షులు ఖాసీంబాబు,నుశి విష్ణువర్ధన్‌రెడ్డి,బొబ్బల రామమద్దిలేటిరెడ్డి,కాపులపల్లె సర్పంచ్ తులసిరెడ్డి,పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి,మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి,గుళ్లదుర్తి హరి,శ్రీను,పట్టణ ఉపసర్పంచ్ బురాహానుద్దీన్,స్టోర్ ఖాసీం,మెకానిక్ సుభాన్,కార్పెంటర్ షబ్బీర్,ఖాదర్ బాషా,వెంకటాపురం గడ్డం నాగేశ్వరరెడ్డి,ఎర్రగుడి దొనపాటి భాస్కర్‌రెడ్డి,పసుపల షేక్షా,కొంగని శ్రీధర్,కొంగని విజయ్,సుధాకర్,సుబ్రహ్మణ్యం,మీరాపురం ఆర్‌సి నాగిరెడ్డి,బీసీ అభిమానులు,టీడీపీ నాయకులు,కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## అభివృద్ధిలో నాది ముందు చూపు... దోచుకోవడంలో జగన్ ది పక్క చూపు

### టిడిపి అధినేత చంద్రబాబు

**శృంగవరపుకోట, మే19 (ప్రభాత వార్త) :** అభివృద్ధిలో నాది ముందు చూపు, దోచుకోవడంలో జగన్ ది దొంగచూపు అని టీడీపీ పార్టీ అధినేత చంద్రబాబు తెలిపారు. ఎస్.కోటలో చంద్రబాబు రెండు రోజులు పర్యటనలో భాగంగా శుక్రవారం శిరికి గ్రిన్ సిటీలో దాసరి కులస్తులతో చంద్రబాబు ప్రత్యేకంగా ముఖాముఃఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా పలువురు దాసరి కుల సంఘాల నేతలు దాసరి కులం వెనుకబాటుతనం గురించి, అన్ని కులాలు కంటే దాసరి కులం జీవనవిధానం, ఎస్సీ, ఎస్టీలుతో సమానమైన మాకు తగు రిజర్వేషన్లు కల్పించాలని, ప్రస్తుతం ఉన్న బీసీఏ నుంచి ఎస్టీ జాబితాలోకి చేర్చాలని, దాసరి కులస్తులను అన్ని రంగాల్లో ప్రత్యేక స్థానం కల్పించాలని అందుకు మీవంతు కృషి చేయాలని చంద్రబాబును కోరారు. అనంతరం టీడీపీ అధినేత చంద్రబాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని అధికారంలోకి వచ్చిన వెంటనే ముందుగా దాసరి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక కృషి చేస్తానని అందుకు పార్లమెంటు ఆమోదం పొందేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో దాసరి కులస్తులు ఎన్నో ఏళ్లుగా వెనుక బాటుతనానికి గురై విద్య, ఉద్యోగ, ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని వారిని ఆదుకోవడం కర్తవ్యంగా బావిస్తున్నానని అధికారంలోకి రాగానే దాసరి కులస్తులకు న్యాయం చేస్తానన్నారు. ప్రస్తుతం జగన్‌రెడ్డి పరిపాలనలో సంక్షేమం దారితప్పిందని ఎక్కడ చూసినా అవినీతి, అరాచక, భూకబ్జాలకు పాల్పుడుతున్నారని తెలిపారు. యువతకు ఉద్యోగవకాశాలు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. మద్యపాన నిషేధం అటుకెక్కిందని, ఇసుక దోపిడీ ఇలా అన్ని రకాలుగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రాజ్యమేలుతుందని ఆరోపించారు. కొత్తవలసలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు భూములు కేటాయించానని, పతాంజలి సంస్థ ఏర్పాటుకు కూడా భూములు కేటాయించానని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటిని రద్దు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. బొడ్డవరలో జిందాల్ పరిశ్రమ రాకుండా అడ్డుపడ్డారన్నారు. ఖాళీగా ఎక్కడ భూములు కనపడితే అక్కడ జగన్ రెడ్డి కన్ను పడుతుందని, దోచుకోవడం, దాచుకోవడమే ఆయనకు తెలుసునన్నారు. ఈరోజు టీడీపీ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తుంటే జన సందోహం చూసి జగన్ రెడ్డికి నిద్ర పట్టడంలేదన్నారు. లోకేష్ బాబు పాదయాత్రతో జగన్ రెడ్డికి ముచ్చెమటలు పడుతున్నాయన్నారు. గడచిన నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేశారని ధనార్జనే ధ్యేయంగా జగన్ రెడ్డి పరిపాలన సాగించారని ఆరోపించారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం ఒక్క టీడీపీతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అందుకు మీ అందరి ఆశీర్వాదం కావాలని చంద్రబాబు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ నేతలు, దాసరి కుల సంఘాల నేతలు, కుటుంబం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు ఓపియం స్మగ్లింగ్

### టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ఇద్దరు స్మగ్లర్లు

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** వేల కిలోమీటర్ల దూరంలో పాకిస్థాన్‌కు సరిహద్దులో వున్న రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు ఒపియం స్మగ్లింగ్ అవుతున్న ఘటన ఇది. రాజస్థాన్‌లో కొందరు స్మగ్లర్లు దర్జాగా ఒపియం పంట (గసగసాల పంట)ను సాగుచేస్తూ దానిని దేశ వ్యాప్తంగా అనేకచోట్ల పంపిణీ చేస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నారు. ఈ క్రమంలో రాజస్తాన్ నుంచి హైదరాబాద్‌కు బతుకుదెరువు కోసం వచ్చిన ఇద్దరు రాజస్తానీయలు ఒపియం స్మగ్లింగ్ చేస్తూ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు దొరికిపోయారు. పట్టుబడ్డ ఇద్దరిలో ఒకతను స్మగ్లర్ కాగా మరొకతను వినియోగదారుడు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి రెండున్నర లక్షల రూపాయల విలువ చేసే 1400 గ్రాముల నాణ్యమైన ఒపియంను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి మీడియాకు వెల్లడించారు. రాజస్థాన్‌కు చెందిన హనుమాన్ రాంశివార్లలోని కుత్బుల్లాపూర్‌కు కొంతకాలం వలసవచ్చి దినసరి కూలీగా పనిచేయసాగాడు. కాగా నగరంలోని తిరుమల్‌గిరిలో దినసరి కూలీగా వుంటున్న చున్నీలాల్ కూడా రాజస్థాన్ వాసి. వీరిద్దరు జీడిమెట్లలోని ఓ దేవాలయానికి తరచుగా వెళ్లే సమయంలో ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడింది. అయితే ఇందులో హనుమాన్ రాం తాను పనిచేసే చోట తగినంత వేతనం లభించక పోవడంతో కుటుంబ పోషణ భారంగా మారి ఒపియం స్మగ్లర్‌గా మారాడు. ఇదే సమయంలో చు న్నీలాల్ కూడా కుటుంబ పోషణకు దారితప్పాడు. తన అవసరాల కోసం హనుమాన్ రాం రాజస్తాన్‌లోని పిట్‌కాశ్మీ అనే ప్రాంతం నుంచి కిల్లు అనే బడా స్మగ్లర్ నుంచి ఒపియం కొనసాగాడు. కిల్లు తానుండే ప్రాంతంలోనే ఒపియం సాగుచేస్తూ తనకు నమ్మకంగా వుండే వారికి తక్కువ ధరకు అమ్ముతుంటాడు. కొన్ని రోజుల క్రితం హనుమాన్ రాం పిట్‌కాశ్మీకి వెళ్లి కిల్లును కలిసి 1400 గ్రాముల ఒపియంను లక్షా 18 వేల రూపాయలకు కొన్నాడు. అనంతరం దానిని భద్రంగా బస్సులో హైదరాబాద్‌కు తీసుకువచ్చాడు. అనంతరం ఇందులో 360 గ్రాముల ఒ పి య ం న ు హైదరాబాద్‌లోని తన స్నేహితుడు చున్నీలాల్‌కు విక్రయించి మిగతా దానిని తన వద్ద వుంచుకున్నాడు. ఈ సరుకును నగరంలోని గౌలిగూడ వద్దకు తీసుకువచ్చి మరో వ్యక్తికి అమ్మేందుకు యత్నించసాగాడు. దీనిపై పక్కాగా సమాచారం అందుకున్న తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కుమార్‌తోపాటు అఫ్జల్‌గంజ్ పోలీసులు దాడిచేసి హనుమాన్ రాంను అరెస్టు చేసి అతని వద్ద వున్న 1040 గ్రాముల ఒపియంను జప్తు చేశారు.
దీని తరువాత అతనిచ్చిన సమాచారం ఆధారంగా చున్నీలాల్‌ను కూడా అరెస్టు చేసి అతని వద్ద వున్న 360 గ్రాముల ఒపియంను కూడా స్వాధీనం చేసుకు న్నారు. కాగా ఇద్దరు నిందితులను, 1400 గ్రాముల ఒపియంను తదుపరి విచారణ నిమిత్తం అఫ్జల్‌గంజ్ పోలీసులకు అప్పగించారు. కాగా ఈ కేసులో ఒపియంను వీరికి అందజేసిన రాజస్థాన్‌కు చెందిన కిల్లు కోసం గాలిస్తున్నారు.

## పేద, సన్నకారు రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ

### మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** జిఓ.111 పరిధిలో ఉన్న పేద, సన్నకారు రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి అన్నారు. జిఓ పరిధిలో ఉన్న 80శాతం భూములు ఇప్పటికే రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్, వ్యాపారులు అధికారులు, అనధికారికంగా తక్కువ ధరకు సొంత చేసుకున్నారు. ఎఫ్‌టిఎల్ పరిధిలో టిఆర్ఎస్ పార్టీ మంత్రులు, మాజీ మంత్రులు, పార్టీ నాయకులు ఫాంహౌజ్‌లు నిర్మించుకున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తరతరాలుగా వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు మేలు చేయకుండా రైతులు తమ భూములను తెగనమ్ముకునే వరకు జిఓ నెంబరు.111ను అడ్డం పెట్టుకుని ధనవంతులకు, రాజకీయ నాయకులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అండగా నిలిచిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళి కలతో 111 జిఓను సంపూర్ణంగా ఎత్తేసిందన్నారు.

## ఎల్‌బినగర్ జంక్షన్‌కు శ్రీకాంతచారి జంక్షన్‌గా నామకరణం

### జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీలో 11 అంశాలకు ఆమోదం

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ జంక్షన్‌కు తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతచారి జంక్షన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నామకరణం చేసింది. దీనికి సంబంధించి జిహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ శుక్రవారంనాడు ఆమోదం తెలిపింది. గతంలో స్టాండింగ్ కమిటీ పంపిన ప్రతిపాదనలకు అనుకూలంగా మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ ఏప్రిల్ 4వ తేదిన ఉత్తర్వులు జారీ చేసిన ఉత్తర్వులను కమిటీ ప్రస్తావించింది. శుక్రవారం మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 11 అంశాలు స్టాండింగ్ కమిటీ సభ్యులు ఆమోదం చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ లోకేష్‌కుమార్, స్టాండింగ్ కమిటీ సభ్యులు శాంతి సాయిజెన్ శేఖర్, సయ్యద్ మిన్హాజుద్దీన్, సయ్యద్ సోహెల్ ఖాద్రీ, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, మహ్మద్ అబ్దుల్ ముక్తాదర్,మాజీద్ హుస్సేన్, వనం సంగీతయాదవ్, పండాల సతీష్‌బాబు, రాజ్ జితేంద్ర, మహేశ్వరి, అధికారులు అదనపు కమిషనర్లు ప్రియాంకఆలా, ఇఎస్ఐ జియాఉద్దీన్, సిసిపి దేవేందర్‌రెడ్డి, సిఈ దేవానంద్, అదనపు కమిషనర్ విజయలక్ష్మి, జయరాజ్ కెనడీ, జోనల్ కమిషనర్లు మమత, పంకజ, రవికిరణ్, శంకరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, స్రామాట్ అశోక్, హౌజింగ్ ఓఎస్‌డి సురేష్, చీఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్‌రెడ్డి, చీఫ్ ఎంటమాలజిస్టు రాంబాబులు పాల్గొన్నారు. రోడ్‌నెంబరు.92 జుబ్లిహిల్స్ నుంచి రోడ్ నెంబరు. 12 బంజారాహిల్స్ వరకు ఆర్‌డిపి కింద 18 లీటర్ల లింక్ రోడ్డు వెడల్పుకు మాస్టర్ ప్లాన్‌లో చేర్చుట, ప్రభుత్వ ఆమోదంనకు సిఫార్సుతో పాటు 15 ఆస్తుల సేకరణ కమిటీ ఆమోదం. ఎస్ఆర్‌డిపి ద్వారా నిర్మించిన ఎల్‌బినగర్ ఆర్‌హెచ్ఎస్ ఫ్లైఓవర్‌కు మాల్ మైసమ్మ ఫ్లైఓవర్‌గా నామకరణం చేసేందుకు మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ ద్వారా 4.4.2023న ప్రభుత్వం ఉత్తర్వు 53ను జారీచేసినందుకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. రంగారెడ్డి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం గ్రామం పెరికి చెరువు వద్ద డ్రైనేజీ డైవర్షన్‌ను రూ.3కోట్ల వ్యయంతో నిర్మించేందుకు పరిపాలన ఆమోదంతో పాటు టెండర్ అనుమతికి కమిటీ ఆమోదం.

### అసాధ్యాలను సుసాధ్యం చేయడం..

## కెసిఆర్‌కే సాధ్యం

### నూతన సచివాలయాన్ని సందర్శించిన ఎంపి విజయేంద్రప్రసాద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 19:** అతి తక్కువ సమయంలో ఇంత గొప్ప సచివాలయాన్ని నిర్మించడం అద్భుతమని రాజ్యసభ సభ్యుడు, ప్రసిద్ధ సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కొత్త సచివాలయాన్ని ఆయన సందర్శించారు. వారసత్వం, సాంస్కృతిర వైభవం.ఆధునికతల కలబోతకు నిలువెత్తు నిదర్శనంగా సచివాలయం ఉందని ప్రశంసించారు. ఆయన పట్టుదల,అకుంఠిత దీక్షతో అద్భుతమైన దేవాలయాలను,ప్రజా నిర్మాణాలను కెసిఆర్ చేస్తున్నారన్నారు. మనుషులు రుషులవుతారనే నానుడిని... ముఖ్యమంత్రి నిజం చేస్తున్నారని విజయేంద్రప్రసాద్ కొనియాడారు. తన కలంతో ప్రపంచం మెచ్చిన బాహుబలి,ఆర్ఆర్ఆర్ వంటి పాన్ వరల్డ్ సినిమాలను అందించిన విజయేంద్ర ప్రసాద్... కెసిఆర్ నాయకత్వంపై హర్షం వ్యక్తం చేశారు. పది నెలల సమయంలో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహ నిర్మాణం. ప్రజా సచివాలయాన్ని నిర్మించడం చాలా గొప్ప విషయమన్నారు.

## ఈటల, రాజగోపాల్‌రెడ్డి బిజెపి మతతత్వ విధానాలతో రాజీ పడుతున్నారా? తేల్చి చెప్పాలి

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** బిజెపిలోనే కొనసాగతామంటున్న ఈటల రాజేందర్, కోమటి రాజగోపాల్‌రెడ్డి బిజెపి అనుసరిస్తున్న మతతత్వ విధానాలతో రాజీపడుతున్నారా అన్న విషయాలను తేల్చి చెప్పాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. తాము తప్పనిసరి పరిస్థితుల్లో, అప్పట్లో బిజెపిలో చేరినా వారి రాజకీయ నేపథ్యం, సిద్ధాంతాలు నేడు బిజెపి అనుసరిస్తున్న విధానాలకు పూర్తిగా భిన్నమైనవి కావా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ముస్లింలకు అమలులో ఉన్న నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దుచేస్తామని చేవెళ్ల సభలోన అమిత్ షా చేసిననప్రకటన మీకు సమ్మతమేనా అంటూప్రశ్నించారు.
హిందువుల ఐక్యత పేరుతో విషం చిమ్మే ప్రసంగాలు, సమాజంలో చిచ్చుపెట్టే పోకడలతో మీరు భాగస్వామయం కావాలను కుంటున్నారా అంటూ ప్రశ్నించారు. దేశంలో మోడి, రాష్ట్రంలో కెసిఆర్ అనుసరిస్తున్న విధానాలు ఏ పార్టీ దేశానికి మేలు చేకూరుస్తాయో ఆలోచించుకోవాలన్నారు.

## రైతులందరికీ ఈకేవైసీ తప్పనిసరిగా చేయించాలి



### వ్యవసాయ సహాయకులకు ఆదేశం

**పాచిపెంట, మే 19 ప్రభాతవార్త :** పిఎం కిసాన్‌కి అర్హులైన ప్రతి ఒక్క రైతుకి విధిగా ఈకేవైసీ తప్పనిసరిగా చేయించవలసిన బాధ్యత రైతుభరోసా కేంద్రంలో పని చేసిన వ్యవసాయ సహాయకులపై ఉందని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. మండలంలో శుక్రవారం ఆయన గురువు నాయుడుపేట, నాందేడ్‌వలస, మాతుమూరు రైతుభరోసా కేంద్రాలను తనిఖీ చేశారు. ముందుగా రైతు భరోసా పిఎం కిసాన్ అర్హుల జాబితాలను పరిశీలించి నమోదు కార్యక్రమం జరుగుతున్న విధానాన్ని తనిఖీ పరిశీలించారు. అనంతరం ప్రాథమిక సమాచారం పొలంబడి ఎరువులు, విత్తనాల పంపిణీ రిజిస్టర్లు ఈక్రాపు నమోదు విధానం తనిఖీ చేశారు. అందరూ గ్రామ వ్యవసాయ సహాయకులు రైతు భరోసా కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని కియోస్క్ టీవీ లైబ్రరీ పుస్తకాలు అన్నింటిని రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోలుకు సిద్ధంగా ఉన్న రైతులందరికీ తేమ శాతం పరీక్షలు జరిగేటట్టు చూడాలని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు మొక్కజొన్నను ఇవ్వడానికి సంసిద్ధంగా ఉన్న రైతులు అందరికీ మద్దతు ధర దక్కేటట్లు చూడాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలో అందుబాటులో ఉన్న రైతులతో గ్రామాలకు కావలసిన ఎరువులు విత్తనాల వివరాలను గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అనిల్ కుమార్ గణేష్,దినేష్ కుమార్ పాల్గొన్నారు.

## జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్‌గా గొర్లె జగన్

### – హర్షం వ్యక్తం చేసిన వైసీపీ నాయకులు



**సాలూరు, మే 19 ప్రభాతవార్త :** సాలూరు పట్టణంలో వైయస్సార్ పార్టీ కోసం ఎన్నో సేవలు అందించిన ప్రస్తుత కౌన్సిలర్ గొర్లె జగన్మోహనరావుకు పార్వతీపురం మన్యం జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్‌గా బాధ్యతలు అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ చాంబర్‌లో వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు జగన్‌కు దుస్సాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. గొర్లె జగన్ మాట్లాడుతు వైయస్సార్ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ఇచ్చిన మాట ప్రకారం ఎన్నో నెరవేర్చారన్నారు. జిల్లా ప్రచార కమిటీ కన్వీరుగా బాధ్యతలు అప్పజెప్పినందుకు డిప్యూటీ సీఎం రాజన్న కొరకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనం తరం వైస్ చైర్మన్ వంగపండు మాట్లాడుతు పార్టీ కోసం నాయకులు కార్యకర్తలు బాగా కష్టపడి రాజన్న దొరను జగన్మోహన్ రెడ్డి మళ్ళీ గెలిపించుకుంటామని అందరూ సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. పార్టీ నాయకులు బాలకృష్ణ, కర్రి అప్పల స్వామి, తాడ్డి. శంకరరావు, కొల్లి రమణ, వరప్రసాద్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సహాయం కోసం ఎదురుచూపులు



**మెంటాడ, మే 19 ప్రభాతవార్త :** మండలంలోని జగన్నాధపురం పంచాయతీలు చీపిరిబిల్లి అచ్చుమ్మ అనే తల్లికు చిన్న కుమార్తె చీపురుపల్లి పైడితల్లి వయసు సుమారు 25 సంవత్సరాలు ఉంటుంది ఆమెకు రెండు కిడ్నీలు పోనాయి తండ్రి చనిపోయాడు తల్లి మాత్రమే కూలీ పని చేసుకుంటూ జీవనోపాధి సాగిస్తూ ఉన్నది డాక్టర్ వద్దకు చెక్ అప్ కి వెళితే తల్లి కిడ్నీ ఒకటి పడుతుంది అభ్యంతరం లేకపోతే మీ అమ్మని అడగండంటే తల్లి కిడ్నీ ఇవ్వడానికి అంగీకరించింది శాస్త్ర చికిత్స కోసం ఖర్చులకు డబ్బులకు ఇబ్బంది పడుతున్నారు. కనుక సహాయపడిన దాతలు ఎవరైనా సహాయం చేయగలరని వేడుకుంటున్నారు.

### ఉపాధి వేతనదారులకు

## పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలి

### – ఎంపీడీఓ రామకృష్ణ



**తెర్లాం, మే 19 (ప్రభాత వార్త) :** ఉపాధి వేతనదారులకు పని ప్రదేశంలో టెంట్‌లు,మంచినీరు, ప్రథమచికిత్స పెట్ట మొదలగు సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీఓ శంబంగి రామకృష్ణక్షేత్ర స్థాయి సిబ్బందికి ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లతో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధార్ నవీకరణ, పనిదినాల కల్పన, బిల్లుల చెల్లింపులు, పనుల నిర్వహణ, కొలతలు, క్షేత్రస్థాయి పర్యటనలు, సగటు వేతనం, ఎమ్.బుక్ నిర్వహణ, వేతన, పనుల యొక్క చెల్లింపులు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చెప్పిన ప్రకారం ప్రతీ వేతనదారునికి ఆధార్ నవీకరణ చేయమని చెప్పడం జరిగిందన్నారు. ఇంకా కొన్ని పెండింగ్ వున్నవని అలాంటి వారికి డిమాండును కల్పించినా చెల్లింపులలో సమస్య వస్తుంది కావున అటువంటి వారికి ఆధార్ నవీకరణ ప్రక్రియ ఈసేవ, బ్యాంకులు వద్దకు వెళ్లి చేసుకునేలా చర్యలను చేపట్టాలని తదుపరి వారికి డిమాండు కల్పించాలన్నారు. వేతనదారుడు పనికి సమయానికి వచ్చి అప్పగించిన కొలతలు పూర్తిచేసుకొనేట్లు చూడాలని క్షేత్ర సహాయకులకు ఆదేశించారు. టెక్నికల్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయి పర్యటనలలో పనులు జరుగు తున్న ప్రాంతాలను పరిశీలన చేసి వేతనదారుల యొక్క హాజరు, కొలతలు పూర్తి చేస్తున్నారా? లేదా? పరిశీలన చెయ్యాలని, కొత్త పనులను గుర్తించి తదుపరి చర్యలకు ఆమోదం తీసుకోవాలని, ప్రతీ వేతనదారునికి సగటు వేతనము పొందడానికి ఎంత పని నిర్దేశించబడుతుందో తెలియజేసి ఆ పని పూర్తి అయ్యేటట్లు చూసే బాధ్యత క్షేత్రసహాయకులు క్రమంగా చూస్తున్నారో? లేదో? పరిశీలన చెయ్యాలన్నారు. చెల్లింపులు ఎప్పటికి అప్పుడు పూర్తి చేయాలని, ఎం.బుక్‌లు సక్రమంగా నిర్వహించాలని, చెల్లింపులు సకలములో ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని కంప్యూటర్ ఆపరేటర్లకు ఆదేశించారు. పనుల పురోగతిని ఎప్పటికి అప్పుడు సమీక్షించాలని అదనపు కార్యక్రమ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జక్కు జగదేశ్వరరావు, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు ఉన్నారు.

## సచివాలయ వాలంటీర్లకు సన్మానాలు




**దత్తిరాజేరు, మే19 (ప్రభాత వార్త) :** మండలంలో 17 సచివాలయ కేంద్రాల్లో 267 మంది వాలంటరీలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడో విడత కింద పారి తోషికాన్ని అందజేశారు. బాగా పనిచేసిన వాలంటీర్లకు సేవా వజ్రం. సేవా రత్నం, సేవా మిత్రులుగా నియమించారు. మన మండలం నుండి సేవా వజ్రానికి ఇద్దరు వాలంటీర్లు ఎంపికయ్యారు. దత్తి వాలంటరీగా రాంబార్కి జగదాంబ, గడసాం గ్రామ వాలంటరీగా తలాడ వెంకటరమణ, ఎంపికయ్యారు. వీరికి 30వేలు రూపాయలు నగదును అందజేస్తారు. సేవా రత్నంగా గడసాం వాలంటరీ ఇమంది పైడిరాజు, మరడాం వాలంటరీగా కొన్న అప్పారావు. కే కొత్తవలస వాలంటరీగా మరడ మౌనిక, వి కిష్టాపురం గ్రామ వాలంటరీగా గనుబోలు. సురేష్, వంగర గ్రామ వాలంటరీగా బల్దిరెడ్డి సత్యనారాయణ సేవా రత్నంకి ఎంపిక అయ్యారు. వీరికి 20వేలు రూపాయలు పారితోషకాన్ని అందజేస్తారు. 260 మంది సేవా మిత్రులకు పదివేల రూపాయలు నగదు బహుమతులను అందజేస్తారు. ఈనెల 20వ తేదీ నుండి సచివాలయం పరిధిలో వాలంటరీకు సన్మానం చేస్తారని ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తెలిపారు.

## స్పందన ఫిర్యాదుపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పరిశీలన



**గంట్యాడ, మే 19 ప్రభాతవార్త :** మండలంలోని నరవ ఎం.జి. కాలనీలో ప్రభుత్వ స్థలంను ఆక్రమించారని అదే గ్రామానికి చెందిన నరవ సన్యాసిరావు గ్రీవెన్స్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.సుదర్శన దొర విచారణ చేపట్టారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైతే సహించేది లేదని చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసన్న రాఘవ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, విఆర్ఓ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు సేవా పురస్కారాలు



**పార్వతీపురం, మే 19 ప్రభాతవార్త :** జిల్లాలో 4,742 మంది వాలంటీర్లు సేవా పురస్కారాలు అందుకున్నారు. వాలంటీర్లకు వందనం కార్యక్రమం శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్, శాసన సభ్యులు అలజంగి జోగారావు, విశ్వసరాయి కళావతి పాల్గొని పురస్కారాలను ప్రదానం చేశారు. జిల్లాలో 312 గ్రామ, 38 వార్డు సచివాలయాలు వెరసి 350 ఉండగా 4947 మంది వాలంటీర్లు గ్రామ స్థాయిలో, 676 మంది పట్టణ స్థాయిలో వెరసి 5623 పోస్టులు ఉండగా 4851 మంది వాలంటీర్లు గ్రామ స్థాయిలో, 643 మంది పట్టణ స్థాయిలో వెరసి 5494 మంది పనిచేస్తున్నారు. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న 4030 మందికి సేవా మిత్ర, 75 మందికి సేవా రత్న, 17 మందికి సేవా వజ్ర పురస్కారాలు లభించాయి. పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న 603 మందికి సేవా మిత్ర, 15 మందికి సేవా రత్న, ఇద్దరికి సేవా వజ్ర పురస్కారాలు లభించాయి. 4633 మందికి సేవా మిత్ర, 90 మందికి సేవా రత్న, 19 మందికి సేవా వజ్ర వెరసి 4,742 మందికి పురస్కారాలు లభించాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర మాట్లాడుతూ ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించుటకు ముఖ్యమంత్రి వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. పరిపాలన పకడ్బందీగా క్షేత్ర స్థాయిలో చేరుటకు చక్కని వ్యవస్థ అని చెప్పారు. అవినీతి లేని, పారదర్శకంగా పథకాలు చేర్చుతున్నారని ఆయన కొనియాడారు. కరోనాలో అద్భుత సేవలు అందించారని ఆయన పేర్కొన్నారు. పేదల కోసం పని చేస్తున్నారని ఆయన వివరించారు. అర్హులని గుర్తిస్తూ పథకాలు అందేవిధంగా మీరు తోడ్పాటును అందిస్తున్నారని, సేవాభావానికి, మానవత్వానికి మారు పేరుగా నిలుస్తున్నారని ఆయన ప్రశంసించారు. తెల్లవారక ముందే పింఛను ఇంటికి వెళ్ళి అందిస్తూ సేవా నిరతిని చాటుకుంటున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో 62 లక్షల మందికి పింఛన్లు అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. శాసన సభ్యులు విశ్వసరాయి కళావతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి వాలంటీర్లు పట్ల ప్రేమ మమకారం ఉన్నాయన్నారు. సేవ చేయడం వల్ల సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం యువతకు మంచి అవకాశం కల్పించిందని ఆమె పేర్కొన్నారు. మరిన్ని సేవలు అందించాలని ఆమె కోరారు. శాసన సభ్యులు అలజంగి జోగారావు మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించుటకు వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యవస్థ కోసం హార్వర్డ్ యూనివర్శిటీలో కూడా వివరించడం జరిగిందన్నారు. వాలంటీర్‌లు నాణ్యమైన సేవలు అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దీనిపై అధ్యయనం జరిగే స్థాయికి ఎదిగింది. ప్రజలకు, ప్రభుత్వానికి మంచి వారధిగా పనిచేస్తూ ప్రభుత్వానికి కళ్ళు, చెవులుగా పనిచేస్తున్నారని ఆయన వివరించారు. ప్రభుత్వ కార్యక్రమాలు క్షణాల్లో చేరుటకు, సమాచారం చేరవేయడానికి వ్యవస్థ చక్కగా పనిచేస్తుందన్నారు. వాలంటీర్లు సేవా పురస్కారాలకు రూ.5 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ బి.గౌరీశ్వరి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్, సచివాలయాల నోడల్ అధికారి కె.రామచంద్రరావు, మున్సిపల్ కమీషనర్ జె. రామ అప్పలనాయుడు, పార్వతీపురం ఎం.పి.పి మజ్జి శోభారాణి, జెడ్పీటీసీ రేవతమ్మ, బలిజిపేట, సీతానగరం మండలాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి



**రామభద్రపురం, మే 19 ప్రభాతవార్త :** మండలంలో కొండకెంగువ గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభ జరిగింది. ఈ సభను ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకర రావు మాట్లాడుతూ సుందరయ్య కష్టజీవుల కోసం తన యావదాస్తిని ధారబోస్తూ అనేక పోరాటాలు నడిపిన గొప్ప పోరాట యోధుడన్నారు. నిజాయితీకి నీడంబరతకు త్యాగానికి మారు పేరైన సుందరయ్య పార్లమెంట్ సభ్యులుగా సైకిల్ మీద వెళ్లి శ్రమజీవులకు కూడు, గుడ్డ, నీడ, భూమి, విద్య, వైద్యం కష్టజీవులకు గౌరవప్రదంగా బతకడానికి ఇవి ఉండాలని పార్లమెంట్లో పోరాడిన వ్యక్తి సుందరయ్య అన్నారు. నేడు ప్రజాప్రతినిధులు అధికారం అడ్డం పెట్టుకొని అడ్డుగోలుగా ప్రజల ఆస్తులను ఏవిధంగా కూడబెట్టుకుంటున్నారో మనం చూస్తున్నామన్నారు. ఈ దోపిడీ వ్యవస్థ పోయి కార్మిక రాజ్యం వస్తే తప్ప కష్టపడే వాళ్ళ బాధలు తీరవని కష్టజీవులు అందరూ సంఘాల్లో చేరి ఈ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాలకు రావాలని కోరుకునేవారు. ఈ కార్యక్రమంలో రామభద్రపురం మండల కార్యదర్శి బలస శ్రీను కొండకెంగువ పెద్దలు కోటేశ్వరరావు వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

## చప్పబుచ్చంపేటలో నవధాన్యాల కిట్లు పంపిణీ




**మక్కువ, మే 19 ప్రభాతవార్త :** మక్కువ మండలం చప్పబుచ్చంపేట రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం నవ ధాన్య విత్తనాలు కిట్లు పంపిణీ చేయడం జరిగింది. "నవధాన్యాలు సాగు నేలతల్లికి బాగు" అనే కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రబంధకులు షణ్ముఖ రాజు, అదనపు జిల్లా ప్రబంధకులు ధనుంజయ రావు సూచనల మేరకు మక్కువ యూనిట్ ఇంచార్జిలు నలితం గంగరాజు, ఉర్లక నాగార్జున పొలంబడి రైతులకు నవధాన్య విత్తనాల కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ నవధాన్యాలు సాగు చేయడం వల్ల భూమిలో జీవవైవిధ్యం పెరిగుతుందని, అలాగే కర్బన శాతం పెరిగి భూసారం పెరుగుతుందని, వానపాములు వృద్ధి చెందుతాయని తద్వారా అధిక దిగుబడులు సాధించవన్నారు. ఈ నవధాన్య విత్తనాలు కిట్లు ప్రతి రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు అందుబాటులో ఉంటాయని, రైతులందరు ఈ నవధాన్య విత్తనాలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విఏఏ వెన్నెల, వైస్ ఎంపిపి చప్ప సూర్యనారాయణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, పొలంబడి రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం : ఎమ్మెల్సీ రఘురాజు



**శృంగవరపుకోట, మే 19 (ప్రభాత వార్త) :** మండలంలోని బొడ్డవర పంచాయతీ మరుపల్లి గ్రామంలో గురువారం జరిగిన పిడుగుపాటు ప్రమాదంలో రైతు సత్తి బాబుకు చెందిన 17 మేకలు మృత్యువాత పడ్డాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు శుక్రవారం గ్రామంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈమేరకు ఎమ్మెల్సీ రఘురాజు స్వయంగా 10 వేల రూపా యలు సత్తిబాబు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్సీ రఘురాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, వైసీపీ నేతలు బి.మురళిరాజు, డి.దేముడు, ఎస్.బుల్లి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు దిష్టిబొమ్మ దగ్ధం



**గజపతినగరం, మే 19 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి ,తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు దిష్టి బొమ్మను మండల వైకాపా నాయకులు శుక్రవారం స్థానిక జాతీయ రహదారిపై చేపట్టిన నిరసన కార్యక్రమంలో దగ్ధం చేశారు. గురువారం ఎస్.కోట సభలో వైకాపా ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలపై చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల వైకాపా అధ్యక్షుడు బూడి వెంకటరావు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం నిరసన కార్యక్రమం చేపట్టారు. చంద్రబాబుకు వ్యతి రేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు మతిభ్రమించిందన్నారు. పేదలకు ఇచ్చిన సెంటున్నర స్థలము శవాలను పూడ్చి కోవడానికి పనికొస్తుందని ఎస్.కోట సభలో చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు చేయడం విచారకరమన్నారు. చంద్రబాబు నాయుడు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బెల్లాన త్రినాధ రావు, మండల సురేష్, కనకల సుబ్రమణ్యం, కె.పైడిపనాయుడు, కర్రీ రామనాయుడు, కర్రి నానాజీ, హుజూర్ శ్రీనివాసరావు, చీర రమణ, బూరెల కృష్ణ, ఆదాడ గోపి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
శనివారం, 20 మే 2023

### అభివృద్ధిలో నాది ముందు చూపు...

## దోచుకోవడంలో జగన్ ది దొంగ చూపు

### టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు



**శృంగవరపుకోట, మే19 (ప్రభాత వార్త) :** అభివృద్ధిలో నాది ముందు చూపు, దోచుకోవడంలో జగన్ ది దొంగచూపు అని టీడీపీ పార్టీ అధినేత చంద్రబాబు తెలిపారు. ఎస్.కోటలో చంద్రబాబు రెండు రోజులు పర్యటనలో భాగంగా శుక్రవారం శిరికి గ్రిన్ సిటీలో దాసరి కులస్తులతో చంద్రబాబు ప్రత్యేకంగా ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా పలువురు దాసరి కుల సంఘాల నేతలు దాసరి కులం వెనుకబాటుతనం గురించి, అన్ని కులాలు కంటే దాసరి కులం జీవనవిధానం, ఎస్సీ, ఎస్టీలుతో సమానమైన మాకు తగు రిజర్వేషన్లు కల్పించాలని, ప్రస్తుతం ఉన్న బీసీఏ నుంచి ఎస్టీ జాబితాలోకి చేర్చాలని, దాసరి కులస్తులను అన్ని రంగాల్లో ప్రత్యేక స్థానం కల్పించాలని అందుకు మీవంతు కృషి చేయాలని చంద్రబాబును కోరారు. అనంతరం టీడీపీ అధినేత చంద్రబాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని అధికారంలోకి వచ్చిన వెంటనే ముందుగా దాసరి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక కృషి చేస్తానని అందుకు పార్లమెంటు ఆమోదం పొందేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో దాసరి కులస్తులు ఎన్నో ఏళ్లుగా వెనుక బాటు తనానికి గురై విద్య, ఉద్యోగ, ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని వారిని ఆదుకోవడం కర్తవ్యంగా బావిస్తున్నానని అధికారంలోకి రాగానే దాసరి కులస్తులకు న్యాయం చేస్తానన్నారు. ప్రస్తుతం జగన్‌రెడ్డి పరిపాలనలో సంక్షేమం దారితప్పిందని ఎక్కడ చూసినా అవినీతి, అరాచక, భూకబ్జాలకు పాల్పుడుతున్నారని తెలిపారు. యువతకు ఉద్యోగవకాశాలు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. మద్యపాన నిషేధం అటుకెక్కిందని, ఇసుక దోపిడీ ఇలా అన్ని రకాలుగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రాజ్యమేలుతుందని ఆరోపించారు. కొత్తవలసలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు భూములు కేటాయించానని, పతాంజలి సంస్థ ఏర్పాటుకు కూడా భూములు కేటాయించానని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటిని రద్దు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. బొడ్డవరలో జిందాల్ పరిశ్రమ రాకుండా అడ్డుపడ్డారన్నారు. ఖాళీగా ఎక్కడ భూములు కనపడితే అక్కడ జగన్ రెడ్డి కన్ను పడుతుందని, దోచుకోవడం, దాచుకోవడమే ఆయనకు తెలుసునన్నారు. ఈరోజు టీడీపీ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తుంటే జన సందోహం చూసి జగన్ రెడ్డికి నిద్ర పట్టడంలేదన్నారు. లోకేష్ బాబు పాదయాత్రతో జగన్ రెడ్డికి ముచ్చెమటలు పడుతున్నాయన్నారు. గడచిన నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేశారని ధనార్జనే ధ్యేయంగా జగన్ రెడ్డి పరిపాలన సాగించారని ఆరోపించారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం ఒక్క టీడీపీతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అందుకు మీ అందరి ఆశీర్వాదం కావాలని చంద్రబాబు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ నేతలు, దాసరి కుల సంఘాల నేతలు, కుటుంబం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు అనూహ్య స్పందన

### – నగర మేయర్ విజయలక్ష్మి



**విజయనగరం కార్పొరేషన్, మే19 (ప్రభాత వార్త) :** నగరంలోని 30వ డివిజన్ ధర్మపురి బీసీ కాలనీలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలు తీరును వివరిస్తూనే లబ్ధిదారుల వివరాలతో కూడిన బుక్లెట్లను అందజేశారు. స్థానిక సమస్యలపైన ఆరా తీశారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి వెళుతుంటే ప్రజల స్పందన అనూహ్యంగా ఉందన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేకూర్చే విధంగా ఆర్థిక బలోపేతానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న తోడ్పాటు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. స్థానిక కార్పొరేటర్ పతివాడ గణపతి రావు మాట్లాడుతూ తమ డివిజన్‌లో ఏడవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం జరుగుతోందన్నారు. స్థానిక సమస్యలకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పరిష్కారం దిశగా మార్గాలు చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ప్రసాదరావు, జోనల్ ఇన్‌ఛార్జిలు మారెం బాల బ్రహ్మారెడ్డి, బొద్దాన అప్పారావు, డివిజన్ ఇన్‌ఛార్జ్ పూసర్ల శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు చందక ఆదిలక్ష్మి, యువజన అధ్యక్షుడు జయరాం తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి



**రాజాం, మే 19 ప్రభాతవార్త :** ఒమ్మి గ్రామానికి చెందిన చిత్రి కృష్ణ(29) మే 9న విధులు ముగించుకొని ఇంటికి వెళుతుండగా మార్గమధ్యలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న స్టాపర్ బోర్డును ఢీకొట్టి తలకు గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తూ శుక్రవారం మృతి చెందాడు. మృతునికి ఇద్దరు పిల్లలు కలిగి ఉన్నారు. ఇతను మృతిపై గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడు తెలగవీధికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణంలో సేల్స్ మాన్‌గా పనిచేస్తున్నాడు. మృతిని భార్య నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

## 'వాలంటీర్లకు వందనం'... వీడియో తెరపై వీక్షణం



**నెల్లిమర్ల, మే 19 ప్రభాతవార్త :** 'వలంటీర్లకు వందనం' కార్యక్రమంలో భాగంగా విజయవాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఉత్తమ సేవలు అందిస్తున్న పలువురి వాలంటీర్లను సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఇక్కడి నగర పంచాయితీ కార్యాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజినితో పాటు వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు ,కారుకొండ కృష్ణ,కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్,మెప్మా సిఎంఎం దన్నాన గోవిందరావు, బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొని వీక్షించారు.

# నేటి తరానికి సుందరయ్య స్ఫూర్తిదాయకం



గరివిడి, మే 19 ప్రభాతవార్త : మహామనిషి, కార్మికనేత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు గరివిడి సిటు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. సుందరయ్య చిత్రపటానికి సిటు, సిపిఎం నాయకులు పుష్ప గుచ్చాలు వేసి నివాళులు అర్పించారు. కార్మిక రాజ్య స్థాపన కోసం సుందరయ్య సిపిఎం పార్టీ స్థాపించి శ్రమజీవుల భవిష్యత్‌కి పునాది వేశారని సిపిఎం డివిజన్ కార్యదర్శి ఎ.గౌరి నాయుడు, సిటు డివిజన్ అధ్యక్షులు జె.విశ్వనాథరాజు అన్నారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నాయుడు, రాజులు శ్రద్ధాంజలి ఘటించారు. సుందరయ్య నిస్వార్థ పరుడు, నిరాంబరజీవి, పీడిత ప్రజల కోసం ఉద్యమించే కార్మికశక్తి అంటూ వారు పేర్కొన్నారు. సుందరయ్య నేటి తరానికి స్ఫూర్తిదాత, ఆదర్శమూర్తి అన్ని వారన్నారు. సుందరయ్య ఆశయాలకు అనుగుణంగా పని చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని వక్తలన్నారు. వర్ధంతి కార్యక్రమంలో సిటు నాయకులు, ప్రతినిధులు సన్యాసినాయుడు రమణ, పాపినాయుడు, అప్పలనాయుడు, ఎందవ రమణ, వెంకటరమణ తదితరులు పాల్గొని సుందరయ్యకు అశ్రుతాంజలి ఘటించారు.

# రైతులందరూ రీసర్వేలో పాల్గొనాలి



వేపాడ, మే 19 ప్రభాతవార్త : రైతులందరూ రీసర్వేలో పాల్గొని మీ భూములకు హక్కులను సాధించుకోవాలని డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు, ఏఎంసీ చైర్మన్ మూకల కస్తూరి కోరారు. శుక్రవారం నీలకంఠరాజపురం గ్రామ సచివాలయం ఆవరణలో విఆర్ఓ ఎం.గౌరీ శంకరరావు అధ్యక్షతన రీసర్వేపై రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ సమస్యలపై రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ఏళ్ల తరబడి తిరుగుతున్న సమస్యలు పరిష్కారం కాలేదన్న ఉద్దేశంతో సీఎం జగన్మోహన్ రెడ్డి పేదల భూములు పేదలకే దక్కాలి అన్న ఉద్దేశముతో రి సర్వే నిర్వహిస్తున్నారని, మన గ్రామాలకే వస్తున్న రెవెన్యూ అధికారుల ద్వారా మన సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. భూముల హక్కుల కోసం నాయకులు, అధికారులు, బ్రోకర్ల చుట్టూ రైతులు తిరగాల్సిన పనిలేదని, ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన పని అంతకన్నా లేదని, ప్రస్తుత భూముల రీ సర్వే రైతుల పాలిట వరంగా చెప్పుకోవచ్చని, ఈ అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణంరాజు, హెచ్‌డిటి కె.సన్యాసినాయుడు, వేపాడ మండల పిఎసిఎస్ అధ్యక్షులు వేచలపు రామ్మూర్తి నాయుడు, నీలకంఠరాజపురం, చినగుడిపాల సర్పంచ్‌లు గొటివాడ దేవి, బోజంకి రామునాయుడు, ఉపసర్పంచ్ కె.పెదనాయుడు, సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి



పాచిపెంట, మే 19 ప్రభాతవార్త : మండల కేంద్రమైన పాచిపెంట కమ్యూనిటీ భవనం వద్ద శుక్రవారం ఉచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సిపిఎం మండల నాయకులు మంచాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య దక్షిణ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత దేశ వ్యాప్తంగా పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేసినటువంటి మహా నాయకుడని పార్ల మెంటుకు సైకిల్‌తో వెళ్లి ప్రజల కోసం గళం విప్పిన మహానేత అని కొనియాడారు. భారతదేశంలో నీటి వనరులు ఎలా ఉపయోగించుకోవాలో తయారుచేసి ఇంజనీర్లు సైతం ఆశ్చర్యానికి గురి చేసిన టువంటి గొప్ప మార్క్సిస్ట్ మేధావి సుందరయ్య అని కొనియాడారు. విశాలాంధ్రలో ప్రజా రాజ్యం నిర్మాణం కోసం ఆయన చేసిన కృషి అమోఘం యువత విచ్ఛిన్నకర ఉద్యమాల వైపు వెళ్లకుండా సైద్ధాంతిక అవగాహన కల్పించి ఎంతోమందిని ప్రజా ఉద్యమాల్లో పనిచేసినటువంటి ఘనత సుందరయ్యదేనన్నారు. ఆనాడు సుందరయ్య పని హక్కు కోసం పార్లమెంట్లో చేసిన పోరాటము కృషి ఫలితంగానే నేడు ఉపాధి హామీ చట్టం వామపక్ష పార్టీ నాయకత్వం ద్వారా వచ్చిందని ఇది అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. కూలి కోసం భూమి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం ఆయన తన జీవితాన్ని సర్వస్వం త్యాగం చేసినటువంటి ధన్యజీవి అని కొనియాడారు. వీర తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి ఎంతో మంది వీరులను తయారుచేసి లక్షలాది ఎకరాల భూమిని పంపిణీ చేసిన ఘనత సుందర ఇదేనన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పిస్తూ జోహార్ జోహార్ మా సుందరయ్య నీలాంటి త్యాగధనులు విశ్వంలో ఎందరయ్య అంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్యకు నివాళి



సాలూరు, మే 19 ప్రభాతవార్త : పుచ్చలపల్లి సుందరయ్య 38 వర్ధంతి సభ నేలిపర్తి పంచాయతీ బట్టీ వలస గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ కష్ట జీవులు ఆశా జ్యోతి సుందరయ్య ఆయన జీవితం పేదలు కోసం అంకితంచేసి నికరంగా ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేశారని తెలిపారు. సుందరయ్య చూపిన బాటలో నడవాలని కోరారు. భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మర్రి మసి, వంతల చిన్న, తులసి మర్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నవధాన్యాల కిట్లు పంపిణీ



రేగిడి, మే 19 (ప్రభాత వార్త) : మండలం ఉంగరాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ రైతులకు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ మహేష్ సమక్షంలో నవధాన్యాల కిట్లు 10 మంది రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విఎఎ మహేష్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రమాదేవి మాట్లాడుతూ భూమి సారవంతం చేసుకోవడానికి తొలకరి వర్షాలు ముందు పొలంలో నవధాన్యాలు వేసుకోవడం ఉత్తమమైన మార్గమని అన్నారు. ప్రతి ఒక రైతు తప్పనిసరిగా తమకున్న విస్తీర్ణంలో నవధాన్యాలను 20 నుంచి 30 వివిధ రకాల విత్తనాలు ఒక ఎకరానికి 13కేజీలు చొప్పున వేసుకోవాలని సూచించారు. మండలంలో అన్ని గ్రామాలకు ఏ విధమైన రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా సహజ సిద్ధంగా లభించే వనరులను పుష్కలంగా వినియోగించుకుని పంట పండించుకునే ప్రణాళికలను తయారు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరైతు కూడా రైతు భరోసా సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిబ్బంది పార్వతి, ఐసిఆర్‌పి రవి, రమణ తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీ పరిశీలించిన పిఓ కల్పనకుమారి



సీతంపేట, మే 19 ప్రభాతవార్త : ఐటిడిఎ పరిధిలోని నర్సరీని ఐటిడిఎ పిఓ కల్పనకుమారి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో ఉన్న మొక్కలను పరిశీలించారు. నర్సరీ అభివృద్ధికి పూర్తి ప్రణాళిక తయారు చేసి ఇవ్వాలని హార్టికల్చర్ సిబ్బందికి సూచించారు. మొక్కలను అంటు కట్టే పద్ధతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్ అసిస్టెంట్ కాంతారావు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రోజులు తెలుగుదేశానివే

## – టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు



భోగాపురం, మే 19 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీకి రానున్న రోజులన్నీ మంచి రోజులేనని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు.గత కొద్ది నెలలుగా నెల్లిమర్ల నియోజక వర్గంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజల నుంచి సమస్యలపై సేకరించి నమోదుచేసిన పత్రాలను శుక్రవారం విజయనగరంలోని పార్టీ జిల్లా కార్యాలయానికి ప్రత్యేక వాహనంలో పంపించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వాహనానికి బంగార్రాజు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ప్రజాదరణ చెక్కు చెదరలేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వాన్ని తీసుకువచ్చేందుకు అధిక శాతం ప్రజలు ఉవ్విళ్లూరుతున్నారని అన్నారు. వైసిపి పాలనపై ప్రజలు పెదవి విరుస్తున్నారని అన్నారు. వైసిపి హయాంలో అభివృద్ధి కార్యక్రమాలు కానరాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు,జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, భోగాపురం మండల నాయకులు పిడుగు తోటరావు, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలి



సంతకవిటి, మే 19 (ప్రభాత వార్త) : మండలంలో శుక్రవారం ఏపీడి రాజాం క్లస్టర్ ఎం.శ్రీనివాసరావు ఎన్నార్జీసి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఏపీవో ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ప్రతి ఒక్క కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలని ఆయన టార్గెట్‌ని చెప్పడం జరిగింది. ఆర్టికల్చర్ 2023 2024 చెప్పడం జరిగింది. వర్క్ అనేది క్వాలిటీగా ఉండాలన్నారు. ప్రతి పని దగ్గర టెంట్లువేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మంచి నీరు పట్టుకెళ్ళని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలన్నారు.

# అందాల పోటీల్లో సత్తా చాటిన విజయనగరం అమ్మాయి

## – అభినందించిన శాసనసభ ఉపసభాపతి కోలగట్ల



విజయనగరం కార్పొరేషన్, మే19 (ప్రభాత వార్త) : ఈ నెల 15న హైదరాబాద్ వేదికగా ఓ సంస్థ వారు నిర్వహించిన అందాల పోటీల్లో విజయనగరానికి చెందిన ఎం.వాణి మిస్ ఆంధ్రప్రదేశ్‌గా నిలిచింది. ఈ సందర్భంగా ఏపీ శాసన సభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామిని విజయనగరంలోని ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా ఆమె కలిశారు. ఈ పోటీల్లో మొత్తం 300 మంది పాల్గొనగా.. వివిధ విభాగాల్లో సత్తా చాటి తాను విజేతగా నిలిచినట్లు వివరించారు. అనంతరం కోలగట్ల ఆమెను అభినందిస్తూ.. మన ప్రాంత యువత నేడు అన్ని రంగాలలోనూ విజేతలుగా నిలవడం గర్వకారణమన్నారు. యువతరానికి ప్రోత్సాహం అందిస్తున్నామని, ఇదే స్ఫూర్తితో మున్ముందు మరిన్ని విజయాలు సాధించాలని పిలుపునిచ్చారు.

# గిరిజన యువతిపై అత్యాచారం..!

## – పాలకొండ ఏరియా ఆసుపత్రిలో సంఘటన
## – నిందితున్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు
## – ఘటనపై కేసు నమోదు

పాలకొండ, మే 19 ప్రభాతవార్త : పాలకొండ డివిజన్ కేంద్రం ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం ఓ గిరిజన యువతిపై అత్యాచారం జరిగిన ఘటన బయటపడింది. సీతంపేట మండలానికి చెందిన గిరిజన యువతిపై పాలకొండ పట్టణానికి చెందిన వ్యక్తి అత్యాచారం చేసినట్టు తెలియడంతో వెంటనే రంగంలోకి పోలీసులు దిగి సంబంధిత నిందితుడ్ని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్టు కేసు నమోదు దర్యాప్తు చేసినట్టు పోలీస్‌వర్గాల ద్వారా సమాచారం. ఈ సంఘటనపై ప్రభాతవార్త సేకరించిన వివరాలిలా వున్నాయి. పాలకొండ ఏరియా ఆసుపత్రిలో నిమ్మల గణేష్ వ్యక్తి అనారోగ్యానికి గురికావడంతో అతనికి సేవలు చేసేందుకు గణేష్ చెల్లెలు కూడా వచ్చింది. అయితే అదే వార్డులో పాలకొండ గారమ్మకాలనీకి చెందిన శ్రీనివాస్ అనేవ్యక్తి వైద్యంకోసం వచ్చి చేరడంతో అతనికి తోడుగా మరో వ్యక్తి వినోద్ ఆసుపత్రిలో వున్నాడు. రెండు రోజులుగా ఎదురెదురు బెడ్లు కావడంతో వినోద్ గణేష్ చెల్లెలతో పరిచయం పెంచుకుని మాయమాటలు చెప్పి అత్యాచారం చేసినట్టు యువతి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఆసుపత్రిలో వున్న సిసి పుటేజీల ఆధారంగా కేసు నమోదు చేసి వినోద్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు వెల్లడైంది. దీనిపై దిశాచట్టం కింద కేసు ఫైల్ చేసినట్టు తెలియవచ్చింది.

# అంకితభావంతో పనిచేయాలి

## – ఐటీడీఏ పీఓ కల్పనాకుమ ఆరి




సీతంపేట, మే 19 ప్రభాతవార్త : ఏ పరిస్థితిలోనైనా ఉద్యోగ కాలంలో అంకితభావంతో పని చేయాలని ఐటిడిఎ పిఓ కల్పనాకుమారి సూచించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఐటిఐలో ఏపీ ఎస్ఎస్ డిసి సౌజన్యంతో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ జాబ్‌మేళాకు ముఖ్యఅతిథిగా ఐటీడీఎ పీఓ కల్పనాకుమారి హాజరై మాట్లాడారు. ఉద్యోగ కల్పన ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకుని, కుటుంబ ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఎంపికైన కంపెనీలో జాయిన్ కావాలని సూచించారు. మొదటిగా పనిచేసే ప్రాంతానికి కూడా అలవాటు పడాలన్నారు. ఐటిఐలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రిన్సిపాల్ టివి గిరి సిబ్బందిని అభినందించారు. ఈ జాబ్‌మేళాలో 14 కంపెనీల ప్రతినిధులతో 549 మంది యువతి యువకులు పాల్గొనడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ జాబ్‌మేళాలో ఎపిఎస్ఎస్‌డిసి డిఎస్‌డిఓ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రల ద్రోహి సీఎం జగన్మోహన్ రెడ్డి



రాజాం, మే 19 (ప్రభాత వార్త) : విజయనగరం జిల్లా ఎస్.కోట నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజాం టిడిపి ఇన్‌చార్జి, మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపున కోసం రాత్రింబవళ్లు కృషి చేయాలని పార్టీ నాయకులు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రజానీకం కోరుకుంటుందని, సమర్థవంతమైన పాలన, సంక్షేమ అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమని తేల్చి చెప్పారు. సీఎం జగన్మోహన్ రెడ్డి సైకో పాలనతో ప్రజలు విసుగపోయారన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు, చెత్త పన్ను, ఇంటి పన్ను, వసూలు చేసి నిరుపేద కుటుంబాలను సర్వ నాశనం చేసిందంటూ జగన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఇసుక, మైనింగ్, రేషన్ బియ్యం మాఫియా, మద్యం, ఇలా ఎన్నెన్నో అక్రమాలకు గురిచేస్తూ రాష్ట్రాన్ని నాశనం చేస్తూ, సంక్షోభంలోకి జగన్ ప్రభుత్వం నెట్టిందని విమర్శించారు.

# నేటి నుంచి రాష్ట్ర స్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలు



విజయనగరం కార్పొరేషన్, మే19 (ప్రభాత వార్త) : మూడు రోజుల పాటు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు నగరం సన్నద్ధమవుతోంది. రాజీవ్ క్రీడా ప్రాంగణంలో ఈనెల 20, 21 తేదీలలో కబడ్డీ పోటీలు, 21 22 తేదీలలో కస్పా హైస్కూల్లో రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు జరగనున్నాయి. ఇందుకోసం జిల్లా కబడ్డీ అసోసియేషన్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సంయుక్త నిర్వహణలో సర్వం సిద్ధమవుతోంది. క్రీడాకారుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం పోటీలు నిర్వహించేందుకు సన్నహాలు పెద్ద ఎత్తున చేస్తున్నారు. తొలిసారిగా మేట్లు ఏర్పాటు చేసి వాటిపై పోటీలు నిర్వహిస్తున్నారు. క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలను కల్పించడంతోపాటు భోజన సౌకర్యాలను సమకూర్చుతున్నారు. ఈ మేరకు శుక్రవారం రాజీవ్ క్రీడా ప్రాంగణంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్, డివిఈవో సురేష్ కుమార్ సంయుక్త పత్రికా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ కౌశిక్ మాట్లాడుతూ ఈనెల 20, 21 తేదీలలో రాష్ట్రస్థాయి అండర్–19 బాల బాలికల కబడ్డీ పోటీలు రాజీవ్ క్రీడ ప్రాంగణం మైదానంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. 21, 22 తేదీలలో స్థానిక కస్పా హైస్కూల్లో అండర్–19 బాలబాలికల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలను రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ప్రారంభించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల నుండి సుమారు 400 మంది బాలబాలికలు కబడ్డీ పోటీలకు, 400 మంది బాలబాలికలు ఖోఖో పోటీలకు హాజరుకానున్నారని తెలిపారు. డివిఈఓ సురేష్ కుమార్ మాట్లాడుతూ మూడు రోజులపాటు రాష్ట్రస్థాయిలో జరగనున్న క్రీడా పోటీలను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ తరపున ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కాళ్ల సూరిబాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వండువ వాలంటీర్‌కు సేవావజ్ర పురస్కారం



వీరఘట్టం, మే 19 ప్రభాతవార్త : మండలంలోని వండువ సచివాలయం పరిధిలో వలంటీర్‌గా విధులు నిర్వర్తిస్తున్న లుకలాపు శివ కుమార్‌కు సేవా వజ్ర పురస్కారం లభించింది. విధి నిర్వహణలో వాలంటీర్‌గా ఉత్తమ సేవలను కనబర్చినందుకు రాష్ట్ర ప్రభుత్వం సేవా వజ్ర పుస్కారానికి ఎంపిక చేసింది. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రం పార్వతీపురంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, అలజింగి జోగారావుల చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. పురస్కారానికి ఎంపికైన శివకుమార్‌కు సర్పంచ్ మిడితాన కళ్యాణి, సచివాలయ సిబ్బంది, గ్రామప్రజలు అభినందనలు తెలిపారు.

# మామిడి తాండ్ర కోల్డ్ స్టోర్ రూమ్‌లను పరిశీలించిన జేసీ



ఎల్.కోట, మే19, (ప్రభాత వార్త) : ప్రభుత్వం భీంమాలి గ్రామంలో తాండ్ర తయరీ చేసే రైతు సంఘం సభ్యులకు సబ్సిడీపై నిర్మిస్తున్న తాండ్ర నిల్వ చేసుకునే కోల్డ్ స్టోరేజ్ కేంద్రాలను శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ శనివారం పరిశీలించారు. ముఖ్యంగా శ్రీ పరదేశమ్మ మామిడి ఉత్పత్తి దారుల సంఘం వారికి 75% రాయితీతో ప్రభుత్వం సోలార్ కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. ఈ పనులను పరిశీలించిన జేసీ రైతులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా తాండ్ర ఉత్పత్తిలో భీమాలి గ్రామానికి ఒక ప్రత్యేకత ఏర్పడిందని, ఎన్నో ఏళ్ళుగా ఇక్కడ తాండ్ర తయారు చేస్తుండడంతో ఇక్కడి రైతులు ఇంకా ఆధునిక పద్ధతులను వినియోగించి మామిడి ఉత్పత్తులను పెంచుకునేందుకు నిలవ చేసుకునేందుకు సబ్సిడీపై అనేక పథకాలు అందిస్తుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి జమదగ్ని, హెచ్ఓ ఉమాభరణి, ఎంఏఓ ఏపీఎం పి.కిరణ్ కుమార్, సర్పంచ్ కొయ్యాన కృష్ణ, ఎంపీటీసీ ఎం.గణేష్, జి.సత్యం, రైతులు పాల్గొన్నారు.



# అక్రమ మద్యం పట్టివేత

మెంటాడ, మే19 (ప్రభాత వార్త) : మండలంలో కొంపంగి గ్రామ పంచాయతీ పొలిమేరలో అక్రమంగా మద్యం పట్టుకు వెళుతున్న వ్యక్తిని 10 సీసాలతో పట్టుకున్నట్టు ఎస్ఐ సిద్ధార్థ కుమార్ తెలియజేశారు. అయితే జక్కువ గ్రామానికి చెందిన వ్యక్తి తెలిపారు. తీసుకొచ్చిన వెహికల్ సీజ్ చేసినట్లు సిద్ధార్థ కుమార్ తెలియజేశారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో

# వాలంటీర్ల పాత్ర కీలకం : ఎంపీపీ గేదెల



ఎల్.కోట, మే19 (ప్రభాత వార్త) : వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభతరం చేయాలనే ఉదేశ్యంతో సీఎం జగన్ ఆలోచన నుంచి పుట్టుకు వచ్చిన ఈ వాలంటీర్ల వ్యవస్థలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు నేరుగా అందించడంలో వీరిదే ముఖ్య భూమికగా ఎల్.కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అభివర్ణించారు. శుక్రవారం వీరభద్ర పేట పంచాయతీలో బాగా పని చేసిన వాలంటీర్లకు ప్రభుత్వం ప్రకటించిన సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డ్స్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు అవార్డులు ప్రధానం చేసి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని అనేక మంచి కార్యక్రమాలు సీఎం వై.ఎస్.జగన్ మాత్రమే ప్రవేశ పెట్టారన్నారు. వీటిని ప్రజలకు నేరుగా వారి ఇంటికే తీసుకువెళ్లి అందిస్తున్న ఘనత గ్రామ, వార్డు వాలంటీర్లకే దక్కుతుందన్నారు. ఎటువంటి అవి నీతి సిఫార్స్‌లకు అవకాశం ఇవ్వకుండా సీఎం జగన్ ఆశయానికి అనుగుణంగా వాలంటీర్లు పని చేస్తూ ప్రజలకు సేవ చేయడం గొప్ప విషయన్నారు. వీరిని ఈ విధంగా సత్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# బంకురువలసలో గడప గడపకు మన ప్రభుత్వం



బొబ్బిలి, మే19 (ప్రభాత వార్త) : బొబ్బిలి మండలం పారధి సచివాలయ పరిధిలో గల బంకురు వలస గ్రామంలో శుక్రవారం 2వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పాల్గొన్నారు. ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారు ఉంటే తమకు తెలియజేయాలన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పరిష్కరిస్తామన్నారు. ఆయన వెంట జడ్పీటీసీ, సర్పంచులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని మహిళ మృతి



శృంగవరపుకోట, మే19 (ప్రభాత వార్త) : మండలంలోని ఎస్.కోట తలారి గ్రామానికి చెందిన వివాహిత అల్లు పార్వతి (25) అనారోగ్యం కారణంగా శుక్రవారం ఉరి వేసుకొని మృతి చెందిందని ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు. ఈమె భర్త ఎర్రిబాబు పెదఖండేపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి. మృతుని పార్వతి తండ్రి ఎం.అప్పలనాయుడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు.

# పెందుర్తి రోడ్డు షోలో చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలను ఖండించిన రెహమాన్

విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త



పెందుర్తి రోడ్డు షోలో చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలను ఖండించిన విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైఎస్సార్సీపీ అబ్జర్వర్ డాక్టర్ ఎస్ఏ రెహమాన్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొని మాట్లాడుతూ శుక్రవారం విశాఖ పశ్చిమ నియోజకవర్గం పార్టీ పరిశీలకులు రెహమాన్ ఆధ్వర్యంలో మద్రిపాలెం వుడా లేఅవుట్ నందు సమావేశమై పెందుర్తి రోడ్డ షోలో చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు జగనన్న ప్రభుత్వం ఇస్తున్న సెంటు భూమి ఇంటి స్థలంపై చేసిన దిగజారుడు వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండిస్తూ గత ప్రభుత్వంలో జనాలను మభ్యపెట్టి జనాలకు ఇళ్లస్థలాలు కేటాయించకుండానే వారిచే డిపాజిట్లు కట్టించుకుని మోసం చేసిన ఘన చరిత్ర చంద్రబాబుది అని విమర్శించారు. ఈ వ్యాఖ్యలకు నిరసనగా శనివారం సాయంత్రం గోపాలపట్నం బంకు దగ్గ ఆడారి ఆనంద్‌కుమార్, చైర్మన్ ఏపీఎంఎస్ఎంఈడిసి పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు మాజీ శాసనసభ్యులు ఎస్ఏ రెహమాన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టబడునని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు కార్పొరేషన్ సంఘాల సభ్యులకు చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా చేపట్టబోవు నిరసన ర్యాలీ కార్యక్రమం నందు చేపట్టవలసిన విషయాలపై దిశా నిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు కార్పొరేషన్ సంఘాల సభ్యులు, సచివాలయం క్లస్టర్ కన్వీనర్లు సచివాలయం కన్వీనర్లు సచివాలయం కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశంలో చిన్నారుల శ్వాస సంబంధ వ్యాధులను అరికట్టేందుకు అవగాహన

విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త

ఈనెల ప్రపంచ ఆస్తమా అవగాహన మాసం ఈ సందర్భంగా ప్రముఖ మెడికేర్ సంస్థ అయినటువంటి సిప్లా తన సాధారణ పేషెంట్ పబ్లిక్ అవగాహన కార్యక్రమం భాగంగా ఆఫీస్‌ను ప్రారంభించింది. చిన్నారుల్లో ముఖ్యంగా ఆస్తమాతో ఇబ్బంది పడుతున్న వారిలో శ్వాసకోస సంరక్షణను మెరుగుపరచడంపై మరింత అవగాహనను అందించేందుకు సిద్ధమైంది. దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులపై ఉన్న అపోహలు, దానికి సంబంధించిన చికిత్సలపై అవగాహన కలిగించేందుకు టాఫీస్ కృషి చేస్తోంది ఇందుకోసం ప్రచారాలను కూడా నిర్వహిస్తోంది ముఖ్యంగా 5నుంచి 10 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలు వా సంరక్షకులను ఇందులో నిమగ్నం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. డాక్టర్ కె.రవికిరణ్‌రెడ్డి పీడియాట్రిషియన్ అంతేకాకుండా తల్లిదండ్రులు సంరక్షకులు తమ పిల్లలను ట్రీట్ చేస్తున్నా డాక్టర్స్‌తో ఎప్పటికప్పుడు మాట్లాడాలి చిన్నారులకు అత్యుత్తమ చికిత్సా విధానాన్ని అందిస్తున్నారని వారికి ఈ విషయంలో అపారమైన పరిజ్ఞానం ఉందని తల్లిదండ్రులు నమ్మాలి పిల్లల జీవితాలపై ప్రభావం గురించి అవగాహన పెంచడం వ్యాధి గురించి అపోహలను తొలగించడం చాలా కీలకం గత కొన్నేళ్లుగా సిప్లా తన బ్రేక్ జిందాల్ ప్రచారం ద్వారా ఉబ్బసంపై అవగాహన కల్పించింది దేశవ్యాప్తంగా ఉబ్బసంతో బాధపడుతున్నావారిలో మార్పును ప్రేరేపించడానికి అనేక సృజనాత్మక ఫార్మాట్‌లు ఉపయోగిస్తుంది. సందేశాన్ని వ్యాప్తి చేస్తుంది. అదే సమయంలో వారికి సహాయం చేయడానికి తల్లిదండ్రులను కూడా శక్తివంతం చేస్తుంది.

## ఆదర్శ గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి

### ఎంపీ డా. బివి సత్యవతి

అనకాపల్లి, మే 19, ప్రభాతవార్త



జిల్లాలో ఉన్న ఆదర్శ గ్రామాలు అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెందే విధంగా అధికారులు కృషి చేయాలని పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బివి సత్యవతి పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సంసద్ ఆదర్శ గ్రామ యోజన పథకంలో జిల్లాలోని ఆదర్శ గ్రామాలలో ఎంపీ నిధులతో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్‌తో కలిసి సమీక్షించారు. ముందుగా పాయకరావుపేట అభివృద్ధికి చేట్ల వలసిన కార్యక్రమాలను గుర్రి ఎమ్మెల్యే బాబూరావు వివరించారు. గొలుగొండ మండలం ఏ ఎల్ పురం మునగపాక మండలం గణపర్తి సబ్బవరం మండలం మొగలిపురం గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కొత్తగా చేపట్టవలసిన అభివృద్ధి పనులను గుర్రి చర్చించారు మాడుగుల గ్రామంలో ఇప్పటివరకు పూర్తైనటువంటి పనులు గుర్రి చర్చించారు. కోనాం జలాశయంలో నీరు ఎప్పుడూ ఉన్నప్పుడు గిరిజనులు వస్తుందని వీలుగా రహదారి నిర్మాణానికి రూ. 40 లక్షల ఖర్చు అవుతుందని ఉపముఖ్యమంత్రి ఓసేపి తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధిలో పనుల్లో ఏమైనా ఆటంకాలు ఏర్పడినట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అవసరమైతే నేషనల్ హైవేస్ రైల్వే శాఖలకు ఎంపీ మాట్లాడుతారని చెప్పారు. ఎంపీ ఎమ్మెల్యే గ్రాంట్లు వివిధ శాఖల గ్రాంట్స్‌ను సమన్వయపరిచి నిధులు సమకూర్చడం జరుగుతుందన్నారు. తరువాత మలేషియాలో జరిగిన కరాటే పోటీలలో బహుమతులు గెలుచుకున్న సబ్బవరం మండలానికి చెందిన సాయి సురేంద్రను ఎంపీ కలెక్టర్ తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, జెడ్పీ సీఈవో శ్రీరామ్ మూర్తి సిపిఓ జి రామారావు, డ్వామా పిడి సందీప్ డిఎంహెచ్ఓ ఏ హేమంత్ డిఓ ఆర్ శిరీష రాణి, ఆర్అండ్ బి ఈఈ రమేష్ పిఆర్ఈఈ వీరు నాయుడు, ఓఎస్డి పోలినాయుడు ఆయా మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలి

### జిల్లా కలెక్టర్‌కు యూటీఎఫ్ వినతి

పాడేరు, మే 19,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు ఐటిడిఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు గత కొంతకాలంగా ప్రమోషన్లు ఇవ్వక పోవడంతో ఆశ్రమ పాఠశాలల్లో కొన్ని సబ్జెట్ ఉపాధ్యాయుల పోస్టులుఖాళీగా ఉన్నాయని అలాగే సబ్జెక్ట్ టీచర్లు కొరతతో విద్యార్థులు, ప్రమోషన్లు లేక ఉపాధ్యాయులు నష్టపోతున్నారని పాడేరు ఐటిడిఏ కార్యాలయంలో శుక్రవారం జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసినట్లు యుటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి వి.మహేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పి.దేముడు,కె.రఘునాథ్, కార్యవర్గ సభ్యులు ఎస్.కన్నయ్య, ఎస్.కరిబాబు పేర్కొన్నారు. కావునా సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడం ద్వారా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు న్యాయం చేయాలని కలెక్టర్ కోరడం జరిగిందని వారు తెలియజేశారు. దీనికి పాడేరు ఐటిడిఏ పిఒ సానుకూలంగా స్పందించినా వారంరోజుల్లో ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. అలాగే అల్లూరి జిల్లా చింతూరు డివిజన్ నుంచి జిల్లా కేంద్రమైనపాడేరు చేరుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నామని కావునా భద్రాచలం నుంచి పాడేరు వయా చింతూరు, సీలేరు,చింతపల్లి మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు.

## మాజీ సిఎం చంద్రబాబుకు శ్రీవరాహలక్ష్మీ నరసింహస్వామి ఫొటో బహుకరణ

జగదాంబ, మే19,ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు నగర పర్యటనకు విచ్చేసిన సందర్భంను పురస్కరించుకుని మర్యాదపూర్వకంగా కలుసుకున్న ప్రాక్ తెలుగు మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత శ్రీవరాహలక్ష్మీ నరసింహస్వామి ఫోటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొయిలాడ వెంకటేష్,తిరాధరావు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి తాపానికి మజ్జిగ పంపిణీ

జగదాంబ,మే19,ప్రభాతవార్త



వేసవి ఎండలు మండుతున్న సందర్భంను పురస్కరించుకుని బాటసారులకు దాహార్తిని తీర్చేందుకు సూర్యబాగ్ జంక్షన్‌లో విశాఖ ఎలక్ట్రికల్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చల్లటి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పంపిణీ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ బిపిన్‌జైన్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్రతను గుర్తించి విశాఖ ఎలక్ట్రికల్ సభ్యులు ఇంత మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విశాఖ ఎలక్ట్రికల్ డీలర్స్ అసోసియేషన్ మట్టపల్లిచలమయ్య చారిటబుల్‌ట్రస్ట్ ప్రెసిడెంట్ మట్టపల్లి హనుమంతరావు, సెక్రటరీ రాజేష్‌జైన్, సభ్యులు రాకేష్‌జైన్, రవికుమార్, మహేంద్రగుప్తా తదితరులు పాల్గొన్నారు. శ్రీస్వామి వివేకానంద సంస్థ వారిసహకారం,ఎలక్ట్రికల్ సభ్యుల ఆర్థిక సహాయసహకారాలతో నిత్యం ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

# 2వేల నోట్లపై ఆర్బీఐ సంచలన నిర్ణయం

### -ఈనెల 23వ తేదీ నుంచి సెప్టెంబర్ 30లోగా మార్చుకోవాలి

విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త



రూ. 2వేల నోట్లపై ఆర్బీఐ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ నోట్లను సర్క్యులేషన్ నుంచి తొలగిస్తున్నట్టు వెల్లడించింది. ప్రజలు తమ వద్ద ఉన్న రూ. 2వేల నోట్లను ఈనెల 23వ తేదీ నుంచి సెప్టెంబర్ 30లోగా బ్యాంకుల్లో మార్చుకోవచ్చని నిర్ణయం తీసుకుంది. లేదా డిపాజిట్ చేసుకోవచ్చని ఆర్బీఐ తెలిపింది. ప్రజలు ఒకసారి గరిష్టంగా రూ.20వేల వరకు మాత్రమే డిపాజిట్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.

## ది లాంచ్ ఆఫ్ మదర్ ఇండియా ప్రోగ్రామ్ ప్రారంభం



విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త

మదర్స్‌డే సందర్భంగా దుబాయ్‌లోని ప్రతిష్టాత్మక ఆర్మానీ హోటల్ బుర్జ్ ఖలీఫాలో మదర్ ఇండియా ప్రోగ్రాం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. భారతదేశం యూఏఈ సౌదీ అరేబియా, యునైటెడ్ కింగ్‌డమ్ జపాన్‌ల నుంచి ఇతర వ్యాపారవేత్తలు ప్రతినిధులలో సబిహా షేక్ లలిత్ రాజ్ పండిత్ సలేహా ష్వాల్ ఆల్ యామి డాన్‌లుండ్‌క్విస్ట్‌లతో సహా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వ్యవస్థాపకుడు నక్కా వెంకట్‌రావు మదర్ ఇండియా గురించి మాట్లాడుతూ భారతదేశంలోని మాతృమూరిత్తులందరికీ మా నివాళి అన్నారు. సాధ్యమైన అన్ని విధాలుగా తల్లులను గౌరవించడం గుర్తించడం మద్దతు ఇవ్వడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

## ఉపాధి అవకాశాలను ప్రోత్సహించేందుకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్

### తెలంగాణ ప్రభుత్వ మద్దతు ఇస్తున్న టాస్క్ కలిసి పనిచేస్తాయి

విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త



టాస్క్‌తో రిజిస్టరయిన్ 700 సంస్థలలో ప్రతిభావంతుల భారీ సమూహానికి బ్యాంక్ యాక్సెస్‌ను పొందుతుంది. హచ్‌డిఎఫ్ బ్యాంక్ మరియుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐటిఇ అండ్ సిశాఖ పరిధిలో లాభాపేక్షలేని సంస్థ. తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ నేడు ఒక ఒప్పందంపై సంతకాలు చేసుకున్నాయి. బ్యాంక్ దేశ వ్యాప్తంగా తాజా ప్రతిభను ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉంది మేము ఒక సమాన అవకాశాలను కల్పించే సంస్థగా ఇక్కడ ప్రతి ఒక్కరూ తమ ప్రతిభను వారి గరిష్ట సామర్థ్యానికి ఎదిగేందుకు టాస్క్‌తో కలిసి పర్యావరణ వ్యవస్థను సమకూర్చుతుంది ఈ భాగస్వామ్యం లక్షలాది మందికి ఆర్థిక సాధికారత కల్పిస్తూ దేశ నిర్మాణానికి సహకరిస్తున్న సర్టిఫైడ్ గ్రేట్ ప్లేస్ టు వర్క్‌లో వారి కెరీర్‌ను ప్రారంభించేందుకు జెన్ జీకి తలుపులు తెరుస్తుంది. అని హెచ్‌డీఫ్‌సీ బ్యాంక్ టాలెంట్ అక్విజిషన్ హెడ్ రంగ సుబ్రమణియన్తె తెలిపారు. హెచ్‌డీఎఫ్‌సి బ్యాంక్ 1,70,000 కన్నా ఎక్కువ మంది క్రియాశీల ఉద్యోగులతో దేశంలోని అతిపెద్ద యాజమాన్యం సంస్థలలో ఒకటిగా ఉంది.

## విశాఖ పోర్టు చైర్‌పర్సన్ డా.మదయ్యాన్ అంగముత్తుని డ్రెడ్జింగ్ కార్పొరేషన్ అదనపు డైరెక్టర్‌గా నియామకం



విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త

విశాఖపట్నం లోని డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అదనపు డైరెక్టర్, చైర్మన్‌గా నియామకం జరిగింది. విశాఖ పోర్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ మదయ్యన్ అంగముత్తు కంపెనీ తదుపరి వార్షిక సర్వసభ్య సమావేశం నియామకం వరకు డాక్టర్ అంగముత్తు ఈ పదవికి బాధ్యత వహిస్తారు.

## సంగారెడ్డిలో వలస కార్మికుల అభ్యున్నతికి ఒప్పో ఇండియా తెలంగాణతో కలిసి పనిచేస్తాయి

విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త

సంగారెడ్డి జిల్లాలో వలస కార్మికుల అభ్యున్నతికి ఒప్పో ఇండియా తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ తో కలిసి పనిచేస్తాయి.హైదరాబాద్‌లోని ఒడియా వలస కార్మికుల జీవితాలను మార్చడానికి ఉద్దేశించిన ఉడాన్ ప్రాజెక్టుకు మద్దతు ఇవ్వడానికి ప్రముఖ గ్లోబల్ స్మార్ట్ డివైజ్ బ్రాండ్ ఒప్పో టి-సిగ్‌తో భాగస్వామ్యాన్ని ప్రకటించింది. జిల్లాలోని నివసిస్తున్న 25వేల మందికి పైగా వలస కార్మికులు, 400 మంది పిల్లల జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేస్తుంది. ఈ ప్రాజెక్టులో జిల్లా కలెక్టర్ కార్మిక శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ పాఠశాల విద్యాశాఖ ప్రాథమిక ఆరోగ్య శాఖ పౌరసరఫరాల శాఖ పనిచేస్తాయ. ఈ సందర్భంగా వాణిజ్యం ఐటీ, ఈ అండ్ సీ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్‌రంజన్ మాట్లాడుతూ టీ ఎస్ఐజీ ఒపోప్పో మధ్య ఈసీఎస్ఆర్ సహకారాన్ని ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచంలోని ప్రముఖ స్మార్ట్ డివైజ్ తయారీదారుగా ఆవిష్కర్తగా ఒప్పో ఈ చొరవ ద్వారా తెలంగాణలో వేలాది మంది ఇటుక బట్టీ కార్మికులకు సాధికారత కల్పిస్తోందన్నారు. ప్రాజెక్ట్ ఆవిష్కృతమవుతున్న కొద్ది భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి మేము ఎదురుచూస్తున్నాము అన్నారు.

## స్పందన ఫిర్యాదులు సత్వరమే పరిష్కారం

### జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాలు

పాడేరు,మే 19,ప్రభాతవార్త



స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనువాసు,ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవతో కలిసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. పాడేరు ఐటిడిఎ కార్యాలయం సమావేశ మందిరంలో వుక్రవారం నిర్వహించిన స్పందనకు 65 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన ఫిర్యాదుల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రత్యేక దృష్టిపెడుతొందన్నారు. ఆ దిశగా అధికారులు ఫిర్యాదులు పరిష్కారానికై చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

**అధికారులకు జిల్లా కలెక్టర్ అభినందనలు**

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పాడేరు శ్రీ మోదకొండమ్మ అయకయవారి జాతర ను విజయవంతం చేశారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను అభినందించారు. ఐటిడిఎ, వ్యవసాయశాఖ, ఉద్యనవన శాఖ,పోలీస్ పౌరసంబందాల శాఖ, డిఆర్‌డిఎ, వైద్య ఆరోగ్యశాఖ, గ్రామీణనీటి సరఫరా విభాగం, ఐసిడిఎస్. కాఫీ విభాగం అధికారులకు ఉత్సవ కమిటీకి కలెక్టర్ అభినందించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగిన భద్రతా చర్యలు చేపట్టారన్నారు. జాతరలో మెరుగైన పారిశుద్ధ్యపు పనులు చేపట్టారని జిల్లా పంచాయితీ అధికారులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ పి.అంబేద్కర్, గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, గిరిజన సంక్షేమశాఖ ఈఈ డివిఆర్ఎం రాజు,కె.వేణుగోపాల్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్‌బాషా, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్‌బిఎస్ నంద్, డిఆర్‌డిఎ పిడి మురళి, పిహెచ్ఓ ఎన్ అశోక్, ఐటిడిఎ ఎఒ హేమలత తదితరులు పాల్గొన్నారు.

## బోగాది సన్యాసిరావుకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా మేనేజర్ రాజేశ్వరి



గాజువాక, మే19, ప్రభాతవార్త

ఏపి సివిల్ సప్లయ్ డైరక్టర్‌గా ఇటీవల భాద్యతలు తీసుకున్న నాతయ్యపాలెం గ్రామానికి చెందిన బోగాది సన్యాసిరావుని (సన్నీ) ఏపీఎస్‌సీఎస్‌సీఎల్ జిల్లా మేనేజర్ ఐ.రాజేశ్వరి శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అవినీతికి తావు లేకుండా చూడడానికి తమతో సహకరించాలని కోరారు.

## ఆహా ఓటీటీ ఇండియన్ ఐడల్లో సౌజన్య భాగవతుల అత్యుత్తమ ప్రతిభ

### -ఇక మీ ఓట్లే కీలకం -ఓటింగ్ లైన్స్ శనివారం రాత్రి 8 నుంచి ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట వరకు..

విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త



ఆహా ఓటీటీలో ప్రసారమవుతున్న ఇండియన్ ఐడల్ సీజన్ 2లో నగరంలోని అక్కయ్యపాలేనికి చెందిన సౌజన్య భాగవతుల అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్న తన ప్రతిభతో న్యాయ నిర్ణేతలు ప్రశంసలు అందుకుంటున్న సౌజన్య తమ ఓటు వేసి ముందుకు తీసుకెళ్లాల్సిందిగా అభ్యర్థిస్తున్నారు. ఓటింగ్ లైన్స్ శనివారం రాత్రి 9నుంచి ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట వరకు అందుబాటులో ఉంటాయి. సంగీత ప్రియులు తమ అభిమానాన్ని ఓటు ద్వారా చూపించాలన్నారు. నగరానికి చెందిన గాయని సౌజన్య తన ఏడాదిన్నర చిన్న పాపకి దూరంగా ఉంటూ తెలుగు ఇండియన్ ఐడల్‌లో పాల్గొని విజయవంతంగా ముందుకు దూసుకుపోతోంది. తెలుగు సుప్రసిద్ధ గాయకుడు చంద్రబోస్ ట్రిబుల్ ఆర చిత్రంలో ఆస్కార్ అవార్డు గెలుచుకున్న నాటు.నాటు.. ఎంత ప్రభావంతమైనదో అందరికి తెలసిందన్నారు. ప్రఖ్యాత భారతీయ గాయనీమణులలో ఒకరైన చిత్ర స్టాండింగ్ ఓవేషన ఇచ్చారు. యువరత్న బాలకృష్ణ సంగీత దర్శకులు ఎస్ఎస్ తమన్‌లు సౌజన్య పాటలకు పరవశించి ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రతిభావంతులు గాయకురాలికి మీ వంతుగా సహకారం అందించి గెలిపించాల్సిన అవసరం మనపై ఉంది అని తెలిపారు.

## చంద్రబాబుకు మతిభ్రమించి మాట్లాడుతున్నారు : పల్లా చినతల్లి



గాజువాక, మే 19, ప్రభాతవార్త

టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మతిభ్రమించి మాట్లాడుతున్నారని పేద వారికి కేటాయించిన ఇళ్ల స్థలాలని శవాలని పూడ్చే శ్మశాన వాటికతో పోల్చారని డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి ఎద్దేవా చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి పేద వారందరికీ ఇల్లు ఉండాలనే మంచి ఆలోచనతో స్థలాలు ఇస్తే వాటికి విమర్శించి తన స్థాయిని ఇంకా దిగజార్చుకున్నారన్నారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పల్లా పెంటారావు, కామునాయుడు, అన్నపూర్ణ, లక్ష్మీ, అరుణ పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తునికి ఆర్థిక చేయూత

గాజువాక, మే 19, ప్రభాతవార్త



కిడ్నీ వ్యాధితో భాదపడుతున్న శ్రీమతి బలివాడ విజయకుమారికి గాజువాక శిష్టకర్ణాల సంఘం ప్రతినిధులు శుక్రవారం ఆర్థిక చేయూతను ఇచ్చారు. గత కొంత కాలంగా ఆమె మూత్రపిండాల వ్యాధితో భాదపడుతుందనే విషయాన్ని తెలుసుకొని 29వేల రుపాయలను ఇచ్చి తమ ఉధార స్వభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమె సంఘ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బలివాడ సత్యారావు, బాసంగి తిరుపతిరావు, కరకవలస గౌరీప్రసాద్‌రావు, ఎన్.వెంకటేశ్వరరావు పట్నాయక్, లకనాపురం ఉమా, డబ్బీరు హరి, ప్రతాపరావు, శ్రీనివాసరావు, ఎంఎస్ ప్రసాద్‌రావు, పొట్నూరు ఫణింద్ర, మణిపాత్రుని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


## అభివృద్ధిని అడ్డుకుంటున్న చంద్రబాబునాయుడు



గాజువాక, మే 19, ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయిన దగ్గర నుంచి వ్యవస్థలను మేనేజ్ చేస్తూ అభివృద్ధిని, నాణ్యమైన విద్యను, పేదలకు ఇల్లు, సంక్షేమ పథకాలకు అందకుండా అడ్డుపడడం ప్రజలంతా గమనిస్తున్నారని ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి కోసం విశాఖ రాజధాని, భోగాపురం విమానాశ్రయం, డేటా కంపినీలులో యువతీ యువకులకు ఉద్యోగాల కోసం కృషి చేస్తుంటే ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని స్టీల్‌ప్లాంట్ వైఎస్ఆర్‌టీయూసీ యూనియన్ ప్రధాన కార్యదర్శి వై.మస్తానప్ప అన్నారు. గదరింగ్ పాయింట్ వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాలు కరోనా ఇబ్బంది పెట్టిన తన మేధాతో వాలంటీర్స్ సచివాలయం సిస్టమ్‌తో ఇంటి వద్దకే అన్ని సంక్షేమ పథకాలు అందిస్తూ దేశ వ్యాప్తంగా మన్ననలు పొందారని అన్నారు. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, కర్రి దాలినాయుడు, ఎన్నెటి రమణ, పిట్టారెడ్డి, గొందేశి అప్పలరెడ్డి, నల్లా శ్రీనివాస్, దాసరి పుల్లారావు, బొడ్డ గోవింద్, కోటి ప్రకాశ్‌రావు, గవర వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ నడిబొడ్డున పిడుగు పాటు- ప్రజల ఉలికిపాటు



కొయ్యూరు, మే 19, ప్రభాతవార్త

మండలకేంద్రంతోపాటు పరిసరగ్రామాల్లో శుక్రవారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం పడింది. అంతవరకు ఎండతీవ్రతతో ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు వర్షం రావడంతో కొంత ఉపశమనం కలిగినప్పటికీ భారీ ఉరుములు, మెరుపులతో వర్షం కురియడంతో ప్రజలు బంబేలెత్తిపోయారు. రాజేంద్రపాలెంలో గ్రామనడిబొడ్డున ముచ్చలలక్ష్మి ఇంటిదగ్గరలోని కొబ్బరిచెట్టుపై భారీపిడుగు పడటంతో గ్రామస్థులంతా ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. అదృష్టవశాత్తూ ఆసమయంలో అక్కడ మనుష్యులు లేరు. లేదంటే ప్రాణనష్టం సంభవించి ఉండేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నేడు యు.చీడిపాలెంలో 'గడప గడపకూ మనప్రభుత్వం'

### పాల్గొననున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

కొయ్యూరు, మే 19, ప్రభాతవార్త



ఈనెల20న శనివారం మండలంలోని యు.చీడిపాలెం పంచాయితీ పరిధిలోని సంగంవలస, నక్కలమెట్ట, ఎర్రగొండ, గంగవరం, యు.చీడిపాలెం గ్రామాల్లో గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు వైసిపిపార్టీ వర్గాలు ఒకప్రకటనలో తెలిపాయి. ఈ కార్యక్రమానికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిధిగా పాల్గొననున్నట్టు వివరించారు. కావున కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీవర్గాలు పాల్గొని విజయవంతం చేయాలని వైసిపినేతలు ఒకప్రకటనలో కోరారు.

## పుచ్చలపల్లి సుందరయ్యకు సిపిఎం ఘన నివాళి



పాడేరు, మే 19,ప్రభాతవార్త

పుచ్చలపల్లి సుందరయ్య38వ వర్ధంతి సందర్భంగా పాడేరు సిపిఎం కార్యాలయంలో శుక్రవారం సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అప్పలనర్స మాట్లాడుతూ సుందరయ్య ఈ తరానికి మార్గదర్శి అన్నారు. రాజకీయవేత్తలు, రాజకీయాలు ఎలా ఉండాలో నిలువెత్తు నిదర్శనం పుచ్చలపల్లి సుందరయ్య నిలుస్తారన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎల్,సుందరరావు, దాస్,చిన్నారావు,మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## మట్టపల్లి చలమయ్య సతీమణి సత్యవెంకట సీతామహాలక్ష్మి మృతి

జగదాంబ, మే19,ప్రభాతవార్త



విశాఖ అన్నదాతగా పేరుగాంచిన కీర్తిశేషులు మట్టపల్లి చలమయ్య సతీమణి మట్టపల్లి సత్యవెంకటసీతామహాలక్ష్మి (94)గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంటలకు వారి స్వగృహంలోనే తుది శ్వాస విడిచారు. వీరికి మట్టపల్లి హనుమంతరావు, మట్టపల్లి సత్యనారాయణ, మట్టపల్లి విశ్వేశ్వరరావు ముగ్గురు కుమారులున్నారు. విశాఖలో ఉమ్మడి కుటుంబంగా మంచి పేరు సంపాదించుకున్నారు. అంతేకాకుండా దానధర్మాలకు పెట్టిందిపేరు. ప్రస్తుతం వీరు విఐపిరోడ్డు హోటల్ మంత్రాస్ వెనుకగల బహుళఅంతస్తుల భవనంలో నివసిస్తున్నారు. వీరి అకాలమృతికి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, నగరానికి చెందిన పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె అంతిమయాత్ర 20వ తేదీ ఉదయం 10 గంటలకు వారి స్వగృహం నుండి ప్రారంభమై జ్ఞానపురం హిందూ శ్మశానవాటికలో సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహిస్తామని వారి పెద్ద కుమారుడు మట్టపల్లి హనుమంతరావు తెలిపారు.

# ఎన్టీఆర్ జీవితం ప్రజా రాజకీయ రంగాల్లో ఎంతో ఘనం

- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- వైభవోపేతంగా సినీదిగ్గజాలు ఎన్టీఆర్-కృష్ణ-దాసరి జయంత్యుత్సవాలు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మే 19, ప్రభాతవార్త :** డా. నందమూరి తారక రామారావు జీవితం ప్రజా, రాజకీయరంగాల్లో చాలా విశేషం, ప్రత్యేకమైనదని, రాజకీయ ప్రాతిపదిక ఏదీలేకుండా స్వీయశక్తి, ప్రజాభిమానం, స్పందనలతో రాజకీయరంగంలో తరంగంలా విస్తరించి దేశంలో వేళ్లూనుకున్న రాజకీయ వ్యవస్థ, కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్లతో పెకిలించి, ఏపి శాసనసభకు మొదటిసారి పోటీలోనే విజయదుందుభి మ్రోగించి దేశంలో ఒక ప్రాంతీయపార్టీ కూడా జాతీయపార్టీకి ఎదురొడ్డి విజయం సాధిస్తుందని ఎలుగెత్తిచాటిన మహోన్నతుడు రాజకీయవేత్త ఎన్టీరామారావు అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కొనియాడారు. సామాజిక, రాజకీయ జీవనంలో ఏపి ముఖ్యమంత్రిగా ఎంతోమందిని ప్రభావితం చేశారు, రాజకీయానికి నూతన నిర్వచనాన్ని అందించి ఆపాదించి చేకూర్చారన్నారు. రాజకీయాల్లో విద్యావంతుల్ని ప్రోత్సహించి ఎమ్మెల్యే, ఎంపిలుగా, కేంద్ర రాష్ట్ర మంత్రులుగా అవకాశమిచ్చి ఎదుగుదలకు దోహదపడ్డారని గుర్తుచేశారు. తెలుగు చిత్రసీమలో అగ్రగణ్య మహోన్నత నటుడు, ఎంతోమంది ఆరాధించే గొప్ప రాజకీయ నాయకుడు డా. నందమూరి తారక రామారావు పేరుమీదుగా ఏర్పాటు చేసిన అవార్డును ఆయన వీరాభిమాని, తెలంగాణ తొలి శాసనసభ సభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారికి ఎంతో సబబుగా ఉందని నిర్వాహకులను అభినందిస్తూ అవార్డు స్వీకర్త మధు సూదనా చారికి నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలను తెలి పారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, సీల్‌వెల్ కార్పొరేషన్, ఆర్.ఆర్.ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఎన్టీఆర్-కృష్ణ-దాసరి జయంతి వేడుకలు, సీల్‌వెల్ సుస్వరాలు-36 శీర్షికన నవరస గాయని, శృతిలయ వ్యవస్థాపక కార్యదర్శి ఆమని నేతృత్వంలో పలువురు వర్ధమాన గాయకులచే వీరు నటించిన, దర్శకత్వం వహించిన అద్భుత చలనచిత్రాల్లోని ఆణిముత్యాల్లాంటి పాటలతో ఎన్టీఆర్-కృష్ణ-దాసరి సినీగీతాంజలి కార్యక్రమాలు సీల్‌వెల్ సీఈఓ. బండారు సుబ్బారావు సహాధ్యక్షతన జరుగగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విశిష్ట అతిథులు దామోదరంప్రసాద్, బి.భీమ్‌రెడ్డి, సీనియర్ సంపాదకుడు డా. మహ్మద్‌రఫీ, కుసుమ భోగరాజు, డా.రామకృష్ణ, ఎం.శివకుమార్, ఆమని, దైవజ్ఞశర్మ తదితరులతో కలిసి ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారిని ఘనంగా సత్కరించి విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు డా. నందమూరి తారక రామారావు స్మృతి అవార్డు, హీరో సుమన్‌కు కృష్ణ అవార్డు, బొమ్మకు మురళికి దాసరి నారాయణరావు యువదర్శక అవార్డులతోపాటు ఎన్టీఆర్ సేవాపురస్కారాలను ఎలమంచిలి జగదీష్, తాటికొండ పట్టాభి, ఎన్టీఆర్ ట్రస్టుకి పురస్కారం సర్పంచ్ జి.శ్రీనివాస్‌గౌడ్‌కు ప్రదానం చేసి ఎంతగానో అభినందించారు. ముందుగా స్వాగతోపన్యాసంలో బండారు సుబ్బారావు కార్యక్రమ నేపథ్యాన్ని సవివరంగా తెలియజేశారు. సభకుముందు సభానంతరం సీల్‌వెల్ సుస్వరాలు-36 శీర్షికన నవరస గాయని, శృతిలయ వ్యవస్థాపక కార్యదర్శి ఆమని నేతృత్వంలో పలువురు వర్ధమాన గాయకులచే వీరు నటించిన, దర్శకత్వం వహించిన అద్భుత చలనచిత్రాల్లోని ఆణిముత్యాల్లాంటి పాటలతో ఎన్టీఆర్-కృష్ణ-దాసరి సినీగీతాంజలి అధికసంఖ్యలో విచ్చేసిన చలనచిత్ర, సినీసంగీత ప్రియులు, ఎన్టీఆర్, కృష్ణ, దాసరిల అభిమానులు, ఔత్సాహిక ప్రేక్షకులను ఎంతగానో అలరించి వీనులవిందు చేశాయి.

## నేడు ఇసెట్ పరీక్ష

### 23,263 మంది దరఖాస్తు

**హైదరాబాద్, మే 19,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కోర్సుల్లో ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఇసెట్-2023 పరీక్షను నేడు (శని వారం) నిర్వహించనున్నారు. పాలిటెక్నిక్‌లో ఇంజినీరింగ్ డిప్లమాను పూర్తి చేసిన వారు.. నేరుగా ద్వితీయ సంవత్సరం ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరడం కోసం ఇసెట్ పరీక్షను నిర్వహించనున్న సంగతి తెలిసిందే. పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 23,263 మంది దరఖాస్తు చేసుకున్నారని ఇసెట్-2023 అధికారులు తెలిపారు. ఇసెట్-2023 పరీక్ష కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో 91 కేంద్రాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ రీజియన్‌లో 40, తెలంగాణ జిల్లాల్లో 44, ఆంధ్రప్రదేశ్‌లో 7 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రంలోకి గంటన్నర ముందు నుంచే అనుమతించనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. పరీక్షకు నిమిషం ఆలస్యం అయినా అనుమతించబోమని తెలిపారు. విద్యార్థులు త్వరగా పరీక్ష కేంద్రాలకు రావాలని సూచించారు.

## జర్నలిస్టులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలుచేయాలి

### వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలి

### సర్కారుకు ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 19,ప్రభాతవార్త:** రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ డిమాండ్ చేసింది. 2014 ఎన్నికల హామీ అయిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు విషయం ఇప్పటివరకు కెసిఆర్ ప్రభుత్వం అమలు చేయలేదని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ విమర్శించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా సమయపాలన లేకుండా సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తూ.. ప్రజాసమస్యలను వెలికితీస్తున్న జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడటం తగదన్నారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఇళ్ల స్థలాలు ఇస్తామంటూ ప్రజాప్రతినిధులు మాటలు, ప్రకటనలకే పరిమితం అయ్యారు తప్ప అమలు చేయడంలో విఫలం అయ్యారని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. జర్నలిస్టుల సంక్షేమ నిధి, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, అందరికీ హెల్త్‌కార్డులు, అందరికీ అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వడంలో జాప్యం తగదన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను అందించాలని.. హైదరాబాద్‌లో జర్నలిస్టు భవన్‌ని నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భర్త వేధింపులకు నవవధువు బలి



నిషిత (ఫైల్)

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), మే 19, ప్రభాతవార్త:** భర్త వేధింపులు భరించలేక నవవధువు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాపునగర్‌కు చెందిన నర్సింహారెడ్డి కుమార్తె నిషిత(24) వివాహం ఇటీవలె వీర్లపల్లి శ్రీరాంరెడ్డి కుమారుడు సంతోష్‌రెడ్డితో వైభవంగా జరిగింది. వివాహ సమయంలో సంతోష్‌రెడ్డికి కట్నంగా ఇస్తానన్న 550 గజాల స్థలం వెంటనే తన పేరుమీద రిజిష్టర్ చేయాలని భార్య నిషిత, మామ నర్సింహారెడ్డిని ఒత్తిడి చేశాడు. అయితే సంతోష్‌రెడ్డి మామ వారంరోజుల తరువాత రిజిష్టర్ చేస్తానని చెప్పినా వినకుండా భార్య నిషిత సెల్‌ఫోన్‌ను బలవంతంగా తీసుకొని ఫోన్ కాంటాక్ట్‌లో ఉన్న అబ్బా యిల నెంబర్లు, వాట్సాప్ ఛాటింగ్‌లను చూపించి వారితో నిషితకు అక్రమంగా సంబంధం అంటగట్టి నిత్యం వేధించేవాడు. ఈ క్రమంలో సంతోష్‌రెడ్డి తన భార్యను తీసుకొని ఈ నెల 18న మామ నర్సింహారెడ్డి ఇంటికివెళ్లి అక్కడే నిషితపై దుర్భాషలాడుతూ చేయిచేసుకొని భార్య ఫోన్‌ను తీసుకొని వెళ్లిపోయాడు. ఈ విష యంపై నర్సింహారెడ్డి పెద్దమనుషులతో మాట్లాడుతుండగా రాత్రి 10గంటల సమయంలో సంతోష్‌రెడ్డి ఫోన్‌చేసి నిషితతో గొడవ పెట్టుకోగా మనస్తాపం చెంది గ్రౌండ్‌ఫ్లోర్‌లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఎన్టీఆర్ శత జయంతి వేడుకలకు సర్వం సిద్ధం

**హైదరాబాద్ (మూసాపేట), మే 19, ప్రభాతవార్త:** నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలకు సర్వం సిద్ధమైంది. నేడు సాయంత్రం 5గంటలకు కూకట్‌పల్లిలోని కైతలాపూర్ గ్రౌండ్‌లో ఈ సభను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు టీడీ జనార్ధన్ వెల్లడించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నందమూరి కుటుంబ సభ్యులతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సినీ రాజకీయ ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన నందమూరి తారక రామారావుకి భారతరత్న ప్రకటించాలని ప్రధాని మోదీని విజ్ఞప్తి చేశారు. నేడు సాయంత్రం జరగబోయే సభలో ఎన్టీఆర్ జీవిత చరిత్రతో కూడిన పుస్తక ఆవిష్కరణతో పాటు ఆప్ వెబ్ సైట్‌ను కూడా ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, సినీ నటుడు మురళీమోహన్, నందమూరి రామకృష్ణతోపాటు పలువురు పాల్గొన్నారు.

## బిసిలంతా కాంగ్రెస్ పార్టీని నమ్మాలి

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** బిఆర్ఎస్, బిజెపిలు ఎన్నడూ లేని విధంగా బిసి నినాదాన్ని ఎత్తుకున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ నేతు రాములు నాయక్, సంగిశెట్టి జగదీష్,నగేష్ ముదిరాజ్, చరణ్‌కౌశిక్, రోహిన్‌రెడ్డి, మానవతారాయ్‌లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ నిరుద్యోగులను, బిసిలను బిజెపి మోసం చేసిందన్నారు. బిసిలు కాంగ్రెస్ పార్టీని నమ్మాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే పనిచేసి తీరుతుందన్నారు. బిసిలంతా ఏకమైన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడోన యాత్ర తరువాత బిసి జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని లేఖ రాశారన్నారు.

# 29న ఎంసెట్ ఫలితాలు

### విద్యార్థుల నుంచి 2,374 అభ్యంతరాలు

### అగ్రికల్చర్, ఫార్మసీలో 674.. ఇంజినీరింగ్‌లో 1700

### అభ్యంతరాలపై సబ్జెక్ట్ నిపుణుల కమిటీ

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ ఈ నెల 10 నుంచి 14 వరకు నిర్వహించిన ఎంసెట్-2023 పరీక్షలు ప్రశాంతంగా జరుగగా.. వాటికి సంబంధించిన ఫలితాలను ఈ నెల 29న విడుదల చేయడానికి పరీక్షను నిర్వహించిన జేఎన్‌టీయూ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఒకవేళ 29న వీలు కాకపోతే 30న జేఎన్‌టీయూలోనే ఫలితాలను విడుదల చేయనున్నట్టు సమాచారం. ఎంసెట్-2023కి సంబంధించి విద్యార్థుల నుంచి మొత్తం 2374 అభ్యంతరాలు వచ్చినట్టు అధికారులు తెలిపారు. అయితే వాటిలో సరైన ఆధారాలతో ఉన్న అభ్యంతరాలు కేవలం 20 శాతం మాత్రమే ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. మిగిలినవి కేవలం అభ్యంతరాలను చెప్పాలి కాబట్టి చెప్పినట్టుగా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ నెల 10, 11 తేదిల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు జరగగా.. వాటికి సంబంధించిన ప్రాథమిక కీని 14న విడుదల చేశారు. ప్రాథమిక కీ పై 674 అభ్యంతరాలు వచ్చాయి. ఈ నెల 12 నుంచి 14 వరకు నిర్వహించిన ఇంజనీరింగ్ పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీని 15న విడుదల చేశారు. ఇందుకు సంబంధించి 1700 అభ్యంతరాలు వచ్చాయి. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలతోపాటు.. ఇటు ఇంజనీరింగ్ పరీక్షలకు వచ్చిన అభ్యంతరాలను పరిశీలించడానికి ఎంసెట్-2023 అధికారులు సబ్జెక్టు ఎక్స్‌ఫర్ట్ కమిటీని నియమించారు. కమిటీ నివేదిక ఆధారంగా ఫైనల్ కీని ఫలితాలను విడుదల చేయనున్నారు. అందులో భాగంగా ఎంసెట్-2023 ఫలితాలను ఈ నెల 29న గానీ లేదా 30న గానీ విడుదల చేయడానికి అధికారులు ప్రణాళికలను సిద్ధం చేసినట్టు తెలిసింది.

## పర్యాటకరంగాన్ని 'టూరిజం డెస్టినేషన్'గా మారుస్తాం

- పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్



ప్రసంగిస్తున్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** తెలంగాణ పర్యాటకరంగాన్ని ప్రపంచ స్థాయిలో నిలిచేలా ప్రణాఇకలు రచించాలని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం సంస్థ ప్రధాన కార్యాలయంలో పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మనోహర్‌రావు, డిప్యూటీ డీజీఎం డి.నేత్ర, మార్కెటింగ్ మేనేజింగ్ కె.అంజిరెడ్డి తదితర అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ పర్యాటకరంగం అందరికి ఆకట్టుకుంటూ దేశంలో మొదటి స్థానంలో నిలిచిందని, నియోజకవర్గం, జిల్లా, స్థానిక స్థాయిల్లో పర్యాటకరంగంపై అకాడమిక్ సంవత్సరం విద్యార్థులను సమన్వయం చేస్తూ అందరికీ ఈ రంగంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. సిఎం కెసిఆర్ ఈరంగం అభివృద్ధికి అన్నివిధాలుగా అండగా ఉన్నారని, పర్యాటక రంగం అభివృద్ధికి అవసరమైన నిధులు పట్ల సానుకూలంగా ఉన్నారని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ పర్యాటకరంగాన్ని 'టూరిజం డెస్టినేషన్'గా మార్చేదిశగా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ జి.సరిత, ప్రాజెక్ట్స జనరల్ మేనేజర్ ఉపేందర్‌రెడ్డి, పిఆర్వో మధురరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుల వృత్తులకు లక్ష రుణం ఎన్నికల స్టంట్

### 5.77 లక్షల పెండింగ్ దరఖాస్తులకు రుణాలు ఇవ్వండి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మే 19,ప్రభాతవార్త:** ఎన్నికలు దగ్గర పడుతుండటంతో సిఎం కెసిఆర్ తన హామీలతో బిసిలను మభ్యపెడుతున్నాడని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య విమర్శించారు. కేబినెట్ మీటింగ్‌లో బిసికులవృత్తులు చేసే వారికి లక్షల రూపాయలు రుణాలు ఇస్తామని ప్రకటించారని ..ఇది కేవలం ఎన్నికల స్టంట్ అని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల సమయంలో ఇదే తరహాలో రుణాలు ఇస్తామని ..5లక్షల 77వేలమంది నుంచి అప్లికేషన్లు తీసుకుని పెండింగ్‌లో పెట్టారని మండిపడ్డారు. ఈమేరకు శుక్రవారం కాచిగూడలో బిసిసంక్షేమసంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం, రాష్ట్ర కన్వీనర్ లాల్‌కృష్ణల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి బంధు కోసం తాము పోరాటాలు చేస్తే త్వరలోనే బిసిబంధు అమలు చేస్తామని హామీ ఇచ్చిన సిఎం ఇప్పటి వరకు దాన్ని నెరవేర్చలేదన్నారు. ప్రభుత్వానికిచిత్తశుద్ధి ఉంటే వెంటనే బిసిబంధు ప్రకటించి ప్రతికుటుంనికి 10లక్షల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో ఎక్కువ పన్నులు కడుతున్న బిసిలను పాలకులు బిచ్చగాళ్లగా చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ బిసివ్యతిరేక విధానాన్ని అవలంభిస్తున్నారని ..తనవైఖరి మార్చుకోవాలని లేకుంటే రానున్న ఎన్నికల్లో బిసిలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనా రాయణ, సి.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**రేపు తిరుపతిలో బిసి ఉద్యోగుల మహాసభ : ఎంపి ఆర్.కృష్ణయ్య**

దేశవ్యాప్తంగా ఉన్న బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం విద్యానగర్‌లో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ బిసి ఉద్యోగుల రాష్ట్ర మహాసభలను మే 21న తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీలోని సెనేట్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిసి ఉద్యోగులకు పెద్దఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు డా.ఎన్ శ్రీనివాస్, నీలం వెంకటేష్, భూపేష్‌సాగర్, సుధాకర్, వేముల రామకృష్ణ, అంగిరేకుల వరప్రసాద్, రామరాజు,బెల్లంకొండ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# నిస్తేజంగా ఉంటే ఏర్పడేది ఫాసిజమే

- లోకసభ పూర్వ సెక్రటరీ జనరల్ పిడిటి.చారి
- సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య స్మారకోపన్యాసం




ప్రసంగిస్తున్న లోకసభ పూర్వ సెక్రటరీజనరల్ పిడిటి.చారి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 19, ప్రభాతవార్త:** నేటి పాలకులకు చరిత్ర అంటే గౌరవం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా 38వ స్మారకోపన్యాసాన్ని శుక్రవారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఎస్‌వికె ట్రస్ట్ చైర్మన్ బి.వి.రాఘవులు అధ్యక్షతన జరిగింది. 'భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం-సవాళ్ళు, రాజ్యాంగ విలువలు' అనే అంశంపై పీడీటీ చారి ప్రసంగించారు. విలువ అంతకన్నా లేదని, తమవాదనలు నెగ్గించుకోవడానికి వీలుగా తప్పుడు చరిత్రను సృష్టించడానికి వాస్తవాలను తలకిందలు చేయటానికి కూడా నేడు వారు సన్నదద్దులేనని అన్నారు. ప్రజాస్వామ్యం విలువ ఏమిటో ప్రజలకు అర్ధమైతేనే ప్రజాస్వామ్యం అని, రాజ్యాంగ విలువలు కాపాడుకోవడానికి నడుంబిగ్గించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రస్తుతం మనచుట్టూ జరుగుతున్న అనేక పరిణామాలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హరిస్తున్నా స్పందించలేని స్థితికి చేరుకున్నామని, నాగరికత ప్రస్థానంలో ఏ ఒక్క తరం నిస్తేజంగా మారినా ఫాసిస్టు రాజ్యాం ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే నేటి లౌకి ప్రజాతంత్ర గణతంత్ర భారతం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాలు అని అన్నారు. రానున్న కాలంలో పరిణామాలు ఏ మలుపు తీసుకుంటాయో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి దాపురించిందన్నారు. భారత ప్రజాస్వామ్య ప్రస్థానంలో ఎప్పుడైతే శక్తివంతమైన నాయకుడు అధికారానికొస్తాడో ఆయా సందర్భాల్లో పార్లమెంట్ బలహీనపడుతూ రావడం దురదృష్టకరమైన సందర్భం అని, రానురాను భారత ప్రజాస్వామ్యం వ్యవస్థాగత ప్రజాస్వామ్యంగా మనుగడ సాగించడానికి బదులు నాయకత్వానికి కేంద్రంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. శక్తివంతమైన నాయకుడికి ఎక్కడాలేని ప్రాధాన్యత ఇవ్వడం అలవాటుగా మారిందని, వివిధ రాజకీయ పార్టీల అధినేతల ముందు సాష్టాంగ ప్రమాణం చేసే వేదికలుగా చట్టసభలు మారిపోయాయని, అధినేత అన్న పదం ప్రజాస్వామిక సంస్కృతిని వ్యక్తం చేసే పదం కాన్నప్పటికీ మన పార్లమెంటేరియన్‌లు తమ విధేయతను ప్రదర్శించుకోవడానికి అధినేతల అడుగులకు మడుగులొత్తటం ప్రారంభమైందని అన్నారు. భారత పార్లమెంట్ ఎదుర్కొంటున్న సవాళ్ళు ఏమిటన్న ప్రశ్న వేసుకుని విశ్లేషించే క్రమంలో భారత పార్లమెంట్ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్ళు వర్తమాన రాజకీయాలేనని అని అన్నారు. భారత పార్లమెంటరీ వ్యవస్థలో 150కోట్ల భారతీయుల భవిష్యత్తును నిర్ణయించే బడ్జెట్‌ను కేవలం 15 నిమిషాల్లోనే ఆమోదం పొందడం కార్యనిర్వాహకవర్గపు బాధ్యతారాహిత్యానికి నిదర్శంగా చెప్పవచ్చని, ఇవి ఉదాహరణలు మాత్రమేనని అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చెప్పినట్లుగానే భారతదేశ ప్రజాస్వామ్యం అసమానతలు, అణచివేతతో కూడిన సమాజాన్ని రుద్దటమేనని, రాజ్యాంగం మన దేశానికి పరిచయం చేసిన న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ సూత్రాలు భారతీయ చరిత్ర సాంప్రదాయాలకు తేలీని అంశాలుగా మిగిలిపోయాయని, కాని తెలిసిందల్లా దైవత్వం ఆపాదించబడిన సామాజిక అసమానతలేనని అన్నారు. కాని నేడున్న పరిస్థితులను చూస్తుంటే దేశంలో ప్రజాస్వామ్యం కార్యనిర్వాహకవర్గం చేతుల్లో బంధీ అయిందని మాత్రం చెప్పగలను అని, అదే సమయంలో నిబద్దత కలిగిన నెహ్రూ లాంటి ప్రజాతంత్ర వాదులు శక్తివంతమైన కార్యనిర్వాహక వర్గాన్ని అదుపులో ఉంచగలిగారని, కానీ అదే కార్యనిర్వాహకవర్గం తర్వాతి కాలంలో అనూహ్యమైన స్థాయిలో ఎదగటంతో ప్రజజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అన్నారు. మరోవైపు ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా ఉండాల్సిన మీడియా ప్రభు త్వాలకు బాకాగా మారేలా అనేక ఒత్తిళ్ళకు గురిచేస్తోందని, ఈ పరిణామాలన్నీ వెరసి 1975లో అత్యవసర పరిస్థితి రూపంలో ముందుకొచ్చిందని చెప్పవచ్చు న్నారు. రాజ్యాంగం దేశానికి ఓ ప్రజాస్వామిక సౌధాన్ని అందించిందని, కానీ ఆది నుండీ కార్యనిర్వాహకవర్గం రకరకాల రూపాల్లో పౌరస్వేచ్ఛ హరిస్తూనే ఉంద న్నారు. కార్యక్రమంలో ఎస్వీకె మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్.వినయకుమార్, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి, డిజి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.




ఉద్యోగ కేంద్రాల్లో మహిళలపై వేధింపుల నివారణకు పోలీసు శాఖ సాహాస్ పేరిట రూపొందించిన కార్యక్రమాన్ని ప్రారంభించిన హోంమంత్రి మహమూద్‌అలీ. చిత్రంలో డిజిపి అంజనీకుమార్, అదనపు డిజిపి శిఖా గోయల్ తదితరులు

### ఉద్యోగ కేంద్రాల్లో మహిళలపై వేధింపుల నివారణకు

## పోలీసు శాఖ వినూత్న ప్రక్రియ

### 'సాహాస్'ను ప్రారంభించిన హోంమంత్రి మహమూద్‌అలీ

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళల భద్రతకు పోలీసు శాఖ మరో వినూత్న ప్రక్రియను చేబట్టింది. ఇప్పటికే షీ బృందాలతో పాటు భరోసా కేంద్రాలు సమర్థవంతం గా సేవలదింస్తుండగా తాజాగా ఉద్యోగ కేంద్రాల్లో పనిచేస్తున్న మహిళల భద్రత కోసం కొత్తగా సాహస్ పేరిట మరో కార్యాచరణను హోం మంత్రి మహమూద్ అలీ శుక్రవారం ప్రారంభించా రు. డిజిపి కార్యాలయంలో మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో హోం మంత్రి దీనిని లాంఛనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ కేంద్రాలలో మహిళలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వుండేందుకు సాహస్ ఉపయోగ పడుతుందని తెలిపారు. తెలంగాణలో శాంతి భద్రతలు భేషుగ్గా వున్నాయని, మారుమూల గ్రా మంలోని పోలీసు స్టేషన్లలో కూడా మహిళా పోలీసులు ధైర్యంగా పనిచేస్తుండడం గమనించాల్సిన అంశమని ఆయన అన్నారు.

ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేనట్లుగా రాష్ట్రంలో సాహస్ ఏర్పాటవడం శుభ పరిణామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో నేరాల నివారణకు పోలీసు లు అహర్నిషలు కృషి చేస్తున్నారని, ఇదే సమయంలో అనేక సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరిస్తున్నారని ఆయన కొనియాడారు. డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖ లో అత్యధిక మహిళా పోలీసులు వున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. సాహస్‌ను రూపొందించి, అమలు చేయడంతో మహిళా భద్రతా విభాగం మరో మైలు రాయిని అధిగమిం చిందని ఆయన తెలిపారు.

మహిళా భద్రతా విభాగం అదనపు డిజిపి శిఖా గోయల్ మాట్లాడు తూ రాష్ట్రం ఏర్పాటయ్యాక రూపుదిద్దుకున్న మహిళా భద్రతా విభాగం వల్ల రాష్ట్రంలోని మహిళలు, చిన్నారుల భద్రతకు ఒక భరోసా లభించిందని తెలిపారు. మహిళా భద్రతా విభాగం ఏర్పాటయ్యాక మహిళలపై అఘాయిత్యాలు తగ్గాయని ఆమె అన్నారు. ఈ క్రమంలోనే ఉద్యోగ కేంద్రాలలో మహిళలకు వేధింపులు లేకుండా చూసేందుకు సాహస్‌ను ప్రారంభించామని ఆమె వెల్లడించారు. ఈ క్రమంలోనే సాహస్ మైక్రోసెట్, సాహస్ సాతి, చాట్ బోట్, సాహస్ వాట్సా ప:, నంబర్, ఫోరం, ఆన్‌లైన్ సపోర్ట్ సౌకర్యాలను ప్రారంభించామని ఆమె తెలిపారు. సాహస్ రూపకల్పనలో పోలీసు శాఖతో పాట పారిశ్రామిక సంస్థల సహకారం కూడా వుందని శిఖా గోయల్ కొనియాడారు.


సాహస్‌కు సంబంధించిన సమాచారం కోసం మహిళా భద్రతా విభాగం వెబ్‌సైట్‌ను లాగిన్ చేయాలని, వాట్సాప్ నంబర: 7331194540 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని ఆమె తెలిపారు. దీంతోపాటు సాహస్‌మిత్ర.డబ్ల్యుఎస్‌డబ్ల్యు ఎట్‌ది రేట్ ఆఫ్ జి మెయిల్.కాంకు ఈ మెయిల్ చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రే హౌండ్స్ అదనపు డిజి విజయ్ కుమార్, ఐజి రమేష్ రెడ్డి, 2020 మిస్ ఇండియా మానస, సిఐఐ చైర్మన్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 20

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 19:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 20 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,44,118పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 4596మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,88,85,058 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,892 మంది కోలుకోగా (99.50శాతం) శుక్రవారం 13మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 115కు చేరింది. శుక్రవారం జిహెచ్ఎంసి పరిధిలో 10 మందికి పాజిటీవ్‌గా నమోదు అయింది.

## మంచిర్యాలలో వివాహిత దారుణ హత్య

### మూడెకరాల భూమి కోసం కత్తులతో దాడిచేసి హతమార్చిన రెండో భర్త?



స్వప్న (ఫైల్)

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** మంచిర్యాల జిల్లా కేంద్రంలో పట్టపగలు వివాహితను అత్యంత దారుణంగా హత్య చేశారు. ద్విచక్రవాహనంపై వచ్చిన దుండగులు కత్తులతో మహిళపై దాడిచేసి హెచ్చరిస్తూ వెళ్లిపోయారు. దీంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. హత్య ఘటనకు సంబంధించిన విడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో ఈ ఘటన జిల్లాలో సంచలనం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోటిపల్లి మండలం వెంచపల్లికి చెందిన జనగామ స్వప్న(26) కొంతకాలంగా జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్‌లో భర్త జనగామ రవితో కలిసి నివాసం ఉంటున్నది. మృతురాలికి మూడు పెళ్లిళ్ల జరిగినట్లు సమాచారం. మొదటి భర్త విద్యుత్‌షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోయాడు. దీంతో అదే గ్రామానికి చెందిన వేల్పుల మధుతో రెండో వివాహం జరిగింది. అతడు భార్యను పట్టించుకోకపోవడంతో కుటుంబంలో వివాదాలు తలెత్తాయి. దీంతో ఆమె రెండో భర్త మధు నుంచి విడాకులు తీసు కుంది. అనంతరం జనగామ రవి అనే వ్యక్తిని పెళ్లి చేసుకుని జిల్లాలోని రాజీవ్‌నగర్‌లో ఉంటున్నది.

**ఆస్తి కోసం హత్య చేసిన రెండో భర్త?**

స్వప్న రెండో భర్త వేల్పుల మధుతో కలిసి ఉన్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితులకు మూడెకరాల భూమి పథకం ద్వారా భూమి పొందింది. విడాకుల అనంతరం ఈ భూమిపై వాటా కోసం మధు చాలాసార్లు గొడవ పెట్టుకున్నాడు. పెద్దల సమక్షంలో ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ గొడవ సద్దుమణగలేదు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో పని నిమిత్తం మాజీ భర్త బంధువుల అమ్మాయి రాజమణి ఫోన్‌చేసి పిలువడంతో స్వప్న మంచిర్యాలకు వచ్చింది. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట నుంచి రోడ్డుపై వెళుతున్న క్రమంలో ద్విచక్రవాహనంపై మాజీ భర్త, అతని సోదరుడు రాజేష్, తండ్రి వెంకటితో కలిసి కత్తులతో దాడి చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. మూడెకరాల భూమి కోసం ఈ హత్య చేసి ఉంటారని మృతురాలి బంధువులు తెలిపారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన మంచిర్యాల పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి భర్త జనగామ రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

20-05Pg5:Layout 1 5/20/23 12:57 AM Page 1



# కాంగ్రెస్‌లో చేరిన మరుసటి రోజే అంబాసిడర్‌గా తొలగింపు!

భోపాల్, మే 19: మధ్యప్రదేశ్ నుంచి ఎవరెస్ట్ పర్వత శిఖరాన్ని అధిరోహించిన తొలి మహిళగా రికార్డు సృష్టించిన మేఘా పార్మర్‌కు రాష్ట్ర ప్రభుత్వం షాకిచ్చింది. బేటీ బచావో బేటీ పడావో, రాష్ట్ర డెయిరీ బ్రాండ్ సాంచి ప్రచారకర్తగా ఉన్న ఆమెను ఆ బాధ్యతల నుంచి తొలగించింది. పార్మర్ కాంగ్రెస్‌లో చేరడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. మేఘా పార్మర్ ఇటీవల రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. మే 9న చింద్వారాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ సమక్షంలో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ మరుసటి రోజే రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. బేటీ బచావో బేటీ పడావోకు రాష్ట్ర అంబాసిడర్‌గా ఉన్న ఆమెను బాధ్యతల నుంచి తప్పించింది. ఇది జరిగిన కొద్ది రోజులకే తాజాగా మధ్యప్రదేశ్‌లోని శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది.



రాష్ట్ర పాల ఉత్పత్తుల బ్రాండ్ సాంచికి ప్రచారకర్తగా ఉన్న మేఘాను తొలగించింది. దీంతో ఇది కాస్తా విమర్శలకు దారి తీసింది. మేఘా పార్మర్ కాంగ్రెస్‌లో చేరారన్న కారణంతోనే ఆమెను ప్రచారకర్తగా తొలగించారని బిజెపి సర్కార్‌పై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి మేఘా యావత్ దేశం గర్వపడేలా చేశారు. అలాంటి వ్యక్తిని బ్రాండ్ అంబాసిడర్ నియమించారు. కానీ ఇప్పుడు బిజెపి ప్రభుత్వం తనన్ను ఆ బాధ్యతల నుంచి తొలగించింది. బిజెపి బేటీ బచావో ఇప్పుడు బేటీ హటావోగా మారింది అని ఆమె మండిపడ్డారు. అయితే మేఘా కాంగ్రెస్ ఆరోపిణలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదు. కాగా 2019 మే 22న మేఘా ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి మధ్యప్రదేశ్ నుంచి ఈ ఘతన సాధించిన తొలి మహిళగా నిలిచారు.



# భారతీయులకు గ్రీన్‌కార్డుల్లో జాప్యం అందుకే!

## దేశాల వారీ కోటా కారణంగానేనంటూ వెల్లడించిన అమెరికా

వాషింగ్టన్, మే 19: అమెరికాలో శాశ్వత నివాసం కోసం జారీ చేసే గ్రీన్ కార్డులను పొందడం కోసం భారత్ సహా చైనా, మెక్సికో, ఫిలిప్పీన్స్ దేశస్థులు ఏళ్ల తరబడి నిరీక్షించాల్సి వస్తుంది. అయితే దేశాల వారీ కోటా కారణంగానే ఈ ప్రాంతాల వారికి గ్రీన్ కార్డుల కేటాయింపులు ఆలస్యమవుతున్నాయని అమెరికా అధికారి ఒకరు తెలిపారు. యూఎస్ కాంగ్రెస్ మాత్రమే దీన్ని మార్చగలదన్నారు. ఉపాధి కోసం అగ్రరాజ్యానికి వెళ్లి అక్కడే శాశ్వతంగా స్థిరపడాలనుకునే వలసదారులకు అమెరికా పర్మనెంట్ రెసిడెంట్ కార్డులను ఇస్తుంటుంది. అయితే ఒక్కో దేశానికి నిర్ణీత సంఖ్యలో మాత్రమే వీటిని జారీచేస్తుంటారు. మొత్తం దరఖాస్తుల్లో ఒక్కో దేశానికి కేవలం 7 శాతం మాత్రమే కేటాయించాలన్నది ప్రస్తుత విధానం. దీనిపై అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ డైరెక్టర్‌కు సీనియర్ అడ్వైజర్ డగ్లస్ రాండ్ తాజాగా స్పందించారు. ఇమ్మిగ్రేషన్ చట్టాల ప్రకారం అమెరికా ఏటా 2,26,000 ఫ్యామిలీ ప్రిఫరెన్స్, 1,40,000 ఉపాధి ఆధారిత గ్రీన్‌కార్డులను జారీ చేసేందు వీలుంటుందని తెలిపారు. ఇందులో ఒక్కో దేశానికి 7 శాతం అంటే కేవలం 25,620 గ్రీన్ కార్డులను జారీ చేస్తారని పేర్కొన్నారు. చిన్న దేశాలకు ఈ కోటా సరిపోతుంది. కానీ భారత్, చైనా, మెక్సికో, ఫిలిప్పీన్స్ వంటి దేశాల నుంచి ఈ కార్డుల కోసం విపరీతమైన పోటీ ఉంటుంది. ఏటా లక్షల మంది వీటి కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. దేశాల వారీ కోటా కారణంగానే వారు శాశ్వత నివాస పత్రాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూడాల్సి వస్తుంది. దీన్ని అమెరికా కాంగ్రెస్ మాత్రమే మార్చగలదు. కార్డుల జారీపై కోటాను స్థిరంగా ఉంచారు. కానీ డిమాండ్ మాత్రం ఏటేటా పెరుగుతోంది. అలాంటప్పుడు పరిమితులకు లోబడి డిమాండ్‌కు అనుగుణంగా గ్రీన్ కార్డుల జారీని పెంచడంపై కాంగ్రెస్ పునరాలోచన చేయాలి అని రాండ్ సూచించారు. గ్రీన్ కార్డుల జారీని వేగవంతం చేసేందుకు అధికార డెమొక్రటిక్ పార్టీ ఇటీవలే అమెరికా కాంగ్రెస్‌లో 2023 పౌరసత్వ బిల్లు ప్రవేశపెట్టింది. గ్రీన్ కార్డుల జారీకి దేశాల వారీ కోటాల వల్ల మునుపటి సంవత్సరాల్లో ఎవరికీ కేటాయించకుండా మిగిలిపోయిన గ్రీన్ కార్డులను వలసదారుల సంతానికి, భార్యలు లేదా భర్తలకు మంజూరు చేయడం ద్వారా వారి కుటుంబాలకు ఏకం చేయాలని సిఫార్సు చేసింది. కుటుంబాల వలసకు దేశాలవారీ కోటాలను పెంచాలని ప్రతిపాదించింది. ఈ బిల్లు ఆమోదం పొందితే లక్షలాది మంది భారతీయులతో పాటు మెక్సికన్, చైనీస్ దేశస్తులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ప్రవాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సమీర్ వాంఖడేకు హైకోర్టులో తాత్కాలిక ఉపశమనం

ముంబయి, మే 19: నార్కోటిక్స్ బ్యూరో జాయింట్‌డైరెక్టర్ సమీర్ వాంఖడేకు బాంబే హైకోర్టులో ఊరట లభించింది. బాలివుడ్ నటుడు షారూఖ్‌ఖాన్‌కుమారుడు ఆర్యన్‌ఖాన్ అరెస్టుకేసులో 25 కోట్లు లంచం డిమాండ్‌చేసారన్న అభియోగాలపై సిబిఐ ఆయన్ను విచారిస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై వాంఖడే బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. సిబిఐ దాఖలుచేసిన ఎఫ్ఐఆర్‌ను రద్దుచేయాలని కోరుతూ దాఖలుచేసి పిటిషన్‌పై బాంబే హైకోర్టు ఆయనకు రక్షణాత్మక ఉత్తర్వులు జారీచేసింది. డ్రగ్స్ క్రూయిజ్‌కేసులో ఆర్యన్‌ను తప్పించేందుకుగాను 25కోట్లు లంచం అడిగారని ఆయనపై ఆరోపణలు వచ్చినసంగతి తెలిసిందే. హైకోర్టు వెకేషన్ బెంచ్‌పై ఈ పిటిషన్ విచారణఖు వచ్చింది. ఎలాంటి విచారణలేకుండా తనను అరెస్టుచేయకుండా ఉత్తర్వులు జారీచేయాలనిఅభ్యర్థించిన వాంఖడేకు బాంబే హైకోర్టు ఊరటనిచ్చింది. నార్కోటిక్స్ బ్యూరోకాని, సిబిఐకానీ చేసిన ఆరోపణలకు సరైన ఆధారాలుచూపించకపోవడంతో ఆయన్ను ఐదురోజులపాటు ఎలాంటి అరెస్టు చేయవద్దని ఆదేశించింది. అంతేకాకుండా సరైన వేదికను ఆశ్రయించేందుకు ఆయనకు స్వేఛ్ఛ ఉందని హైకోర్టు వెకేషన్‌బెంచ్ వెల్లడించింది. సిబిఐ అంతకుముందురోజే వాంఖడేకు సమన్లు జారీచేసింది. అయితే వాంఖడే సిబిఐ ఎదుట హాజరుకాలేదు. హైకోర్టు నూఆశ్రయించడంతో ఆయనకు ఊరటలభించింది.





# 1,100యేళ్లనాటి బైబిల్‌కు రూ.314 కోట్లు

న్యూయార్క్, మే 19: కోడెక్స్ సాసూన్ అనే హిబ్రూ బైబిల్ ప్రపంచంలోనే అతి పురాతనమైన బైబిల్‌లలో ఒకటి. 1,100 ఏళ్లనాటి ఈ బైబిల్‌ను న్యూయార్క్‌లో అమ్మకానికి పెడితే రూ.314 కోట్ల ధర పలికింది. చేతితో రాసిన ఈ బైబిల్ వేలంలో ప్రపంచంలోనే అత్యధిక ధర పలికిన రాతపత్రుల్లో ఒకటిగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. రొమేనియాలో అమెరికా మాజీ రాయబారి ఆల్ఫ్రెడ్ బి.మోసెస్ దీన్ని కొనుగోలు చేశారు. ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌లో ఉన్న మ్యూజియం ఆఫ్ జ్యూయిష్ పీపుల్‌కు ఈ బైబిల్‌ను విరాళంగా ఇచ్చారు. క్రీస్తు శకం 880 నుంచి 960 మధ్య కాలంలో దీన్ని రాసి ఉంటారని చరిత్రకారులు అంటున్నారు. రాతపత్రుల్లో 2021లో అమెరికా రాజ్యాంగం దాదాపు రూ.400 కోట్లకు పైగా ధర పలికింది. లియోనార్డో డావిన్సీ రాసిన కోడెక్స్ లీసెస్టర్ 1994లో జరిగిన వేలంలో అప్పట్లోనే రూ.300 కోట్లకు పైగా అమ్ముడుపోయింది.

# మూడు దేశాల పర్యటనకు ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, మే 19: ప్రధాని నరేంద్రమోడీ మరో విదేశీ పర్యటనకు బయల్దేరారు. తాజా పర్యటన 3 దేశాల్లో సాగనుంది. ఈ పర్యటన కోసం ప్రధాని మోడీ కొద్దిసేపటి కిందట దేశ రాజధాని ఢిల్లీ నుంచి బయల్దేరారు. విదేశీ పర్యటనలో భాగంగా మోడీ జపాన్‌లోని హిరోషిమా నగరంలో జరిగే జీ7, క్వాడ్ సదస్సులలో పాల్గొంటారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో ద్వైపాక్షిక సమావేశాలల్లో పాల్గొంటారు. పాపువా న్యూగినియాలో నిర్వహించే ఫోరం ఫర్ ఇండియా పసిఫిక్ ఐలాండ్స్ కోపరేషన్ శిఖరాగ్ర సమావేశానికి కూడా ప్రధాని మోడీ హాజరు కానున్నారు. హిరోషిమా పర్యటనలో భాగంగా భారత జాతిపిత మహాత్మాగాంధీ ప్రతిమను మోడీ ఆవిష్కరించనున్నారు. తన పర్యటనలో భాగంగా మోడీ 40కిపైగా సమావేశాల్లో పాల్గొంటారు. రెండు డజన్ల మందికి పైగా ప్రపంచ నేతలతో ఈ సదస్సుల్లో సమావేశం కానున్నారు. ఇందులో కొన్ని ద్వైపాక్షిక సమావేశాలు కూడా ఉన్నాయి. హిరోషిమా నగరంలో జరిగే క్వాడ్ సదస్సుకు భారత ప్రధాని మోడీతో పాటు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఆతిథ్య దేశం జపాన్ ప్రధాని



ఫుమియో కిషిదా, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ కూడా హాజరు కానున్నారు. ప్రధాని మోడీ విదేశీ పర్యటన షెడ్యూల్‌ను పరిశీలిస్తే ఈ నెల 19 నుంచి 21 వరకు జపాన్‌లో వివిధ కార్యక్రమాలకు హాజరు కానున్నారు. ప్రధాని మోడీ విదేశీ పర్యటన షెడ్యూల్‌ను పరిశీలిస్తే ఈ నెల 19 నుంచి 21 వరకు జపాన్‌లో వివిధ కార్యక్రమాలకు హాజరు కానున్నారు. అనం తరం ఈ నెల 22న పాపువా న్యూ గినియాలో ఎఫ్ఐపిఐసి సదస్సులో పాల్గొం టారు. తన పర్యటన చివరిలో ఆస్ట్రేలియా చేరుకుంటారు. ఈ నెల 23న ఆస్ట్రేలియా ప్రధానితో చర్చలు, ప్రవాస భారతీయులను కలిసే కార్యక్రమాలకు హాజరవుతారు.

# ప్రపంచదేశాల్లో 68.87 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 68.77 లక్షలకు చేరుకున్న వైరస్ మరణాలు

జెనీవా, మే 19: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.87 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.77 లక్షలమంది చనిపోయారు. మరో 38,546 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 66.10 కోట్లకుపైగా నమోదుకాగామరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.91 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.57 లక్షలమందిచనిపోయారు. మరో 5871 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.51 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.90 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.64 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.32 లక్షలమందిచనిపోయారు. మరో 6313 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.42 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.72 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు. మరో 15,605 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.09 కోట్లకుపైగా ఉంటే మరో 14.77 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లమంది కరోనాబారినపడి 13.55 లక్షలమంది చనిపోయారు. మరో 10,123 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,57,035 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.



# అదానీ హిండెన్‌బర్గ్ కేసులో సెబీ దర్యాప్తు సహేతుకమే

## హిండెన్‌బర్గ్‌పై ఎలాంటి ఆధారాల్లేవు - సుప్రీంకు నిపుణుల కమిటీ నివేదిక

న్యూఢిల్లీ, మే 19: ఆదాని హిండెన్‌బర్గ్ వ్యవహారంపై సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల ప్యానెల్ క్లీన్ చిట్ ఇచ్చింది. సెబి పరంగా ఎలాంటి చట్టపరమైన వైఫల్యాలు లేవని నిపుణుల కమిటీ తేల్చింది. అంతేకాకుండా ఆదానిగ్రూప్‌పై హిండెన్‌బర్గ్‌చేసిన ఆరోపణలు నిరాధారమైవని సుప్రీం నియమిత కమిటీ తేల్చిచెప్పింది. స్టాక్ ధరల్ని కూడా పెంచి చూపించినట్లు, అదాని గ్రూపన అవకతవకలకు పాల్పడినట్లు కూడా ఎలాంటి ఆధారాలు లభించలేదని వెల్లడించింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల పెట్టుబడుల్లోకూడా ఎలాంటి మోసాలు జరగలేదని తేల్చింది. హిండెన్‌బర్గ్ రిపోర్డు వెలువడేందుకు కొన్ని రోజుల ముందు మాత్రం ఆదానిగ్రూప్ స్టాక్స్‌లో షార్ట్‌పొజిషన్లు పెరిగాయని చెప్పింది. ఇందులోధరల అవకతవకలకు సంబంధించి కూడా సెబీ వైఫల్యం అని ఒక నిర్ధారణకు రావడం అసాధ్యమని నిపుణుల కమిటీ నివేదిక ఇచ్చింది. నందన్ నీలేకని సహా పలువురుప్రముఖులు ఎందరో ఉన్నారు. ఈ నిపుణల కమిటీ నిర్ణయంతో ఆదానికి ఊరట లభించింది. ఈ ఏడాదిజనవరి 24న హిండెన్‌బర్గ్ రీసెర్చి రిపోర్డు విడుదలచేసింది. ఆదానిగ్రూప్ స్టాక్ మార్కెట్లలో మోసాలకు పాల్పడుతోందని, కృత్రిమంగా షేర్లధరలను పెంచుతోందని ఆరోపించింది. దీన్ని ఖండించిన ఆదానిగ్రూప్ ఇన్వెస్టర్లలో తిరిగి విశ్వాసం నింపేప్రయత్నంచేసింది. కానీ ఇన్వెస్టర్లు విశ్వసించలేదు. దీనితోగ్రూప్‌షేర్లు దారుణంగా క్షీణించాయి. సుమారు 12 లక్షలకోట్లవరకూ నష్టపోయింది ఆ తర్వాత ఇపుడిపుడే పుంజుకుంటున్నది. ఇపుడు సుప్రీం కోర్టుకు సమర్పించిన నివేదికలో నిపుణుల కమిటీ ఎలాంటి ఆధారాలు లేవని తేల్చడంతో ఆదాని గ్రూప్‌లోని అనుబంధ కంపెనీల షేర్లు కూడా ఒక్కసారిగా జంప్ అయ్యాయి. గౌతమ్ ఆదానికి చెందిన గ్రూప్ స్టాక్ మార్కెట్లలో అవినీతికి ప్పాలడినట్లు చేసిన ఆరోపణలకు ఎక్కడా ఆధారాలు లేవని, సెబీ నియమిత దర్యాప్తు కూడా సజావుగానే కొనసాగించిందని తేల్చింది. కమిటీ ముందుకుసెబీ సుదీర్ఘ వివరణ ఇచ్చింది.

నిపుణల కమిటీ తమ నివేదికలో ఎలాంటికృత్రిమ ట్రేడింగ్‌జరగలేదని, లేదా వాష్‌ట్రేడ్స్ వంటివికూడా జరిగినట్లు ఆధారాలు లేవని, ఆదాని షేర్లు బహుళ పర్యాయాలు ఇలాంటి అవకతవకలకు పాల్పడినట్లు కూడా రుజువుల్లేవని వెల్లడించింది. అలాగే కనీస పబ్లిక్‌షేర్‌హోల్డింగ్‌పైనా సెబీ వైఫల్యం ఉన్నట్లు నిర్ధారించలేదని, ఎలాంటి ఉల్లంఘనలు లేవని కమిటీ వివరించింది. కమిటీ సభ్యులుగా జస్టిస్ ఎఎం సప్రే, రిటైర్డ్ బాంబే హైకోర్టు జడ్జి జస్టిస్ జెపిదేవాదర్, మాజీ ఎస్‌బిఐ ఛైర్మన్ ఒపి భట్, మాజీ ఐసిసిఐబ్యాంకు చీఫ్ కెవికామత్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నందన్ నీలేకని, స్టాక్ మార్కెట్ల నిపుణుడు సోమశేఖర్ సుందరేశనలు ఉన్నారు. సుప్రీం కోర్టు గతంలోసెబీకి తన విచారణను ఆగస్టు 14వ తేదీలోపు పూర్తిచేయాలని ఆదేశించింది. హిండెన్‌బర్గ్ ఆరోపణలపై సవివరణ నివేదిక అవసరం అవుతుందని సూచించింది.

# టపాసుల తయారీ ఫ్యాక్టరీలో పేలుడు

## ఘటనపై సవివరమైన నివేదిక ఇవ్వండి

## బెంగాల్ సిఎస్, డిజిపికి హక్కుల సంఘం నోటీసు

న్యూఢిల్లీ, మే 19: అక్రమంగా నిర్వహిస్తున్న టపాసుల తయారీ ఫ్యాక్టరీలో సంభవించిన పేలుడులో తొమ్మిది మంది కార్మికులు మృతి చెందిన సంఘటనపై సవివరమైన నివేదిక అందజేయాల్సిందిగా పశ్చిమబెంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపికి జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) నోటీసులు జారీ చేసింది. ఇటీవల తూర్పు మిద్నాపూర్ జిల్లా ఖాదికుల్ గ్రామంలోని అక్రమంగా నిర్వహిస్తున్న టపాసుల తయారీ కేంద్రంలో పేలుడు సంభవించి తొమ్మిది మంది కార్మికులు మృత్యువాత పడిన సంగతి విదితమే. టపాసుల తయారీ ఫ్యాక్టరీ యజమానితో పోలీసులు కుమ్మక్కయ్యారని గ్రామస్థులు పోలీసులపై ఘర్షణకు దిగారు. ఫ్యాక్టరీలో పేలుడు సంభవించినప్పుడు 15 మంది కార్మికులు పనిచేస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. టపాసుల తయారీతోపాటు యజమాని ఫ్యాక్టరీలో బాంబులు తయారుచేస్తున్నాడని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని, చర్యలు తీసుకుంటే ఇంతటి ఘోరం జరిగేది కాదన్నారు.

# అణుభూమిలో అగ్రభేటీ



వాషింగ్టన్, మే 19: మానవాళి చూసిన మొదటి అణు మారణహోమ క్షేత్రం హిరోషిమా! రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా ఆగ్రహానికి గురవడంతో అణు దాడి కారణంగా జపాన్‌లోని ఈ పట్టణంలో నాడు వేల మంది ప్రాణాలు కోల్పోయారు. దాని తాలూకు దుష్ప్రభావాలతో ఇప్పటికీ అక్కడ అనారోగ్యంతో అనేక మంది జీవితాలు బలవుతున్నాయి. ఈ పట్టణం వేదికగా జీ7 దేశాల శిఖరాగ్ర సదస్సు శుక్రవారం ఆరంభంకాబోతోంది. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో అమెరికా, జపాన్, జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీ, కెనడా దేశాల అధినేతలు పాల్గొంటారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, చైనా దూకుడు, మానవాళికి కృత్రిమ మేధ సవాళ్లపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. ప్రపంచ ఆర్థిక సంక్షోభం కూడా ప్రస్తావనకు రావొచ్చు. జపాన్ ప్రధాని కిషిద సొంతూరు హిరోషిమానే. ప్రస్తుత ఘర్షణాత్మక వాతావరణంలో అణ్వస్త్రాల విషయంలో అన్ని దేశాలు స్వీయనియంత్రణతో, సంయమనంతో వ్యవహరించాలని ఆయన జీ7 వేదికగా నొక్కి చెప్పబోతున్నారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ఇప్పటికే జపాన్ చేరుకున్నారు. జపాన్‌తో సునాక్ పలు వాణిజ్య ఒప్పందాలు కూడా చేసుకున్నారు. భారత్, ఆస్ట్రేలియా, బ్రెజిల్, ఇండోనేషియా, దక్షిణ కొరియా, వియత్నాంలాంటి మరికొన్ని దేశాల అధినేతలు జీ7 సదస్సుకు ప్రత్యేక ఆహ్వానితులుగా వస్తున్నారు. భారత్ తరఫున ప్రధాని మోడీ హాజరవుతున్నారు. ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ ఇంధన సంస్థ, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచబ్యాంకు, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థల నాయకులు సదస్సులో పాల్గొంటారు. ఆస్ట్రేలియాలో రద్దయిన క్వాడ్ సదస్సును జీ7 సమావేశాల సందర్భంగా జపాన్‌లోనే నిర్వహించాలనుకుంటున్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతోపాటు వాణిజ్యపరంగా, తైవాన్ విషయంలో చైనా దూకుడును కట్టడి చేయటంపై, కృత్రిమ మేధతో తలెత్తే ముప్పులపై జీ7 సదస్సులో ప్రధానంగా చర్చ జరిగే అవకాశముంది. రష్యాపై ఆంక్షలను మరింత పెంచాలని అమెరికా కోరుకుంటోంది. యుద్ధంలో ఉక్రెయిన్‌కు అమెరికా సారథ్యంలోని నాటో దేశాలన్నీ ఆర్థికంగా, ఆయుధపరంగా సాయం అందిస్తున్నా ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీలు మనస్ఫూర్తిగా సహకరించటం లేదనే అనుమానాలున్నాయి. యుద్ధ విరమణ దిశగా ఈ సమావేశంలో ఏమైనా చర్చిస్తే అది సంచలనమే అవుతుంది. అనేక దేశాల్లో చైనా ఆర్థిక దూకుడును, పెత్తనాన్ని తగ్గించాలని అమెరికా భావిస్తోంది. చైనాతో పోరులో తైవాన్‌కు అండగా నిలవాలనుకుంటోంది కూడా. జీ7 దేశాలది పైకి ఒకే భావజాలంగా కనిపిస్తున్నా, చైనా విషయంలో విభేదాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఫ్రాన్స్ ఈ విషయాన్ని బహిరంగంగానే వ్యక్తం చేస్తోంది. తైవాన్, చైనా గొడవలతో తమకు సంబంధం లేదని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇటీవలే ప్రకటించారు. అమెరికా ఎలా చెబితే అలా నడుచుకోవటానికి తాము వారి బానిసలమేమీ కాదని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి అతిథులుగా వస్తున్న బ్రెజిల్, భారత్, ఇండోనేషియాలుకూడా రష్యాపై ఆంక్షల విషయంలో నాటోతో కలిసి రావటం లేదు. కాబట్టి రష్యా, ఉక్రెయిన్, చైనాలపై ఏకాభిప్రాయం అంత సులభం కాకపోవచ్చు. కృత్రిమ మేధ నష్టాల విషయంలో మాత్రం అన్ని దేశాలు ముక్తకంఠంతో ఓ ప్రకటన చేసే అవకాశం ఉంది.



# లేడీసింగం మృతిపై అనుమానాలు

గౌహతి, మే19: అస్సాంకు చెందిన మహిళా పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్, లేడీ సింగంగా గుర్తింపు పొందిన జున్మణి రాభా మృతి పలు అనుమానాలను రేకెత్తిస్తోంది. ఆ సందేహాలను బలపరిచేలా ఇప్పటికే ఓ ఆడియో, వీడియో క్లిప్ వైరల్ కాగా, వైద్యులు ఇచ్చిన పోస్ట్‌మార్టం నివేదిక మరింత చర్చనీయాంశంగా మారింది. ముందస్తు పథకం ప్రకారమే ఈ ఘటన జరిగి ఉండవచ్చనే అనుమానం అందులో వ్యక్తమైంది. నివేదికలో వైద్యులు పేర్కొన్న వివరాల ప్రకారం ఆమె శరీరంపై పలు చోట్ల, తల వెనుక భాగంలో గాయాలున్నాయి. ప్రమాదం తర్వాత మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించగా అది పూర్తిగా బిగుసుకుపోయిన స్థితిలో ఉంది. సాధారణంగా ఒక మనిషి చనిపోయిన కొన్ని గంటల తర్వాత శరీరం అలా మారుతుంది. ఘటనాస్థలం నుంచి వెలుగులోకి వచ్చిన దృశ్యాల్లో ప్రమాదం సమయంలోనే ఆమె శరీరం బిగుసుకుపోయిందని తెలుస్తోంది. కాళ్లు, చేతులు వాటి జాయింట్స్ వద్ద రాసుకుపోయిన గాయాలు, నుదురు ఎడమవైపు భాగంలో లోతుగా గాయం ఏర్పడింది. తల వెనుకవైపు ఎముక విరిగి ఉంది. ఛాతి, పొత్తికడుపు మధ్యభాగంలో ఎర్రగా కందిపోయిన గాయాలున్నాయి. రక్తస్రావం, షాక్ వల్ల గుండె, శ్వాస వ్యవస్థల వైఫల్యంతో మరణం సంభవించింది. వాటికి పొత్తికడుపు, మెదడులో గాయాలు తోడయ్యాయి అని వైద్యులు నివేదికలో చివరిగా ఒక అంచనాకొచ్చారు. ఇదంతా పక్కా ప్రణాళిక ప్రకారం జరిగిన ఘటన కావడానికి ఆస్కారం ఎక్కువ. ఆ గాయాలు ట్రక్కు ఢీకొనడం వల్లజరిగినవిగా కనిపించడం లేదని పేర్కొన్నారు. అలాగే ఘటనా స్థలం దృశ్యాలను బట్టి ఆమె కారు ఎయిర్‌బ్యాగ్స్ తెరుచుకుని ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఛాతి, పొత్తికడుపు వద్ద గాయాల తీవ్రత తక్కువగా ఉంటుందని తెలిపారు. లేడీసింగం, దబాంగ్ కాప్‌గా పేరు తెచ్చుకున్న మహిళా ఎస్సై జున్మణి రాభా తెల్లవారుఝామున కారు ప్రమాదంలో మృతి చెందారు. ఆమె ప్రయాణిసునతన్న ప్రైవేట్ కారును నగావ్ జిల్లా పరిధి జఖలాబంధా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ కంటైనర్ ట్రక్కు ఢీకొన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదానికి కొన్ని గంటల ముందే జున్మణిపై దోపిడీ కేసు నమోదు కావడం గమనార్హం. ప్రమాదం జరిగిన సమయంలో ఆమె ఎటువంటి సెక్యూరిటీ, యూనిఫాం లేకుండా ప్రైవేట్ కారులో ఒంటరిగా ఎందుకు వెళుతున్నారనేది తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఈ రోడ్డు ప్రమాదం వెనుక ఒక నకిలీ బంగారం సిండికేట్ హస్తం ఉందని, ఆ సిండికేట్ వ్యక్తుల్ని రక్షించేందుకు పోలీసు విభాగానికి చెందిన కొందరు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఈ కేసుకు సంబంధించిన సాక్ష్యాలను మాయం చేసే యత్నంలో ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయని కొన్ని మీడియా కథనాలు పేర్కొన్నాయి.

# బిజెపికి కర్ణాటక ఓటమి భయంతోనే మాపై కేసులు!

## బీహార్ డిప్యూటి సిఎం తేజస్వియాదవ్

పాట్నా, మే 19: కర్ణాటకలో ఓటమి తర్వాత వచ్చే ఏడాది బీహార్‌లో కూడా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, అందువల్లనే తమను బిజెపి కేంద్ర ప్రభుత్వం టార్గెట్‌చేస్తోందని ఆర్జెడి అధ్యక్షుడు, డిప్యూటి సిఎం తేజస్వియాదవ్ పేర్కొన్నారు. తన తల్లిరబ్రీదేవిని ఐదు గంటలపాటు ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు ప్రశ్నించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం రాజకీయ లబ్దికోసమే మమ్మల్ని టార్గెట్‌చేసారని కర్ణాటక ఓటమి తర్వాత ఇపుడు బీహార్‌లో భయపడుతున్నారని బిజెపిపై తేజస్వి పరోక్ష విమర్శలుచేసారు. భవిష్యత్తులోకూడా తనను కేసుల్లో ఇరికించే అవకాశం ఉందన్నారు. కానే అవేమీ తాను లక్ష్యపెట్టనని తాను చిత్తశుద్ధితో ఉన్నానని, ఎలాంటి విషయంలో కూడా భయపడనని అన్నారు. ల్యాండ్‌ఫర్ జాబ్ కుంభకోణంలో మనీలాండరింగ్ అభియోగాలు నమోదుచేయడంతో ఇడి ఎదుట రబ్రీదేవి హాజరయ్యారు. ఇడి అధికారులు ఆమెను సుమారు ఐదు గంటలకుపైగా విచారణచేసారు. ఆర్జెడి అధినేత లాల్లూప్రసాద్ యాదవ్ సతీమణి, మాజీ సిఎం రబ్రీదేవినుంచి వారు వాంగ్మూలం నమోదుచేసారు. రబ్రీదేవి పిల్లలు బీహార్ డిప్యూటిసిఎం తేజస్వియాదవ్, కుమార్తెలు మీసాభారతి, చందా యాదవ్, రాగిణి యాదవ్‌లను కూడా ఇడి అధికారులు ప్రశ్నించారు. అంతేకాకుండా ఏజెన్సీ కోటిరూపాయల లెక్కలుతేలని సొమ్మునుకూడా స్వాధీనంచేసుకున్నారు. అలాగే సోదాల్లో 600 కోట్ల విలువైనపత్రాలనుకూడా సాధించినట్లు తేలింది. లాలూయాదవ్ రైల్వే మంత్రిగా ఉన్న కాలంలో 2000వ సంవత్సరంలో ఈ కుంభకోణం జరిగిందని సిబిఐ, ఇడి అధికారులు చెపుతున్నారు. సిబిఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఇడి అధికారులు కూడామనీలాండరింగ్ ఆరోపణలపై కేసులునమోదుచేసారు. 2004నుంచి 2009 మధ్యకాలంలో అనేకమందిని జూనియర్‌స్థాయిల్లోనియమించారని, భారతీయ రైల్వేల్లో వివిధజోన్లలో వీరి నియామకాలు జరిగాయని, అందుకుప్రతిగా వారంతా కూడా యాదవ్‌కుటుంబసభ్యులకు భూములు రాసిచ్చారని సిబిఐ, ఇడి అభియోగాలున్నాయి. ఉద్యోగాలన్నింటినీ ముంబయి, జబల్‌పూర్, కోల్‌కత్తా, జైపూర్, హాజీపూర్ జోన్లలోనే నియమించినట్లు తేలింది. క్విడ్‌ప్రోకో కింద అభ్యర్థులు నేరుగా లేదా వారి కుటుంబసభ్యులపేరిట భూములు విక్రయించినట్లు రికార్డులు రూపొందించారని, అందులోనూ అత్యధిక డిస్కౌండ్ రేట్లకే భూములు అప్పగించినట్లు సిబిఐ గుర్తించింది. అప్పటి మార్కెట్‌ధరల్లో కేవలం నాలుగు,ఐదోవంతు ధరలకు మాత్రమే వీరికి అమ్మినట్లు రికార్డులుచూపించారని సిబిఐ అభియోగపత్రాలునమోదుచేసింది. తేజస్వియాదవ్ వీటన్నింటినీ ఖండించారు. తన తండ్రికి ఉద్యోగ నియామకాలపరంగా ఎలాంటి అధికారాలు లేవని, అందులోనూ ఎలాంటి అనుచిత లబ్దిని ఆశించి ఇచ్చే నియామకాలకు ఆయనకు ఎలాంటి అధికారాల్లేవన్నారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 864, మృతులు ముగ్గురు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,84,923

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే19: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 864 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,84,923 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,44,013 మంది కోలుకోగా 9092 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,818చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68, 656కి చేరగా,80, 19,550మంది వరకు కోలుకున్నారు.

# సుప్రీం న్యాయమూర్తిగా విశ్వనాథన్ బాధ్యతల స్వీకారం

న్యూఢిల్లీ, మే 19: సీనియర్ న్యాయవాది కల్పతి వెంకటరామన్ విశ్వనాథన్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా శుక్రవారం పదవీబాధ్యతలు స్వీకరించారు. ఈ స్థాయిని చేరుకోడానికి ఆయన జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. విశ్వనాథన్ సుప్రీం కోర్టు చీఫ్‌జస్టిస్ అయ్యే అవకాశం కూడా ఉంది. జస్టిస్ జెబి పార్దీవాలా 2030 ఆగస్టు 11వ తేదీ పదవీవిరమణ చేస్తారు. ఆ తర్వాత ఆయన స్థానంలో విశ్వనాథన్ 2031 మే 25వ తేదీవరకూ కొనసాగుతారు. 1988 లోనే తమిళనాడునుంచి ఢిల్లీకి వచ్చి సుప్రీంకోర్టు న్యాయవాదిగా ప్రాక్టీసుచేసారు. దక్షిణఢిల్లీలోని ఆర్‌కెపురంలో ఒకగదిని అద్దెకు తీసుకుని అక్కడినుంచే సుప్రీంకు వెళ్లేవారు. తమిళనాడునుంచి న్యాయవాదుల బార్‌అసోసియేషన్‌నుంచి సుప్రీం న్యాయమూర్తిగా వెళుతున్న వారిలో వరుసగా నాలుగో వ్యక్తి అని చెప్పవచ్చు.



ఎస్‌ఎంసిక్రి, యుయులలిత్; పిఎస్ నరసింహాల తర్వాత ఇపుడువిశ్వనాధన్ నాలుగో న్యాయమూర్తిగా వచ్చారు. 57 ఏళ్ల విశ్వనాథన్ తమిళనాడులోని పొల్లాచ్చి పట్టణానికి చెందిన వారు. కోయంబత్తూరు న్యాయకళాశాలలో ఆయన ఐదేళ్ల లాకోర్సు చదివారు. ఆయన తండ్రి కోయంబత్తూరులోనే పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా పనిచేసారు. సీనియర్ న్యాయవాది కెకెవేణుగోపాల్‌వద్ద 1990 నుంచి 95 వరకూ జూనియర్‌గా పని చేసారు.

# లైకా ప్రొడక్షన్స్ 'లాల్ సలాం'

ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'లాల్ సలాం'. విష్ణు విశాల్, విక్రాంత్ హీరోలుగా నటిస్తోన్న ఈ చిత్రాన్ని ఐశ్వర్య రజనీకాంత్ డైరెక్ట్ చేస్తున్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ ఇందులో కీలక పాత్రలో నటిస్తుండడం మెయిన్ హైలైట్. రీసెంట్‌గా ముంబై డాన్ మొయిద్దీన్ భాయ్‌గా నటిస్తోన్న తలైవర్ లుక్‌ను చిత్ర యూనిట్ రివీల్ చేయగా ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌ను తన ట్వీట్‌తో నెక్స్ట్ రేంజ్‌కు తీసుకెళ్లిపోయారు రజనీకాంత్. తాజాగా ఆయన తన ట్విట్టర్‌లో లెజెండ్రీ క్రికెటర్, 1983లో తొలిసారి ఇండియాకు క్రికెట్ వరల్డ్ కప్‌ను సాధించి పెట్టి నాటి కెప్టెన్ కపిల్ దేవ్‌తో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేశారాయన. లెజెండ్రీ పర్సన్, మనం అందరం ఎంతో గౌరవించాల్సిన గొప్ప మనిషి కపిల్ దేవ్‌జీతో కలిసి పనిచేయడాన్ని గౌరవంగా భావిస్తున్నాను. క్రికెట్ వరల్డ్‌కప్‌ను సాధించి మన భారతదేశం గర్వపడేలా చేశారాయన అంటూ కపిల్ దేవ్‌తో వర్కింగ్ ఎక్స్‌పీరియెన్స్‌ను షేర్ చేసుకున్నారు రజనీకాంత్. నటనలో లెజెండ్రీ పర్సనాలిటీ క్రికెట్ లెజెండ్‌ను ప్రశంసిస్తూ చేసిన సదరు ట్వీట్ హాట్ టాపిక్‌గా మారటమే కాదు, నెట్టింట తెగ వైర్ అవుతోంది.



భారీ బడ్జెట్ విజివల్ వండర్స్ చిత్రాలతో పాటు డిఫరెంట్ కంటెంట్ చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ చిత్ర నిర్మాణ రంగంలో తమకంటూ ఓ ప్రత్యేకస్థానాన్ని సంపాదించుకున్న ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్స్. రీసెంట్‌గా విడుదలైన పాన్ ఇండియా మూవీ పొన్నియిన్ సెల్వన్ 2తో సూపర్ సక్సెస్‌ను సాధించిన విషయం విదితమే. ఈ నిర్మాణ సంస్థ నుంచి రానున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ 'లాల్ సలాం'. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. మరోవైపు కమల్ హాసన్, స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబోలో రూపొందుతోన్న 'ఇండియన్2, అరుణ్ విజయ్, ఎమీ జాక్సన్ హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న మిషన్ చాప్టర్ 1, కోలీవుట్ అగ్ర కథానాయకుడు అజిత్‌తో చేస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'విడా ముయర్చి' వంటి క్రేజీ ప్రాజెక్ట్స్‌ని కూడా లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది.

లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న 'లాల్ సలాం' చిత్రంలో సూపర్ స్టార్ రజనీకాంత్, విష్ణు విశాల్, విక్రాంత్ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి సమర్పణ: సుభాస్కరన్, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: ఐశ్వర్య రజనీకాంత్, సంగీతం: ఎఆర్ రెహమాన్, సినిమాటోగ్రఫీ, విష్ణు రంగస్వామి, ఎడిటింగ్: బి.ప్రవీణ్ భాస్కర్ ఆర్ట్: రాము తంగరాజ్, స్టైలిష్ట్: లసతన్య ఎన్.జె.పబ్లిసిటీ డిజైనర్: శివ మ్ సి.కబిలన్, పిఆర్ఓ: నాయుడు సురేంద్ర కుమార్-ఫణి కందుకూరి

# 'శ్రీరంగనీతులు' టైటిల్ పోస్టర్ విడుదల



సుహాస్, కార్తిక్ రత్నం, రుహాని శర్మ ప్రధాన పాత్రలలో నటిస్తోన్న చిత్రం 'శ్రీరంగనీతులు'. రాధావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నం.1గా వెంకటేశ్వరరావు బల్మూరి నిర్మిస్తున్నారు. న్యూ ఏజ్ కామెడీ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ చిత్రం ద్వారా ప్రవీణ్ కుమార్ విఎస్ఎస్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రం ప్రస్తుతం షూటింగ్ పూర్తిచేసుకుని శరవేగంగా నిర్మాణాంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా టైటిల్ పోస్టర్ విడుదల చేసింది చిత్ర యూనిట్. అర్జున్ రెడ్డి ఫేమ్ హర్ష వర్ధన్ రామేశ్వర్, సేవ్ ది టైగర్స్ ఫేమ్ అజయ్ అర్సాడ సంగీత దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి టిజో టామి సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. విరాజ్ అశ్విన్, తనికెల్ల భరణి, గీతా భాస్కర్, శ్రీనివాస్ అవసరాల కీలక పాత్రలలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో సుహాస్, కార్తిక్ రత్నం, రుహాని శర్మ, విరాజ్ అశ్విన్, తనికెళ్ల భరణి, గీత భాస్కర్ శ్రీనివాస్ అవసరాల, దేవీ ప్రసాద్, జీవన్ రెడ్డి, సంజయ్ స్వరూప్, సివిఎల్ నరసింహారావు తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: ప్రవీణ్ కుమార్ విఎస్ఎస్, నిర్మాత: వెంకటేశ్వరరావు బల్మూరి, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, అజయ్ అర్సాడ, సినిమాటోగ్రఫీ: టిజో టామి.

# 'వృషభ' ట్రైలర్ విడుదల



వికే మూవీస్ బ్యానర్‌లో జీవన్, అలేఖ్య నటీనటులుగా, ఉమాశంకర్ రెండి నిర్మాతగా, అశ్విన్ కామరాజు కొప్పల దర్శకుడిగా నిర్మిస్తున్న చిత్రం వృషభ. ఈ చిత్రం ట్రైలర్‌ను ఎమ్మెల్యే వెంకటయ్య గౌడ్ విడుదల చేశారు. ఈ కార్యక్రమం పలమనేరులో ఘనంగా నిర్వహించారు. మూవీ టైటిల్ పోస్టర్‌ను గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ ఆర్ చెంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పవిత్ర మురళికృష్ణ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ, వృషభ చిత్రం ట్రైలర్ చాలా బాగుంది. కొత్త కథతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారన్న నమ్మకం ఉంది. ఈ చిత్రం బృందానికి అభినందనలు తెలుపుతున్నాను అన్నారు. నిర్మాణ ఉమాశంకర్ రెడ్డి మాట్లాడుతూ మా వృషభ చిత్రం ట్రైలర్ లాంచ్‌చేసిన ఎమ్మెల్యే వెంకటయ్య గౌడ్ గారికి ధన్యవాదాలు అన్నారు.

ఈ సందర్భంగా దర్శకుడు అశ్విన్ కామరాజు కొప్పల మాట్లాడుతూ, ఎమ్మెల్యే వెంకటయ్య గౌడ్ గారి చేతుల మీదుగా వృషభ ట్రైలర్ విడుదల చేయడం చాలా ఆనందంగా ఉంది. 1960 కాలం నాటి నేపథ్యంలో కథ ఉంటుంది. ఒక డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించాము. మా నిర్మాత ఉమాశంకర్ రెడ్డి ఎక్కడా కూడా ఖర్చుకు వెనకాడకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు అన్నారు. అనిల్, మురళి క్రిష్ణారెడ్డి, లక్ష్మీ, ప్రియ, కృష్ణచైతన్య తదితరులు నటిస్తున్న ఈ త్రానికి డిఓపి యుఎస్ విజయ్, ఎడిటర్: మహేంద్రనాథ్, సంగీతం: ఎంఎల్.రాజూ, నిర్మాత: ఉమాశంకర్ రెడ్డి, దర్శకత్వం: అశ్విన్ కామరాజు కొప్పల.




# విడుదలకు సిద్ధమైన 'ట్రక్కర్'



నువ్వొస్తానంటే నేనొద్దంటానా, బొమ్మరిల్లు వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న చార్మింగ్ హీరో సిద్ధార్థ్ త్వరలో 'ట్రక్కర్' సినిమాతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ జి క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తో కలిసి నిర్మిస్తున్నారు. సాధారణంగా సిద్ధార్థ్ సినిమాలలో ప్రేమ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. అయితే ఈ సినిమాలో ప్రేమ సన్నివేశాలతో పాటు ఉత్కంఠను రేపేలా అదిరిపోయే యాక్షన్ సన్నివేశాలు కూడా ఉండనున్నాయి. ఇప్పటికే విడుదలైన ట్రక్కర్ ప్రేక్షకులను ఎంతగానే ఆకట్టుకుంది. రొమాన్స్, యాక్షన్ మేళవింపుతో రూపొందిన ఈ టీజర్ సినీ ప్రియుల దృష్టిని ఆకర్షించింది. ఈ రొమాంటిక్ యాక్షన్ రైడ్ ప్రేక్షకులను ఆకట్టుకొని ఘన విజయం సాధించి, సిద్ధార్థ్ కెరీర్‌లో మరో గుర్తుండిపోయే సినిమా అవుతుందని చిత్ర బృందం ఎంతో నమ్మకంగా ఉంది. ఈ సినిమాలో అభిమన్యు సింగ్, యోగి బాబు, మునీష్ కాంత్, ఆర్జే విఘ్నేశ్ కాంత్ తదితరులు ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. నివాస్ కె ప్రసన్న సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా వాంచినాథన్ మురుగేశన్, ఆర్ట్ డైరెక్టర్‌గా ఉదయ కుమార్ కె. ఎడిటర్‌గా జీవి గౌతమ్ వ్యవహరిస్తున్నారు. రచన, దర్శకత్వం: కార్తీక్ జి.క్రిష్

# ఎల్‌వి గంగాధర శాస్త్రికి 'గౌరవ డాక్టరేట్'

ప్రసిద్ధ గాయకులు, గీతాగాన, ప్రవచన ప్రచారకర్త శ్రీ ఎల్‌వి.గంగాధర్ శాస్త్రికి ఉజ్జయిని, మధ్యప్రదేశ్‌లోని 'మహర్షి పాణిని సంస్కృత ఏవం వైదిక విశ్వవిద్యాలయం 'గౌరవ డాక్టరేట్' ప్రకటించింది. భారతీయ సంస్కృతిని పరిరక్షించడంలో భాగంగా భారతీయ ఆధ్యాత్మిక సారమైన భగవద్గీతలోని 700 శ్లోకాలను స్వీయ సంగీతంలో తెలుగు తాత్పర్య సహితంగా గాన చేసి వింటుంటే దర్శిస్తున్న అనుభూతి కలిగించే అత్యున్నత సాంకేతిక విలువలతో రికార్డు చేసి, విడుదల చేసి అంతటితో తన బాధ్యత తీరిపోయిందని భావించకుండా స్వార్థ రహిత ఉత్తమ సమాజ నిర్మాణం కోసం గీతా ప్రచారమే తన జీవితంగా మలుచుకున్నందుకు శ్రీ గంగాధర శాస్త్రికి గౌరవ డాక్టరేట్‌ను ప్రకటిస్తున్నామని పాణిని విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సి.జి విజయ కుమార్ తెలియచేశారు. మే 24, 2023 ఉదయం 11 గంటలకు కాఠీ మార్గ్‌లోని విక్రం కీర్తి మందిరం, ఉజ్జయిని మధ్యప్రదేశ్‌లో జరిగే మహర్షి పాణిని సంస్కృత్ ఏవం వైదిక్ విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సంలో ఆయనకు గౌరవ డాక్టరేట్‌తో సన్మానించునట్లు తెలిపారు. ఈ సందర్భంగా గీతాగాన, ప్రవచన, ప్రచారకర్త భగవద్గీతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎల్‌వి గంగాధర శాస్త్రి తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, మధ్యప్రదేశ్ గవర్నరు, ఆ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల కులపతి శ్రీ మంగుభాయ్ పటేల్‌కు, మహర్షి పాణిని విశ్వవిద్యాలయం ఉపకులపతి శ్రీ విజయ్ కుమార్ సిజికు, మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్‌కు, ఉన్నత విద్యాశాఖా మంత్రి శ్రీ మోహన్ యాదవ్‌లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేశారు. కాగా భగవద్గీతా ఫౌండేషన్ ద్వారా తాను 17యేళ్లుగా చేస్తున్న కృషిని గుర్తించిన భారతీయ జనతా పార్టీ మధ్యప్రదేశ్ ఇన్‌ఛార్జ్, తెలుగువాడైన శ్రీ పి.మురళీధర రావు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం ద్వారా తనకీ గౌరవం దక్కిందని, అందుకు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని గంగాధర శాస్త్రి అన్నారు.సంస్కృత వ్యాకర్త అయినా 'పాణిని మహర్షి' పేరుతో స్థాపించిన విశ్వవిద్యాలయం నుంచి ఈ గౌరవం పొందడం సముచితంగా, అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తనకు లభించిన ఈ గౌరవం-తనకు జన్మనిచ్చి తల్లిదండ్రులకు, తన 17యేళ్ల భగవద్గీతా ప్రయాణంలో సహకరించిన భార్యాబిడ్డలకు, మార్గనిర్దేశకత్వం చేసిన గురువులకు, ప్రపంచం నలుమూలల నుంచి చేయూతనందించిన భగవద్గీత అభిమానులకే చెందుతుం దని, తాను కేవలం శ్రీకృష్ణుడు ఉపయోగించుకున్న సాధనం మాత్రమేనని గంగాధర శాస్త్రి అన్నారు. స్వార్థ రహిత ఉత్తమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా భగవద్గీత పునాదులపై నిర్మించిన లాభాపేక్ష లేని ఆధ్యాత్మిక, సామాజిక సంస్థ భగవద్గీతా ఫౌండేషన్ ద్వారా గీతా ప్రచారంతో పాటు పేద విద్యార్థులకు, అనాధ బాలలకు వికలాంగులకు, వృద్ధాశ్రమాలకు చేయూత, గోసేవ, యోగ శిక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గంగాధర శాస్త్రి చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఆధ్యా త్మిక సామాజిక సేవా క్షేత్రంగా తెలుగునాట 'భగవద్గీతా యూనివర్సిటీ' స్థాపనే పరమ లక్ష్యంగా 'భగవద్గీతా ఫౌండేషన్' కృషి చేస్తుందని చెబుతూ మతాలకు అతీతమైన జ్ఞాన గ్రంథం భగవద్గీతను ప్రతి ఒక్కరూ చదివి ఆచరించాలని, గీతను బాల్య దశ నుంచే పిల్లలకు నేర్పించాలని కోరారు.



# 'సింహాద్రి' రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో విశ్వక్ సేన్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ సింహాద్రి సినిమాను ప్రపంచవ్యాప్తంగా మే 20న రిలీజ్ చేస్తున్న విషయం విదితమే. ఎన్టీఆర్ బర్త్‌డే సందర్భంగా సింహాద్రి వెయ్యి షోలను ప్లాన్ చేశారు. ఇక ఈ సినిమాను రీ రిలీజ్ ఈవెంట్‌ను బుధవారం గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు యంగ్ హీరో విశ్వక్ సేన్, హను రాఘవపూడి, గోపీచంద్ మలినేని, మైత్రి నిర్మాత నవీన్‌లు ముఖ్య అతిథులుగా వచ్చారు. ఈ ఈవెంట్‌లో.. విశ్వక్ సేన్ మాట్లాడుతూ కొన్ని చోట్ల చీఫ్ గస్ట్ అని తప్పుగా వేశారు. కొన్ని చోట్ల డై హార్డ్ ఫ్యాన్స్ అని కరెక్ట్‌గా వేశారు. ఓ హీరో బర్త్ డే సందర్భంగా పాత సినిమాకు వెయ్యి షోలు వేయడం మామూలు విషయం కాదు. ఎన్టీఆర్‌కు అభిమాని అవ్వడం గర్వంగా ఉంది. మూడు రోజుల పెళ్లి ఉంటుంది. ఇప్పుడు మూడు రోజుల బర్త్ డే. అమెరికాలో ఎన్ని ఈవెంట్లు ఉన్నా కూడా నా మూవీ ఈవెంట్ కోసం వచ్చారు. నచ్చిన హీరోతో ఫోటో దిగితే చాలని అనుకుంటాం. అలాంటిది మన హీరో మన కోసం వచ్చి మనల్ని బ్లెస్ చేస్తే ఇంకెలా ఉంటుంది. మనం మన హీరోలను దేవుళ్లుగా భావిస్తుంటాం. థియేటర్లను దేవాలయాలుగా చూసుకుందాం. అభిమానులంతా కూడా జాగ్రత్తగా ఇంటికి వెళ్లండి అని అన్నారు. హను రాఘవపూడి మాట్లాడుతూ, రాజమౌళి గారు ఈ సినిమాను చేస్తున్నప్పుడు నేను చంద్రశేఖర్ యేలేటి వద్ద పని చేస్తున్నాను. నేను ఎన్టీఆర్ గారికి చాలా పెద్ద అభిమానిని. ఈ సినిమాను మా ఊళ్లో ఫ్రెండ్స్ అందరితో కలిసి చూశాను అని అన్నారు. గోపీచంద్ మలినేని మాట్లాడుతూ, సినిమా రీ రిలీజ్‌కు ఇలాంటి పెద్ద ఫంక్షన్ జరగడం ఇది మొదటి సారి. సింహాద్రితో ఫ్యాన్స్ కొత్త ఒరవడిని సృష్టించారు. సింహాద్రి ట్రైలర్‌ను ఇప్పుడు ప్లే చేసినా గూస్ బంప్స్ వస్తున్నాయి. ఈ సినిమాను నేను హైదరాబాద్, ఒంగోలు, విజయవాడలో మూడు సెంటర్లలో చూశాను. ఇంటర్‌వెల్ బ్లాక్ అదిరిపోతుంది. ఈ సినిమాలో నాకు కొన్ని సీన్స్ చాలా ఇష్టం. నాజర్ గారు స్నానం చేసి వచ్చేలోపు అల్లరి రవిని కొట్టి వస్తాడు. ఆ సీన్ మామూలుగా ఉండదు. అలాంటి ఎపిసోడ్స్ చాలా ఉంటాయి. మాస్‌లో డైలాగ్ చెప్పాలన్నా, హీరోయిజాన్ని పీక్స్‌కు తీసుకువెళ్లాలన్న ఎన్టీఆర్ వల్లే సాధ్యమన్నారు.

మైత్రీ నిర్మాత నవీన్ మాట్లాడుతూ, ఇది చాలా కొత్త ఎక్స్‌పీరియెన్స్. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లు చూశాం. కానీ ఇది రీ రిలీజ్ ఈవెంట్. 20యేళ్ల క్రితం వచ్చిన ఈ సినిమా ట్రైలర్‌ను ఇప్పుడు చూశాక మళ్లీ సినిమాను చూడాలనిపిస్తుంది. ఈ సినిమాను నేను అమెరికాలో చూశాను అన్నారు.


# డిఫరెంట్ కాన్సెప్ట్‌తో 'డైరెక్టర్ సాబ్'

హార్తిక్ ప్రొడక్షన్స్ పతాకంపై రమణ భార్గవ, పింగ్ పాంగ్ సూర్య, రిమ్‌జిమ్ శర్మ, జోగి బ్రదర్స్ అశోక్ కుమార్, చిన్నా, చిత్రం శీను నటీనటులుగా హార్తిక్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'డైరెక్టర్ సాబ్'. ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న సందర్భంగా చిత్ర మోషన్ పోస్టర్ అండ్ ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నటుడు అశోక్ కుమార్, తోటపల్లి సాయినాథ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని డైరెక్టర్ సాబ్ మోషన్ పోస్టర్ అండ్ పష్టన లుక్‌ను విడుదల చేయడం జరిగింది.

ప్రముఖ రచయిత తోటపల్లి సాయినాథ్ మాట్లాడుతూ, దర్శకులు రాజమౌళి గారు తెలుగు సినిమాకు ఆస్కార్ తీసుకొచ్చి కొత్త దర్శకులకు ఇన్స్పిరేషన్‌గా నిలిచారు అన్నారు. నటుడు అశోక్ కుమార్ మాట్లాడుతూ సినిమా అంటే ఎంతో ప్యాషన్ ఉన్న దర్శకుడు హార్తిక్, సినిమా ద్వారా ప్రేక్షకులకు కొత్త దనం చూపించాలనే తపన తనలో కనబడింది. ఇప్పుడు విడుదల చేసిన డైరెక్టర్ సాబ్ చిత్ర మోషన్ పోస్టర్ అండ్ ఫస్ట్ లుక్ చాలా డిఫరెంట్‌గా ఉంది. చూడగానే మంచి పాజిటివ్ వైబ్స్ కలిగేలా చాలా బాగుంది అన్నారు.

చిత్ర దర్శక, నిర్మాత హార్తిక్ మాట్లాడుతూ, మా మోషన్ పోస్టర్ అండ్ ఫస్ట్ లుక్ లాంచకు వచ్చిన పెద్దలకు ధన్యవాదములు. తెలుగు ప్రేక్షకులకు ఈ మధ్య కొత్త కథలను ఎంకరేజ్ చేయడమే కాకుండా కొత్త కాన్సెప్ట్‌తో వస్తు సినిమాలకు బ్రహ్మరథం పడుతున్నారు. ఇప్పుడు మేము కూడా డిఫరెంట్ కాన్సెప్ట్‌తో సెలెక్ట్ చేసుకొని తీస్తున్న మా డైరెక్టర్ సాబ్ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది అని ఆయన అన్నారు.

ఈచిత్రంలో రమణ భార్గం, పింగ్ పాంగ్ సూర్య, రిమ్‌జిమ్ శర్మ, జోగి బ్రదర్స్ అశోక్ కుమార్, జెఎల్ శ్రీనివాస్, చిన్నా, చిత్రం శీను, నరసింహా రాజు, జెమినీ సురేష్; వినోద్ బాలా, పి కృష్ణ, సుచరిత, భరత్ రాజ్, కెఆర్ వెంకటేశ్. ఈ చిత్రానికి లిరిక్స్, డైలాగ్స్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, నిర్మాత: హార్తిక్, డిఓపి: గణేష్ అర్లీ, సంగీతం: సారథి ఆర్‌జి, ఎడిటింగ్: శాంసన్.



శ్రీకాకుళం వార్త 25

# నేటి నుంచి మున్సిపాలిటీలో రోజు విడిచి రోజు నీరు

ఇచ్ఛాపురం, మే 19 ప్రభాతవార్త

మున్సిపాలిటీలో నీటి సరఫరా విభాగంలో రెండు మోటార్లు మరమ్మతులకు గురైనట్లు కమిషనర్ ఎన్.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కేవలం ఒక్కమోటారు మాత్రమే పని చేస్తుండడంతో ప్రజలకు వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా రోజు విడిచి రోజు నీటి సరఫరా చేయనున్నట్లు కమిషనర్ చెప్పారు. మిగిలిన రెండు మోటార్లు మరమ్మతులు అయినంత వరకు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

# మోడల్‌స్కూల్‌లో ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులాహ్వానం

ఇచ్ఛాపురం, మే 19 ప్రభాతవార్త

పురుషోత్తపురం ఏపీ మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ధరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ జి.శివప్రసాద్ చెప్పారు. ఎపిఎంఎస్ వెబ్‌సైట్‌లో జూన్ 7లోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు. పదవ తరగతి మార్కుల మెరిట్ ఆధారంగా ప్రవేశాలు ఉంటాయని చెప్పారు.



# ఏపీ మోడల్ స్కూల్ ఇంటర్ ప్రవేశాలకు ధరఖాస్తులాహ్వానం

నరసన్నపేట, మే 19 ప్రభాతవార్త

ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ఈదులవలస, పోలాకి పది పాసైన విద్యార్థులకు ఇంటర్మీడియెట్‌లో చేరుటకు ధరఖాస్తులను ఈ నెల 22 నుంచి జూన్ 7 వరకు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ తెలిపారు. ధరఖాస్తు రుసుం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 150 రూపాయలు, బీసీ, ఓసి విద్యార్థులకు 200 రూపాయలు చెల్లించి ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపుల కొరకు ధరఖాస్తు చేసుకోవచ్చుని, పదవ తరగతిలో వచ్చిన మెరిట్ మార్కుల ఆధారంగా అడ్మిషన్లు ప్రక్రియ జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

# బీజేపీ మతోన్మాదాన్ని ఓడించడమే సుందరయ్యకి నిజమైన నివాళి



పలాస, మే 19 ప్రభాతవార్త

బిజెపి అనుసరిస్తున్న మతతత్వం, మతోన్మాదం, ఆర్థిక విధానాలను ఓడించడం ద్వారా పుచ్చలపల్లి సుందరయ్యకు నిజమైన నివాళి అని సీపీఎం పార్టీ నాయకులు బి.ఆనందరావు, ఎన్.మోహనరావులు అన్నారు. వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లిలో సుందరయ్య వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమనిర్మాత, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించి 10లక్షల ఎకరాల రైతులు స్వాధీనం చేసుకునే ఉద్యమానికి నాయకుడని వారు కొనియాడారు. తనకు వచ్చిన ఆస్తిని పేదలకు పంచడమే కాకుండా ప్రజా వైద్యశాలకు మొదటిగా దళిత బహుజనులు సమీకరించి వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించారు. సమ సమాజ స్థాపన కోసం సిద్ధాంత విబేధాలు వచ్చినప్పుడు విప్లవ దిశ నిర్దేశకులులో ఒకరిగా నిలబడ్డారని వివరించారు. ఈయన ఆశించిన ఆశయం ముందుకు తీసుకు వెళ్లాలి అంటే వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులని ఐక్య ఉద్యమాలు చేయడం ద్వారానే సాధ్యమని, ఇదే సుందరయ్యకు నిజమైన నివాళి అని వారు అన్నారు. దీనికిముందుగా సీపీఎం సీనియర్ నాయకులు బమ్మిడి శ్రీరాములు, సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రజానాట్యమండలి కళాకారులు చంద్రయ్య పాడిన పాట అందరినీ ఆకర్షించింది. ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో టి.భాస్కరరావు, ఎన్.బైరాగి, బి.రామకృష్ణ, సుగుణ, ఈశ్వరమ్మ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా మహానాడుకు శ్రేణులు భారీగా తరలిరండి

## మాజీ ఎమ్మెల్యే కలమట పిలుపు




కొత్తూరు, మే 19 ప్రభాతవార్త

ఈ నెల 27, 28 తేదీల్లో రాజమహేంద్రవరంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడుకు పాతపట్నం నియోజకవర్గం నుంచి తెలుగుదేశం శ్రేణులు, కార్యకర్తలు,నేతలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని పాతపట్నం నియోజకవర్గం ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు కలమట వెంకట రమణమూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తూరు మండల కేంద్రంలోని తెదేపా మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కలమట మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా భారీ ఎత్తున మహానాడు నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందని ఆయన వెల్లడించారు. మహానాడు విజయవంతం చేసేందుకు గ్రామీణ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు తరలి రావాలని అన్నారు. పార్టీ ఆవిర్భవించి 41 సంవత్సరాలు పూర్తి చేసుకోవడాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకుని వచ్చిందన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఎనిమిది పర్యాయాలు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరవడంతో పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా కూడా చేయలేకపోయిందన్నారు. మండు వేసవిలో అప్రకటిత విద్యుత్ కోతలు వలన గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆరోపించారు. మండలంలోని కుంటిభద్ర, కుద్దిగాం గ్రామాల్లో అమ్మవారి పండుగలు ప్రజలు నిర్వహిస్తే ఆయా రోజుల్లో నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయలేని వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొత్రకొండ మోహనరావు, గెడ్డవలస కమలాకరరావు, పెద్దిన అమర్, సర్పంచ్‌లు లోతుగెడ్డ భగవాన్‌దాస్‌నాయుడు, నెల్లి అచ్చుతరావు, ఆగతముడి అరుణ్‌కుమార్, ఎద్దు శ్రీనివాసరావు, కృష్ణ, వాసు, కొప్పల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి వెంకటేశ్వర విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం

గార, మే 19 ప్రభాతవార్త

గార గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమం 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు జరుగునని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 20వ తేదీన విశ్వక్షేణ పూజ, 21వ తేదీన వేద పారాయణం, మండలారాదనం, 22వతేదీ సోమవారం విగ్రహ ప్రతిష్ట, సాయంత్రం వెంకటేశ్వర కళ్యాణం జరుగును. మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్న సమారాధన జరుగునని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఉక్కపోత... ఆపై విద్యుత్ కోత..

గార, మే 19 ప్రభాతవార్త

ఇటీవల ఏర్పడ్డ ఎండ వేడిమితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. పగలు ఎండ వేడివి, ఉష్ణోగ్రతలతో వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు విద్యుత్ కోతలతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

# ఆహారంలో కొరవడుతున్న నాణ్యత

ఆమదాలవలస, మే 19 ప్రభాతవార్త



పట్టణంలో చాలా హోటళ్లు, దాబాల్లో, తినుబండరాల్లో కల్తీ జరుగుతూనే ఉన్నాయి. రంగులు వేసి ఆహారాలను తయారు చేస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. పదేళ్ల క్రితం పట్టణంలో రంగులు పూసి ఆహార పదార్థాలు తయారు చేస్తున్నా వాటిపై పట్టణానికి చెందిన ఓ వ్యక్తి కోర్టులో కేసు వేస్తే నేరం రుజువు కావడంతో సదరు వ్యాపారికి అపరాధ రుసం విధించి శిక్ష వేసిన రోజులు కూడా ఉన్నాయి. కాని వ్యాపారుల్లో మాత్రం చలనం రాలేదు. ఎప్పటిలాగానే ఆహార పద్దారాల్లో రంగులు పూస్తున్నారు. కల్తీలు, నకిలీలకు తోడు అధికారుల పర్యవేక్షణ లోపించిన తరుణంలో ఏం తినాలన్నా భయపడాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఆహార కల్తీ,నాణ్యతలపై పర్యవేక్షణ లోపించడంతో ప్రజారోగ్యంతో అక్రమార్కులు చెలగాటమాడుతున్నారు. కాచిన నూనెను ఒకటికి మూడుసార్లు కాచి వంటలు చేయడం, మాంసం ఫ్రిజ్‌లో నాలుగైదు రోజులు ఉంచి వాటితోనే వంటకాలు చేయడం హోటళ్లలో పరిపాటిగా మారింది. కారం నుంచి చింతపండు వరకు, బియ్యం నుంచి చికెన్ వరకు, తాగునీటి నుంచి నూనెల వరకు అన్నీ కల్తీల మయమవుతున్నాయి. కాలే కడుపులతో ఆకలి తీర్చుకుందామనుకుని హోటళ్లకు వెళితే రోగాలు ఉచితంగా లభించే దుస్థితి ఏర్పడుతుంది. పట్టణంలో దాదాపు హోటళ్లు, 7 దాబాలు ఉండగా అందులో కేవలం 20 హోటళ్లలో చికెన్‌తో తయారు చేసే పదార్థాలు ఉంటాయి. హోటళ్లు, దాబాల్లో ఎక్కువగా మాంసం వంటకాల్లో కల్తీ జరుగుతుంది. చికెన్ బిర్యానీ, చికెన్ కూరలు వంటివాటిలో హోటల్ యజమానులు రంగులువేసి కల్తీ చేస్తున్నారు. దీంతో ఆహార పదార్థాలు పూర్తిగా రంగు మారి ఎంతో సువాసనలు వెదజల్లుతున్నాయి. వీటిని తినేవారికి వడ్డించడంతో రోగాల బారిన పడుతున్నారు. మాంసం హోటళ్లలో చాలా వరకు ప్రతి ఆహార పదార్థానికి రుచి, రంగు రావాలని కల్తీ చేస్తూ వంటకాలు చేస్తున్నారు. దీంతో పాటు నూనెలను కూడా కల్తీ చేయడంతో కడుపులు చెడిపోయి తినేవారు అనారోగ్యాలకు గురవుతున్నారు. హోటళ్లలో కల్తీలు జరగకుండా మున్సిపల్ అధికారులు తనిఖీలు చేయాల్సి ఉంటుంది. ఆహార పదార్థాల్లో ఏమి కలుపుతున్నారో తెలిసేది కనీసం మున్సిపల్ అధికారులు పరిశీలన చేసే దాఖలాలు కూడాకనిపించకపోవడంతో కల్తీ రాజ్యం పెరుగుతుంది.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన




ఆమదాలవలస, మే 19 ప్రభాతవార్త

ఆరు రోజులు జరిగే ఫ్రెండ్స్ ఆఫ్ కోకోనట్ ట్రీ వృత్తి శిక్షణ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. పిఎంజెజెవై, పిఎంఎస్‌బివై, సైబర్ మోసాలు కొరకు టోల్‌ఫ్రీ 1930, రిజర్వ్ బ్యాంక్, ఇంటిగ్రేటెడ్ అంబడ్స్‌మన్ టోల్ ఫ్రీ 14448కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ హరికుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.భాగ్యలక్ష్మి, యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఎఫ్‌ఎల్ సిబ్బంది చిన్నా పాల్గొన్నారు.

# ముగిసిన శిక్షణ కార్యక్రమం

గార, మే 19 ప్రభాతవార్త




మండలంలో వమరవల్లి డైట్‌లో ఎంపికైన ఉపాధ్యాయుల ఐదు రోజుల శిక్షణా శిబిరం శుక్రవారంతో ముగిసింది. డైట్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎం.భారతమ్మ మాట్లాడుతూ ఈ ఉపాధ్యాయులు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే విద్యార్థులకు చక్కనైన విద్యను అందించాలని ఆమె కోరారు. పై శిక్షణలో రిసోర్స్ పర్సన్‌లుగా ఎస్‌పి అనితా రాణి, కె.ఈశ్వరరావు, ఎల్.హిమగిరి, పి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఇ.సూర్యనారాయణ, పి.సంహాచలం, కె.సాయిరాం, కవిటి మండల కన్వీనర్ ఎం.వి.పాపాచారి పాల్గొన్నారు.

# ఘనంగా జూనియర్ ఎన్‌టిఆర్ జన్మదిన వేడుకలు



రణస్థలం, మే 19 ప్రభాతవార్త

ప్రముఖ సినీనటుడు జూనియర్ ఎన్‌టిఆర్ (నందమూరి తారక రామారావు) 40వ జన్మధిన వేడుకలు శుక్రవారం మండలంలోని జీరుపాలేం గ్రామంలో ఘనంగా జరిగాయి. టీ తారక్ ట్రస్ట్ ఆద్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భాగంగా సుమారు 2వేల మందికి అన్నదానం చేశారు. అలాగే ఈకార్యక్రమంలో భాగంగా అభిమానులు 113యూనిట్లు రక్తదానం చేయగా, సుమారు 200మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల అభిమానులు పాల్గొన్నారు. ప్రతీ ఏడాది జూనియర్ ఎన్‌టిఆర్ జన్మధినం రోజున ఆయన అభిమానులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టడం విశేషం.

# ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

రణస్థలం, మే 19 ప్రభాతవార్త

జిల్లాలోని 13మోడల్ స్కూల్స్‌లో 2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, ఎంఇసీ, సిఇసీ గ్రూపుల్లో చేరుటకు ధరఖాస్తు చేసుకోవాలని ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో భాగంగా ఈనెల 22నుంచి వచ్చే నెల7వ తేదిలోగా 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులంతా అన్‌లైన్లో ధరఖాస్తు చేసుకోవాలని కొండములగాం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పొట్నూరు శ్రీధర్ తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# చిన్నారికి ఆర్థిక సాయమందించిన భగత్‌సింగ్ ట్రస్ట్

కొత్తూరు, మే 19 ప్రభాతవార్త



కొత్తూరు మండలానికి చెందిన భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆపదలో ఉన్న రెండు కుటుంబాలకు ఆర్థిక సాయమందించిన ఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. ట్రస్ట్ సభ్యులు తెలిపిన వివరాలు మేరకు ఎచ్చెర్లమండలం చిన్నకునుగ్రం గ్రామానికి చెందిన ఢిల్లేశ్వరరావు, కృష్ణవేణిలకు 5రోజుల క్రితంబాబు పుట్టాడు. పుట్టిన బాబుకి న్యూరో డిసార్డర్ లక్షణాలు వుండడంతో వెంటనే వైజాగ్ రెయిన్‌బో చిన్నపిల్లల ఆసుపత్రికి తరలించారు. ఢిల్లేశ్వరరావు రోజు పనిగా వెల్డింగ్ షాపులో చేస్తుంటారు. ఇప్పటి వరకు తమ దగ్గర ఉన్న దాంతో పాటు దాతల సహాయం తీసుకుని ఒక లక్ష వరకు కట్టారు. వైద్యానికి డబ్బులు చాలకపోవడంతో భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్ సాయంకోరగా స్పందించిన ట్రస్ట్ సభ్యులు విశాఖపట్నం ఆసుపత్రికి వెళ్లి 65వేలు ఆర్థికసాయం అందించారు. దీంతో పాటు శ్రీకూర్మం గ్రామానికి చెందిన జుగుపల్లి నాగుకి ప్రమాదవశాత్తు కాలు, చెయ్యి పూర్తిగా కోల్పోగా నాగు వైద్యం కోసం బెంగుళూరు తీసుకెళ్లాలని తల్లిదండ్రులు రామారావు, విజయలు ఆపన్న హస్తం కోసం ఎదురు చూడగా విషయాన్ని తెలుసుకుని స్పందించిన భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బెంగుళూరు వెళ్లేందుకు రూ.15వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# పారా లీగల్ వాలంటీర్ల నియామకానికి దరఖాస్తులాహ్వానం

కొత్తూరు, మే 19 ప్రభాతవార్త

రాష్ట్ర మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థల ఆదేశాల ప్రకారం మండల న్యాయసేవాధికార సంఘం కొత్తూరు ఆధ్వర్యంలో పారాలీగల్ వాలంటీర్ల నియామకానికి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల న్యాయసేవా సంఘం మరియు జూనియర్ సివిల్ జడ్జ్ అలాగే ఆమదాలవలస ఇన్‌చార్జ్ ఎస్.మణి శుక్రవారం ఒక ప్రకటనలో స్థానిక విలేకర్లకు తెలిపారు. ఇదిలా ఉండగా పారా లీగల్ వాలంటీర్ల ఎంపిక కోసం ఉపాధ్యాయులు (విశ్రాంత ఉద్యోగులు సహా) పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, వయోవృద్ధులు, ఎంఎస్‌డబ్ల్యు వైద్యవిద్యార్థులు, విద్యార్థులు, అంగన్వాడీ కార్యకర్తలు, న్యాయ సంబంధిత విద్యార్థులు, రాజకీయేతర సభ్యులు సేవాదృక్పదం కలిగిన ప్రభుత్వేతర సంఘసభ్యులు, మైత్రీ సంఘ సభ్యులు, స్వయం సహాయ సంఘ సభ్యులు, పదోతరగతి అర్హత కలిగిన కొత్తూరు, హిరమండలం, భామిని మండలాలకు చెందిన వారై ఉండాలని మరో ప్రకటనలో తెలుపుతూ ఆసక్తి గల అభ్యర్థులు రెండు పాస్‌పోర్ట్ సైజ్ కలర్ ఫోటోలు, విద్యార్హత సర్టిఫికేట్‌తో కూడిన ధరఖాస్తులను ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు మండల న్యాయసేవా సంఘం, జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు కొత్తూరులో అందజేయాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాలకు సంబంధిత కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. పారా లీగల్ వాలంటీర్లుగా నియమితులైన వారికి ఎటువంటి జీతభత్యాలు గాని, గౌరవ వేతనం గాని,పారితోషకాలు గాని ఉండవని, కేవలం సేవా దృక్పదంతోనే పని చేయాలన్న సంగతిని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేసిన మంత్రి అప్పలరాజు



మందస, మే 19 ప్రభాతవార్త

మందస మండలం దేవుపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ పాలపోలమ్మతల్లి ఆలయ ప్రారంభోత్సవ వేడుకల్లో రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. అనంతరం ఎంపీపీ నిధులతో దేవుపురంలో నిర్మించిన బస్‌షెల్టర్‌ను పార్టీనాయకులతో కలిసి ప్రారంభించారు. మండలం నర్సింగపురం పంచాయతీలో సుమారు 25లక్షలు అంచనా వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయంను మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు.

# టీడీపీ సమాధి కావడం ఖాయం

జలుమూరు, మే 19 ప్రభాతవార్త



చల్లవానిపేట జంక్షన్‌లో వైఎస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు వ్యాఖ్యలకు నిరసనగా జగనన్న కాలనీలో పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం ఆయన నిరసన కార్యక్రమంలో పాల్గొనా్రు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే చంద్రబాబుకు ఎందుకు కడుపు మంట అని ఒక్కానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు ఒక్కసెంటు భూమి ఇవ్వని బాబుకు టీడీపీకి సమాధి కట్టే రోజు ఆసన్నమైందని అన్నారు. పేదలంటే చంద్రబాబుకు చులకన భావమని, వారంతా ఆయనకు గట్టిగా బుద్ధి చెప్పేందుకు ఎదురు చూస్తున్నారని కృష్ణదాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వానగోపి, వైస్ ఎంపీపీలు తంగి మురళీకృష్ణ, దోల నాగరత్నం, అల్లాడ, చల్లవానిపేట పిఎసిఎస్ అధ్యక్షులు ఎం.శ్యామలరావు, రాజప్పలనాయుడు,మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, మండల సలహాదారుడు పైడి విఠల్‌రావు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు బుక్కా లక్ష్మణరావు, మండల సర్పంచ్‌లు సంఘం అధ్యక్షులు దామ మన్మధరావు, సర్పంచ్‌లు నేతాజీ,ఎంపీటీసీ ప్రతినిధి విజయకుమార్, సర్పంచ్ ప్రతినిధి కూర్మారావు, నాయకులు చిన్నదాము, పంగ వసంతకుమార్, మోహనరావు, కృష్ణారావు, లక్ష్మణరావు, సత్యం,తవిటినాయుడు, నడుపూరి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# 14న అమ్మవారి అద్దాల మండపం ప్రారంభోత్సవం



పాతపట్నం, మే 19 ప్రభాతవార్త

పాతపట్నం శ్రీనీలమణి దుర్గమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి భర్త స్వర్గీయ నాగభూషణం జ్ఞాపకార్థం అమ్మతల్లి అద్దాల మండపం ఏర్పాటు చేశారు. ఆదివారం శాస్త్రోక్తంగా అమ్మ అద్దాల మండపాన్ని, ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్ట మహోత్సవం, ప్రారంభోత్సవ కార్యక్రమం ఎమ్మెల్యేరెడ్డి శాంతి చేతుల మీదుగా నిర్వహించబడుతుందని ఆలయకమిటీ, దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి, చైర్మన్ నూలు ఈశ్వరరావు పేర్కొన్నారు.

# ఉపాధి పనులను వినియోగించుకోవాలి

కోటబొమ్మాళి, మే 19 ప్రభాతవార్త

వేతనదారులు ఉపాధిహామీ పనులను వినియోగించుకోవాలని డ్వామా పీడీ జి.వి.చిట్టిరాజు కోరారు. శుక్రవారం మండలంలోని హరిశ్చంద్రపురం క్షేత్రసహాయకులపై వచ్చిన సమస్యలపై బహిరంగ విచారణ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేతనదారులు చల్లని వేళల్లో మాత్రమే పనిచేయాలని కొలతల ప్రాప్తికి పని చేస్తే గరిష్ట వేతనం అందుతుందన్నారు. సాంకేతిక సహాయకులు ముందుగానే వేతనదారులకు పని ప్రదేశంలో కొలతలు ఇవ్వాలని వారికి ఎటువంటి నష్టం కలుగకుండా చూసుకోవల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని లేని పక్షాన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యం, ఎపిడి గోపాలకృష్ణ,క్లస్టర్ జెఇ జి.హరిప్రసాద్, సాంకేతిక సహాయకులు, వేతనదారులు, గ్రామపెద్దలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షులు బాబ్జీ

పాతపట్నం, మే 19 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పాతపట్నం నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్, శాసనసభ్యులు కలమట వెంకటరమణ సూచనలతో నియోజకవర్గంలో జరిగిన ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి అనే కార్యక్రమంలో వచ్చిన సమస్యల యొక్క కరపత్రాలను జిల్లా పార్లమెంట్ పార్టీ కార్యాలయానికి సమర్పించడానికి బయలుదేరుతున్న ప్రచార రథాన్ని పాతపట్నం మండల పార్టీ అధ్యక్షులు పైల బాబ్జీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శైలడా సతీష్, ధనుపురం సర్పంచ్ దారపు ఢిల్లేశ్వరరావు, ఎస్.బుల్లిబాబు, వట్టి కన్నారావు,గోకవలస అశోక్, ధనుంజయ, రౌతు షన్ముఖ, సివ్వల చిన్నయ్య, వెంకటరావు, రామయ్య, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

20-05Pg10exHMNWJQE:Layout 1 5/20/23 1:05 AM Page 1



# నావరకూ కోహ్లీకంటే క్లాసెన్ సూపర్

## ఇంగ్లండ్ మాజీ లెజెండ్ కెవిన్ పీటర్సన్



**ముంబయి:** సన్‌రైజర్స్‌తో తప్పక గెలిచే మ్యాచ్‌లో ఆర్సీబీ స్టార్ కోహ్లీ చెలరేగాడు. అద్భుత సెంచరీతో జట్టుకు మంచి విజయం తెచ్చాడు. దీనితో ఆజట్టు ప్లే ఆఫ్స్ రేసులో కీలకంగా ఉంది. అదేమ్యాచ్‌లో సన్‌రైజర్స్ వికెట్‌కీపర్ బ్యాటర్ హెన్రిక్ క్లాసెన్‌కూడా సెంచరీచేసాడు. వీళ్లిద్దరిలో అందరూ కోహ్లీసెంచరీని మెచ్చుకుంటుంటే ఇంగ్లండ్ మాజీ లెజెండ్ కెవిన్ పీటర్సన్‌మాత్రం క్లాసెన్ సెంచరీయే సూపర్ అంటున్నాడు. ఈ మ్యాచ్‌లో ఐపిఎల్ చరిత్రలోనే తొలిసారి రెండుజట్లలో ఒక్కొక్కరు ఒక్కో సెంచరీతో చెలరేగారు. ఇలా ఇప్పటివరకూ ఐపిఎల్‌లో జరగలేదు. అంత పాపులర్ అవని ఓపినియన్ చెపుతున్నా వినండి కోహ్లీ, క్లాసెన్ ఇద్దరూ సెంచరీచేసినా నావరకూ హెన్రిక్ సెంచరీ బెటర్. సరైన సహకారం కూడా లేని సరిగ్గా పనిచేయని ఒక టీమ్‌లో నువ్వు ఉన్నావనుకో అలాంటప్పుడు ఇంత అద్భుత సెంచరీ చేయడం మాటలు కాదు. ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసునుంచి తప్పుకున్న జట్టుకు ఆడుతూ కూడా క్లాసెన్ ఇరగదీశాడు అని మెచ్చుకున్నాడు. ఓవరాల్‌గా చూసుకున్నా క్లాసెన్ తన ఆటలో ప్రత్యర్థిపై బాగా ఎదురుదాడికి దిగాడని చెప్పాలి. కొన్ని అద్భుత షాట్లతో 200కిపైగా స్ట్రైక్‌రేట్‌తో క్లాసెన్ తన సెంచరీ పూర్తిచేసుకున్నాడు.

ముఖ్యంగా స్పిన్నర్లను క్లాసెన్ ఎదుర్కొన్న తీరు అందరికీ ఆశ్చర్యం కలిగించింది. చాలామంది ఓవర్సీస్ బ్యాటర్లు స్పిన్నర్లను ఎదుర్కొనడంలో తడబడతారనే విషయం తెలిసిందే. కానీ క్లాసెన్‌మాత్రం స్పిన్ బౌలింగ్‌లోనే తన ప్రతాపంచూపించడం చాలా మందిని ఆకర్షించింది. రివర్స్‌స్వీప్, స్వీప్ వంటిషాట్ల జోలికి క్లాసెన్ వెళ్లలేదు. క్లాసిక్‌షాట్లతోపాటు తన బలాన్ని నమ్ముకుని ఝుభారీ షాట్లు ఆడటం అందరికీ నచ్చింది. ముఖ్యంగా భారత పిచ్‌లపై స్పిన్నర్లను ఇలా ఒక విదేశ ఈప్లేయర్ ఎదుర్కొనడం చాలామందికి ఆశ్చర్యం కలిగించింది.

అయితే కోహ్లీసెంచరీని కూడా తక్కువ అంచనా వేయకూడదు. ప్లే ఆఫ్స్ రేసులో కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లో కోహ్లీ అదరగొట్టాడు. క్రీజులో అడుగుపెట్టినప్పటినుంచే సన్‌రైజర్స్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. అలాగే ఐపిఎల్‌లో ఆరుసెంచరీలు సాధించిన ఏకైక ఇండియన్ క్రికెటర్‌గా రికార్డు సాధించాడు.

# ఢిల్లీ జెర్సీపైనే చెన్నైకి గుబులు



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్ కథ శనివారంతో ముగుస్తుంది. ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసునుంచి నిష్క్రమించిన ఢిల్లీకేపిటల్స్ తన చివరి మ్యాచ్‌ని చెన్నై సూపర్‌కింగ్స్‌తో ఆడుతోంది. ఈ మ్యాచ్‌కి ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియం వేదిక అవుతోంది. సీజన్‌లో తమకి లాస్ట్ మ్యాచ్‌కావడంతో ఢిల్లీ కేపిటల్స్ రెయిన్‌బో జెర్సీతో ఈ మ్యాచ్ ఆడుతోంది. ఇదే ఇపుడు చెన్నై సూపర్‌కింగ్స్ జట్టును కంగారుపెడుతోంది. 2020 సీజన్ నుంచి ఢిల్లీ కేపిటల్స్ టీమ్ ప్రతిసీజన్‌లోనూ కనీసం ఒక మ్యాచ్ రెయిన్‌బో జెర్సీలో ఆడుతున్నది. ఈ జెర్సీలో ఆడిన మ్యాచ్‌ల్లో ఢిల్లీ టీమ్ ఇప్పటివరకూ ఓటమి చవిచూడలేదు. 2021లో ముంబయి ఇండియన్స్‌ని 4వికెట్ల తేడాతో ఓటమి పాలుచేసింది. గత ఏడాది కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌ని కూడా నాలుగు వికెట్ల తేడాతో ఢిల్లీ టీమ్ ఓడించింది. దాంతో ఒకవేళ శనివారం మ్యాచ్‌లోకూడా ఢిల్లీ గెలిస్తే అప్పుడు చెన్నై టీమ్ ప్లేఆఫ్స్ కష్టాలు మొదలవుతున్నాయి. ముంబయి ఇండియన్స్ లేదా ఆర్సీబీ జట్టు తమ చివరిమ్యాచ్‌లో ఓడిపోవాలని చెన్నై కోరుకోవాల్సి ఉంటుంది. సీజన్‌లో ఇప్పటివరకూ 13 మ్యాచ్‌లు ఆడిన చెన్నై సూపర్ కింగ్స్ ఏడు విజయాలు సాధించింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా ఎల్‌ఎస్‌జితో కలిసిపంచుకుంది. దాంతో 15పాయింట్లతో ప్రస్తుతం రెండోస్థానంలో ఉంది. ఢిల్లీకేపిటల్స్ 13మ్యాచ్‌లుఆడి 8మ్యాచ్‌ల్లోఓడింది. దాంతో పాయింట్లపట్టికలో 9వ స్థానంలో ఉంది. పంజాబ్‌కింగ్స్‌తో ఈనెల 17న జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ 213 పరుగులుచేసి తర్వాత పంజాబ్‌ని 198పరుగులకే పరిమితంచేసి మంచి జోష్‌లోకి వచ్చింది.



# హైదరాబాద్ ఫ్యాన్స్‌కు కోహ్లీ ఫిదా

**హైదరాబాద్:** ఐపిఎల్ 16వ సీజన్‌లో హైదరాబాద్‌లోని ఉప్పల్ వేదికగా ఎస్సార్‌హెచ్ ఆర్సీబీ మ్యాచ్ తర్వాత కోహ్లీ స్టేడియంలో ఫ్యాన్స్ చూపించిన అభిమానంపట్ల ఫిదా అయ్యాడు. అందుకే సెంచరీ చేయగానే స్టేడియంలో ఉన్న ప్రతిస్టాండ్‌వైపు తన బ్యాట్‌ను చూపి తన అభిమానం చాటుకున్నాడు. ఇక మ్యాచ్‌ముగిసిన అనంతరం ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ స్టేడియం సిబ్బందితోకోహ్లీ దిగిన ఫోటో ఇపుడు సోషల్‌మీడియాలోవైరల్ అయింది. హైదరాబాద్ మ్యాచ్‌లో అటు సన్‌రైజర్స్ జట్టులో క్లాసెన్ సెంచరీకి స్టేడియంలో చప్పట్లు మారుమోగించిన ఫ్యాన్స్ కోహ్లీ సెంచరీకిసైతం చప్పట్లు మారుమోగించడంతో కోహ్లీ వీరి అభిమానానికి ముగ్ధుడయ్యాడు. స్టేడియం సిబ్బందిపై కోహ్లీ ప్రశంసలు కురిపించాడు.

ఆటలో 11 మంది ఎంతముఖ్యమో 12 వాటగాడిగా సిబ్బంది అంతే కీలకపాత్రపోషిస్తారు. మేం మ్యాచ్ ఆడటానికి ముందు సిబ్బందిపడే కష్టం ఎలాంటిదో నాకు తెలుసు. వాళ్లపై నిరంతరంప్రేమను చూపించాల్సిందే. వాళ్లంతా మాదృష్టిలో 12వ ఆర్మీమాన్ అని పేర్కొన్నాడు. ఈ ఫోటోను ఆర్సీబీ తన ట్విట్టర్‌లో పోస్టుచేసింది.



# ఉమ్రాన్‌ను పక్కనపెడుతున్న సన్‌రైజర్స్

## స్పీడ్‌స్టర్‌కు మద్దతుగా పలువురు మాజీల ఆరోపణ

**ముంబయి:** ఐపిఎల్ 2023సీజన్‌లో ఉమ్రాన్ మాలిక్‌ను సరిగ్గా వినియోగించలేదని సన్‌రైజర్స్‌పై మాజీలు విమర్శలుచేసారు. మేనేజ్‌మెంట్ ఆతడికి అండగా లేదని ఆరోపించారు. యువపేసర్ జీవితంతో చెలగాటం ఆడుతున్నారన్న విమర్శలు కూడా వెల్లువెత్తాయి. గంటకు 150 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్‌చేసే మాలిక్ ప్రత్యర్థి బ్యాటర్లకు చెమటలు పట్టించాడు. టీమిండియాకు మరో స్పీడ్‌స్టర్ దొరికాడని భావించారు. మాలిక్ ప్రతిభకు మరింత మెరుగుపెడితే భారత జట్టుకు ఒక ఆయుధం అవుతాడని భావించారు. ఐర్లాండ్‌తో జరిగిన టి20 మ్యాచ్‌తో అరంగేట్రం కూడా చేసాడు. ఈసీజన్‌లో మాత్రం ఉమ్రాన్ ఆకట్టుకోలేదు. ఏడు మ్యాచ్‌లు ఆడిన మాలిక్ ఐదు వికెట్లు మాత్రమే తీసాడు. 10.35 ఎకానమితో పరుగులిచ్చాడు. ఆడిన చివరిమూడు మ్యాచ్‌ల్లో ఒక్కవికెట్‌కూడా తీయలేదు. ఢిల్లీతోజరిగిన మ్యాచ్‌లో ఒక ఓవర్ బౌలింగ్‌చేసి 22 పరుగులిచ్చాడు. దీనితో ఆతడికి మళ్లీ బౌలింగ్ ఇవ్వలేదు. ఫామ్‌లోలేడనే కారణంతో ఆరు మ్యాచ్‌ల పాటు ఉమ్రాన్‌ను పక్కనపెట్టారు. ఇదే విషయమై కెప్టెన్ ఎయిడెన్‌మార్‌క్రమ్ ఎక్స్‌ఫ్యాక్టర్‌గా ఎలా ఉంటాడని పేర్కొన్నాడు. వెనుక ఏంజరుగుతుందో నిజంగా తనకు తెలియదని బదులిచ్చాడు. దీనితో సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ ఉమ్రాన్‌మాలిక్ విషయంలో సక్రమంగా వ్యవహరించడంలేదని జహీర్‌ఖాన్, ఇర్ఫాన్‌ఖాన్‌లాంటి మాజీ క్రికెటర్లు నిశితంగా విమర్శించారు.

# స్పైడర్‌మ్యాన్ లుక్‌తో శుభ్‌మన్‌గిల్!



**అహ్మదాబాద్:** గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ శుభమన్ గిల్ స్పైడర్‌మాన్ అవతారం ఎత్తాడు. ఓపెనర్‌గా సెంచరీలు బాదేస్తూ సంచలనం సృష్టిస్తున్న ఈ యువ ఓపెనర్ ఇపుడు చిన్నారుల సూపర్‌హీరో స్పైడర్ మాన్ సినిమాకు ఇటీవలే డబ్బింగ్‌చెప్పాడు. హిందీ, పంజాబీ వెర్షన్‌కు గిల్ గొంతును ఇచ్చినట్లు చిత్ర నిర్మాతలు తెలిపారు. తాజాగా ఆ సినిమా ట్రైలర్ లాంచ్‌లోకూడా గిల్‌పాల్గొన్నాడు. హ్యాండ్‌సమ్‌లుక్‌తో స్పైడర్‌మ్యాన్ తరహాలో కారుపై ఎక్కి ఫోటోలకు ఈ యువబ్యాటర్ ఫోజులిచ్చాడు. కాగా ఫార్మాట్‌తో సంబంధంలేకుడా అంచనాలకు మించి రాణిస్తున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లోసెంచరీ సాధించాడు. ఈసీజన్‌లో 13 మ్యాచ్‌లాడిన శుభ్‌మన్‌గిల్ 576 పరుగులుచేసి ఆరెంజ్‌క్యాప్‌రేసులో రెండోస్థానంలో ఉన్నాడు. ఫ్యూచర్ ఇండియన్‌స్టార్‌గా పిలిపించుకుంటున్న ఈయువబ్యాటర్ ఇపుడు స్పైడర్‌మాన్ ట్రైలర్‌లో నటించి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆతనికి మార్కెట్‌లోకూడా మంచి డిమాండ్ ఉంది. దీనితో ఆతని ఫేమ్‌ను ఉపయోగించుకోవాలనిమేకర్స్ భావిస్తున్నారు. అందువల్లనే స్పైడర్‌మ్యాన్ సినిమాకు డబ్బింగ్‌చెప్పాడు.

# మైక్రోసాఫ్ట్ సిఇఒకు ట్విట్టర్ హెచ్చరిక

**వాషింగ్టన్, మే 19:** తమ డేటాను టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ అక్రమంగా ఉపయోగించుకుంటోందని ట్విట్టర్ ఆరోపించింది. ఈ మేరకు మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్లకు లేఖ రాసింది. ట్విట్టర్ డేటా వినియోగం విషయంలో మైక్రోసాఫ్ట్ నిబంధనలను అతిక్రమించిందని లేఖలో ఆరోపించింది. పైగా దీనికి డబ్బులు చెల్లించడానికి కూడా నిరాకరిస్తోందని తెలిపింది. నిబంధనల ప్రకారం ఉపయోగించాల్సిన దాని కంటే అధిక డేటాను మైక్రోసాఫ్ట్ ఉపయోగించుకుందని ట్విట్టర్‌లేఖలో ఆరోపించింది. అలాగే ఎలాంటి అనుమతి లేకుండా తమ డేటాను ప్రభుత్వ ఏజెన్సీలతో పంచుకున్నట్లు పేర్కొంది. ఇలా పలు విధాలుగా మైక్రోసాఫ్ట్ నిబంధనలను ఉల్లంఘించిందని ఎలాన్ మస్క్ వ్యక్తిగత న్యాయవాది అలెక్స్ స్పైరో నాదెళ్లకు పంపిన లేఖలో ఆరోపించారు. తమ డేటాను వినియోగించుకుంటున్న మైక్రోసాఫ్ట్ నుంచి డబ్బులు వసూలు చేయాలనే ఉద్దేశంతోనే ట్విట్టర్ ఈ చర్యకు ఉపక్రమించి ఉండొచ్చని టెక్ నిపుణులు అంటున్నారు. తాజాగా పంపిన లేఖ దానికి నాంది అయి ఉండొచ్చని భావిస్తున్నారు. గత యేడాది ట్విట్టర్‌ను ఎలాన్ మస్క్ 44 బిలియన్ డాలర్లకు సొంతం చేసుకున్న విషయం విదితమే. దాదాపు దివాలా అంచున ఉన్న ఈ కంపెనీని గట్టెక్కించేందుకు ఆయన పలు చర్యలు చేపట్టారు. ట్విట్టర్ బ్లూ సబ్‌స్క్రిప్షన్ పాలసీని తీసుకొచ్చారు. ఖర్చులను తగ్గించుకోవడం కోసం ఉద్యోగులను తొలగించారు. ఈ క్రమంలోనే తమ డేటాను వినియోగించుకుంటున్న కంపెనీల నుంచి ఆదాయం సమకూర్చుకోవడాన్ని కూడా ట్విట్టర్ ఒక మార్గంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. మస్క్, మైక్రోసాఫ్ట్ మధ్య గతకొంతకాలంగా సంబంధాలు అంత సజావుగా ఏమీ లేవు. చాట్‌జిపిటిని అభివృద్ధి చేసిన ఒపెన్‌ఎఐ స్థాపనలో మస్క్ కృషి కూడా ఉంది. అయితే ఈ కంపెనీలో 13 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేసిన మైక్రోసాఫ్ట్, పూర్తిగా కార్యకలాపాలను నియంత్రిస్తోందని మస్క్ ఆరోపించారు.



# అదానీకి లాభాల సిరులు

**ముంబై, మే 19:** హిండెన్ బర్గ్ నివేదికలో అసలు వాస్తవం ఎంత అనే విషయాన్ని తేల్చేందుకు సెబి దర్యాప్తును ప్రారంభించింది. దేశంలోని రాజకీయ ప్రతిపక్షాలు పట్టుతో అది సుప్రీంకోర్టులో విచారణకు వెళ్లిన విషయం విదితమే. ఇదే క్రమంలో ఇటీవల మారిషస్ ప్రభుత్వం కూడా తమ దగ్గర షెల్ కంపెనీలు లేవంటూ బదులిచ్చింది. అదానీ గ్రూప్‌పై దర్యాప్తునకు సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల బృందం కొన్ని వివరాలను వెల్లడించింది. ప్రస్తుతం ఉన్న దశలో అదానీ గ్రూప్ షేర్ల ధరలను తారుమారు ఆరోపణలపై నియంత్రణ వైఫల్యం జరిగినట్లు నిర్ధారించడం సాధ్యం కాదని చెప్పింది. దీంతో అదానీ షేర్లు భారీగా లాభపడ్డాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ స్టాక్ బిఎస్‌ఇలో క్రితం ముగింపు రూ.1888.05తో పోలిస్తే 3.92శాతం పెరిగి రూ.1,962కి చేరుకుంది. అయితే ఈ యేడాది ఈ షేరు 49శాతం మేర క్షీణించింది. మధ్యాహ్నం ట్రేడింగ్‌లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ మార్కెట్ విలువ రూ.2.22 లక్షల కోట్లకు పెరిగింది. బిఎస్‌ఇలో మొత్తం 2.24 లక్షల షేర్లు చేతులు మారాయి. ఇదే సమయంలో అదానీ టోటల్ గ్యాస్ మినహా ఇతర అదానీ గ్రూప్ స్టాక్స్ 4శాతం వరకు పుంజుకున్నాయి. అయితే అదానీ విల్మార్ షేర్లు 4.3శాతం పెరిగి 394.35 రూపాయల వద్దకు చేరుకోగా, అదానీ పోర్ట్స్ స్టాక్ 2.75శాతం పెరిగి రూ.682.20కి చేరుకుంది. అలాగే అదానీ గ్రీన్ ఎనర్జీ స్టాక్ బిఎస్‌ఇలో మునుపటి ముగింపు రూ.861.50 నుంచి 3.54శాతం పెరిగి రూ.892కి చేరింది. అలాగే అదానీ పవర్ స్టాక్ 4.13 శాతం పెరగ్గా, అదానీ ట్రాన్స్‌మిషన్ స్టాక్ 2.20శాతం పెరిగి 767.90 రూపాయలకు చేరుకుంది. చివరిగా టోటల్ గ్యాస్ స్టాక్ మాత్రం 5శాతం మేర నష్టాల్లో ట్రేడయింది.





# ఐటి కంపెనీల్లో వేతనాల కోత

**న్యూఢిల్లీ, మే 19:** ఐటి రంగంలో పనిచేస్తున్న చాలా మంది ఉద్యోగులకు ప్రస్తుతం షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఎందుకంటే కఠినమైన వ్యాపార పరిస్థితుల కారణంగా దిగ్గజ టెక్ కంపెనీలు ఉద్యోగుల వేరియబుల్ వేతనాల్లో భారీగా కోతలు విధిస్తున్నాయి. నాలుగో త్రైమాసికంలో దేశీయ ఐటి సేవల సంస్థ విప్రో తన ఉద్యోగులకు 80.25 శాతం వేరియబుల్ పేను విడుదలచేసింది. ఇదే సమయంలో మరో దిగ్గజ ఐటి కంపెనీ ఇన్ఫోసిస్ మాత్రం కేవలం 60 శాతం వేరియబుల్ వేతనాన్ని చెల్లించనున్నట్లు వెల్లడైంది. విప్రో మూడవ త్రైమాసికంలో 87 శాతం, రెండవ త్రైమాసికంలో 100 శాతం వేరియబుల్ వేతనాన్ని ఉద్యోగులకు చెల్లించింది. మే పేరోల్‌లో ఉద్యోగులు తమ పనితీరు వేతనాన్ని అందుకోనున్నారు. టిసిఎస్ మాత్రం 100 శాతం వేరియబుల్ వేతనాన్ని ఉద్యోగులకు అందించింది. కంపెనీలకు డీల్స్ వేగంగా ముందుకు సాగకపోవడం, ఖర్చులను మదించుకుంటూ జాగ్రత్తగా ముందుకెళ్తున్న వాతావరణంలో కంపెనీలు పోరాడుతున్నాయి. ఇది నాలుగవ త్రైమాసికం వేరియబుల్ వేతనాలపై పడింది. ముఖ్యంగా భారతీయ టెక్ కంపెనీలు ఇప్పటి వరకు పెద్దగా ఉద్యోగులను తొలగించలేదు. డీల్స్ రాంప్ డౌన్ కారణంగా కంపెనీలు అంచనా వేసిన నాలుగవ త్రైమాసిక గణాంకాల కంటే తక్కువగా నివేదించబడ్డాయి. మొత్తానికి గత ఆర్థిక సంవత్సరం దేశంలోని ఐటి కంపెనీలు బలమైన పనితీరు కనబరిచినప్పటికీ, చివరి త్రైమాసికంలో మాత్రం అస్థిర మార్కెట్లు, ఊహించని సంఘటనలు కంపెనీలను ప్రభావితం చేసినట్లు ఇన్ఫోసిస్ ఉద్యోగి ఒకరు వెల్లడించారు.





# పసిడిప్రియులకు కేంద్రం షాక్

**ముంబై, మే 19:** భారతదేశంలో పసిడికి ఉండే ఆదరణ కారణంగా దానిపై ఎల్లప్పుడూ కేంద్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను ప్రవేశపెడుతూనే ఉంది. వాటి క్రయవిక్రయాలను క్రమబద్ధీకరించేందుకు అనేక కొత్త రూల్స్ ప్రవేశపెడుతోంది. ఈ క్రమంలో తాజాగా తీసుకొచ్చిన మార్గదర్శకాలు సామాన్యులకు కొత్త కష్టాలను తీసుకురానున్నాయి. దేశంలోని అనేక కుటుంబాలకు బంగారు ఆభరణాలు ఉన్న విషయం విదితమే. అయితే ఇకపై వారు తమ పాత బంగారు ఆభరణాలను విక్రయించడం లేదా మార్పిడి చేయలేరు. వాస్తవానికి హాల్ మార్కింగ్ నిబంధనలను కేంద్ర ప్రభుత్వం దేశంలో తప్పనిసరి చేయడం వల్లే ఈ సంక్షోభం తలెత్తింది. కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1, 2023 నుంచి బంగారం స్వచ్ఛత కోసం హాల్‌మార్కింగ్ నియమాన్ని తప్పనిసరి చేసింది. దీనితోపాటు గోల్డ్ ఆర్నమెంట్స్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ లోగో, స్వచ్ఛత గుర్తును కలిగి ఉండడం కూడా తప్పనిసరి అయింది. ఇది సామాన్య పసిడి ప్రియులను మోసాల నుంచి రక్షిస్తుంది. దీంతో కొనుగోలుపై స్వచ్ఛమైన బంగారం లభిస్తుంది. అయితే ఇప్పుడు వచ్చిన చిక్కల్లా ఇంట్లో ఉన్న పాత హాల్ మార్కింగ్ లేని ఆభరణాలను విక్రయించడం లేదా మార్పిడి చేసుకోవడం గురించే. బిఐఎస్ ప్రకారం హాల్‌మార్క్ లేని బంగారు ఆభరణాలను కలిగి ఉన్న వినియోగదారులు దానిని విక్రయించే ముందు లేదా కొత్త ఆభరణాల కోసం మార్చుకునే ముందు తప్పనిసరిగా హాల్‌మార్క్ పొందాల్సి ఉంటుంది. ఇందుకోసం దగ్గరలోని బిఐఎస్ నమోదిత బంగారు వ్యాపారిని సంప్రదించాల్సి ఉంటుంది.




## వాణిజ్యం

ఆభరణాలను హాల్‌మార్కింగ్ కోసం బిహెచ్‌ఐఎస్‌హెచ్ అప్రైజల్, హాల్‌మార్కింగ్ సెంటర్‌కు తీసుకు వెళతారు. ఒక్కో వస్తువుకు కేవలం రూ.45 రుసుము చెల్లించాల్సి ఉంటుంది. దీంతో పాటు నాలుగు కంటే ఎక్కువ ఆభరణాలు ఉంచుకుంటే రూ.200 ఛార్జీ ఉంటుంది. అయితే ఇందులో కొందరికి ఉపశమనం కూడా ఉంది. 2 గ్రాముల కంటే తక్కువ బరువున్న బంగారు ఆభరణాలపై ఉపశమనం లభిస్తుంది. విదేశీ ఎగుమతుల కోసం తయారు చేసిన వస్తువులు, దేశంలో లేదా విదేశాల్లో ప్రదర్శన కోసం ప్రభుత్వ ఆమోదంతో తయారు చేసిన ఆభరణాలు, మెడికల్, డెంటల్, వెటర్నరీ, సైంటిఫిక్ లేదా ఇండస్ట్రియల్ ప్రయోజనాల కోసం ఉపయోగించే ఏదైనా ఆర్టికల్. బంగారు గడియారాలు, ఫౌంటెన్ పెన్నులు, ప్రత్యేక నగలు మొదలైన వాటికి ఉపశమనం లభిస్తుంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, మే 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు మూడు రోజుల నష్టాలకు బ్రేక్ వేసి, శుక్రవారం లాభాల్లో ముగిసాయి. దాదాపు చివరి గంటన్నర వరకు ఒడుదుడుకుల మధ్య ట్రేడయ్యాయి. ఆఖరికి కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 297.94 పాయింట్లు లాభపడి 61,729.68 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 73.45పాయింట్లు లాభపడి 18,203.40 వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.67 వద్ద నిలిచింది. టాటామోటార్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్, యాక్సిస్‌బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, ఏసియన్ పెయింట్స్, టైటాన్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. రెప్రో ఇండియా షేర్లు 2.05 శాతం పెరిగి రూ.601.20 వద్ద నిలిచింది. గోద్రేజ్ ఇండస్ట్రీస్ ఏకీకృత నికర లాభం మార్చి త్రైమాసికంలో 33శాతం పెరిగింది. దీంతో కంపెనీ షేరు విలువ శుక్రవారం 2.24 శాతం పెరిగి రూ.470 వద్ద నిలిచింది.





# ఒరాకిల్‌లో ఉద్యోగుల తొలగింపు

**ముంబై, మే 19:** కరోనా మహమ్మారి వల్ల ఏర్పడిన సంక్షోభం ఇప్పటికీ వెంటాడుతూనే ఉంది. దానికి తోడు అంతర్జాతీయంగా ఏర్పడిన మాంద్యం పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా రోజూ ఏదో ఒక మూల నుంచి లేఆఫ్‌లు వినిపిస్తూనే ఉన్నాయి. దిగ్గజ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఆపిల్, అమెజాన్, మెటా, గూగుల్ ఇప్పటికే కొంత మంది ఉద్యోగులను తొలగించాయి. తాజాగా క్లౌడ్ మేజర్ ఒరాకిల్ వంతు వచ్చింది. ఎలక్ట్రానిక్ హెల్త్ కేర్ రికార్డ్స్ సంస్థ సెర్నర్‌ను ఒరాకిల్ కొనుగోలు చేసిన విషయం విదితమే. 28.4 బిలియన్ డాలర్లు వెచ్చించి ఆ కంపెనీని సొంతం చేసుకుంది. కాగా 28వేల మంది ఉద్యోగులు అందులో పనిచేస్తున్నారు. వారిలో 3వేల మందిని తాజాగా తొలగించినట్లు నివేదికలు వెలువడ్డాయి. దానికి తోడు ఈ యేడాది జీతాల పెంపు, ప్రమోషన్లను కూడా నిలిపివేసింది. మార్కెటింగ్, ఇంజినీరింగ్, అకౌంటింగ్, లీగల్, ప్రొడక్షన్ టీమ్స్ తాజా లేఆఫ్ వల్ల ప్రభావితం అయినట్లు ఓ మాజీ ఉద్యోగి చెప్పినట్లు నివేదిక వెల్లడించింది. గతంలో 200 మంది క్లౌడ్ నిపుణులను తొలగించిన ఒరాకిల్, రెండోసారి 3వేల మందిని ఇంటికి పంపించింది. అయితే మరో రౌండ్ తొలగింపులు ఉంటాయా లేదా ఇంతటితో ముగిసినట్లేనా అనే ప్రశ్నకు మాత్రం సమాధానం దొరకలేదు.



# 6% పెరిగిన రిటైల్ అమ్మకాలు

**న్యూఢిల్లీ, మే 19:** ఈ యేడాది ఏప్రిల్‌లో దేశవ్యాప్తంగా రిటైల్ అమ్మకాలు గతేడాది కంటే 6శాతం సగటుతో వృద్ధి చెందినట్లు రిటైలర్ల సంఘం తెలిపింది. కరోనాకు ముందు 2019తో పోలిస్తే రిటైల్ అమ్మకాలు 23శాతం, 2021 ఏప్రిల్ కంటే 41శాతం పెరిగాయి. ఈ యేడాది ముగిసేలోగా రిటైల్ అమ్మకాల వృద్ధి రెండంకెల స్థాయికి చేరుకుంటుందనే నమ్మకం ఉందని, రానున్న నెలల్లో అమ్మకాలు మరింత పెరుగుతాయని రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఆర్ఎఐ) సిఇఒ కుమార్ రాజగోపాలన్ అన్నారు. ప్రధానంగా దక్షిణాదితో పాటు తూర్పున అమ్మకాలు 7శాతం చొప్పున పెరిగాయని, పశ్చిమలో 6శాతం, ఉత్తరాదిలో 3శాతం వృద్ధి కనిపించిందని ఆర్ఎఐ తెలిపింది. మొత్తం అమ్మకాల్లో క్విక్ సర్వీస్ రెస్టారెంట్ల అమ్మకాలు 16శాతం పెరగ్గా, ఆహార, కిరాణా అమ్మకాలు 15శాతం, ఫర్నిచర్ అండ్ ఫర్నిషింగ్ 14శాతం అమ్మకాలు సాధించాయని ఆర్ఎఐ వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.